ఈనాడు
కర్నూలు
శుక్రవారం 5 జనవరి 2018 16 పేజీలు

మహాదేవుడి తేరు.. భక్తజన హోరు




ఎమ్మిగనూరు నీలకంఠేశ్వరుడి మహా రథోత్సవం గురువారం కనులపండువగా సాగింది. సుమారు రెండు లక్షల వరకు హాజరైన భక్తజనం ఓంకార నాదాల మధ్య వైభవంగా నిర్వహించారు. నమఃశివాయ నామస్మరణలతో తేరు ఊరేగే మార్గం మారుమోగిపోయింది. అద్భుతంగా అలంకరించిన మహారథంపై ఆశీనులైన ఆదిదంపతులు భక్తజనాన్ని ఆశీర్వదించారు. ఆలయ సమీపంలోని తేరు మండపం నుంచి బసవన్న గుడి వరకు తీసుకెళ్లి తిరిగి మండపం చేర్చారు. స్వామి రథోత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నుంచే కాకుండా పలు రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. నెలరోజులపాటు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. –న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

IIలో



పేదల పండగ.. పిన్నల సందడి: కర్నూలులో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు సభలో చిన్నారుల నృత్యం.

ముఖ్యమంత్రి పర్యటన ఇలా..



కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 7న జిల్లాలో పర్యటించనున్నారు. ఆ పర్యటన వివరాలు..

- 7వ తేదీ ఉదయం 10.45కు ముఖ్యమంత్రి తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 12 గంటలకు ఆత్మకూరు మండలం సిద్ధాపురం చేరుకుంటారు.
- 12.15కు సిద్ధాపురం ఎత్తిపోతల పథకం వద్దకు చేరుకుంటారు. 12.15 నుంచి 12.30 వరకు జలహారతి ఇచ్చి పథకాన్ని ప్రారంభిస్తారు.
- మధ్యాహ్నం 12.45కు సిద్ధాపురానికి చేరుకుంటారు.
- మధ్యాహ్నం 1.30 నుంచి 1.45 వరకు ఎగ్జిబిషన్ స్టాళ్లను సందర్శిస్తారు.
- మైనార్టీ సంక్షేమశాఖలో మల్టీ సెక్టోరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద వివిధ పథకాలకు శంకుస్థాపన చేయనున్నారు.
- ఆత్మకూరు పట్టణ గృహ పథకానికి శంకుస్థాపన చేయనున్నారు.
- ఆత్మకూరు పట్టణంలో నూతనంగా నిర్మించతలపెట్టిన రైతుబజారుకు శంకుస్థాపన చేస్తారు.
- మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు సిద్ధాపురంలో జరిగే జన్మభూమి-మాఊరు గ్రామసభలో పాల్గొని ప్రసంగించనున్నారు.
- సాయంత్రం 4.45కు హెలికాప్టర్‌లో బయలుదేరి 5.50కు తన నివాసానికి చేరుకుంటారు.



పత్తికొండ మండలం నలకదొడ్డిలో నల్లవాగుపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి కేఈ

3

- తనిఖీలు మరచిన వ్యవసాయ శాఖ
- నకిలీ విత్తనాలు, పురుగుమందుల హల్‌చల్
- నిండా మునుగుతున్న అన్నదాతలు

చేను మేస్తున్న కంచె



'నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేసిన డీలర్లపై ఎందుకు క్రిమినల్ కేసులు పెట్టలేదు? తెల్లవారేసరికి వ్యవసాయాధికారుల ఫిర్యాదుతో కేసులు నమోదు కావాలి.

- కర్నూలులో పట్టుబడిన మూడు కంపెనీలపై కొన్ని రోజుల క్రితం స్వయానా ముఖ్యమంత్రి అధికారుల తీరును ఎండగట్టారు.

ఈనాడు డిజిటల్ – కర్నూలు

- జిల్లాలో విత్తన డీలర్లు: 772
- ఎరువులు, పురుగు మందుల దుకాణాలు: 2 వేల వరకు
- ఈ-పాస్ అమలవుతున్నవి: 750
- నమూనాల్లో నాణ్యత లోపం గుర్తించి నమోదు చేసిన కేసులు: 51
- క్రిమినల్ కేసులు: కేవలం 3

లక్షలాది మంది ప్రజలకు తిండి పెట్టే రైతును నకిలీ విత్తనాలు, పురుగు మందులు నట్టేట ముంచుతున్నాయి. అప్పులు తెచ్చి.. కష్టం పొలంపై పెడుతున్న కర్షకులకు తాలు విత్తనాలు, పురుగు చావని మందులతో కన్నీళ్లే మిగులుతున్నాయి. దీనికి కారణం వ్యవసాయ శాఖ అధికారుల విధుల్లో నిండు నిర్లక్ష్యం. అప్పుడప్పుడు విజిలెన్స్ అధికారుల దాడుల్లో అక్రమాలు వెలుగులోకి వస్తున్నా, నకిలీల జోరు ఏమాత్రం తగ్గడం లేదు. ఫలితంగా ఆశల సాగులో పైరు ఎదగకుండా, పురుగులు పచ్చనిమొక్క పసరు పీల్చిపిప్పి చేసి అన్నదాతలను అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నాయి. గ్రామ గ్రామాన ఉన్న వ్యవసాయాధికారులు నిక్కచ్చిగా ఉంటే ఒక్క అవినీతి పురుగు కూడా పుడమిపుత్రుడికి చెరుపు చేయలేదు. కానీ, కంచే చేను మేసిన చందాన వ్యవసాయ శాఖ తీరు ఉండటంతో రూ.కోట్లలో సాగుదారులు ఏటా దోపిడీకి గురవుతున్నారు. ఇటీవల విజిలెన్స్ దాడుల్లో నంద్యాలలో వెలుగుచూసిన నకిలీ ఎరువులు, పురుగుమందులు, అనధికార విత్తనాలే ఇందుకు తార్కాణం.

అధికారి విధులు ఇలా...

వ్యవసాయాధికారులకు విస్తరణ, నిఘా.. ఈ రెండు విధులు కీలకంగా ఉంటాయి. అధికారులు తమ పరిధిలోని లైసెన్స్ దుకాణాలను ప్రతి మూడు నెలలకోసారి తనిఖీ చేయాలి. విత్తనం ఎక్కడ నుంచి తెస్తున్నారనేది ప్రథమంగా విచారణ (మిగతా 2లో)



ఉపాధి పనుల్లో కూలీలు

ఎండిన డొక్కలు..
దక్కని రూకలు

- వేతనాలకు తపాలా తకరారు
- ఏడాది పూర్తయినా చెల్లించని ఉపాధి కూలి
- జిల్లావ్యాప్తంగా నిలిచిన రూ.4.38 కోట్లు

కౌతాళం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణ, ఉపాధి కల్పన, భూగర్భజలాలు, పచ్చదనం పెంపు వంటి సమున్నత లక్ష్యాలతో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలు చేస్తున్నారు. లక్ష్యం గొప్పదే అయినా కూలీలకు వేతనాల పంపిణీ మాత్రం తీరని వ్యథగా మారింది. క్షేత్ర స్థాయిలో పంపిణీ ఆసరాగా చేసుకుని అక్రమార్కులు డబ్బులు (మిగతా 2లో)

చేను మేస్తున్న కంచె

(మొదటిపేజీ తరువాయి) చేయాల్సి ఉంది. విత్తన ప్రణాళిక ప్రకారం ఎంత విత్తనం ఉంది? ఏఏ రైతుల నుంచి తీసుకున్నారు? విత్తన ధ్రువీకరణ చేశారా? లేదా? అని పరిశీలించాల్సి ఉంది. అనుమానం ఉన్న ప్రతి దుకాణం నుంచి విత్తనాలు, పురుగు మందుల నమూనాలు తీసి గుంటూరు ప్రయోగశాలకు పంపాల్సి ఉంటుంది. ఈ నమూనాలకు సైతం జిల్లాకు ప్రతి ఏటా లక్ష్యం విధిస్తారు. నాణ్యత తక్కువ, మిస్ బ్రాండెడ్ అని రుజువైతే ఆ డీలరుపై చర్యలు తీసుకోవాలి. మండల ఏవో పరిధిలో అనధికార వ్యాపారులపై ప్రత్యేక నిఘా ఉంచి సీజన్‌కు ముందే నకిలీలు అరికట్టాల్సి ఉంటుంది. ఇక ప్రాసెసింగ్ ప్లాంట్లను ఏవో, ఏడీ, జేడీఏ రెగ్యులర్‌గా తనిఖీ చేయాల్సి ఉంటుంది. ఈ యూనిట్లలో విత్తనం ఏ రైతుల నుంచి తెచ్చింది? ప్రాసెసింగ్ అయ్యాక మంచి విత్తనం ఎంత? తాలు విత్తనం ఎంత? రికార్డులు నిర్వహణ చేయాల్సి ఉంటుంది. ఈ రికార్డుల పరిశీలన తప్పనిసరి.

తంతుగా తనిఖీలు

బీటీ-3 పత్తి విత్తనం గడ్డి మందుకు తట్టుకునే పత్తి రకం. అయితే ముమ్ముందు వాతావరణ కాలుష్యం, గడ్డి నిరోధక శక్తి పెంచుకునే అవకాశం ఉండటంతో ఈ విత్తనాన్ని ప్రభుత్వం నిషేధించింది. అధికారుల తనిఖీలు సరిగా లేకపోవడంతో మహారాష్ట్ర, తెలంగాణతోపాటు కర్నూలు జిల్లాలో ఈ సాగు ఎక్కువగా జరుగుతూనే ఉంది. అనధికారికంగా జిల్లాలో అమ్మకాలు జరుగుతున్నా, తనిఖీలు చేయాల్సిన అధికారులు బాధ్యత పూర్తిగా మరిచారు. ప్రతి దుకాణం నుంచి ప్రతి నెలా వస్తున్న మామూళ్ల మత్తులో కళ్లప్పగించి చూస్తున్నారు. జూన్, జులై, ఆగస్టు ఖరీఫ్‌కు వచ్చే విత్తనాలు, సెప్టెంబరు, అక్టోబర్, నవంబరులో రబీలో వచ్చే విత్తనాలపై నిఘా కొరవడింది. నమూనాలు తీయడంలోనూ నిర్లక్ష్యం ప్రదర్శించారు.

ఏడాది	నమూనాలు పరీక్షించాల్సిన లక్ష్యం	ప్రయోగశాలకు పంపినవి
2017	50(మిరప విత్తనాలు)	27
	890(ఇతర విత్తనాలు)	826
	ఎరువులు 1110	807
	పురుగు మందులు 645	585

నమోదైన కేసులు: నాణ్యత లేని విత్తనాలు: 38
పురుగు మందులు: 13 కేసులు

పురుగుల మందుల దుకాణం పెట్టడానికి బీఎస్సీ అగ్రికల్చర్‌లో బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ సబ్జెక్టులు చదివినవారై ఉండాలి. లేదా డిప్లమో ఇన్ అగ్రికల్చర్, డిప్లమో ఇన్ హార్టీకల్చర్ పత్రాలు ఉండాలి. ఇవేమీ లేకుండానే అనధికారికంగా పురుగు మందుల దుకాణాలు నిర్వహిస్తున్నా ఆమ్యామ్యాలతో పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కర్నూలు, ఆదోని, నంద్యాలలో విత్తన ప్రాసెసింగ్ యూనిట్లు ఉండగా తనిఖీలు అంతంతమాత్రంగానే జరుగుతున్నాయి

సీఎం ఆదేశాలతోనే కేసులు

అధికారుల తనిఖీలు చేయడం లేదన్న లోపాన్ని ప్రభుత్వమే గుర్తించి గుంటూరు నుంచి రాష్ట్ర టాస్క్‌ఫోర్సు కమిటీలోని ఓ అధికారిని విత్తన తనిఖీలకు పంపారు. గౌతమీ సీడ్స్, శ్రీరామ సీడ్స్, మహాలక్ష్మి సీడ్స్ అనే ఈ మూడు కంపెనీల్లో 41,952 కేజీల(రూ. 4.19 కోట్ల విలువజేసే) బీటీ-3 పత్తి విత్తనాలున్నట్లు గుర్తించారు. నమూనాలు తీసుకుని ఫిక్ టెస్ట్ చేయగా సాయంత్రం బీటీ-3 విత్తనంగా నిర్ధరణ అయింది. అలాంటి నమూనాలు ఓ అధికారి వద్ద ఉంచితే ఆమ్యామ్యాలకై ఆ నమూనాలనే మార్చేశారని తెలుస్తోంది. ఈ విషయం ముఖ్యమంత్రి వరకు వెళ్లి పుడమి పుత్రులను మోసం చేసిన కంపెనీలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నిస్తే అప్పుడు తీరికగా అధికారులు స్పందించారు. జేడీఏ ఫిర్యాదు మేరకు రెండు కంపెనీలపై కర్నూలు నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్, ఒక కంపెనీపై ఉల్లిందకొండ ఠాణాలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.

ధ్రువీకరణపైనా ఆరోపణలు..

దుకాణాల్లో చూపించే విత్తన ధ్రువీకరణ పత్రాలు లంచాలిచ్చి తీసుకొస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కడప, కర్నూలు, అనంతపురానికి కలిపి నంద్యాలలో కార్యాలయం ఉంది. ఈ మూడు జిల్లాలకు ఒకే అధికారి ఉన్నారు. లక్షల ఎకరాల్లో తమ పర్యవేక్షణలోనే పంటలు పండిస్తున్నట్లు ట్యాగ్ ఇచ్చేస్తున్నట్లు పలువురు చెబుతున్నారు. వేరుశనగ విత్తనంలో వందల రకాలున్నా... ఒకటే రకం ఉన్నట్లు ధ్రువీకరణ ఇస్తున్నారు. దీంతో ప్రమాణాలు లేని ఆ నాసిరకం విత్తనాలే చివరకు రైతు దరికి చేరుతున్నాయి. దీంతో నాణ్యమైన పంట చేతికి అందడం లేదు.

ఎండిన డొక్కలు.. దక్కని రూకలు

(మొదటిపేజీ తరువాయి) దండుకుంటున్నారని ఇప్పటివరకు పలు శాఖలు మార్చినా సమస్య తీరలేదు. గతంలో తపాలా శాఖ ద్వారా పంపిణీ చేసిన సమయంలో వేతనాల విషయంలో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వారి నిర్లక్ష్యం కారణంగా కోట్ల రూపాయల వేతనాలు నిలిచిపోయాయి. దీంతో ఏడాదిగా బ్యాంకు ఖాతాల ద్వారా వేతనాలు చెల్లిస్తున్నారు. అప్పట్లో నిలిచిన వేతనాలు సంవత్సరం దాటినా చెల్లించడం లేదు. ఇలా జిల్లావ్యాప్తంగా కూలీలకు అందాల్సిన రూ. 4.38 కోట్లు పంపిణీకి నోచుకోకుండా ఉన్నాయి.

డివిజన్ల వారీగా తపాలా శాఖ వద్ద ఆగిన వేతనాలు

డివిజన్	కూలీలు	ఆధార్ అనుసంధానించని ఖాతాలు	నిలిచిన వేతనాలు రూ.	90 రోజులు దాటిన వారు
ఆదోని	21,842	744	1,65,97,919	21,831
కర్నూలు	27,789	1284	2,21,92,345	27,720
నంద్యాల	11,596	257	50,91,874	10,822

ఆది నుంచి అదే సమస్య

రాష్ట్రంలో 2007లో ఉపాధి పనులు ప్రారంభమైనప్పటి నుంచి కూలీలకు తపాలా శాఖ ద్వారా వేతనాలు అందజేశారు. తపాలా శాఖలో పకడ్బందీ ఖాతాల ఏర్పాటు లేకపోవడంతో బినామీ ఖాతాల పేరిట అక్రమార్కులు దండుకున్నారు. దీంతో 2010లో తపాలా శాఖ నుంచి వేతనాల పంపిణీని రద్దు చేసి ఐదు సంత్సరాల ఒప్పందం మేరకు ప్రైవేటు సంస్థలు అప్పగించారు. వీటిపై సరైన అజమాయిషీ లేకపోవడంతో అక్రమాలు మరింత పెరిగాయి. పరిస్థితి గమనించిన అప్పటి కలెక్టర్ 2013లో దీన్ని రద్దు చేసి తిరిగి 2014లో తపాలా శాఖకు అప్పగించారు. అయినా పరిస్థితిలో పెద్దగా మార్పులేదు. దీంతో ఏడాది క్రితం వేతనాలు నేరుగా కూలీల బ్యాంకు ఖాతాలకు జమా చేసే విధంగా బదిలీ చేశారు.

కారణాలు ఎన్నో.. పరిష్కారం ఎప్పుడో?

ప్రాంతాల వారీగా కారణాలు ఏవైనా జిల్లా వ్యాప్తంగా 61,227 మంది కూలీలకు సంబంధించి రూ. 4.38 కోట్ల వేతనాలు ఏడాదిగా పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో 2,285 మంది కూలీల ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాలేదని గుర్తించారు. కొంతమందికి వేలిముద్రలు నమోదవడం లేదంటూ ఆపారు. చిన్నతుంబళంలో పనులకు వెళ్లని వారికి బినామీ పేర్లతో వేతనాల ఇస్తున్నట్లు గుర్తించి రూ. 45 లక్షల వరకు నిలిపివేశారు. మిగిలిన ప్రాంతాల్లో మాత్రం ఎందుకు నిలిచిపోయాయో అర్థం కాని పరిస్థితి. పలుచోట్ల యంత్రాలు లేవంటూ, డబ్బులు తిరిగి ప్రధాన తపాలా కార్యాలయంలో చెల్లించామంటూ తిప్పుకొంటున్నారు. ఇలా వివిధ కారణాలతో ఏడాదికిపైగా కూలీల వేతనాలు తపాలా శాఖలోనే ఆగిపోయాయి.

ఏడాది దాటింది రూ.8 వేలు ఇవ్వడం లేదు

– కురువ లింగన్న, కౌతాళం



ఉపాధి పనులకు క్రమం తప్పకుండా వెళ్లాను. వేతనాలు మాత్రం ఇప్పుడు ఇస్తాం... అప్పుడు ఇస్తాం అంటు తిప్పుకొంటున్నారు. నేను చేసిన పనికి రూ. 8,945 రావాల్సి ఉంది. కొన్ని నెలలుగా వేలిముద్రలు తీసుకోవడం లేదంటున్నారు. పరిష్కారం మాత్రం ఎవరూ చూపడం లేదు.

తిరిగి తిరిగి అలసిపోయాను

– బెళగల్ ఆంజనయ్య, ఉరుకుంద



ఉపాధి పనులకు వెళితే పూటగడుస్తుందనుకున్నా. వేతనాల కోసం ప్రాధేయపడాల్సి వస్తుందనుకోలేదు. ఆరు వారాలకు సంబంధించి రూ. 2,400 వరకు కూలి రావాల్సి ఉంది. ఉరుకుందలో తపాలా సిబ్బంది ఇళ్లు, కౌతాళం తపాలా కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరిగి తిరిగి అలసిపోయాను. అంతర్జాలంలో డబ్బులు వచ్చినట్లు ఉపాధి అధికారులు చెబుతున్నారు. తపాలా శాఖలో మాత్రం వేతనాలు రాలేదంటున్నారు.

ఎక్కడా ఫిర్యాదు లేదు

– సుబ్రహ్మణ్యం, తపాలా శాఖ ఎస్పీ, కర్నూలు

తపాలా శాఖ ద్వారా నిబంధనల మేరకు వారివారి ఖాతాల నుంచి డబ్బులు చెల్లిస్తాం. వేలిముద్రలు, ఖాతాలకు ఆధార్ అనుసంధానం లేకపోవడంతో వేతనాలు ఆగి ఉండవచ్చు. తపాలా కార్యాలయంలో అన్ని సక్రమంగా ఉన్నా వేతనాలు ఇవ్వలేదన్నట్లు ఎక్కడా ఫిర్యాదులు అందలేదు.

త్వరలో పరిష్కరిస్తాం

– పుల్లారెడ్డి, ఉపాధి పీడీ, కర్నూలు



తపాలా శాఖలో నిలిచిపోయిన వేతనాల సమస్యను వెంటనే పరిష్కరిస్తాం. జిల్లావ్యాప్తంగా తపాలా ద్వారా చెల్లించాల్సిన వేతనాలపై ఫిర్యాదులు ఉన్నాయి. పలుచోట్ల ఆధార్ అనుసంధానం కాకపోవడం, వేలిముద్రలు నమోదవకపోవడం, పలుచోట్ల యంత్రాలు పనిచేయడం లేదని మా సిబ్బంది తెలిపారు. జిల్లా తపాలా అధికారులతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న వేతనాలన్నీ బట్వాడా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం.

కత్తులతో దాడి.. వ్యక్తికి తీవ్రగాయాలు

○ హంద్రీనీవా కాలువలో పడేసి పరారీ ○ ఘటనపై పోలీసుల దర్యాప్తు

పత్తికొండ గ్రామీణ, న్యూస్‌టుడే: పత్తికొండలో మరోసారి కలకలం రేగింది. పత్తికొండ మండలం హోసూరు సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన ఘటనతో అటు ప్రజలు, పోలీసులు ఉలిక్కి పడ్డారు. గ్రామానికి చెందిన నెట్టెప్ప అనే వ్యక్తిపై కొందరు గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. క్షతగాత్రున్ని బంధువులు హుటాహుటిన పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని వాగు సమీపంలో బహిర్భూమికి వెళ్లి వచ్చి రహదారిపై నిల్చొని ఉండగా అటుగా ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు నోట్లో గుడ్డలు కుక్కి ఎత్తుకెళ్లారు. గ్రామానికి సమీపంలోని హంద్రీనీవా కాలువ వద్ద దింపేసి డబ్బుల కోసం వెతికారు. జేబులో ఉన్న రూ. 300 మాత్రం తీసుకొన్నారు. ఆ తర్వాత కత్తితో పొట్టపై పొడిచి హంద్రీనీవా కాలువలోకి తోసేశారు. వారు అక్కడి నుంచి పరారయ్యారు. ఈత రావటంతో కొంతదూరం ఈదుకుంటూ వచ్చి నోట్లో కుక్కిన గుడ్డను తీసేసి బతుకు జీవుడా అనుకుంటూ తిరిగి గ్రామానికి చేరుకున్నాడు. రక్త గాయాలతో ఉన్న అతనిని గుర్తించిన బంధువులు, స్థానికులు చికిత్సకై పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. ఇదిలా ఉండగా ఘటన వివరాలు బాధితుడి నుంచి రాబట్టేందుకు ప్రయత్నించగా అతను పొంతన లేని సమాధానం చెబుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు సీఐ విక్రమసింహా, ఎస్ఐ మధుసూదన్‌రావు కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటన విషయం తెలుసుకున్న పలువురు గ్రామస్థులు అధిక సంఖ్యలో ఆసుపత్రి వద్దకు చేరుకొని బాధితుడిని పరామర్శించారు. సమాచారం తెలుసుకున్న తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కేఈ శ్యాంబాబు, పలువురు నాయకులు ఆసుపత్రి వద్దకు చేరుకొని ఘటనపై ఆరా తీశారు.



చికిత్స పొందుతున్న బాధితుడు



ఘటన వివరాలు తెలుసుకొంటున్న సీఐ విక్రమసింహ

పాదయాత్రతో జగన్‌కు ఒరిగేదేం లేదు

☛ ప్రజలంతా తెదేపా పక్షమే

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: జగన్ పాదయాత్ర వల్ల వైకాపాకు ఒరిగింది ఏమీ లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అన్నారు. గురువారం ఎమ్మిగనూరు జాతరకు వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. జగన్ చేస్తున్న పాదయాత్రతో ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శించారు. ముందు సీబీఐ కోర్టులో కేసులకు ఏం సమాధానం చెపుతారో ఆలోచించుకోవాలన్నారు. కేవలం ఉనికి కాపాడుకోవడం కోసమే పాదయాత్ర చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు జగన్‌పై నమ్మకం పోయిందన్నారు. ఆయన చెబుతున్న నవరత్నాలను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, ప్రజాహిత కార్యక్రమాలతో ప్రజలంతా తెదేపా పక్షానే ఉన్నారన్నారు. ప్రజాసమస్యలు తీర్చాలనే ఉద్దేశంతో జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఆయన వెంట ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ బస్టాండులో ద్విచక్ర వాహనం చోరీ

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని ఆర్టీసీ బస్టాండులో గురువారం ఆర్టీసీ బస్సు డ్రైవరు మల్లికార్జున అనే వ్యక్తికి చెందిన ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. మల్లికార్జున బస్టాండుకు వచ్చి తన హోండా షైన్ ద్విచక్ర వాహనాన్ని(ఏపీ21 ఎక్స్ 9010) బస్టాండు ఆవరణలో ఉంచి లోపలికి వెళ్లి వచ్చే సరికి వాహనం చోరీకి గురైందని బాధితుడు వాపోయారు. ఈ విషయాన్ని స్థానిక రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. కాగా.. ఆదోని ఆర్టీసీ బస్టాండులో ఇటీవల చోరీలు అధికమయ్యాయని ఆర్టీసీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు, ప్రయాణికులు పేర్కొంటున్నారు. బస్టాండులో ఓ కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళ అరెస్టు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో తన ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు గృహ నిర్వాహకురాలు వనితను గురువారం అరెస్టు చేసినట్లు రెండో పట్టణ సీఐ శ్రీనివాసులు తెలిపారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని వనిత ఇంట్లో వ్యభిచారం జరుగుతోందనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఆమెను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని పేర్కొన్నారు. అనంతరం ఆమెను న్యాయస్థానంలో న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చినట్లు తెలిపారు.

జల శాఖలో... సాగని e-త

- ☛ ఆన్‌లైన్ వైపు పడని అడుగులు
- ☛ ఇతర సర్కిళ్లలోనూ అదే పరిస్థితి



కర్నూలులోని సీఈ కార్యాలయం

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల్లో తక్కువ సమయంలో సులభంగా, వేగంగా పాలనా వ్యవహారాలు నిర్వహించేందుకు ఈ-కార్యాలయాలను అమలుచేస్తోంది. ఫలితంగా పారదర్శకతతోపాటు ఉద్యోగుల్లో మరింత బాధ్యత పెరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాదిగా అన్ని కార్యాలయాల్లో ఈ-కార్యాలయం ఏర్పాటుచేసింది. కానీ, జలవనరుల శాఖలోని కొన్ని విభాగాల్లో ఈ-కార్యాలయం ఆశించినస్థాయిలో ముందడుగు వేయడం లేదు. కర్నూలులోని జలమండలి కార్యాలయంతోపాటు.. జిల్లాలోని వివిధ ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయాల్లో అనుకున్నంత వేగంగా ఈ-కార్యాలయం అమలు కావడం లేదు.

18 కంప్యూటర్లకు... 2

నగరంలోని జలమండలి కార్యాలయంలో ఎస్‌ఈతోపాటు ఉప ఎస్‌ఈ, ఇద్దరు డీఈఈలు, ఆరుగురు ఏఈఈలు, ఇతర సిబ్బంది 40 మంది వరకు ఉన్నారు. ఈ కార్యాలయంలో కనీసం 20 కంప్యూటర్లు, స్కానర్లు, ప్రింటర్లు అవసరం. కానీ, కేవలం రెండు కంప్యూటర్లతో ఈ-కార్యాలయం నత్తనడకన సాగుతోంది. కనీసం 10 కొత్త కంప్యూటర్లు, ఇతర సామగ్రి ఏర్పాటుచేయడంతోపాటు.. నెట్ వసతి ఉంటే తప్ప ఈ-కార్యాలయం అమలు చేసేందుకు అవకాశముండదని జలమండలి కార్యాలయం ఉద్యోగులు చెబుతున్నారు. గత ఏడాదికాలంగా కొత్త కంప్యూటర్ల కోసం ప్రతిపాదనలు పంపినా.. ఇంతవరకు మంజూరుకాకపోవడంతో.. వాటికోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. దీంతో ఉన్న రెండు కంప్యూటర్ల ద్వారా పనులు నిర్వహించుకోవాల్సి వస్తోందని ఉద్యోగులు చెబుతున్నారు. కాని పక్షంలో దస్త్రాలను మాన్యువల్‌గా తయారు చేస్తున్నామని చెబుతున్నారు.



అటకెక్కిన కంప్యూటరు



జలమండలి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఇంజినీర్లు

ఇతర సర్కిళ్లలో కూడా ఇదే పరిస్థితి..

జిల్లా జలవనరుల శాఖ పరిధిలో కర్నూలులో సర్కిల్ కార్యాలయం, హంద్రీనీవా సర్కిల్‌తోపాటు రెండు డివిజన్లు, నంద్యాలలో ఎస్‌ఆర్‌బీసీ 1, 2, తెలుగుగంగ సర్కిల్ కార్యాలయాలున్నాయి. వీటిలో అధికశాతం కంప్యూటర్ల కొరత వల్ల ఈ-కార్యాలయం ప్రగతి సాధించడం లేదు. కంప్యూటర్ల కొరత వల్ల.. సాధారణ పనులు కూడా జరగని పరిస్థితి నెలకొందని ఉద్యోగులు చెబుతున్నారు.

సీఈ కార్యాలయంలో.. పూర్తిస్థాయిలో

కర్నూలులోని సీఈ కార్యాలయంలో ఈ-కార్యాలయం పూర్తిస్థాయిలో అమలవుతోంది. ఇక్కడ సీఈ నుంచి కిందస్థాయి ఉద్యోగి వరకు ఈ-కార్యాలయ ద్వారా దస్త్రాలు పంపుతున్నారు. కార్యాలయంలో అన్ని సెక్షన్ల ఉద్యోగులకు కంప్యూటర్లు ఉండటం వల్ల.. తక్కువ సమయంలో సులభంగా దస్త్రాలు పంపేందుకు అవకాశమేర్పడుతోందని చెబుతున్నారు. జిల్లాకేంద్రమైన సీఈ కార్యాలయంలో ఈ-కార్యాలయం పూర్తిస్థాయిలో అమలు కావడం హర్షణీయం.



ఈ.కార్యాలయం ద్వారా దస్త్రాలు పంపుతున్న మహిళా ఉద్యోగి

ఈ-కార్యాలయం అమలు చేస్తాం..

- సి.నారాయణరెడ్డి, సీఈ, జలవనరుల శాఖ, కర్నూలు



జలవనరుల శాఖలోని అన్ని విభాగాల్లో ఈ-కార్యాలయం అమలు చేస్తాం. ఇప్పటికే సీఈ కార్యాలయంలో దస్త్రాలన్నీ ఆన్‌లైన్‌లోనే పంపుతున్నాం. కొన్ని సర్కిళ్లలో అమలు చేయాల్సి ఉంది. కంప్యూటర్లు ఇతర పరికరాల ఏర్పాటు చేస్తాం. దీనివల్ల తక్కువ సమయం, సులభంగా పనులు చేసేందుకు వీలవుతుంది.



జడ్పీ ఛైర్మన్ రాజశేఖర్‌ను పూలమాలతో సత్కరిస్తున్న జడ్పీ సీఈవో ఈశ్వర్ తదితరులు

సీఎం ఆశయాలు నెరవేర్చేందుకు కృషి

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే : కర్నూలు జిల్లాను పారిశ్రామికవాడగా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని, తనకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ)లో సభ్యుడిగా స్థానం కల్పించడంతో అది నెరవేరుతుందని జడ్పీ ఛైర్మన్ మల్లెల రాజశేఖర్ అన్నారు. పీసీబీలో సభ్యుడిగా రాజశేఖర్‌ను నియమించడం పట్ల జడ్పీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఆయన్ను గురువారం నగరంలో కలసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే ఓర్వకల్లు మండలంలో మెగా సోలార్ పార్కు ఏర్పాటైందని చెప్పారు. దీంతోపాటు సిమెంటు పరిశ్రమలు, డీఆర్‌డీవో, జూపాడుబంగ్లా మండలం తంగడంచ వద్ద మెగా ఫుడ్ పరిశ్రమ ఏర్పాటవుతోందని తెలిపారు. కొత్త పరిశ్రమల స్థాపనకు విధిగా కాలుష్య నియంత్రణ మండలి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని, మండలిలో సభ్యుడిగా సీఎం తనకు అవకాశం ఇవ్వడం వల్ల జిల్లాలో కొత్త పరిశ్రమలను సులభంగా తీసుకొచ్చేందుకు అవకాశముంటుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. జడ్పీ ఛైర్మన్‌ను అభినందించిన వారిలో జడ్పీ సీఈవో బీఆర్ ఈశ్వర్, డిప్యూటీ సీఈవో ప్రతాపరెడ్డి, గణాంక అధికారి భాస్కరనాయుడు, జడ్పీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దస్తగిరిబాబు తదితరులు ఉన్నారు.

బ్యాడ్మింటన్‌లో ఆదోని క్రీడాకారుల ప్రతిభ



బహుమతులు అందుకుంటున్న క్రీడాకారులు

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఎమ్మిగనూరులో శ్రీనీలకంఠేశ్వరస్వామి జాతర సందర్భంగా జరిగిన ఆదోని డివిజన్ స్థాయి డబుల్స్ బ్యాడ్మింటన్ పోటీలో ఆదోని క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. ఆదోని ఇండోర్ స్టేడియానికి చెందిన మున్సిపల్ ఉపాధ్యాయుడు నాగరాజు, ఆదోని మూడో పట్టణ కానిస్టేబుల్ ఎలిషాలు.. ఎమ్మిగనూరుకు చెందిన షఫ్రాల్, ప్రవీణ్ జోడీలపై విజయం సాధించినట్లు క్రీడాకారులు తెలిపారు. విజేతగా నిలిచిన క్రీడాకారులకు ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనరు రఘునాథ్‌రెడ్డి తెలిపారు. పోటీల్లో ఆదోని ఇండోర్ స్టేడియం ఆటగాళ్లు రాము, ఖలీల్, అంజి, ఆనందలు పాల్గొని ప్రతిభ చూపారు.

మరుగుదొడ్ల నిర్మాణంలో 'మామూళ్ల' కంపు

- లబ్ధిదారుల నుంచి నగదు వసూళ్లపై ఫిర్యాదులు
- టోల్‌ఫ్రీ నంబరు ఏర్పాటు

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే : ప్రభుత్వ లక్ష్యాన్ని కొందరు ఉద్యోగులు సొమ్ము చేసుకుంటున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. జిల్లాలో ఈ నిర్మాణాల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని అధికారులు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలుస్తోంది. జిల్లాలోని కొన్ని మండలాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది కొందరు లబ్ధిదారుల నుంచి మామూళ్లు వసూలు చేస్తున్నారనే విమర్శలున్నాయి. ఇటీవల ఓ మండలంలో ఒక ఇంజినీరు ఎం.బుక్‌లో రికార్డు చేసినందులకుగాను లబ్ధిదారుల నుంచి రూ.1000 లంచం అడిగినట్లు తెలిసింది. ఆ మండలం, గ్రామం వివరాలను గోప్యంగా ఉంచారు. శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని ఓ ఎంపీడీవో వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు, బిల్లులు రికార్డు, బిల్లు మంజూరుకు లబ్ధిదారుల నుంచి సొమ్ము వసూలు చేస్తున్నట్లు జిల్లా కేంద్రానికి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో జిల్లాలోని అన్ని మండలాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

టోల్‌ఫ్రీకి తెలపండి

గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం, తాగునీరు, వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఈవోఆర్డీలతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి తెలియజేయొచ్చని డీపీవో బి.పార్వతి ఒక ప్రకటనలో తెలిపారు. 08518-277278 నంబరుకు ఫోన్ చేసి సమస్యలు, ఫిర్యాదు చేయొచ్చన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి ఎం.బుక్ రికార్డు చేసేందుకు సొమ్ము అడిగినా.. ఇతరత్రా ఇబ్బందులకు గురిచేసినా, పనులు ఆలస్యంగా చేసినా తమ కార్యాలయానికి తెలపాలని కోరారు. లబ్ధిదారుల వివరాలు, పేర్లు గోప్యంగా ఉంచుతామని, విచారణ జరిపి కఠినచర్యలు తీసుకుంటామని డీపీవో స్పష్టం చేశారు.



వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలిస్తున్న అధికారులు

'జన్మభూమి-మా ఊరు'ని విమర్శిస్తే తల్లిని దూషించినట్లే

- నల్లవాగుపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

-ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి

పత్తికొండ గ్రామీణ, న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ తెదేపా ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే కొందరు నాయకులు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అన్నారు. పత్తికొండ మండలంలోని నలకదొడ్డిలో గురువారం జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత గ్రామానికి వెళ్లే నల్లవాగుపై రూ.6.45 కోట్లతో చేపట్టే వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం వల్ల అనేక సమస్యలు పరిష్కారమవుతున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందికి పింఛన్లు, పక్కా గృహాలు, రేషన్‌కార్డులతోపాటు చంద్రన్న బీమా పథకం కింద వేలాది మందికి లబ్ధి చేకూర్చుతున్నామన్నారు. నిత్యం ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి జరుగుతుంటే విపక్ష నాయకులు విమర్శించడం సిగ్గు చేటన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని విమర్శిస్తే కన్న తల్లిని దూషించినట్లేనన్నారు.

హంద్రీనీవా నుంచి చెరువులకు నీరు నింపే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తామన్నారు. పత్తికొండ నియోజకవర్గంలోనే నలకదొడ్డి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిద్దేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామన్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవటంలో గ్రామ సర్పంచి లోక్‌నాథ్ సఫలీకృతుడయ్యాడన్నారు. రైతు బంధు పథకం కింద రైతులకు ట్రాక్టర్లు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, చిన్నారులకు అందించే బాలామృతం ప్యాకెట్లను అందజేశారు. గర్భిణులకు జరిగిన సీమంతం కార్యక్రమంలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. గ్రామ సర్పంచి బత్తిన లోక్‌నాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కేఈ శ్యాంబాబు, నాయకులు బత్తిన వెంకటరాముడు, సాంబశివారెడ్డి, ఆర్డీవో ఓబులేసు, ఆయా శాఖల అధికారులు విజయ, శ్రీదేవి, రమణారావు, కబీరు, నాయకులు రామానాయుడు, చౌదరి, స్థానిక నాయకులు హరివర్ధన్, దయానంద్, రఘుశేఖర్, రంగన్న, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రైతు బంధు పథకం కింద రైతులకు ట్రాక్టర్లు పంపిణీ

శ్రీశైలం

నివాస గృహాల తొలగింపు

శ్రీశైలం, న్యూస్‌టుడే: శ్రీశైలమహాక్షేత్రంలోని దేవస్థానం అన్నదాన భవనం వెనక భాగాన రహదారి విస్తరణలో భాగంగా అటువైపు ఉన్న సుమారు పదహైదు నివాస గృహాల ముందు భాగాలను గురువారం జేసీబీతో దేవస్థానం రెవెన్యూ అధికారులు తొలగించారు. ఇందులో కొన్ని గృహాలు పూర్తిగా పోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

హిజ్రాల సంక్షేమానికి కృషిచేయాలి

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వం హిజ్రాల సంక్షేమానికి కృషి చేయాలని మేరీబా సంస్థకు చెందిన హిజ్రాలు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డికి గురువారం వినతి పత్రం సమర్పించారు. పింఛన్‌తో పాటు ఇళ్ల స్థలాలు, ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేసి వాటిని నిర్మించి ఇవ్వాలని కోరారు. సీఎం నియోజకవర్గానికి రానున్న సందర్భంగా తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

నారి.. వేధింపులపై మోగించాలి భేరి



జనవాణి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే : ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు.. కళాశాలలు.. పాఠశాలలు.. అక్కడ ఇక్కడ అన్న తేడా లేకుండా మహిళలపై వేధింపులకు అడ్డూఅదుపు లేకుండాపోతోంది. పైఅధికారులు, సహోద్యోగులు.. అధ్యాపకులు.. ఉపాధ్యాయులు.. ఇలా వివిధ రూపాల్లో మృగాళ్లు రెచ్చిపోతున్నారు. బాధిత మహిళలు ధైర్యంగా ప్రతిఘటించడం, ఫిర్యాదు చేయడం ద్వారా వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేయవచ్చని పలువురు ఉద్యోగినులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించాలని అవసరం ఉందని పేర్కొంటున్నారు. అధికారులు, సహోద్యోగుల నుంచి వేధింపులు ఎదురయితే ఎవరికీ భయపడకుండా బహిరంగంగా బయటకు వచ్చి ఫిర్యాదు చేయాల్సిందిగా వీరు సూచిస్తున్నారు. ఇటీవల గజల్ శ్రీనివాస్ ఉదంతంలో ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేసిన యువతిని ప్రశంసిస్తున్నారు. ఈ అంశంపై 'న్యూస్‌టుడే' జనవాణి.

మహిళా ఉద్యోగులు అడ్డుకోవాలి

- సాయి సింధు, పర్యావరణ ఇంజినీరు



మహిళా ఉద్యోగులు పని చేసే కార్యాలయాల్లో అధికారులు, సహోద్యోగుల నుంచి వేధింపులు ఎదురయితే భయపడకుండా అడ్డుకోవాలి. తమకు జరిగిన అవమానం, వేధింపులపై ఉన్నతాధికారులకు వెంటనే ఫిర్యాదు చేయాలి. ఎవరికీ చెప్పకుండా లోలోపలే బాధపడితే వేధింపులు పెరుగుతాయే తప్ప తక్కువ కాదు. వేధింపులు సహించకుండా ధైర్యంగా ముందుకు వెళ్లాలి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో లైంగిక వేధింపులపై ఫిర్యాదులు, విచారణకు ప్రభుత్వం పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేసింది. వీటిని సద్వినియోగం చేసుకోవాలి.

విద్యార్థినులకు అవగాహన కల్పించాలి

- నాగలక్ష్మి, మహిళా సాధికార విభాగం సమన్వయకర్త



ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాల్లో ఉద్యోగినులు, కళాశాలల్లో విద్యార్థినులపై రోజురోజుకు వేధింపులు పెరుగుతున్నాయి. పని చేసే ప్రదేశంలో లైంగిక వేధింపులు ఎదురయితే ఎలా ఎదుర్కోవాలనే అంశంపై అవగాహన కల్పించాలి. మహిళలకు అండగా నిలిచే చట్టాలపై చైతన్యం తీసుకురావాలి. తమకు జరిగిన అన్యాయాన్ని ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేస్తే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగవు.



బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకుంటే భయపడతారు

- సుమతి, ప్రధానోపాధ్యాయురాలు

బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారులు బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకుంటే మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృత్తం కావు. మరికొందరు ముందుకు వస్తారు. విచారణ పేరుతో కాలయాపన చేయడం వల్ల కేసులు నీరుగారుతున్నాయి. గజల్ శ్రీనివాస్ ప్రముఖలయితే ఒత్తిళ్లు, బెదిరింపులతో బాధితులు వెనకడుగు వేసే అవకాశం ఉంది. ఇలాంటి కేసుల్లో ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుంటే మహిళల్లో మనోస్థైర్యం పెరుగుతుంది. భరోసా కలుగుతుంది.

కఠినమైన శిక్షలు

-శశికళ, ఎంపీడీఓ



ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పని చేసే ఉద్యోగులపై వేధింపులు అధికమయ్యాయి. కొందరు మహిళలు ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారు. ఎక్కువ మంది భయపడి మౌనంగానే భరిస్తున్నారు. వేధింపులకు పాల్పడిన అధికారులు, సహోద్యోగులకు కఠినమైన శిక్షలు వేయాలి. బాధ్యులకు శిక్షలు పడితే మరికొందరు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తారు. వేధింపులు చేస్తే న్యాయం జరుగుతుందనే నమ్మకం కలుగుతుంది.

కుటుంబ సభ్యుల భరోసా తప్పనిసరి

- రజినీబాయి, ఉప ఖజానాధికారి



ఆధునిక కాలంలో ఉద్యోగం చేస్తున్న మహిళల సంఖ్య పెరుగుతోంది. మహిళా ఉద్యోగులకు కుటుంబ సభ్యుల భరోసా తప్పనిసరిగా కావాలి. ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు, కార్యాలయంలో అధికారులు, ఉద్యోగుల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి.

మహిళా ఉద్యోగులు ఎవరిపైనైనా అనుమానం వ్యక్తం చేసిన వెంటనే కుటుంబ సభ్యులు స్పందిస్తే వేధింపులు, సతాయింపులు ఉండవు.

పెద్దదేవళాపురంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

పెద్దదేవళాపురం (బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ, బాదుల్లాస్వామి జాతర సందర్భంగా మండలంలోని పెద్దదేవళాపురంలో బాలసాయి సీడ్స్ అధినేత కృష్ణానాయక్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెంకటరమణ, పెద్దస్వామిలు తెలిపారు.

సీజనల్ వసతిగృహం ప్రారంభం

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజల పిల్లల చదువునకు చేయూతనిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీజనల్ వసతి గృహం ఏర్పాటు చేసిందనీ సెంట్రల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, తెదేపా నాయకులు తబ్రేష్‌లు పేర్కొన్నారు. ఆత్మకూరులోని సెంట్రల్ పాఠశాల సమీపంలో గురువారం సీజనల్ వసతిగృహాన్ని ప్రారంభించారు.

6న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 6న ప్రాంగణ ఎంపికలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు లత తెలిపారు. జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీ లిమిటెడ్ వారు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కోసం ఇంటర్, డిగ్రీ చదువుకున్న యువకులకు మౌఖిక పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

రైతుల పోరాట ఫలితమే సిద్ధాపురం ఎత్తిపోతలు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు, పాములపాడు, కొత్తపల్లి మండలాల రైతుల పోరాట ఫలితమే సిద్ధాపురం ఎత్తిపోతల పథకం కల సాకారమవుతుందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, సీఐటీయూ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏసురత్నం, రణధీర్‌లు పేర్కొన్నారు. గురువారం ధనుంజయ హాలులో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. సిద్ధాపురం పనులు సర్వే ప్రారంభించిన సమయంలో డివిజన్ నాయకులు హనుమన్న, రామకృష్ణల ఆధ్వర్యంలో ఉద్యమం చేసినట్లు గుర్తు చేశారు.

విద్యార్థుల చదువుకు చేయూతనిస్తా: హరినాథ్

వేల్పనూరు(వెలుగోడు),న్యూస్‌టుడే: పదిలో ప్రతిభ చాటి ఇంటర్ చదువుకునేందుకు ఆర్థిక స్థోమతలేని నిరుపేద విద్యార్థులకు ఫీజులు చెల్లించి చేయూత నిస్తానని నంద్యాల రోటరీక్లబ్ అధ్యక్షుడు హరినాథ్ పేర్కొన్నారు. గురువారం వేల్పనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నంద్యాల రోటరీక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు క్రీడాదుస్తులను పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ పదిలో 9.5 జీపీఏ సాధించిన వారికి రూ. 1,000, 9.0 జీపీఏ పాయింట్లు సాధించిన వారికి రూ.500 నగదు పారితోషికం అందిస్తామన్నారు.



ధర్నా చేస్తున్న విద్యార్థులు

బస్సు సర్వీసు కోసం విద్యార్థుల ధర్నా

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే : పట్టణ శివారులో డిగ్రీ కళాశాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ ప్రధాన కార్యదర్శి శివశంకర్, అధ్యక్షుడు దినేష్‌లు డిమాండు చేశారు. గురువారం ఆర్టీసీ డిపో ఎదుట డిగ్రీ విద్యార్థులతో ఆర్టీసీ బస్టాండు ఎదుట ధర్నా నిర్వహించారు. శివశంకర్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల ఆత్మకూరుకు మూడు కిలోమీటర్ల దూరం ఉందనీ, జన సంచారం లేక విద్యార్థినీ,విద్యార్థులు భయ పడుతున్నారని తెలిపారు.



నూతన కమిటీ సభ్యులు

సున్నిపెంట గ్రామాబివృద్ధి నూతన కమిటీ ఎంపిక

సున్నిపెంట సర్కిల్ న్యూస్‌టుడే: సున్నిపెంట గ్రామాభివృద్ధి సేవా సంఘం నూతన కమిటీ ఎంపిక గురువారం స్థానిక కల్యాణ మండపంలో జరిగింది. సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తుల కోటేశ్వరరావు అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవాధ్యక్షుడు సోమశేఖరరెడ్డి, అధ్యక్షుడు పడమటి కృష్ణయ్య, కార్య నిర్వాహక అధ్యక్షుడిగా వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి కోట జాకోబ్, కోశాధికారి బి.దేవసహాయం, న్యాయ సలహాదారు మెహన్‌లతో పాటు మరి కొందరిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు. ఈకార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు జీవరత్నం, బక్కన్న, చెన్నయ్య, ఇస్మాయిల్, ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.

చదువు... ఆటలు విద్యార్థి జీవితంలో ప్రధాన ఘట్టాలు

తిమ్మాపురం, (మహానంది), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి జీవితానికి ఆసక్తిగా చదువడం, ఆటల్లో ప్రతిభలను కనబరుచడం వంటివి ప్రధాన ఘట్టాలని నంద్యాల జోన్ జోనల్ గేమ్స్ ఛైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.బంగారెడ్డి పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం యం. తిమ్మాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వవిద్యార్థి, కర్నూలు ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ ఎస్.విజయ శంకర్ సహకారంతో గురువారం క్రీడా విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని, గ్రామంలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. జోనల్‌గేమ్స్ కార్యదర్శి పీవీ రాఘవయ్య, నంద్యాల మున్సిపల్, బండిఆత్మకూరు మండలం ఈర్నపాడు జడ్పీ ఉన్నత పాఠశాల పీడీలు శివకుమార్, రవికుమార్‌లతో పాటు తిమ్మాపురం పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



నంద్యాలజోనల్ గేమ్‌లో కబడ్డీ ఛాంపియన్‌గా నిలిచిన తిమ్మాపురం జట్టుతో ఉపాధ్యాయ బృందం



పి.ఓ. రామశేషును కలసిన ఉపాధి పొందిన నిరుద్యోగులు

చెంచులకు ఉద్యోగాలు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: సున్నిపెంటలోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో చెంచు నిరుద్యోగుల ఉపాధి కల్పన కోసం 24 మందిని హైదరాబాదు పంపుతున్నట్లు గురువారం ఐ.టి.డి.ఏ. ప్రాజెక్టు అధికారి రామశేషు తెలిపారు. చెంచు నిరుదోగ్యులకు ఉపాధి కల్పన కోసం యూత్ ట్రైనింగ్ సెంటర్ లో సీడ్యాప్ రిటైల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కోర్సులో శిక్షణ పొందిన 24 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాద్‌లోని రెడ్ క్రాస్ ఫినిషింగ్ స్కూల్‌కు పంపుతున్నట్లు ఆయన చెప్పారు.

శ్రీశైలం

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి జగన్నాథరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలురోన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఖోఖో క్రీడలను ఆయన ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు సక్కునాయక్, మినీ స్టేడియం పర్యవేక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

గ్రామాభివృద్ధికి పాటుపడాలి

బోయరేవుల (వెలుగోడు), న్యూస్‌టుడే: అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ గ్రామాల్లో అభివృద్ధికి పాటుపడాలని గుంటూరు రేంజ్ డీఐజీ, ప్రత్యేకాధికారి గోపాల్‌రావు పేర్కొన్నారు. గురువారం బోయరేవులలో అధికారులు జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకుని పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. గ్రామాల్లో కలిసి మెలిసి ఉండి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు విద్యుత్తు సిబ్బందిపై ఫిర్యాదు చేశారు. తమ వద్ద డబ్బులు తీసుకుని నేటి వరకు సమస్యలు పరిష్కరించలేదని అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి లాలాలజపతిరావు, ఎంపీపీ అన్నారపు సీతమ్మ, తహసీల్దారు శ్రీనివాస గౌడు, ఎంపీడీఓ శివనాగప్రసాదు, ఏఓ సునీత, ఎంఈఓ బ్రహ్మానాయక్, ఈఓ ఆర్డీ వెంకటరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుంటూరు రేంజ్ డీఐజీ గోపాల్‌రావు

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందని తహసీల్దారు సుధాకరు తెలిపారు. గురువారం మండలంలోని పెద్దదేవళాపురం, భోజనం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఉపకార వేతనాలు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఎన్టీఆర్ విదేశీ విద్య పథకాన్ని కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు స్ప్రేయర్లు, చంద్రన్న బీమా పథకం కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్పీడీఓ సుబ్బమ్మ, ఏఓ నాగేశ్వర రెడ్డి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

బొల్లవరం, (మహానంది), న్యూస్‌టుడే: ఆర్థికంగా, సామాజిక వెనుకబాటును విద్యతోనే అధిగమించడం సాధ్యమవుతుందని మండల నోడల్ అధికారి బ్రహ్మం పేర్కొన్నారు. మహానంది మండలం ఉల్లిగడ్డల బొల్లవరంలోని గ్రామచావిడిలో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని సర్పంచి శెట్టివెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ పోసపోయిన సులోచనల అధ్యక్షతన నిర్వహించారు. తహసీల్దార్ సుబ్బరాయుడు, ఎంపీడీఓ నరసింహులు, ఎంఈఓ రామసుబ్బయ్య, డాక్టర్ చంద్రశేఖర్, గ్రామ ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

ఆత్మకూరు గ్రామీణ: అధికారులు సమన్వయంతో బాధ్యతగా పనిచేస్తూ సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో గురువారం అధికారుల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సభలో ఎలాంటి లోటుపాట్లు కాని, పొరపాట్లు కాని జరుగకుండా ఉండేలా అన్ని శాఖల అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. నోడల్ అధికారి సత్యరాజు, ఎంపీడీఓ శశికళ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు

సిద్ధాపురం ఎత్తిపోతల పథకం దశాబ్దాల కల

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ఈ ప్రాంత రైతాంగం దశాబ్దాల కల అని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. పట్టణంలోని 5వ వార్డులో జన్మభూమి మన ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నగర పంచాయతీ ఛైర్మన్ నూర్ మహమ్మద్ జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి బుడ్డా వెంగళరెడ్డి హయాంలోనే ఈ పథకం ప్రాధాన్యతను ప్రతిపాదించారని తన అన్న బుడ్డా సీతారామిరెడ్డి హయాంలోనూ అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు సర్వేకు ఆదేశించారని తెలిపారు. సీఎం మెచ్చుకునేలా రైతులు, ప్రజలు భారీగా తరలిరావాలన్నారు. కమిషనర్ రమేష్‌బాబు, వివిధ శాఖల అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే, ఛైర్మన్ నూర్‌మహమ్మద్ తదితరులు

చెంబుకు శవయాత్ర

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్న సందేశంతో ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు తహసీల్దారు సుధాకరు, ప్రిన్సిపల్ సుంకన్న ఆధ్వర్యంలో విద్యార్థులు వినూత్న రీతిలో ర్యాలీ నిర్వహించారు. చెంబుకు శవయాత్ర పేరుతో వారు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి బండిఆత్మకూరులోని పలు వీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పాడెను తయారు చేసి దానిపై చెంబును ఉంచి శవయాత్ర పేరుతో బొరుగులు చల్లుతూ నిర్వహించిన ఈ ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. పౌరకలు చేతపట్టి వీధులను తహసీల్దారుతో పాటు ఇతర సిబ్బంది శుభ్రం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్డి మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

తిమ్మాపురం/మహానంది, న్యూస్‌టుడే: 2018 మార్చి నాటికి స్వచ్ఛాంధ్ర సాధనే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని నంద్యాల రామకృష్ణా డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల అధికారులు వెంకటేశ్వర్లుగౌడు, రమణమ్మలు పేర్కొన్నారు. మహానందితోపాటు ఎం.తిమ్మాపురం గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలకు అనుసంధానంగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సున్నిపెంట సర్కిల్ న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేలా పని చేస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం లింగాలగట్టులో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జనకు ప్రజలు దూరంగా ఉండాలని వైద్యాధికారులు సోమశేఖరయ్య, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ లావణ్యలు సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజలి ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు.

సున్నిపెంట సర్కిల్ న్యూస్‌టుడే: బహిరంగ మల విసర్జనను నిర్మూలించాలని నినాదాలు చేస్తూ గురువారం సున్నిపెంటలో విద్యార్థులు ర్యాలీ చేశారు. మహాత్మా జ్యోతి బాపులే పాఠశాల నుంచి వెస్టర్న్ కాలనీ, రింగ్ పార్కు, బస్టాండ్, స్టోర్ సెంటర్ మీదుగా పలు కాలనీల్లో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. డీపీవీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాజెక్టు హైస్కూల్, విస్డమ్ ఉన్నత పాఠశాలతో పాటు తహసీల్దారు శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దారు రాజేంద్రసింగ్, ప్రధానోధ్యాయులు జవహర్, శ్రీనివాసులరాజు, రెవెన్యూ, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



వినూత్న రీతిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



తిమ్మాపురం ఆసుపత్రి ఆవరణలో శ్రమదానం

ఎంసీఐ బృందం విస్తృత తనిఖీ

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు వైద్య కళాశాలలోని జనరల్ సర్జరీ, రేడియాలజీ విభాగాలను మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు గురువారం పరిశీలించారు. రేడియాలజీ విభాగాన్ని డాక్టర్ నయనా మన్నన్, జనరల్ సర్జరీ విభాగాన్ని డాక్టర్ మోహన్ మిశ్రా తనిఖీ చేశారు. రేడియాలజీ విభాగంలో ఎక్స్‌రే, ఎంఆర్ఐ, సీటీ స్కానింగ్ కేంద్రాలను పరిశీలించి పీజీ సీట్లకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అని చూశారు. గతంలో ఈ విభాగంలో 5 సీట్లు ఉండగా ప్రస్తుతం 7కు పెరిగింది. వీరి వెంట రేడియాలజీ విభాగం వైద్యులు, జనరల్ సర్జరీ విభాగం వైద్యులు ఉన్నారు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



టీబీ డ్యాం నుంచి నీరు విడుదలయ్యేనా?

లేఖలతోనే సరి..

ఆయకట్టు ముక్తసరి

◆ 1.45 లక్షల ఎకరాల ఆయకట్టుపై నీలినీడలు ◆ ఆందోళనలో అన్నదాతలు


కేసీ ఆయకట్టు పరిధిలో చివరి దశలోని పంటలు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : తుంగభద్ర జలాశయం నుంచి కేసీ నీటి వాటా కోసం కుస్తీలు పడాల్సి వస్తోంది. వాస్తవానికి మన వాటా కింద 5. 370 టీఎంసీల నీటిని విడుదల చేయాల్సి ఉంది. ఈ మేరకు జిల్లా జలవనరుల శాఖ అధికారులు ఈఎన్‌సీకి ఇప్పటికే మూడు లేఖలు పంపినా స్పందన కరవవుతోంది. జలవనరులశాఖ ఈఎన్‌సీ టీబీ బోర్డుకు నీరు విడుదల చేయాలని అధికారికంగా లేఖ పంపితే తప్ప కేసీ నీటి వాటా విడుదలకు అవకాశముండదు. జలమండలి అధికారులు ప్రభుత్వానికి లేఖలు పంపడం తప్ప ఏమీ చేయలేని స్థితిలో ఉన్నారు. కేసీ కాల్వ కింద జిల్లాలో 1.45 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగులో ఉన్నాయి. వీటికి ఫిబ్రవరి వరకు నీటి అవసరం ఉంది. టీబీ డ్యాం నుంచి నీటిని విడుదల చేయించడంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు శ్రద్ధ చూపడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రైతుల ఆందోళన, ఆవేదనను దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం స్పష్టమైన ప్రకటన ఇవ్వాల్సి ఉంది.

తాత్కాలిక ఉపశమనం

పంటలకు నీరు అందే విషయంలో స్పష్టత లేకపోవడంతో రైతులు ఎక్కడ ఆందోళన చేపడుతారోనన్న ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం తాత్కాలిక ఉపశమనం కింద కొంత నీటిని విడుదల చేసింది. గత నెల 31వ తేదీ నుంచి సుంకేసుల నుంచి 505 క్యూసెక్కులు, ముచ్చుమర్రి నుంచి 1,100 క్యూసెక్కులకు మించి అందడంలేదని, మల్యాల నుంచి ఒక పంపు ద్వారా 400 క్యూసెక్కులు వస్తున్నాయని, ఈ నీరు ఆశించిన రీతిలో పంటలకు సరిపోవడం లేదని రైతులు చెబుతున్నారు. సుంకేసుల నుంచి 20 కి.మీ. వరకు 3,600 ఎకరాల్లో సాగు చేసిన పంటలకు నీరు అత్యవసరంగా ఉందని, ఫిబ్రవరి నెలాఖరునీటిని విడుదల చేయాలని కర్నూలు గ్రామీణ మండల రైతులు ఎస్ఈ శ్రీరామచంద్రమూర్తికి విన్నవించారు. సుంకేసులలోని నీటిని తాగునీటి కోసం నిల్వ చేయాల్సి ఉండడంతో మరో 2 రోజుల్లో నీటి విడుదల నిలిపేస్తే తమ పంటల పరిస్థితి ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం సుంకేసుల జలాశయంలో 0.900 టీఎంసీల నీరు నిల్వ ఉంది. టీబీ డ్యాం నుంచి నీటి విడుదల చేస్తారన్న గట్టి నమ్మకంతోపాటు అక్కడినుంచి నీరు విడుదలైతేనే సుంకేసుల నుంచి కేసీకి నీటిని విడుదల చేస్తారు. కానీ ఆ భరోసా ప్రశ్నార్థకంగా మారుతోంది.

మా ప్రయత్నాలు చేస్తున్నాం
- పి.శ్రీరామచంద్రమూర్తి, ఎస్ఈ, జలమండలి, కర్నూలు



తుంగభద్ర జలాశయంలోని కేసీ నీటి వాటా 5.370 టీఎంసీలను రాబట్టుకునేందుకు మావంతు ప్రయత్నాలు చేస్తున్నాం.. ఇప్పటికే మూడుసార్లు ఈఎన్‌సీకి లేఖ రాశాం. దీంతోపాటు ఈరోజు ఈఎన్‌సీతో చరవాణిలో మాట్లాడి ఇక్కడి పరిస్థితిని వివరించాం. కేసీ ఆయకట్టు కింద రైతుల ఇబ్బందులు, నీటి అవసరాలను తెలియజేశాం. ఇదే అంశాన్ని కలెక్టరు, సీఈలకు కూడా తెలిపాం.

◆ టీబీ డ్యాం నుంచి సుంకేసులకు నీటిని విడుదల చేయడం ద్వారా రేమట, మునగాల, కృష్ణదొడ్డి ఎత్తిపోతల పథకాల ద్వారా 7,500 ఎకరాల్లో పంటలకు మరింత ఊపిరి పోసినట్లవుతుందని రైతులు చెబుతున్నారు.

◆ కేసీ నీటి వాటా 5.370 టీఎంసీలలో తక్షణం 3 టీఎంసీలు విడుదల చేస్తే తప్ప పంటలను కాపాడుకునేందుకు అవకాశం ఉంటుంది.

ఏపీసీసీ మేధావుల విభాగం నూతన కమిటీ నియామకం

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మేధావుల విభాగం ఆరుగురు సభ్యులతో నూతన కమిటీని నియమించినట్లు ఏపీసీసీ మేధావుల విభాగం రాష్ట్ర ఛైర్మన్ మద్ది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం విజయవాడ నగరంలోని ఏపీసీసీ కార్యాలయంలో కాపు సాధికారిత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఆకుల భాగ్యలక్ష్మి (రాజమండ్రి), కో ఆర్డినేటర్లుగా జిల్లెల మూడి నరసింహారావు (ఏలూరు), ఎ.వెంకటరెడ్డి (కర్నూలు), బోనుల మురళీకృష్ణ (విజయనగరం), టి.ఎన్.మారుతీభూపాల్ (గుంటూరు), కార్యదర్శిగా డాక్టర్ జూపల్లి ప్రేమ్‌చంద్ (అనంతపూర్)లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మద్ది శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కమిటీ సభ్యులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కాపు సాధికారిత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 2019లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి వి.గురునాథం, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్‌కుమార్, పి.శ్రీనివాసరెడ్డి, మారుతీభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

◆ జిల్లా కలెక్టరు సత్యనారాయణ ◆ వందగల్లులో జన్మభూమి-మాఊరు
◆ జిల్లా తెదేపా అధ్యక్షుడు సోమిశెట్టి, తిక్కారెడ్డి హాజరు


చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేస్తున్న కలెక్టరు సత్యనారాయణ, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తిక్కారెడ్డి

వందగల్లు(కోసిగి), న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు సత్యనారాయణ అన్నారు. గురువారం కోసిగి మండలం వందగల్లులో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కలెక్టరు, జిల్లా తెదేపా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మంత్రాలయం పార్టీ బాధ్యుడు పాలకుర్తి తిక్కారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెదేపా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో సంక్షేమ పథకాలను అధికార పార్టీ నాయకులే తినేవారని విమర్శించారు. నేడు తెదేపా ప్రభుత్వ హయాంలో రాజకీయాలకు అతీతంగా అర్హులందరకీ పథకాలు అందుతున్నాయన్నారు. అనంతరం మంత్రాలయం తెదేపా బాధ్యుడు తిక్కారెడ్డి మాట్లాడుతూ త్వరలోనే పులికనుమ జలాశయం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులన్ని 10 రోజుల్లో పూర్తవుతాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులమీదుగా పులికనుమను ప్రారంభించి రైతులకు సాగు నీరిస్తామన్నారు. అలాగే కోసిగికి తాగు, సాగు నీరు అందివ్వడానికి సంబంధించిన విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. అనంతరం నూతన రేషన్ కార్డులు, ఉపకార వేతనాలు, సంక్రాంతి కానుకలను అందజేశారు. అలాగే మండల పరిధిలోని అగసనూరు గ్రామంలో ఎంపీడీవో వరలక్ష్మి ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మండల తెదేపా అధ్యక్షుడు పెండ్యాల ఆదినారాయణశెట్టి, కోసిగి సర్పంచి ముత్తురెడ్డి, రామిరెడ్డి, వక్రాణి వెంకటేశులు, మారెప్ప, ఈరన్న, రమకాంతరెడ్డి, ఆయా శాఖల అధికారులు సుధాకర్, శివకుమార్ పాల్గొన్నారు.

అయ్యో.. ఎంత ఘోరం..!

నిర్మాణంలో ఉన్న చర్చి గోడ కూలి మహిళ దుర్మరణం

అరికెర (ఆలూరు), న్యూస్‌టుడే : నిర్మాణంలో ఉన చర్చిని చూసేందుకు వచ్చి గోడ కూలడంతో హాలహర్వి మండలం విరుపాపురం గ్రామానికి చెందిన ఉసేనమ్మ (48) దుర్మరణం చెందారు. ఈ ఘటన ఆలూరు మండలం అరికెరలో గురువారం జరిగింది. కుటుంబసభ్యులు, గ్రామస్థులు తెలిపన వివరాలు ఇలా ఉన్నాయి. అరికెరకు చెందిన ఉసేనమ్మకు హాలహర్వి మండలం విరుపాపురం గ్రామానికి చెందిన తిక్కన్నతో వివాహం జరిగింది. ఉసేనమ్మ కుమార్తెను కూడా అరికెర గ్రామంలోని ఆమె బంధువులకు ఇచ్చి పెళ్లి చేశారు. ప్రస్తుతం అరికెరలోని ఎస్సీ కాలనీలో అందరూ విరాళాలు సేకరించి చర్చి నిర్మిస్తున్నారు. చర్చి నిర్మిస్తున్నామని చెప్పడంతో ఉసేనమ్మ దాన్ని చూసేందుకు బుధవారం రాత్రి అరికెర గ్రామానికి వచ్చారు. గురువారం ఉదయం అక్కడికి వెళ్లారు. చర్చి ముందు భాగంలోని గోడ ఒక్క సారిగా కూలిపోయి ఆమెపై పడటంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న బంధువులు గోడ కింద నలిగిపోయిన ఉన్న మృతదేహాన్ని వెలికి తీశారు. ఆమెపాటు వెళ్లిన వారు త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. తహసీల్దారు సూర్యనారాయణప్రసాద్‌తో పాటు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉసేనమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.




ఉసేనమ్మ మృత దేహం వద్ద రోదిస్తున్న బంధువులు.. కూలిన చర్చి గోడ



ఉసేనమ్మ (దాచిన చిత్రం)

హత్య కేసు కొట్టివేత

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: 2015లో జరిగిన ఓ హత్య కేసులో సాక్ష్యాలు లేకపోవడంతో కేసును కొట్టివేస్తూ గురువారం మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి ఇంతియాజ్ అహ్మద్ తీర్పునిచ్చారు. మహానంది మండలం గాజులపల్లెకు చెందిన నాగేశ్వరయ్య రూ.3 వేలు అదే గ్రామానికి చెందిన సాలేయ్యకు రుణంగా ఇచ్చారు. ఈ విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఘర్షణలో సాలేయ్య గొడ్డలి తీసుకుని నాగేశ్వరయ్యను హతమార్చాడని అప్పట్లో మహానంది పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం నిందితున్ని న్యాయస్థానంలో హాజరుపరిచారు. అయితే ఈ కేసులో తగిన సాక్ష్యాధారాలు లేకపోవడంతో కేసును కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

బురుజులోనే తవ్వకాలు

తుగ్గలి, న్యూస్‌టుడే: చెన్నంపల్లి కోటలో జరుగుతున్న తవ్వకాలు గురువారానికి 23వ రోజుకు చేరుకొన్నాయి. తవ్వకాలలో 15 మంది కూలీలు పాల్గొన్నారు. బురుజులోని బండరాళ్లను కొందరు కూలీలు పగులగొట్టగా వాటిని మరికొందరు బయట పడేశారు. తవ్వకాలు పనులను ఆర్డీవో ఓబులేష్, తహసీల్దారు గోపాలరావు పర్యవేక్షించారు. ఇప్పటివరకు ఎటువంటి సంపదా బయట పడలేదు. కోటలో ఖనిజ అన్వేషణ కోసం అధునాతన యంత్రాలు శుక్ర, శనివారాలలో రావచ్చని అధికారులు తెలిపారు.

నాటుసారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో గురువారం నాటుసారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 40 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు అబ్కారీ మద్య నిషేధ సీఐ జయరాంనాయుడు తెలిపారు. రహదారి మీద సోదాలు నిర్వహిస్తుండగా నూనెపల్లెకు చెందిన కావేటి సోమశేఖర్, షేక్ అబ్దుల్ రైల్వేస్టేషన్ సమీపంలో నాటుసారాతో వెళ్తున్న వారు పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్సైలు ప్రభాకర్‌బాబు, జప్రుల్లా పాల్గొన్నారు.



నిందితులతో అబ్కారీ మద్య నిషేధ సీఐ జయరాంనాయుడు

హత్య కేసులో నలుగురి అరెస్టు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని పట్టణం ఇందిరానగర్‌కు చెందిన సిద్ధరాముడు అనే వ్యక్తి హత్య కేసులో పట్టణానికి చెందిన నాగరాజు, వీరేష్, తిమ్మప్ప, షరీఫ్ అనే వ్యక్తులను గురువారం అరెస్టు చేసినట్లు ఒకటో పట్టణ ఎస్సై బాబు తెలిపారు. గత నెల 9వ తేదీన స్థానిక శ్రీవెంకటేశ్వర జిన్నింగ్ పరిశ్రమలో సిద్ధరాముడు అనే వ్యక్తి దొంగతనానికి వచ్చాడన్న అనుమానంతో పరిశ్రమలో పని చేస్తున్న పై నలుగురితో పాటు ప్రతాప్‌రెడ్డి అనే వ్యక్తి దాడి చేశారని బాధితుల బంధువులు గత నెల 11వ తేదీన ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. గాయపడిన సిద్ధరాముడు కర్నూలులో చికిత్స పొందుతూ కోలుకోలేక గత నెల 30న మృతి చెందారన్నారు. హత్య కేసు కింద కేసు నమోదు చేసి పై నలుగురిని అరెస్టు చేశామన్నారు. ఇదే కేసులో ప్రతాప్‌రెడ్డి పరారీలో ఉన్నారన్నారు. నిందితులను కోర్టులో హాజరుపర్చగా కోర్టు రిమాండుకు ఆదేశించిందన్నారు.

రద్దీబస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠా సభ్యుడి అరెస్ట్

11.5 తులాల బంగారు ఆభరణాలు... 25 వేల నగదు స్వాధీనం

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: రద్దీబస్సుల్లో ప్రయాణిస్తూ అదను చూసి చోరీలకు పాల్పడుతున్న పేరొందిన ఓ ముఠాకు చెందిన కీలక సభ్యుడిని సుల్తాన్‌బజార్ పోలీసులు అరెస్ట్ చేసి సుమారు రూ.3.5 లక్షల విలువ చేసే చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గురువారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తూర్పుమండలం డీసీపీ శశిధర్‌రాజు, అదనపు డీసీపీ గోవింద్‌రెడ్డి, సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్‌రావు, డీఐ వంశీకృష్ణరావు, డీఎస్సై నర్సింగ్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఆత్మకూరు మండలం సిద్ధాపురం గ్రామానికి చెందిన బత్తుల భాస్కర్ రైతు. తేలికగా డబ్బులు సంపాదించేందుకు మరో ఎనిమిది మందితో కలిసి ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడుతున్నాడు. హైదరాబాద్, కర్నూలు, నెల్లూరుతోపాటు కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో తమ కార్యకలాపాలు సాగిస్తున్నారు. బృందాలుగా ఏర్పడి రద్దీ బస్సులు లక్ష్యంగా చేసుకుని ప్రయాణికుల్లా నటిస్తూ అదను చూసి చేతివాటాన్ని ప్రదర్శించి ప్రయాణికుల జేబులు కత్తిరించడం, మహిళల మెడలోని బంగారు ఆభరణాలు, బ్యాగులు, పర్సులను దొంగిలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ముఠాకు చెందిన కీలకసూత్రధారి గిడ్డన్నతోపాటు కోటయ్యను గత నెల కోఠిలో అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న ముఠా సభ్యుల కోసం సుల్తాన్‌బజార్ క్రైం పార్టీ నిఘా మరింత పెంచింది. గురువారం ఉదయం 7 గంటల ప్రాంతంలో బత్తుల భాస్కర్ (25) కాచిగూడ రైల్వేస్టేషన్ వద్ద సంచరిస్తునట్లు విశస్వనీయ సమాచారం మేరకు క్రైం పార్టీ సిబ్బంది అదుపులోకి తీసుకుని విచారించి ముఠా సభ్యుడిగా గుర్తించి అతడి వద్ద నుంచి 11.5 తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ.25 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ముఠా సభ్యులపై కర్నూలు, నెల్లూరు జిల్లాల్లోనూ కేసులు నమోదైనట్లు వివరించారు. పరారీలో ఉన్న ముఠా సభ్యులు అగిరమ్మ, రాణమ్మ, రమణమ్మ, లక్ష్మీదేవి, నాగలక్ష్మి, మల్లి కోసం గాలిస్తున్నట్లు డీసీపీ తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ శశిధర్‌రాజు

మార్చి చివరి వరకు కేసీకి సాగునీరు

పగిడ్యాల, న్యూస్‌టుడే: మార్చి చివరి వరకు కేసీ కాల్వకు సాగునీరు అందిస్తామని నందికొట్కూరు తెదేపా నియోజకవర్గ బాధ్యుడు శివానంద రెడ్డి అన్నారు. గురువారం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసీ కాల్వకు రెండు పంపుల ద్వారా నీటిని విడుదల చేయించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో వేగవంతంగా ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తున్నారన్నారు. రాయలసీమ జీవనాడి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకమని కృష్ణానదిలో నీరున్నంత కాలం కేసీ రైతులకు సాగు నీరుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ గుండం రమణారెడి తదితరులు పాల్గొన్నారు.



ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసీకి విడుదలవుతున్న నీరు

మోటారుసైకిల్ ఢీకొని వ్యక్తి మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు మండల పరిధిలోని రింగ్‌రోడ్డు సమీపంలో 44వ నంబరు జాతీయ రహదారిపై గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వి.బాలరాజు (59) అనే వ్యక్తి మృతి చెందారు. స్థానిక మద్దూర్‌నగర్‌కు చెందిన బాలరాజు జిల్లా కోఆపరేటివ్ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజరుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. ఈయనకు భార్య మాధవి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కల్లూరు మండలం లక్ష్మీపురం శివారులో 10.20 ఎకరాల పొలం ఉంది. ఉదయం బాలరాజు, అతని మిత్రుడు శివారెడ్డి కలిసి ద్విచక్రవాహనంపై పొలానికి బయలుదేరారు. రింగ్‌రోడ్డు సమీపంలో వెనుక వైపు నుంచి కర్నూలుకు చెందిన చరణ్ సాయి అనే యువకుడు మోటారుసైకిల్‌ను వేగంతో నడుపుతూ వీరిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బాలరాజు తలకు బలమైన గాయాలయ్యాయి. శివారెడ్డి, చరణ్‌సాయి గాయపడగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి బాలరాజు మృతి చెందినట్లు నిర్ధరించారు శివారెడ్డి ఫిర్యాదు మేరకు కర్నూలు గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


చికిత్స పొందుతూ..

కర్నూలు మండలం కార్బైడ్ కర్మాగారం వద్ద 44వ నంబరు జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రామాంజనేయులు (48) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు. అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామానికి చెందిన రామాంజనేయులు కూలీ పనిచేస్తూ జీవనం సాగించేవారు. ఇతనికి తల్లిదండ్రులతోపాటు భార్య ఓబులమ్మ ఉన్నారు. తన తండ్రి మారెప్ప కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా చూసేందుకు వచ్చారు. తిరిగి బుధవారం రాత్రి స్వగ్రామానికి వెళ్తున్నట్లు తల్లిదండ్రులకు చెప్పి బయలుదేరారు. రాత్రి కార్బైడ్ ఫ్యాక్టరీ వద్ద కారు ఢీకొట్టగా తీవ్రంగా గాయపడ్డారు. కర్నూలు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. కర్నూలు గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు.



మృతి చెందిన బాలరాజు

పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య



వెంకటస్వామి

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలోని సుందర్‌సింగ్ కాలనీకి చెందిన వెంకటస్వామి (15) గురువారం రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ఎస్‌కేపీ ఉన్నత పాఠశాలలో విద్యార్థి పదో వరతగతి చదువున్నాడు. గురువారం పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే ఈ ఘటనకు పాల్పడ్డాడు. కొద్దిసేపటికే ఇంటికి వచ్చిన అతని తాత మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. మృతుని తల్లిదండ్రులు లక్ష్మీదేవి, ఈశ్వరయ్యలు కూలీపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. చదువుకొని ఉన్నతస్థితికి వస్తాడనుకున్న కుమారుడు మృతిచెందడంతో వారు బోరున విలపించారు. పోలీసులు ఘటనాస్థలం పరిశీలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి విచారిస్తున్నట్లు చెప్పారు.

జిల్‌జిల్.. చూపులు జిగేల్



చలి కాలంలో ఎండమావులు ఎలా వస్తాయనుకుంటున్నారా. ఈ చిత్రంలో చూడండి. ఆళ్లగడ్డ జాతీయ రహదారిపై ఎండమావులు ఎలా కనిపిస్తున్నాయో. చలి కాలం అయినప్పటికీ మధ్యాహ్నం వేళ వేసవిని తలపిస్తుండటంతో ఇలా దర్శనమిస్తున్నాయి మరి. -న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణ

చూపులు చిక్కుడు ఇక్కడ



తుగ్గలి నుంచి కోతికొండకు వెళ్లే దారి పక్కనే ఉన్న చిక్కుడు తోటను చూస్తే పూల బాట అని అనక మానరు. చిక్కుడు తోట పూత విరగపట్టడంతో మల్లె తోటను తలపిస్తోంది. రహదారికి ఆనుకొని ఉండడం వలన అటు వెళ్లేవారిని ఆకర్షిస్తోంది. - న్యూస్‌టుడే, తుగ్గలి

చూచి రాతలు.. మార్చవు తలరాతలు

కాపీలు, చూచి రాతలపై రాష్ట్ర హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థులపై సానుభూతితో వారిని ఉత్తీర్ణులు చేసేందుకు చూచి రాతలకు, కాపీలు కొట్టేందుకు అనుమతించడం ఏమాత్రం సరికాదని వ్యాఖ్యానించింది. పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన వారు ఇంటర్మీడియట్‌లో చతికిలపడిపోవడం చూస్తూనే ఉన్న నేపథ్యంలో ప్రత్యేక కథనం. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

కొన్నేళ్ల క్రితం జేడీ లక్ష్మీనారాయణ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొనేందుకు అహోబిలానికి వచ్చారు. అక్కడున్న కొందరు విద్యార్థులు ఆయనను కలిసి ఒక సందేశం ఇవ్వమని కోరారు. ఆ సందర్భంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యం ఏర్పరుచుకుని దాన్ని చేరుకొనేందుకు కష్టపడుతుంటారని, అయితే ఆ లక్ష్యం చేరుకునేందుకు ఎన్నుకొనే మార్గం కూడా ఎంతో ముఖ్యమన్నారు. సరైన మార్గంలోనే లక్ష్యాన్ని చేరుకొన్న వారే జీవితంలో ముందుకెళ్తారని, అలాకాక దాన్ని చేరుకునేందుకు తప్పుదోవన పయనించే వారు తాత్కాలికంగా విజయాన్ని సాధించవచ్చు కాని ఉన్నత స్థానంలో నిలబడలేరని, అధః పాతాళానికి పడిపోతారని వారికి వివరించారు. ఇది నిజం. ఆయన మాటలను విద్యార్థి లోకం స్ఫూర్తిగా తీసుకొంటే మంచిది.

ఇంత తెలివిలేటలా?


ఇటీవల ఆళ్లగడ్డలో ఒక చిన్న ఉద్యోగం కోసం ఓ ప్రైవేటు కంపెనీ డిగ్రీ చదివిన వారికి ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుత రాష్ట్రపతి ఎవరంటే ప్రతిభాపాటిల్ అని, రాష్ట్రంలో ఎన్ని జిల్లాలంటే 23 అని, నంద్యాల ఎమ్మెల్యే ఎవరంటే ఫరూఖ్ అని కొందరు అభ్యర్థులు సమాధానాలు ఇచ్చారు. డిగ్రీ పూర్తి చేసిన వారు రాసిన ఆ జవాబులు చూస్తుంటే తలతిరిగి పోతుంది. 17 ఏళ్ల పాటు వీరు చదివిన విద్య ఇదేనా అనిపిస్తుంది. ఇంత దారుణంగా మిడిమిడి జ్ఞానం ఉన్న వారు డిగ్రీ ఉత్తీర్ణులయ్యారంటే విద్యావ్యవస్థలోని లోపాలను తెలియజేస్తుంది.

అధికారుల ఒత్తిడీ ఓ కారణమే

అధికారులు సైతం 100 శాతం ఉత్తీర్ణతనే ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల పనితీరుకు ప్రామాణికంగా చేస్తున్నారు. తక్కువ ఉత్తీర్ణత శాతం సాధించిన పాఠశాలల వారిని ప్రశ్నించే తత్వం ఉంది. జిల్లా స్థాయిలో జరిగే ప్రధానోపాధ్యాయుల పరీక్ష ఫలితాల సమావేశంలో తక్కువ ఉత్తీర్ణత వచ్చిన వారిని వివరణ కోరతారు. అతి తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అమరావతిలో జరిగే ఓరియంటేషన్ తరగతులకు హాజరు పరుస్తారు. తక్కువ శాతం వస్తే సమస్యలు వస్తాయని భావించే ఉపాధ్యాయులు పరస్పర అవగాహనతో పరీక్షల సమయంలో చూసీ చూడనట్లు వ్యవహరిస్తుంటారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాటు ఈ మార్కులే ఇంజినీరింగు విద్యప్రవేశ పరీక్షల్లో, డిగ్రీ, పీజీ ప్రవేశాలకు ప్రామాణికంగా నిలుస్తున్నాయి. ఈ కారణంగానే ఎలాగైనా అత్యధిక మార్కులు, జీపీఏలు సాధించాలని అక్రమార్గాల్లో వెళ్తున్నారు.

తల్లిదండ్రులు ఏం చేస్తున్నట్లు?

తల్లిదండ్రులు సైతం పిల్లలు నిజమైన, కచ్చితమైన జ్ఞానం పొందడం కంటే మంచి మార్కులు సాధించడమే గొప్పగా భావిస్తున్నారు. ఈ కారణంతోనే మార్కులపై ధ్యాసతో ఉపాధ్యాయులపై ఒత్తిడి తేవడం సర్వసాధారణ ప్రక్రియగా మారింది. కొందరు తల్లిదండ్రులు మరింత బరితెగించి నేరుగా పరీక్ష కేంద్రాల వద్దకే వెళ్లి తమ పిల్లలు పరీక్షరాస్తున్న గదికి పర్యవేక్షకులతో మంచి మార్కులు వచ్చేలా చూచిరాతలకు, కాపీలకు సహకరించండంటూ, కనీసం బిట్లయినా చెప్పండంటూ ప్రాధేయపడుతుండడం కనిపిస్తుంటుంది. ఐదేళ్ల క్రితం కర్నూలులో పేరున్న పాఠశాలలో ఓ విద్యార్థిని పదో తరగతిలో 590 మార్కులకు పైగా సాధించింది. ఈ అమ్మాయి ప్రతిభావంతురాలని ప్రభుత్వం ఘనంగా సన్మానించింది. అలాంటి ఆ అమ్మాయే ఇంటరులో అత్తెసరు మార్కులతో అతికష్టంపై ఉత్తీర్ణురాలైంది. పదిలో సాధించిన మార్కులకు, ఇంటరులో వచ్చిన మార్కులకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది.



■ కాపీ మార్కులు పెంచేను వెతలు
■ హైకోర్టు ఆదేశాలతోనైనా మార్పువచ్చేనా?

పదిలో పటాస్.. ఇంటరులో తుస్

విద్యాసంవత్సరం	పదిలో ఉత్తీర్ణత శాతం	ఇంటరులో ఉత్తీర్ణతశాతం
2012-13	92	52
2013-14	93	51
2014-15	91	58
2015-16	94	64
2016-17	93	59

పై గణాంకాల పట్టికను చూస్తే చాలు పదిలో మన విద్యార్థులు సాధించిన ఘనత ఎంత ఘనంగా ఉందో అర్థమవుతుంది. అదే ఘనులు ఇంటరు వచ్చే సరికి శూన్యులుగా మారిపోయారు. పదిలో నూటికి 93 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఇంటరులో అతికష్టం మీద 51 శాతం మందే ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో పదోతరగతిలో జరుగుతున్న పరీక్షల నిర్వహణ తీరు ఎంత లోపభూయిష్టంగా ఉందో ఇది తెలియజేస్తుంది.


మార్కులు, జీపీఏలే సర్వస్వం కాదు

-పోకల సుబ్బారెడ్డి, వ్యక్తిత్వ వికాస ప్రేరకులు



పరీక్షలు నిర్వహించేది విద్యార్థిలోని ప్రతిభ, మేధస్సును తెలుసుకొనేందుకు మాత్రమే. ఇందులో విద్యార్థి అక్రమంగా మార్కులు సాధించడం ద్వారా తాత్కాలిక లాభం వస్తుంది తప్ప సాధించేదీ ఉండదు. దాన్నే పరీక్ష కాగితంపై ఉంచాలి. అడ్డదారుల్లో చెప్పుకోదగిన స్థానాన్ని చేరుకున్నా దాన్ని కాపాడుకోలేరని కచ్చితంగా చెప్పగలను.

తల్లిదండ్రులు సైతం ఆలోచించాలి -రమణయ్య, పీఆర్‌టీయూ నాయకుడు



తల్లిదండ్రుల దృష్టి పిల్లలు సాధించే మార్కులపై ఉండకూడదు. మార్కులు రాలేదని అటు ఉపాధ్యాయులు, ఇటు పిల్లలపై ఒత్తిడి తేకూడదు. పాఠశాల, కళాశాలల్లో చదువుకున్న పాఠాలను ఇంటి వద్ద అభ్యసనం చేయించాలి. పిల్లల చదువుతున్న తీరును పర్యవేక్షిస్తూ ఉండాలి. కాపీయింగుకు తాము వ్యతిరేకమని ముందుగానే పిల్లలకు తెలియజేసేలా తల్లిదండ్రులు ప్రవర్తన ఉండాలి.

అన్ని చర్యలు తీసుకొంటాం -తాహెరా సుల్తానా, జిల్లా విద్యాశాఖాధికారి

విద్యార్థులు సరైన మార్గంలోనే ప్రతిభ చాటుకునేలా చర్యలు తీసుకుంటున్నాం. మంచి ఫలితాలు సాధించేందుకు అక్రమ మార్గాలకు అనుమతించబోం. ఎవ్వరైనా ఇలాంటి వాటికి పాల్పడినా, పరోక్షంగా సాయం చేసినా కఠిన చర్యలు తీసుకోవడమే కాక శాఖాపరమైన విచారణ చేపడతాం. ఉపాధ్యాయులు చక్కటి బోధనతో కష్టపడి పనిచేస్తున్నారు. డిసెంబరులోనే సిలబస్ పూర్తిచేశారు. తరగతి గదిలో విద్యార్థుల ప్రతిభను బట్టి రహస్యంగా వర్గీకరణ చేస్తున్నారు. మెరుగైన ఫలితాలు సాధించాల్సిందిగా ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఒత్తిడితేవడం లేదు.



చెంబుతో ర్యాలీగా విద్యార్థులు, ఉపాధ్యాయులు

స్వచ్ఛతే ఆరోగ్యం.. చెంబుకో దండం



స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పని సరి అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతోంది. బడి పిల్లలు సైతం గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తుండటం విశేషం. గురువారం గణేకల్లు గ్రామంలో వినూత్నంగా చెంబుకు శవయాత్ర నిర్వహించడం అందర్నీ ఆకట్టుకుంది. బహిరంగ మల మూత్ర విసర్జన వద్దు.. వ్యక్తిగత మరుగుదొడ్డి ముద్దని నినాదాలు చేస్తూ.. ప్రజలను ఆలోచించేలా చేశారు.

-న్యూస్‌టుడే, ఆదోని గ్రామీణం

వయస్సు 99.. సేవల్లో ముందుంది

■ తలమానికంగా మద్దికెర సహకార సంఘం
■ స్వయం ప్రతిపత్తి ఇక్కడ ప్రత్యేకం



మద్దికెర సహకార సంఘం భవనం

రైతులంతా సహకార వ్యవస్థను బలోపేతం దిశగా చేపట్టిన చర్యలు సఫలమయ్యాయి. 99 ఏళ్లకు పూర్వమే గ్రామంలో ఏర్పాటైన సహకార సంఘం ద్వారా రైతులకు సేవలందుతున్నాయి. అంచెలంచెలుగా ఎదిగి జిల్లాలోని 10 ఉత్తమ సంఘాల్లో ఒకటిగా నిలిచి ఆదర్శ సహకార సంఘంగా పురస్కారం అందుకుంది. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లభించే దాకా సంఘం గోదాములో నిలువ ఉంచి ఆ పంట ఉత్పత్తులపై పావలా వడ్డీకే రుణ సౌకర్యం కల్పించిన ఘనత ఈ సహకార సంఘానిదే. సంఘం ఆధ్వర్యంలో నడిచిన జిన్నింగ్ పరిశ్రమ ద్వారా వేరుసెనగ, పత్తి ఉత్పత్తుల నుంచి గింజలు వేరుచేసే ప్రక్రియను నిరంతరంగా కొనసాగించి ప్రతి ఏటా 5 వేల బేళ్ల పత్తిని ఇక్కడ ఆడించే వారు. దీంతో ఇక్కడి వ్యవసాయ కూలీలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించేది. ఇలా ఎన్నో ప్రత్యేకలతో పాటు రుణ మంజూరు, రికవరీలోనూ ముందంజలో నిలిచి అందరి చేత మన్నన పొందడంతో పాటు జిల్లా స్థాయిలో ఉత్తమ బహుమతి అందుకున్న సంఘంగా మద్దికెర సహకార సంఘానికి పేరుంది.

- న్యూస్‌టుడే, మద్దికెర

జిల్లాలో 101 సహకార సంఘాలున్నా వేళ్లపై లెక్కించదగ్గవి ఐదారే. ఆ కోవలోకి చేరి రైతుల ఆర్థిక ఇబ్బందులు తీర్చడమే కాకుండా గ్రామాల్లో చిరువ్యాపారులు, ప్రజలకు చేయూతను అందిస్తూ వారు వ్యాపార అభివృద్ధిని సాధించేందుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని అందిస్తూ అంతే పట్టుదలతో ఇచ్చిన రుణాలను రుణగ్రహీతల నుంచి గడువులోగా రికవరీ చేస్తూ ప్రగతి పథంలో సాగుతోంది మద్దికెర సహకార సంఘం. 1919లో ఏర్పడ్డ ఈ సంఘం ఎవరిపై ఆధారపడకుండా స్వయం ప్రతిపత్తితో ముందుకు సాగుతూ రుణమంజూరులో ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాలో ఆదర్శంగా నిలుస్తోంది. జిల్లాలో ప్రగతి పథంలో నడుస్తున్న గుండుపాపుల, పుసుపుల, చిన్నతుంబళం, ఓర్వకల్లు, సంజామల, తదితర సంఘాలు మాత్రమే పురోగతిలో ఉన్నాయని ఆ సంఘాల లావాదేవీలను బట్టి తెలుస్తోంది. ఈ కోవలేకే చేరి రూ.21 కోట్ల లావాదేవీలు నిర్వహిస్తూ ఉత్తమ సేవలందిస్తున్న సంఘంగా మద్దికెర సహకార సంఘం జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల చేత ప్రశంసలు అందుకుంది. 2014లో ఉత్తమ సహకార సంఘంగా పురస్కారం పొందింది.

రుణాల రికవరీ ముఖ్యం

జంబునాథరెడ్డి, సీఈఓ, మద్దికెర సహకార సంఘం



సహకార సంఘాలు ఆర్థికాభివృద్ధి సాధించి అందరికి మేలు జరగలాంటే రైతులు, వ్యాపారులు, ఇతరులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి. అపుడే సంఘం బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది. మా సంఘం ద్వారా రుణాలు పొందే వారు సకాలంలో చెల్లిస్తున్నందునే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతున్నాం. రూ.21కోట్ల లావాదేవీలతో సంఘాన్ని ముందుకు తీసుకువెళుతున్నాం. ఈ నెలాఖరుతో మా పదవీ కాలం ముగుస్తుంది.

పాలకవర్గ సభ్యుల సహకారం మరువలేనిది

చంద్రశేఖరచౌదరి, అధ్యక్షుడు, మద్దికెర



సహకార సంఘం మరింతగా రాణించడానికి పాలకవర్గ సభ్యుల సహకారం మరువలేనిది. వారి సహకారంతో సంఘాన్ని అభివృద్ధి పరచగలిగాం. సంఘం ఆధ్వర్యంలో ఐడీబీఐ బ్యాంకు ఏర్పాటు చేసిన ఏటీఎం ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నాం. అంతే కాకుండా సంఘ సభ్యులు ఇచ్చే విలువైన సూచనలు తు.చ. తప్పకుండా అమలయ్యేలా కృషి చేస్తూ సంఘం అభివృద్ధికి పాటుపడ్డాం. ఈ ఐదేళ్ల మా పదవీ కాలంలో జరిగిన అభివృద్ధి గణనీయం.

ప్రజలకు ఉత్తమ సేవలు అందుతున్నాయి

రామాంజనేయులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈఓ



మద్దికెర సహకార సంఘం ద్వారా ప్రజలకు, రైతులకు ఉత్తమ సేవలు అందుతున్నాయి. ఇక్కడే ప్రజలకు బంగారంపై తక్కువ వడ్డీతో రుణాలు అందించగలుగుతున్నారు. ఈ సంఘం సేవలు మెచ్చి పలుమార్లు ఈ సంఘాన్ని జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు సందర్శించి ఇక్కడి సిబ్బందిని, పాలకవర్గాన్ని అభినందించారు. సంఘం సేవలను దృష్టిలో ఉంచుకుని టమోటా జ్యూస్ పరిశ్రమ ఏర్పాటుకు రాష్ట్ర స్థాయి అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఈ విషయమై ప్రతిపాదనలు పంపారు. మద్దికెరలో సంఘం అందిస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాల్సి ఉంది.



విద్యార్థులు తయారు చేసిన వస్తువులను పరిశీలిస్తున్న ప్రధానోపాధ్యాయుడు జాన్‌రెడ్డప్ప



కాగితపు అట్టపై చిలుకల బొమ్మలు చూపుతున్న విద్యార్థులు



బొరుగులతో తయారు చేసిన చెట్టు

సృజనకు అద్దం.. కళకు పట్టం

■ ఆకట్టుకొంటున్న చిత్రాలు
■ వృత్తివిద్యలో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులకు బొమ్మల తయారీలో సూచనలిస్తున్న శిక్షకురాలు

పత్తికొండ గ్రామీణ, న్యూస్‌టుడే: పుస్తకాల్లోని అంశాలే కాకుండా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం ద్వారా వారిలో దాగిఉన్న అంతర్గత నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వృత్తి విద్య, కళాత్మక విద్య ఎంతగానో దోహదపడతాయి. సృజనాత్మకంగా ఆలోచించడంతో పాటు ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు ఎంతగానో ఉపకరిస్తాయనడానికి ఈ చిత్రాలే నిదర్శనం. పత్తికొండ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల వస్తువులు, చిత్రాలు ఎంతగానో ఆకట్టుకొంటున్నాయి. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఒప్పంద శిక్షకురాలిని విద్యాశాఖ ఇక్కడ నియమించింది. వృత్తి విద్య శిక్షణలో భాగంగా వివిధ రకాల వస్తువులు, పగిలిన గాజు ముక్కలతో రకరకాల ఆకర్షణీయ చిత్రాలు కుందనలు, ఆర్గానిక్, సాక్స్, వెల్‌వెట్ గుడ్డ ముక్కలు, రంగుల కాగితాలతో, బురద మట్టితో అందమైన బొమ్మలను విద్యార్థులు స్వయంగా తయారు చేస్తున్నారు. విద్యార్థి దశనుంచే ఇలాంటి వస్తువులు తయారీలో వారికి అర్థమయ్యే విధంగా అవగాహన కల్పిస్తున్న శిక్షకురాలు సారాబీని ప్రధానోపాధ్యాయుడు జాన్ రెడ్డప్ప అభినందించారు.

భవిష్యత్తుకు భరోసా

-సారబీ, వృత్తి విద్యా శిక్షకురాలు



వృత్తి విద్యలో భాగంగా అనేక రకాల వస్తువుల తయారీలో విద్యార్థులకు శిక్షణనిచ్చాం. వారు ఇప్పటికే పలు ఆకర్షణీయమైన వస్తువులను తయారు చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ రంగంలో స్థిరపడే వారికి వారి భవిష్యత్తుకు ఎంతో భరోసాగా ఉంటుంది. తక్కువ ఖర్చుతో అందమైన వస్తువులు తయారు చేసి మార్కెట్‌లో విక్రయించవచ్చు.



చిట్టి చేతుల్లో రూపుదిద్దుకున్న మట్టి గణపయ్య..



స్వచ్ఛభారత్ చిత్రాలు..



రంగు కాగితాలతో పూలబుట్ట..

మేధో మథనం.. ఆలోచనలు ఆవిష్కృతం

■ ఘనంగా టెక్నికల్ ఫెస్ట్-2018

విద్యార్థులందరూ తమ ఆలోచనలకు పదును పెట్టారు. మేధో మథనం చేసి సరికొత్త పరికరాలను కనుగొన్నారు. వాటిని తమ ప్రదర్శనకు పెట్టారు. అందరి మన్ననలు పొందారు. నగర శివారు వెంకాయపల్లిలోని జి.పుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాలలో టెక్నికల్ ఫెస్ట్-2018ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్ ఛైర్మన్ వంశీధర్ ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ ప్రదర్శనలు తీసుకొచ్చారు. వీటిల్లో కొన్ని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. మొత్తం ఆరు విభాగాల్లో పోటీలు జరిపారు. ప్రతి విభాగం నుంచి రెండు నమూనాలను ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయి పోటీలు జేఎన్‌టీయూ, అనంతపురంలో జరుగుతాయి. ఈ సందర్భంగా ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వివరాలు.. - న్యూస్‌టుడే, కర్నూలు విద్య



ప్రాజెక్టును విశదీకరిస్తున్న శ్రావణి, స్వప్న, నవ్య

అంశం : మ్యాజిక్ ఐ (దొంగతనాల నివారణకు), **వస్తువులు :** బ్యాటరీ, రెండు ట్రాన్సిస్టర్లు, లైట్ డిపెండింగ్ రిసీవర్, స్పీకర్, **ఖర్చు :** రూ.500 , **కాలవ్యవధి :** 7 రోజులు, **కళాశాల :** రవీంద్ర ఇంజినీరింగ్ కళాశాలలోని ఈసీఈ విభాగంలోని చివరి సంవత్సరం **పనిచేయు విధానం :** తలుపుల దగ్గర ఉంచిన సెన్సార్‌పై వ్యక్తుల నీడ పడితే నీడలోని తరంగాలను ఎల్‌ఈడీకి పంపుతుంది. అక్కడినుంచి వెంటనే పెద్దగా శబ్దం వస్తుంది. , **ప్రయోజనం :** ప్రస్తుతం సాంకేతికత, సీసీ కెమెరాలు అమర్చినప్పటికీ దొంగతనాలు సంఖ్య తగ్గడం లేదు. ఇవన్నీ దొంగలను చేసిన వ్యక్తులను పట్టుకునేందుకు ఉపయోగపడుతున్నాయి.. దొంగతనాలను నివారించడంలో అప్రమత్తం చేయడంలో మ్యాజిక్ ఐలో కొంతవరకు ఉపయోగపడుతుందని విద్యార్థులు చెబుతున్నారు.



వివరిస్తున్న శ్రీధర్‌రెడ్డి, సాయి నిరంజన్

అంశం : బయోమెట్రిక్ ద్వారా వాహనం బయలుదేరడం, **వస్తువులు :** స్టాన్సిస్టర్, ఎల్‌ఈడీ డిస్‌ప్లే, ఫింగర్ ప్రింట్ సెన్సార్, మైక్రో కంట్రోలర్, రిలే, బజర్, **ఖర్చు :** రూ.10,500, **కాలవ్యవధి:** 10 నెలలు, **కళాశాల :** ఆర్జీఎం, నంద్యాల, ఈఈఈ విభాగం (చివరి సంవత్సరం), **పనిచేయు విధానం :** బయోమెట్రిక్ యంత్రంలో నమోదు కాని వ్యక్తి వాహనం నడిపేందుకు ప్రయత్నించినా.. తాళం తీసేందుకు సాహసం చేసినా వెంటనే బజర్ శబ్దం వస్తుంది. ముందుగా వాహనం కొనుగోలు సమయంలో వాహనం నడిపే వ్యక్తికి సంబంధించిన వేలిముద్రలు ప్రారంభంలోనే నమోదు చేసుకోవాలి. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులో సుమారు 10 మంది వరకు నమోదు చేసుకునే సౌలభ్యం ఉంది.



వివరిస్తున్న వై.లోకేష్, సి.ప్రభావతి

అంశం : మంచినీటిని ఆదా చేయడం **వస్తువులు :** ఐఆర్ సెన్సార్, మైక్రో కంట్రోలర్, సబ్ మెస్సల్ పంపు, రిలే (స్విచ్) **ఖర్చు :** రూ.600, **కాలవ్యవధి :** ఒకరోజు **కళాశాల :** ఎస్వీఆర్, నంద్యాల, **పనిచేయు విధానం :** కుళాయి వద్ద అమర్చిన సెన్సార్ పరికరానికి ఎదురుగా మనుషులు, పశువుల స్పర వచ్చిన వెంటనే నీళ్లు వస్తాయి. వ్యక్తుల స్పర్శను క్షణాల్లో సెన్సార్ ద్వారా ఎలక్ట్రో మ్యాగ్నిటిక్‌కు సమాచారం అందిస్తుంది. **ప్రయోజనం :** మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన వీధి కుళాయిలు తరుచుగా దెబ్బతింటుంటాయి. అధికారులు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో నీరంతా వృధాగా పోతుంది. నీటిని ఆదా చేసేందుకు ఆటోమేటిక్ ఆన్ ఆఫ్ పరికరం ఉపయోగపడుతుంది.



మహమ్మద్ తౌసిఫ్, దినేష్

అంశం: ప్రభుత్వ పాఠశాలలపై ఫిర్యాదుకు.., **వస్తువులు:** సాంకేతికత ఆధారంగా.., **ఖర్చు :** రూ.1000, **కాలవ్యవధి :** 3 నెలలు, **కళాశాల :** జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్. **పనిచేయు విధానం:** ప్రభుత్వ వెబ్‌సైట్ 'ఈ బాల్ నిదాన్' సైట్ ఆధారంగా విద్యాహక్కు చట్టాన్ని అమలుకు ప్రతిఒక్కరు ప్రశ్నించవచ్చని విద్యార్థులు నిరూపిస్తున్నారు. అప్పీలుదారుడి ఈ మెయిల్ ఆధారంగా చెప్పాలనుకున్నది స్పష్టంగా ఎన్‌పీసీపీఆర్‌కు ఫిర్యాదు చేయాలి. ఫిర్యాదు నేరుగా కేంద్ర ప్రభుత్వ బాలల హక్కుల కమిషనరేట్‌కు వెళ్తుంది. యాప్‌ను కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అధికారికంగా వెబ్‌సైట్‌లో పెట్టలేదు. చివరి దశలో ఉంది. **ప్రయోజనం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు ఎంతమేరకు చిన్నారులకు చేరుతున్నాయి? పాఠశాలల స్థితిగతులు, మౌలిక వసతులు, తాగునీరు తదితరాలపై ఫిర్యాదు చేయొచ్చు.

ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కండి



హాజరైన నాయకులు, కార్యకర్తలు



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

ఆస్పరి, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. గురువారం ఆస్పరిలో ఆలూరు నియోజకవర్గ 10వ తాలుకా సీపీఐ మహాసభలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక చౌరస్తానుంచి పెద్దఎత్తున పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్రనాయకులు రామచంద్రయ్య, భీమలింగప్ప, గిడ్డయ్య, సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రామంజనేయులు, కార్యకర్తలు నాయకులు పెద్దఎత్తున ర్యాలీగా సభా స్థలానికి వచ్చారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల కార్యదర్శి విరుపాక్షి అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మూడేళ్లలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్రంలో 50 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెబుతుంటే, వైకాపా అధినేత వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం 2019లో అధికారంలోకి వస్తే 45 ఏళ్లకే పింఛన్లు ఇస్తామని మాయమాటలు చెబుతున్నారని, ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అమరావతి, పోలవరం పేరుతో ముఖ్యమంత్రి చేసిందన ప్రగతి ఏమీలేదన్నారు. అమరావతిలో వర్షం వస్తే భవనాలు కారుతున్నాయన్నారు. మూడు పంటలతో సాగుకు యోగ్యమైన భూములు నేడు బీడుభూములుగా మారయని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ పార్టీకి 2018లో పోరాటాల సంవత్సరమని నామకరణం చేశారు. ఇందుకు ప్రతికార్యకర్త సిద్ధం కావాలన్నారు. నాయకులు నాగేంద్రయ్య, నరసరావు, మద్దిలేటిశెట్టి, మునిస్వామి, బసపురం గోపాల్, నాగరాజు, అంజనయ్య, బ్రహ్మయ్య, వీరన్న, నరసప్ప, బడేసాబ్, సంజయ్, రాజు, వీరేష్, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ ఈశ్వర్

వ్యక్తిగత పరిశుభ్రతను పాటించండి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: బేతంచెర్ల పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, అప్పుడే స్వచ్ఛ గ్రామంగా ఏర్పడుతుందని జడ్పీ సీఈఓ ఈశ్వర్ అన్నారు. గురువారం బేతంచెర్ల గ్రామంలో ఎంపీడీఓ మోహన్ కుమార్ అధ్యక్షతన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.15,000 చెల్లిస్తుందని, ప్రతిఒక్క ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. చెత్త నుంచి సంపద తయారీ చేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఫిబ్రవరి చివరినాటికి వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేసి స్వచ్ఛగ్రామంగా చేసేందుకు అందరు కృషిచేయాలన్నారు. ఎంఈఓ సోమశేఖర్, సీఐ కంబగిరి రాముడు, ఉపసర్పంచి రామేశ్వరమ్మ, తెదేపా మండల కన్వీనర్ అశోక్‌కుమార్, ఈఓ నాగేంద్ర, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతిని వేధిస్తున్న యువకుడి అరెస్టు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని పట్టణం కమేలా ప్రాంతానికి చెందిన ఓ యువతిని పెళ్లి చేసుకోమని అదే ప్రాంతానికి చెందిన యువకుడు వేధింపులకు గురి చేయడంతో ఆ యువతి ఫిర్యాదు మేరకు అతన్ని అరెస్టు చేసిన ఘటన గురువారం వెలుగుచూసింది ఒకటో పట్టణ ఎస్సై బాబు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. కమేలా ప్రాంతానికి చెందిన ఓ యువతిని అదే ప్రాంతానికి చెందిన రామాంజనేయులు అనే యువకుడు పెళ్లి చేసుకోమంటూ కొన్ని రోజులుగా వేధింపులకు గురి చేస్తున్నారు. ఆ యువతి పోలీసులను ఆశ్రయించింది. షీటీం బృందం సభ్యుల సహకారంతో ఆ యువకుడిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై బాబు, షీటీం సభ్యులు



పోలీసులు సీజ్ చేసిన ఆటోలు

నిబంధనలు పాటించని ఆటోవాలాలపై కేసులు

★ రూ.3.19లక్షల అపరాధ రుసుం విధింపు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని డివిజన్ పరిధిలో పోలీసులు ఆటోవాలాలపై దాడులు విస్తృతం చేశారు. గత రెండు రోజుల వ్యవధిలో రహదారి ప్రమాదాల్లో 12 మంది మృత్యువాతపడటంతో ఆదోని డీఎస్పీ అంకినీడు ప్రసాద్ ఆధ్వర్యంలో నిబంధనలు పాటించని ఆటోలపై పోలీసు అధికారులు బుధ, గురువారాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న ఆటోలు, లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపిన ఆటోలు, పత్రాలు లేకుండా ఉన్న వారిపై కొరడా ఝళిపించారు. ఏకంగా 604 ఆటోలపై కేసులు నమోదు చేసి రూ.3,19,640 అపరాధ రుసుం విధించినట్లు ఆదోని డీఎస్పీ అంకినీడు ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణ.. ప్రయాణికుల ప్రాణాల భద్రతే లక్ష్యంగా నిబంధనలు పాటించని వాహనాలపై నిరంతరం దాడులు కొనసాగుతాయన్నారు.

వలయమార్గం.. పనులు ముమ్మరం

● రూ.66 కోట్లతో ప్రారంభం ● మహాశివరాత్రికి తీరనున్న ట్రాఫిక్ కష్టాలు!





వలయమార్గాన్ని విస్తరించేందుకు యంత్రాలతో పనులు, మల్లమ్మ కన్నీరు ఎదురు నుంచి శివాజీస్ఫూర్తి కేంద్రం వైపు వలయమార్గం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వలయమార్గం (రింగ్‌రోడ్డు) పనులు వేగం పుంజుకున్నాయి. రూ.66 కోట్ల అంచనాలతో ఏడు కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నారు. యజ్ఞవాటిక నుంచి శ్రీగిరి కాలనీ మీదుగా మల్లమ్మ కన్నీరు, శివాజీస్ఫూర్తి కేంద్రం, ఆగమపాఠశాల, పుష్కరిణి, వర్కుషాపు, పీహెచ్‌సీ నుంచి శాలివాహన సత్రం మీదుగా దీన్ని అభివృద్ధి చేయనున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రారంభం నాటికి వలయమార్గాన్ని వాహనాల రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతానికి మట్టి రోడ్డునే అనువుగా చదును చేస్తున్నట్లు తెలిపారు. శివాజీ స్ఫూర్తికేంద్రం వైపు వెట్‌మిక్స్‌తో అభివృద్ధి చేయనున్నారు. ఏడు కిలోమీటర్ల ఈ రహదారి 4 కిలోమీటర్లను 100 అడుగుల వెడల్పుతో ఒక కిలోమీటర్‌ను 80 అడుగుల వెడల్పుతో ఉంటుంది. వలయమార్గంలో మొత్తం 13 కల్వర్టులు ఏర్పాటు చేయనున్నారు. సారంగధారమఠం సమీపంలో ఒక బ్రిడ్జిని నిర్మిస్తారు. ఉగాది మహోత్సవాల నాటికి వలయమార్గం అంతా తారురోడ్లతో నిర్మిస్తామని అధికారులు చెబుతున్నారు. గతంలో సింగిల్‌గా ఉన్న రహదారిని విస్తరణ చేసి అభివృద్ధి చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు కాల్వలో పడి వ్యక్తి మృతి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు మండలం మల్యాల గ్రామానికి చెందిన కృష్ణగౌడ్ (50) ప్రమాదవశాత్తు హంద్రీనీవా సుజల స్రవంతి కాల్వలో పడి మృతి చెందినట్లు ఎస్సై లక్ష్మీనారాయణ, గ్రామస్థులు తెలిపారు. మంగళవారం పొలానికి వెళ్లిన కృష్ణగౌడ్ రాత్రయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో గ్రామస్థులు, కుటుంబ సభ్యులు గాలించారు. గురువారం మల్యాల హంద్రీనీవా అప్రోచ్ కాల్వలో శవమై కనిపించారు. మంగళవారం సాయంత్రం పొలానికి వెళుతున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లారని, తిరిగి వస్తూ ప్రమాదవశాత్తు కాలు జారి పడి ఉండారని ఎస్సై చెప్పారు. కళ్లు కనపడకపోవడంతో నాలుగు రోజుల కిందట శస్త్ర చికిత్స చేయించుకున్నారని తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక్క కూతురు ఉన్నారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.



శిక్షణ పూర్తి చేసుకున్న భజన గురువులు

ముగిసిన భజన శిక్షణ కార్యక్రమం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో దేవస్థానం నిర్వహిస్తున్న ఆరో విడత భజన శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా భజన గురువులను దేవస్థానం పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ ఎం.శ్రీనివాసరావు సత్కరించారు.

కర్నూలు, ప్రకాశం గుంటూరు జిల్లాలకు చెందిన 15 మంది భజన గురువులకు శిక్షణ ఇచ్చారు.

రైతుల అభివృద్ధే చంద్రబాబు లక్ష్యం

★ 53 ట్రాక్టర్లను పంపిణీ చేసిన విష్ణువర్దన్‌రెడ్డి

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే: రైతులకు అండగా నిలబడి వారి అభివృద్ధే లక్ష్యంగా పోరాడుతున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని కోడుమూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి డి.విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఆటోనగర్‌లో ఓ ట్రాక్టర్ షోరూమ్ వద్ద రైతు రథం పథకానికి సంబంధించి 53 మంది చిన్న, సన్నకారు లబ్ధిదారులైన రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అర్హులైన రేషన్, పింఛను లబ్ధిదారులకు వాటిని అందించాలనే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం చేపట్టారన్నారు. పింఛను కోసం దళారులను నమ్మి మోస పోవద్దని సంబంధిత అధికారి లేదా తనను కలిసినా పింఛను వచ్చేలా చర్యలు చేపడతామని సూచించారు. రైతులకు ఆసరాగా ఉండే ట్రాక్టర్ల పంపిణీలో కలెక్టర్ సత్యనారాయణ, మంత్రి కాల్వ శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సహకారం మరవలేనిదని పేర్కొన్నారు. నియోజకవర్గంలో తెదేపా పట్టు గట్టిగా ఉందని అత్యధిక నాయకులు తెలుగుదేశం పార్టీకి చెందిన వారన్నారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సెల్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఆకెపోగు ప్రభాకర్ మాట్లాడుతూ రైతుల క్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న నాయకుడు డి.విష్ణువర్ధన్‌రెడ్డి అని ప్రశంసించారు. కార్యక్రమంలో కర్నూలు, కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాల జడ్పీటీసీ సభ్యులు మాధవి, శారదమ్మ, నాగజ్యోతి, చంద్రశేఖర్, కర్నూలు, గూడూరు ఎంపీపీలు డి.రాజావర్ధన్‌రెడ్డి, ఈశ్వరమ్మ, గూడూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఇందిరా సుభాషిణి, వైస్ ఛైర్మన్ రామాంజనేయులు, మండల కన్వీనర్లు వెంకటేశ్వర్లు, కేఈ మల్లికార్జున గౌడు, సురేష్, తెదేపా నాయకులు పులకుర్తి వెంకటేశ్వర్లు, కృష్ణ, అనుగొండ గంగాధర్, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ట్రాక్టర్ల అధికారిక పత్రాలను పంపిణీ చేస్తున్న కోడుమూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు

హరహర నీలకంఠేశ్వర..

- నేత్రపర్వంగా మహారథోత్సవం
- లక్షల మంది భక్తుల హాజరు
- కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంతి, ప్రముఖులు



రథోత్సవాన్ని మిద్దెలపై నుంచి తిలకిస్తున్న లక్షలాది భక్తులు

ఎమ్మిగనూరు బృందం, న్యూస్‌టుడే: ఇసుక వేస్తే రాలనంత భక్తజనం... భక్తుల హరహర శంభోశంకర నినాదాలు... పండితుల మంత్రోచ్చరణలు... గొరవయ్యల నృత్యాలు... నందికోలలు... పూజ కార్యక్రమాలతో ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం నయనానందకరంగా సాగింది. ఆలయంలో స్వామి అమ్మవారి మూల విగ్రహాలు ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం రుద్రాభిషేకం నిర్వహించి పల్లకిలో కూర్చోబెట్టారు. అనంతరం గడిగ వంశస్థులు పూర్ణకుంభం ముందు సాగగా... ఆదిదంపతుల మూలవిగ్రహాలను తేరు వరకు తీసుకొచ్చారు. అనంరతం రథం ముందు ఆలయ ధర్మకర్త దంపతులు హోమం నిర్వహించారు. తర్వాత మూల విగ్రహాలను రథంలో అధిష్ఠించి హారతి ఇచ్చారు. భక్తజనసందోహం ఓంకార నాదాల మధ్య చేస్తుండగా రథం ముందుకు కదిలింది. స్థానిక తేరు మండపం నుంచి బసవన్న గుడి వరకు తీసుకెళ్లి తిరిగి యథాస్థానానికి చేర్చారు. మహారథోత్సవంలో లక్షల మంది భక్తులు పాల్గొన్నారు.

స్వామిని దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి కేఈ

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి ఎమ్మిగనూరు జాతరకు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఎంపీ బుట్టా రేణుక, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, కేడీసీసీ బ్యాంకు జిల్లా అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్, జిలా తెదేపా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ బీటీనాయుడు, మంత్రాలయం తెదేపా నియోజవకవర్గ బాధ్యుడు పి.తిక్కారెడ్డి హాజరయ్యారు. అలాగే కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, పురపాలక ఛైర్‌పర్సన్ సాయసరస్వతి., మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, నియోజకవర్గ భాజపా బాధ్యుడు మురారిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్షలాది మంది భక్తులు

స్వామిఅమ్మవారికి మొక్కులు తీర్చుకునేందుకు ఉదయం వేలాది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. గుడిలో బిల్వార్చన, ధూపదీపాలు, నైవేద్యం సమర్పించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు, బంధువులతో ఎమ్మిగనూరు పట్టణం కిక్కిరిసిపోయింది. రథం కోలాటాలు, గొవరయ్యల నృత్యాలు, నందికోల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



పూజలో పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, జిల్లా తెదేపా అధ్యక్షుడు సోమిశెట్టి, ఎంపీ బుట్టా రేణుక, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ తదితరులు

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లాలి

నంద్యాల, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళితేనే వారు లబ్ధి పొందుతారని శాసన మండలి ఛైర్మన్ ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాలలో గురువారం 9, 10, 11, 12, 13, 14 వార్డుల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ వార్డుల కౌన్సిలర్లు పడకండ్ల సుబ్రహ్మణ్యం, కరీముల్లా, కత్తి శంకర్, హనీఫ్, ఉపాధ్యక్షుడు గంగిశెట్టి విజయకుమార్, జి.మధుబాబుల ఆధ్వర్యంలో ఈ సభలు జరిగాయి. ఫరూక్, బ్రహ్మానందరెడ్డి 9, 11, 13 వార్డుల్లో జరిగిన సభలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతి ఒక్కరి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. వీటన్నింటిని ప్రజల వద్దకు చేరిస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. రాబోయే కాలంలో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యే బ్రహ్మనందారెడ్డి మాట్లాడుతూ.. ఐదు నెలలుగా ఎన్నికలు, ఇంటింటికి తెలుగుదేశం, జన్మభూమి కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరయ్యానన్నారు. చంద్రన్న బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకుంటే ఎన్నో ఫలితాలు ఉన్నాయన్నారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ఉపాధ్యక్షులు గంగిశెట్టి విజయకుమార్ మాట్లాడుతూ.. గతంలో ఒక మాజీ ఎమ్మెల్సీ కారణంగా గుడిపాటిగడ్డ దేవస్థానానికి వచ్చిన రూ.2 కోట్లు ఆగిపోయాయన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ ఆగ్నేస్ ఏంజల్, కౌన్సిలర్ పడకండ్ల సుబ్రహ్మణ్యం, కమిషనర్ సత్యనారాయణరవు, సహాయ కమిషనర్ మోదకొండ, జన్మభూమి అధికారులు జి.శ్రీనివాసులు, రామచంద్రప్రభు, ఇఫ్తికర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఫరూక్, బ్రహ్మానందరెడ్డి

సిద్ధాపురం వద్ద యుద్ధ ప్రాతిపదికన పనులు

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. కర్నూలు- గుంటూరు ప్రధాన రహదారి నుంచి చెరువు కట్ట కింద నుంచి కొత్తగా రహదారి నిర్మిస్తున్నారు. చెరువు కట్ట కింద పంట పొలాల్లో సీఎం హెలిప్యాడ్, సభా ప్రాంగణం సిద్ధం చేస్తున్నారు. హెలిప్యాడ్ నుంచి డెలివరీ సిస్టమ్ వరకు వెళ్లేందుకు తారురోడ్డు పనులు వేగంగా చేస్తున్నారు. పోలీస్ సిబ్బంది టెంట్లు వేసుకుని రక్షణ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. గురువారం సభా ప్రాంగణం, హెలిప్యాడ్ నుంచి వెళ్లే దారి, వివిధ స్టాల్స్ ఏర్పాటు స్థలాలు, ఆటల పోటీలకు మైదానం వంటి వాటిని సిద్ధం చేసే పనుల్లో అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. డెలివరీ సిస్టమ్ నుంచి స్టేజ్-2 వద్దకు వెళ్లేందుకు నల్లమల దారిలో రహదారి గుంతలు పూడ్చి వెడల్పు చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు అదనపు జేసీబీలు తీసుకువచ్చారు.



ఏర్పాట్ల పరిశీలనలో జేసీ ప్రసన్న వెంకటేష్

పూర్తి స్థాయిలో పనులు చేయండి

సీఎం ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని జేసీ ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. గురువారం సభా ప్రాంగణం, గెలివరీ సిస్టమ్, స్టేజ్-2 పంప్ హౌస్ వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సభను విజయవంతం చేయాలన్నారు. డీఎస్పీ మాధవరెడ్డి, జలవనరులు, ఆర్అండ్‌బీ, మెప్మా, వెలుగు, ఏపీఎంఐపీ పీడీలతో పాటు వివిధ శాఖల అధికారులతో చర్చించారు.

పండగలా ప్రారంభోత్సవం

సిద్ధాపురం ఎత్తి పోతల పథకం ప్రారంభోత్సవం పండగలా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బుడ్డారాశేఖర్‌రెడ్డి అన్నారు. చెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ప్రారంభోత్సవానికి రైతులు, సమీప గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. కార్యక్రమానికి తరలివచ్చే ప్రజలకు భోజన వసతి కల్పించినట్లు తెలిపారు. ఆత్మకూరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు సీఎం వస్తున్నారని ఆయన మెచ్చి మరిన్ని పథకాలు వరంగా ఇచ్చేలా ప్రజలు తరలిరావాలన్నారు.



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా నమ్మాళ్వార్ పరమపదప్రాప్తి ఉత్సవం

ఆళ్లగడ్డ గ్రామీణ, న్యూస్‌టుడే: అహోబిలంలో అధ్యయనోత్సవాల్లో భాగంగా గురువారం నమ్మాళ్వార్ పరమపద ప్రాప్తి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. వైష్ణవ సంప్రదాయం ప్రకారం ఆళ్వార్‌లకు నాయకుడైన నమ్మాళ్వార్ వైకుంఠానికి వెళ్లి అక్కడ మోక్షం పొందే వారికి లభించే గౌరవ మర్యాదలను తెలుసుకొని తిరిగి లోకానికి అందించినట్లుగా ఐతిహ్యం. ఆ విషయాన్ని స్మరణ చేస్తూ నమ్మాళ్వార్ పరమపద ప్రాప్తి ఉత్సవం జరుపుతారు. ఇందులో భాగంగా ప్రహ్లాదవరద స్వామికి తిరువీధి ఉత్సవం జరిపారు. ఆలయంలో వైభోత్సవ మండపంలో ప్రహ్లాదవరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి మంళగిరి పీఠంపై కొలువుంచారు. స్వామి, అమ్మవార్లకు ఎదురుగా నమ్మాళ్వార్‌ను కూర్చుండబెట్టి నమ్మాళ్వార్ ప్రబంధంలోని పదవశతకాన్ని విన్నవించారు. ఆ తర్వాత ఆళ్వార్‌లను తిరుమామని మండపానికి ప్రదక్షిణగా తీసుకువచ్చి స్వామి పాదాల వద్ద వేంచింపజేశారు. తదుపరి మహానివేదన అందించి శాత్తుమురై గోష్ఠి కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో అధ్యయనోత్సవాలు ముగిశాయి.



నమ్మాళ్వార్ స్వామి

శాశ్వత దాతలకు ప్రత్యేక ప్రసాదాలు

శ్రీశైలం, న్యూస్‌టుడే: శ్రీశైలంలో దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఐదువేలకు పైగా విరాళం అందజేసిన భక్తులను శాశ్వత దాతలుగా గుర్తించి వారికి శ్రీస్వామి అమ్మవార్ల విభూధి, కుంకుమ, కలకండతో పాటు రక్షా కంకణాలను ఉచితంగా అందజేస్తున్నారు. గతంలో శాశ్వత దాతలకు విభూధి, కుంకుమ చిన్న ప్యాకెట్లలో పంపేవారు. దేవస్థానం ఈఓ భరత్‌గుప్తా శాశ్వత సేవాకర్తల కోసం శ్రీస్వామి అమ్మవార్ల ఆలయ చిత్రాలతో అందంగా తీర్చిదిద్దిన ప్యాకెట్లను తయారు చేయించి ఇందులో ప్రత్యేకంగా శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదాలను కొరియర్ల ద్వారా నేరుగా భక్తులకు చేరే విధంగా అందజేస్తున్నారు. ప్రతి నెల సుమారు పది వేల మందికి పైగానే శాశ్వత దాతలకు ప్రసాదాలను పంపుతున్నారు.



ఆలయచిత్రాలతో అందంగా ప్రసాదాల ప్యాకెట్లు.




ప్రసాదాల ప్యాకింగ్‌లో దేవస్థానం సిబ్బంది.



యర్రగుంట్లలో మాట్లాడుతున్న మంత్రి అఖిలప్రియ

ప్రజా సంక్షేమమే తెదేపా ప్రభుత్వ లక్ష్యం

యర్రగుంట్ల (శిరువెళ్ల), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే తెదేపా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం యర్రగుంట్లలో గ్రామసర్పంచి సద్దాంహుసేన్ ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. ముందుగా అధికారులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ఆపై మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న ప్రజాసమస్యల పరిష్కారానికే సీఎం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా యర్రగుంట్ల, వెంకటాపురం గ్రామాల్లో నివాసగృహాలు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇచ్చేలా ఉన్నతాధికారులతో మాట్లాడతానని తెలిపారు. అనంతరం పలు పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శనలు ఆకట్టుకొన్నాయి. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లు, వ్యవసాయ రాయితీ యంత్ర పరికరాలు, చంద్రన్న బీమా సభ్యత్వ నమోదు పత్రాలను మంత్రి పంపిణీ చేశారు. వ్యవసాయ, ఉద్యానవనశాఖ, అంగన్‌వాడీల ఆధ్వర్యంలో సిబ్బంది స్టాళ్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నంద్యాల డివిజన్ పరిశీలకుడు డీఎఫ్ఓ శివప్రసాదు, తహసీల్దార్ ఇంద్రాణి, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithams & square root based calculations for excellent score.

ప్రతిభ

What is 'Compressibility factor'?



Writer:
ANS Sankara Rao
Subject Expert

States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}\ nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2} nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2 = 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{\pi M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of CO_2 = 30.98°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A.\ \frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

Z = 1. $\quad Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume,

T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\ H_2O_2 \rightarrow 2\ H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O_2}$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

2x + 7 (–2) = –2

∴ x = 6

b) $Ca\underline{O_2}$

+ 2 + 2x = 0

∴ x = –1

(c) $\underline{O}F_2$

x + 2 (–1) = 0

x = +2

d) $K_2\underline{Mn}O_4$

2 (+1) + x + 4 (–2) = 0

∴ x = +6

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2\ N_2$

$N_1 = \frac{V_2\ N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

= 0.5 N



Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of 0.1 M $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of Δ G°?

A: Δ G° = –2.303 RTlog K_c

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: **Entropy:** The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atm pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\ CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\ H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

= –778 K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\ (g) + 3\ H_2\ (g) \rightleftharpoons 2\ NH_3\ (g)$

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\ (s) \rightleftharpoons CaO\ (s) + CO_2\ (g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{36.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [H^+]

pH = –log [5×10^{-2}] = –[log 5 + log 10^{-2}]

= –[0.6990 – 2] = 1.3010

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}\ (10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

pOH = –log[OH^-]= –log[1.1×10^{-7}] = 6.96

∴ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

pOH = –log[OH^-] = –log[10^{-1}] = –(–1) = 1

pH = 14 – pOH = 14 – 1 = 13

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration

pH = –log [H^+]

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its Pk_b is 4.8

A: $pOH = pk_b + \log \frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log \frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

∴ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic A*l*C*l*$_3$, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: **Acidic:** $CuSO_4$ & A*l*C*l*$_3$

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net

BANK EXAMS
REASONING

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N   II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V   (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V   (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F   2) F, B, E, C, A, D
3) C, D, E, B, F, A   4) D, C, B, E, A, F
5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.



Writer:
G.Shashi Kumar
Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤   2) ≤, <, =, ≥, <
3) ≥, >, =, ≤, <   4) <, ≤, =, ≥, <
5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, =   2) ≥, >   3) <, ≥
4) ≥, =   5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) #   2) %   3) $ 4) ★   5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D
2) D $ F # A $ L # K % B
3) M $ F @ D @ B # K ★ A
4) D % Q $ F # A @ B @ T
5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap   2) cap lap yap
3) pap map cap   4) map zap nap
5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal
2) people goal happiness
3) successful depends focus
4) goal depends happiness
5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD©   2) U★ZRIMDD
3) UKZRIMDD   4) D★ZRIMDU   5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ&   2) @IRDWEQ&
3) &IRDWEQ@   4) &IRDWEQK   5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!


ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

honest - ఆనెస్ట్
honor - ఆనర్



కొన్ని రకాల చెట్లున్నాయి...
ఒకటినొకటి అస్సలు ముట్టుకోవు...
ఎందుకో ఏమిటో?
వెంటనే తెలుసుకోవాలనుందా?
ఆలస్యం దేనికి చదివేయండి మరి!

ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనొప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.

బింబా బుజ్జి — అండమాన్‌లో సాహసాలు 2



సబ్జెక్ట్ ల్యాబ్ — సోషల్

కనుక్కోండి!


ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?



పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి






మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకెల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎంఎస్‌విఐఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట
సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్:
టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com


ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే,
మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
– ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

నెల్లూరులో జనవరి 21న బలిజ వధూవరుల వివాహ పరిచయ వేదిక

బలిజ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ నెల్లూరులో జనవరి 21న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : డి.ఎస్.ఆర్. కళ్యాణ మండపం, డోర్ నెం. 23-1219, శోధన్‌నగర్, ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, నెల్లూరు.

ప్రత్యేకతలివీ.....

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి. రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.

ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 11-01-2018.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, 24-384ఎ, 2వ అంతస్తు, పి.ఎస్.ఆర్.ఎన్‌క్లేవ్, సరస్వతినగర్, **నెల్లూరు.** ఫోన్స్ : 8897511778, 9704671294, **అనంతపురం :** 8008551134, **కర్నూలు :** 8008551140, **తిరుపతి :** 9121178837, **కడప :** 8008551141, **ఒంగోలు :** 9121178837.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ID Proof (Aadhar / Passport / Driving Licence / Voter ID) & Photo వెంట తీసుకురాగలరు లేదా మా WhatsApp Number : 8008550212 కు పంపగలరు.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూక్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 నేను..తను రిపీట్

01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ

03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 కిర్రాక్ కిడ్స్

09:00 పటాస్

09:30 డీజే

09:45 స్టే..పూలిష్

10:00 ఈ-జంక్షన్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస – (ఉ.6:00, రా. 11:30)

★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా. 10:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)

★ **అమృతం:** తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా. 8:30)

★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)

★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)

★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)

★ సుఖజీవనం (ఉ.10:00)

★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)

★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)

★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)

★ డా. ఈటీవీ – అజీర్తి సమస్యలు (ఉ.11:00)

★ డా. ఈటీవీ – జనరల్ హెల్త్ (ఉ.11:15)

★ డా. ఈటీవీ – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)

★ డా. ఈటీవీ – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖడ్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ ఛీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లేవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్లకూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

(SVBC) ఉదయం: 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

ZEE తెలుగు ఉదయం: 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

maa ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

GEMINI ఉదయం: 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO ఉదయం: 06-00 ది నెక్ట్స్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్మర్ఫ్స్: ది గ్రేటర్ గుడ్.

రైతేరాజు

నువ్వు సాగులో జాగ్రత్తలు



వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు: గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంధ్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రాములు కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు: ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంధ్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు: ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంధ్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.

– న్యూస్‌టుడే, జీలుగుమిల్లి

ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు

ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీనివల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

★ మొక్కజొన్న జళ్ళు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.

★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.

★ పొద్దుతిరుగుడులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.

★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

అభయమివ్వని.. రైతు బంధు

- 2017-18 లక్ష్యాల మేరకు రుణాలివ్వని యార్డులు
- ధరలు లేక అల్లాడుతున్న కర్షకులు
- పథకం నిర్వహణలో నిర్లక్ష్యం

జిల్లాలో రైతు బంధు పథకం ఉనికి కోల్పోతోంది. అనుకున్నంత స్థాయిలో కర్షకులకు ఉపయోగపడటం లేదు. జిల్లాలో రైతు శ్రేయస్సు కోసం పని చేస్తున్న మార్కెట్ యార్డులు.. రైతుల పంట అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత మేర రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం పేర్కొంటోంది. ఇందుకు రైతు బంధు పథకం పేరుతో ఆదుకోవాలంటోంది. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం ఆశించినంత స్థాయిలో ఫలితాలు కానరావడం లేదు. కారణం పథకం అమలులో నిర్లక్ష్యం కొట్టొచినట్లు కనిపిస్తోంది. పథకం కింద చుట్టపుచూపుగా కొందరిని మాత్రమే పలకరించి, మిగిలిన వారిని ఊసురుమనిపిస్తోంది. ఈ క్రమంలో జిల్లాలో రైతు బంధు పథకం అమలుపై తీరుపై పరిశీలన కథనం

-న్యూస్‌టుడే, ఆదోని మార్కెట్



ఆదోని మార్కెట్ యార్డుకు వచ్చిన పంట దిగుబడులు

జిల్లాలో 12 మార్కెట్ యార్డులు ఉన్నాయి. వీటిల్లో కర్నూలు, ఆదోని, నంద్యాల, ఎమ్మిగనూరు, ఆళ్లగడ్డ, డోన్, నందికొట్కూరు, ఆత్మకూరు, బనగానపల్లె, కోవెలకుంట్ల, ఆలూరు, పత్తికొండ ఉన్నాయి. జిల్లా అధికంగా పత్తి, వేరుసెనగ, వాము, ఆముదం, పూలవిత్తనాలు, ఉల్లి, టమోటా, మిరప, వరి, మినుములు, కందులు, శనగలు ఇలా తదితర పంటలను సాగు చేస్తారు.

ప్రధాన పంటల సాగు.. ఆదాయం



- జిల్లాలో ఖరీఫ్‌లో 6.36 లక్షలు, రబీ సీజన్‌లో 3.41 లక్షల హెక్టార్లలో వివిధ పంటలను సాగు చేస్తారు. ఇందులో ప్రధానమైనవి పత్తి, వరి, వేరుసెనగ తదితర పంటలదే పైచెయ్యి.
- పంటల సాగుతో ఏటా జిల్లాలో దాదాపు 5 నుంచి 6 వేల కోట్ల దాకా వ్యాపారాలు సాగుతాయని అంచనా. దీంతో యార్డుల్లో పంటలు అమ్మకోగా వ్యాపారుల ద్వారా ఒక్క శాతం సెస్సు కలిపి మార్కెటింగ్ శాఖకు దాదాపు రూ. 40-42 కోట్ల దాకా ఆదాయం వస్తోంది.
- ఆదాయంలో 20 శాతం దాకా సామాజిక బాధ్యతతో రైతులకు రైతుబంధు పథకం కింద రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది.
- రుణాలు కొంత కాలం వరకు వడ్డీ లేకుండా తర్వాత నామామాత్రపు వడ్డీ వసూళ్ల చేయాలని నిబంధన పెట్టారు.
- మూడేళ్లలో ఇచ్చిన రుణ లక్ష్యాలను పోలిస్తే.. ఆశాజనకంగా లేదు. ఎప్పుడూ వంద శాతం పంపిణీకీ నోచుకోలేదు. ఇక గతేడాది 2017-18 పూర్తిగా చేతులెత్తేశారు.


అయినవారికి రుణాలు? : రైతు బంధు పథకం అనేది ఒకటుందన్న విషయం రైతులకు పూర్తిగా తెలియకపోవడం గమనార్హం. దీనిపై క్షేత్రస్థాయిలో రైతులను పలకరిస్తే.. ఏమో సారు.. మాకు తెలియదంటు సమాధానమిస్తున్నారు. వాస్తవానికి యార్డుల్లో తమ అనుచర గణాలకు, పెద్ద రైతులకు, బంధుగణానికి రుణాలు ఇచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం మార్కెట్లో పంట దిగుబడుల ధరలు పూర్తిగా పడిపోయాయి. దీనికి తోడు ఈ సారి కూడా వర్షాలు అనుకున్నంత స్థాయిలో రాక అన్నదాతలు పంటలను కాపాడుకునేందుకు ఆపసోపాలు పడాల్సి వచ్చింది. ఈక్రమంలో వచ్చిన పంటనైన అమ్ముకుందామంటే విపణిలో ధర లేక అల్లాడాల్సి వచ్చింది. ఇప్పటికీ వేరుసెనగది అదే దారి కావడంతో చివరికి ఆయిల్ ఫెడ్ ద్వారా మద్దతు ధరలు అందించి కొనుగోలు చేయాల్సిన దుస్థితి దాపురించింది.

పథకం ఉద్దేశం.. విధి విధానాలు

- గిట్టుబాటు ధరలు లేనప్పుడు రైతులు పండించిన సరకును యార్డు గోదాములో నిల్వ ఉంచి, సరకు విలువలో 75 శాతం దాకా గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు రుణం పొందవచ్చు.
- తీసుకున్న రుణానికి 180 రోజుల వరకు వడ్డీ ఉండదు. రుణం పొందిన 181 రోజుల నుంచి 270 రోజుల వరకు 12 శాతం వడ్డీ వసూలు చేస్తారు.
- నిల్వ చేసిన సరకును యార్డు గోదాములో 270 రోజుల వరకు నిల్వ చేసేందుకు అవకాశం ఉంటుంది.
- యార్డులో రైతు బంధు పథకం కింద రైతులు పేరు నమోదు చేసుకుని ధ్రువీకరణ పత్రం పొందాలి. ఇది ఐదేళ్ల వరకు వినియోగంలో ఉంటుంది.
- యార్డులో నిల్వ చేసిన సరకుకు బీమా సౌకర్యం ఉంటుంది.
- ఇందుకు నామామాత్రపు గోదాము అద్దె, బీమా ఛార్జీలు వసూలు చేస్తారు.
- రుణాన్ని 270 రోజుల లోపు రైతు చెల్లించాలి. లేకపోతే వేలం వేసి యార్డు ఇచ్చిన రుణాన్ని వసూలు చేసుకునేందుకు అధికారం ఉంటుంది.

పథకం గురించి తెలియదు

- చంద్రప్ప, రైతు, తోవి గ్రామం.



జిల్లాలో రైతు బంధు పథకం ఉందనే విషయం మాకు పూర్తిగా తెలియదు. అసలే మాకు చదువు రాదు..యార్డులో ప్రభుత్వం ఏయే పథకాలు పెట్టిందో తెలియదు. చెప్పేవారూ లేరు. దీంతో వచ్చిన ధరకు అమ్ముకోవడం ఇంటికి పోవడం తప్పితే మాకేం తెలుసయ్యా. ఇవన్నీ ఉన్నోళ్లకే.

ఈసారి వంద శాతం చేరుకుంటాం

- సత్యనారాయణ చౌదరి, ఏడీ, మార్కెటింగ్ శాఖ



2017-18 లకు గాను సంబంధించి రైతు బంధు పథకం ద్వారా వంద శాతం రుణాలు అందచేస్తాం. దీనిపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నాం. రైతులు ముందుకు వచ్చి వినియోగించుకోవాలని కోరుతున్నాం. పథకం ద్వారా రుణాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని యార్డు అధికారులకు సూచనలు చేస్తున్నాం.

జిల్లాలో రెండేళ్లలో రుణ లక్ష్యాలు.. పంపిణీ.. రైతుల వివరాలు.. ఇలా.. (రూ.లక్షల్లో)
గమనిక : రుణాల లక్ష్యం (రు.ల), రుణాల పంపిణీ (రు.ప), రైతుల సంఖ్య (రై.స)

ఏడాది(16-17)	రు.ల	రు.ప	రై.స	ఏడాది(17-18) రు.ల	రు.ప	రై.స
కర్నూలు	25	0	0	25	0	0
ఆదోని	50	14.40	14	50	0	0
నంద్యాల	200	189.39	201	250	6	6
ఎమ్మిగనూరు	20	13.69	8	20	1	1
ఆళ్లగడ్డ	60	34.94	37	60	0	0
డోన్	6	0	0	6	0	0
నందికొట్కూరు	70	52.45	38	80	0	0
ఆత్మకూరు	40	36.95	34	80	14.70	13
బనగానపల్లె	5	0	0	5	0.50	1
కొయిలకుంట్ల	150	146.80	103	160	0	0
ఆలూరు	10	0	0	10	0	0
పత్తికొండ	10	0	0	10	0	0

జన్మభూమిలో 30,683 అర్జీలు స్వీకరించాం

- 7న సీఎం సిద్ధాపురం రాక
- కలెక్టర్ సత్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఐదో విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలను గత మూడు రోజులుగా జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎస్.సత్యనారాయణ అన్నారు. ఆయన గురువారం తన క్యాంపు కార్యాలయంలో జన్మభూమి కార్యక్రమంపై మాట్లాడారు. జిల్లాలో గత మూడు రోజులుగా 378 గ్రామసభలు నిర్వహించి 30,683 అర్జీలను స్వీకరించామన్నారు. గురువారం వంద గ్రామీణ, 28 పట్టణ ప్రాంతాల్లోని వార్డుల్లో సభలు జరిపినట్లు పేర్కొన్నారు. గ్రామసభ నిర్వహించినచోట ఆరోగ్య, పశువైద్య శిబిరాలు నిర్వహించి ఇప్పటివరకు 25,127 రోగులకు చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్యసేవ ద్వారా 672 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించామన్నారు. 288 పశువైద్య శిబిరాలు నిర్వహించి 22,956 పశువులకు చికిత్స చేయించామన్నారు. 11వ తేదీన అన్ని మండలాల్లో మెగా లోన్‌మేళా నిర్వహించి 5,019 మందికి ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తామన్నారు. జిల్లాకు మొత్తం 32,003 కొత్తకార్డులు వచ్చాయన్నారు. 31,164 మందికి వడ్డీలేని రుణాలు అందిస్తున్నట్లు వివరించారు. 7వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి అక్కడే జన్మభూమి గ్రామసభ, బహిరంగసభ నుద్దేశించి ప్రసంగిస్తారన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక శాఖ జేడీ ఆనంద్‌నాయక్, సమాచారశాఖ ఉపసంచాలకులు సామెల్ సుకుమార్ పాల్గొన్నారు.

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 3, 2018 విజేతలు



1. పి. పద్మజ, బెంగళూరు; 2. ఇ. నాగకుమారి, నందికొట్కూరు; 3 ఏ. జ్యోత్స్న, శ్రీరాంనగర్ కాలనీ; 4. వకుళా దేవి, గుంటూరు; 5. కె. దుర్గామీనా, కాకినాడ; 6. జి. విజిత, యర్రగుంట్ల, కడప; 7. టి. కళ్యాణి, ప్రొద్దుటూరు; 8. టి. వల్లీసాయి, ఉయ్యూరు; 9. టి. అనురాధ, గుంటూరు; 10. టి. విజయలక్ష్మి, చిలకలూరిపేట. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్ చూడవచ్చు.

శ్రీశైల జలాశయం నీటిమట్టం 869.60 అడుగులు

సున్నిపెంట సర్కిల్ న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయం నీటిమట్టం గురువారం సాయంత్రం 7 గంటల సమయానికి 869.60 అడుగులుగా ఉంది. నిల్వ సామర్థ్యం 139.9705 టీఎంసీలుగా నమోదైంది. జలాశయం వెనుక వైపు నుంచి పోతిరెడ్డిపాడుకు 2 వేలు, హంద్రీనీవాకు 2,363, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,600, ముచ్చుమర్రి 440 క్యూసెక్కులు విడుదల చేశారు. కుడిగట్టు జల విద్యుత్తు, భూగర్భ జల విద్యుత్తు కేంద్రంలో విద్యుత్తు ఉత్పత్తి చేయలేదు. గడిచిన 24 గంటల వ్యవధిలో ఎడమగట్టు విద్యుత్తు కేంద్రం నుంచి పంప్‌మోడ్ పద్ధతిలో 0.196 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు. దీని కోసం 359 క్యూసెక్కులు వినియోగించుకుని అనంతరం జలాశయంలోకి విడుదల చేశారు.

నంద్యాల పురపాలక కమిషనర్‌గా జి.రమణారెడ్డి



రమణారెడ్డి

నంద్యాల, న్యూస్‌టుడే: నంద్యాల పురపాలక కమిషనర్‌గా జి.రమణారెడ్డిని నియమిస్తూ పురపాలక పరిపాలన శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన కర్నూలు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్‌గా పని చేస్తున్నారు. నంద్యాల పురపాలక ఇంజినీర్ ఏ.సత్యనారాయణరావు గత మూడేళ్లుగా పూర్తి అదనపు బాధ్యతలతో నంద్యాల కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన స్థానంలో కమిషనర్‌గా రమణారెడ్డిని నియమించగా సత్యనారాయణరావు పురపాలక ఇంజినీర్‌గా కొనసాగుతారు.



ఆదోని

నేడు పట్టణంలో జన్మభూమి- మా ఊరు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో శుక్రవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నాలుగు వార్డుల్లో జరగనుంది. ఉదయం 4వ వార్డులో శక్తిగుడి ప్రాంతంలో, 31వ వార్డులో మరాఠిగేరి మస్తాన్‌వలి దర్గా ప్రాంతంలో. మధ్యాహ్నం 38వ వార్డులో హనుమాన్‌నగర్ పురపాలక ప్రాథమిక పాఠశాల, 24వ వార్డులోని క్రాంతినగర్ అంజనేయస్వామి ఆలయ ప్రాంతంలో జన్మభూమి కార్యక్రమం ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

7న సంక్రాంతి ముగ్గుల పోటీలు

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఆదోని పట్టణంలోని స్వకుళసాళి మహిళా సంఘం, శ్రీకృష్ణా ఏజెన్సీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షురాలు ఏకబోటే లోకేశ్వరిబాయి తెలిపారు. స్థానిక జిహ్వేశ్వర ఉన్నత పాఠశాల మైదానంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, ఆసక్తి ఉన్న మహిళలు, యువతులు పోటీలో పాల్గొని తమ ప్రతిభను కనబరచాలన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తామని పేర్కొన్నారు.

హలో..ఈనాడు

చరవాణి సంఖ్య: 8008573736



రహదారిలో తొలగని చెత్త

ఆదోని పట్టణం, న్యూస్‌టుడే:

సమస్య: మేదర్‌మసీదు నుంచి హవన్నపేట మున్సిపల్ పాఠశాల వరకు ప్రధాన రహదారి గుంతలు పడటంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. రహదారి మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు తొలగించాలి.

- సుధాకర్, మేదర్ మసీదు ప్రాంతం.

సమాధానం: రహదారి మరమ్మతులు చేయించేందుకు తగిన చర్యలు తీసుకుంటాం.

సమస్య: సాయిబాబనగర్ పాఠశాల సమీపంలో కల్వర్టు చిన్నగా ఉండటంతో మురుగునీరు రహదారిలో ప్రవహిస్తుండటంతో అవస్థలు పడుతున్నాం. అధికారులు స్పందించాలని కోరుతున్నాం.

- నసీరుద్దీన్‌పటేల్, సాయిబాబా నగర్.

సమాధానం: మురుగు కాల్వలు సకాలంలో శుభ్రం చేయించేందుకు సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం.

సమస్య: ఎస్కేడీ కాలనీ రెండో రోడ్డులో పేరుకుపోయిన చెత్తను తీసుకెళ్లటానికి సిబ్బంది సక్రమంగా రావటం లేదు. ఫలితంగా పరిసరాల్లో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది.

- శేఖర్, ఎస్కేడీ కాలనీ

సమాధానం: సకాలంలో చెత్తను తీసుకెళ్లే విధంగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం.

సమస్య : వెంకన్నబావి వీధి కూడలిలో పేరుకుపోయిన చెత్తను సకాలంలో నిల్వకేంద్రానికి తరలించకపోవటంతో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతోపాటు దుర్వాసన వెదజల్లుతోంది.

- రంగనాయకులు, కార్వన్‌పేట.

సమాధానం: సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి పోగుపడిన చెత్తను సకాలంలో నిల్వకేంద్రానికి తరలించే విధంగా చర్యలు తీసుకుంటాం.

(పై సమస్యలకు పురపాలకసంఘం కమిషనర్ రామలింగేశ్వర్ సమాధానం చెప్పారు.)

గమనిక: ఆదోని పట్టణంలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను హలో ఈనాడు దృష్టికి తీసుకువస్తే వాటిని సంబందిత అధికారి దృష్టికి తీసుకెళ్లటం జరుగుతోంది. చరవాణి సంఖ్య: 8008573736.

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు..

దిగుబడులు	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
పత్తి	3600	5296.
వేరుశనగ	2111	3970.
ఆముదం	3339	3918.
పూలవిత్తనాలు	2771	2861.

- న్యూస్‌టుడే, ఆదోని మార్కెట్...

రాయల సీమకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలి

ఆదోని పట్టణం, న్యూస్‌టుడే: వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజి ఇవ్వటంతోపాటు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని సీపీఎం జిల్లా నాయకులు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ణ డిమాండ్ చేశారు. ఆదోని పట్టణం సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా మహాసభల గోడపత్రికలను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో చిత్తశుద్ధి చూపటంలేదని దుయ్యబట్టారు. కర్నూలు జిల్లా 21వ మహాసభలు ఈనెల 10, 11, 12వ తేదీల్లో ఆలూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అరేకల్లులో ప్రతిజ్ఞ చేస్తున్న మీనాక్షినాయుడు, అధికారులు



జన్మభూమికి హాజరైన జనం



పంచాయతీ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న సర్పంచి, మాజీ ఎమ్మెల్యే

పేదల సంక్షేమమే .. తెదేపా ధ్యేయం

■ జన్మభూమిలో తెదేపా బాధ్యుడు మీనాక్షినాయుడు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తోందని ఆదోని తెదేపా నియోజవర్గ బాధ్యుడు మీనాక్షినాయుడు అన్నారు. ఆదోని మండల అరేకల్లు గ్రామంలో గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. అరేకల్లులో రూ.15లక్షలతో నిర్మాణం చేసిన పంచాయతీ భవనాన్ని సర్పంచి ధనలక్ష్మిదేవి, ఎంపీటీసీ సభ్యురాలు హనుమంతమ్మలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆదోని తెదేపా నియోజవర్గ బాధ్యుడు మీనాక్షినాయుడు హాజరై మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి తెదేపా ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతోందన్నారు. ప్రతి కుటుంబంలో మరుగుదొడ్డి నిర్మాణం చేసుకోవాలన్నారు. చంద్రన్న బీమా పథకం పేదలకు భరోసా ఇస్తుందన్నారు. భారత దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. బాబు ఈవయసులోనూ 18 గంటల పాటు ప్రజలకు కోసం పనిచేస్తున్నారన్నారు. అనంతరం సంక్రాంతి కానుకలు, పొదుపు మహిళలకు రుణాలు పంపిణీ చేశారు. గర్భిణులకు సీమాంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి,నోడల్ అధికారి రమణయ్య, ఎంపీడీవో క్రిష్టియానమ్మ,ఈవోఆర్‌డీ రామాంజినేయులు, తెదేపా సీనియర్ నేత ఉమాపతినాయుడు, నాయకులు దేవేంద్రప్ప,రామస్వామి,ఫకృద్దీన్, భాస్కర్‌రెడ్డి ,సీడీపీవో శాంతిదుర్గ, వ్యవసాయ అధికారి పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం కపటి, నాగలాపురం, బైచిగేరి గ్రామాల్లో గురువారం జన్మ భూమి మారు కార్యక్రమం జరిగింది. డ్వామా ఏపీడీ మల్లేశ్వరి, తహసీల్దారు శ్రీనాథ్, ఎంఈవో శివరాములు ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు. ఉపాధి బకాయిలు చెల్లించాలని వ్యవసాయ కూలీలు అధికారులకు విన్నవించారు.

ప్రాంతీయ ఆస్పత్రిలో సౌకర్యాలు మెరుగుపర్చాలని వినతి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని ప్రాంతీయ ఆస్పత్రిలో చికిత్స సౌకర్యాలు మెరుగు పర్చాలని నెట్టేకల్లు గ్రామస్థులు గురువారం తహసీల్దారుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సుంకన్న, యువరాజ్, ఉరుకుంద తదితరులు మాట్లాడుతూ గత నెలలో కోసిగి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తమ గ్రామానికి చెందిన చంద్ర అనే యువకుడు తీవ్రగాయాలకు గురై చికిత్స కోసం ఆదోని ప్రాంతీయ ఆస్పత్రిలో చేరగా..మెరుగైన వైద్య సౌకర్యాలు లేక మృత్యుఒడి చేరారని వాపోయారు. ఆదోని డివిజన్ పరిధిలో 17 మండలాలకు చెందిన ప్రజలు చికిత్స కోసం ఆదోని ప్రాంతీయ ఆస్పత్రికి వస్తుంటారని, ఆస్పత్రిలో మెరుగైన సౌకర్యాలు లేకపోవడంతో మెరుగైన వైద్యం కోసం వైద్యులు రోగులను కర్నూలుకు తరలిస్తున్నారన్నారు. దీంతో 100 కి.మీ.ల దూరంలో ఉన్న కర్నూలుకు వెళ్లే సరిగా కొందరు మృత్యువాతపడుతున్నారన్నారు. జిల్లా అధికారులు స్పందించి ఆదోని ప్రాంతీయ ఆస్పత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.




సాయి కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

విద్యార్థులకు న్యాయం చేయాలి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయి కళాశాల విద్యార్థులకు న్యాయం చేయాలని పీడీఎస్‌యూ రాయలసీమ విశ్వవిద్యాలయం కార్యదర్శి రమణ, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు నరేష్‌ఆచారి డిమాండు చేశారు. గురువారం కళాశాల వద్ద ధర్నా నిర్వహించి ప్రిన్స్‌పల్‌తో వాగ్వాదానికి దిగి తరగతులను బహిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల ఇంటర్నల్ పరీక్షల్లో 30 మంది ఉత్తీర్ణత సాధించలేదన్నారు. ఇంటర్నల్ పరీక్షలకు హాజరైన విద్యార్థులు విశ్వవిద్యాలయం ఫలితాల్లో ఉత్తీర్ణత కాకపోవడం వల్ల గందరగోళానికి గురయ్యారన్నారు. విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆసీఫ్, వీరేష్, తిరుమల్లేష్, దయా, మదు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి నుంచి మినహాయించాలి

ఆదోనివిద్య, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమం నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులను మినహాయించాలని ఎస్టీయూ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉరుకుందప్ప కోరారు. గురువారం సాయంత్రం జిల్లా కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాలకు ఉపాధ్యాయులను, విద్యార్థులను మినహాయించాలన్నారు. కొందరు ఉపాధ్యాయులను నోడల్ అధికారులుగా విద్యార్థులను వార్డు, గ్రామసభల్లో భాగస్వాములు చేస్తున్నారన్నారు. ఇందువల్ల చదువులు కుంటుపడుతున్నాయన్నారు. పదో తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులను ఈవిధంగా ఉపయోగించుకోవడం సరికాదన్నారు. ఈసమావేశంలో నాయకులు నాగరాజు, సుధకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సమవేశంలో మాట్లాడుతున్న నాయకులు ఉరుకుందప్ప

ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయండి

ఆదోని పట్టణం, న్యూస్‌టుడే: ఆదోని మండలంలో ఎత్తి పోతపథకాలు పూర్తి చేసి మెట్టభూములకు సాగు నీరు అందించాలని రైతుసంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశులు, శేఖర్, డివిజన్ నాయకులు వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఆదోని పట్టణంలోని సంఘం కార్యాలయంలో గురువారం రైతుసంఘం దినచర్యను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈఏడాది కరవు అధిక వర్షాల కారణంగా పంట దిగుబడులు తగ్గిపోయాయని వాపోయారు. కరవులో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గత ఏడాది పెండింగ్‌లో ఉన్న పంటనష్టపరిహారాన్ని వెంటనే పంపిణీ చేసి ఆదుకోవాలన్నారు. ఎల్లెల్సీ కింద ఈఏడాది మార్చి వరకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిడ్డయ్య, రామదాసు, నరసింహులు, వ్యవసాయకార్మికసంఘం నాయకులు విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.

పశువుల చోరీ

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని పట్టణంలో ఇటీవల పశువుల దొంగతనాలు అధికమయ్యాయి. గత పది రోజుల వ్యవధిలోనే పట్టణంలోని ఆయా ప్రాంతాలకు చెందిన దాదాపు 10 పశువుల మేర దొంగతనానికి గురయ్యాయని బాధితులు వాపోతున్నారు. పట్టణ శివారులోని పోస్టల్ కాలనీలో నివాసం ఉంటున్న విశ్వేశ్వరరావుకు చెందిన డైయిరీ ఫారంలోని ఒక ఆవు, దూడను గత నెల 23వ తేదిన గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకెళ్లారని వాపోయారు. అలాగే పట్టణంలోని ఎమ్మిగనూరు రహదారిలో ఉన్న వలి అనే వ్యక్తి ఇంటి ఆవరణలో ఉన్న ఒక ఎనుము, దూడను ఎత్తికెళ్లారన్నారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఆటోలలో వచ్చి పశువులను దొంగలించుకెళుతున్నారని బాధితులు వాపోయారు. ఈ విషయమై స్థానిక మూడో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశామని బాధితుడు విశ్వేశ్వరరావు తెలిపారు. కాగా.. పట్టణంలోఇ క్రాంతినగర్‌లోనూ పలు పశువులను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని బాధితులు వాపోతున్నారు. పోలీసు అధికారులు స్పందించి పశువుల దొంగతనాలను అరికట్టాలని కోరుతున్నారు.

24 గంటల వైద్య సలహాలకు
104కు ఫోన్ చేయండి

ఆదోని

ఘనంగా సద్గురు నాగభుజంగసాగర్ స్వామి ఆరాధన

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఆదోని పట్టణం గౌళిపేటలో వెలసిన శ్రీ సద్గురు నాగభుజంగసాగర్ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా ఐదో గురువారం మఠంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామికి పంచామృతాభిషేకం, అర్చన, మహాపూజ, మహామంగళహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా భజన మండలి సభ్యులు మఠంలో భక్తి గీతాలతో భజనలు చేశారు.

తెరపై ఈనాడు

ఆదోని మార్కెట్... సత్యం: ప్రాజెక్టు, **శివం:** 2 కంట్రీస్, **రాజ్:** జుమాంజీ, **రాజ్‌శ్రీ:** టైగర్ జిందా హై, **ద్వారకా కాంప్లెక్స్ స్క్రీన్ 1:** ఎం.సి.ఎ, **స్క్రీన్ 2:** హలో, **స్క్రీన్ 3:** మళ్లీ రావా, **ప్రభాకర్:** సప్తగిరి ఎల్.ఎల్.బి, **సాయి బాబా:** ఒక్క క్షణం.

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే:

ఆదోని బంగారం ధరలు..(10 గ్రాములు). 24 క్యారెట్లు : రూ. 30,350.

22 క్యారెట్లు ఆభరణాలు : రూ. 28,050.

వెండి కిల్లో : 39,700.



ఎమ్మెల్యేకు సమస్యలను వినవిస్తున్న రైతులు

రైతులను ఇబ్బందికి గురిచేస్తే సహించం: ఎమ్మెల్యే

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆయిల్‌ఫెడ్ ద్వారా మద్దతు ధరలతో వేరుసెనగ కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. రైతులు ఎమ్మెల్యేను చుట్టుముటి తమ సమస్యలపై ఏకరవు పెట్టారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను ఆయిల్‌ఫెడ్ జిల్లా అధికారి అంకిరెడ్డితో చరవాణి ద్వారా మాట్లాడారు. ఏ రోజు వచ్చిన రైతును ఆ రోజు పంపించేలా ఏర్పాట్లు చేయాలని, ఇందుకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించుకోవాలన్నారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే.. తానే స్వయంగా యార్డులో వచ్చి కూర్చుంటానన్నారు. అంతకుముందు యార్డులో రైతులకు వడ్డిస్తున్న రాయితీ భోజనం చేసి బాగుందని కితాబు ఇచ్చారు.

జన్మభూమిని బహిష్కరిస్తాం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం పాండవగల్లు గ్రామంలో ఈనెల 6వ తేదీన జరిగే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని బహిష్కరిస్తామని గ్రామ సీపీఎం నాయకులు రాందాసు, ఇస్మాయిల్,ముకయ్య అన్నారు. ఆదోని మండలం పాండవగల్లు గ్రామంలో గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ఏడాది పంట నష్టపరిహారం మంజూరు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులకు అన్యాయం జరిగిందని, ఈ విషయాన్ని పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. పెండింగ్ ఉపాధి, ఇంటి బిల్లులు చెల్లించాలని డిమాండు చేశారు. చెరువును సమస్యను తీర్చాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోపాల్, ఈరన్న, రాములు, హుసేని, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ దుకాణాల అద్దె వసూలుపై విచారణ జరిపించాలి

బంగారుబజారు (ఆదోని మార్కెట్), న్యూస్‌టుడే: పట్టణంలోని బంగారుబజారు వెంగళాపురం అంజనేయస్వామి ఆలయ దుకాణ సముదాయాల అద్దెలపై పూర్తి విచారణ చేయాలని గురువారం దేవదాయశాఖ సహాయ కమిషనర్‌కు వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు బసవన్నగౌడ్, తదితరులు వినతిపత్రం అందచేశారు. ఆలయ నిర్వహణ గతంలో దేవదాయశాఖ పరిధిలో ఉండేదని, ప్రస్తుతం కొంత మంది ప్రైవేటు వ్యక్తుల చేతులోకి వెళ్లిందన్నారు. దీంతో నెలసరి అద్దెల ద్వారా వస్తున్న ఆదాయం, నిర్వహణలో అనేక అవకతవకలు జరిగాయని వివరించారు. నిర్వహణ బాధ్యతలను కైవసం చేసుకుని అక్రమాలపై విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని కోరారు. భాజపా సీనియర్ నాయకులు దేశాయిచంద్రన్న, గోవిందరాజులుగౌడ్, దేవేందర్, భజరంగ్‌దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, పాల్గొన్నారు.



ఆదోని: ర్యాలీగా విద్యార్థులు



పెద్దతుంబళంలో విద్యార్థులు ర్యాలీ

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుదాం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలంలోని గణేకల్లు, పెద్దతుంబళం, నాగనాథనహళ్లి, సంతేకుడ్లురు, పెద్దహరివాణం తదితర గ్రామాల్లో గురువారం సాయంత్రం స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మారుద్దామని విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు జగదీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. నాగనాథనహళ్లిలో మా బడి అకారంలో అక్షరమాలగా ఏర్పడ్డారు.



నాగనాథనహళ్లిలో మా బడి అక్షరమాలలో విద్యార్థులు

ఆదోని, న్యూస్‌టుడే : ఆదోని మండలంలోని పెసలబండ గ్రామంలో గురువారం ఆదోని ఆర్ట్సు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. జన్మభూమి- మన ఊరు కార్యక్రమంలో భాగంగా పెసలబండ గ్రామాన్ని మల విసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ర్యాలీ నిర్వహించారు. గ్రామ వీధుల్లో స్థానిక పాఠశాల విద్యార్థులతో కలిసి ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ డివిజన్ అధికారి జోనాథన్‌విక్లీఫ్, సర్పంచి నరసింహులు, ప్రధానోపాధ్యాయిని రామాంజనేయులమ్మ, సాబీర్, ఉమ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.



ముగ్గులను పరిశీలిస్తున్న పురపాలక సంఘం కమిషనర్, ఇతర విభాగం అధికారులు

సంప్రదాయాలను కాపాడుకుందాం

ఎస్కేడి.కాలనీ(ఆదోని పురపాలకం), న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో రెడ్డీస్ కల్యాణమండపంలో గురువారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. పోటీలను కమిషనర్ రామలింగేశ్వర్ పరిశీలించి మాట్లాడారు. సంక్రాంతి పండగ పురస్కరించుకుని మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. సంప్రదాయాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం సంతోషాన్నిచ్చిందన్నారు. అనంతరం మహిళలకు మ్యూజికల్ ఛైర్స్, పరుగు పందెం పోటీలు నిర్వహించారు. మెప్మా, ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్‌తో అప్రమత్తం

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : రొమ్ము క్యాన్సర్ వ్యాధి పట్ల మహిళలు జాగ్రత్తలు వహించాలని లయన్స్ క్లబ్ ఛైర్మన్ డాక్టరు గోపినాథ్ అన్నారు. గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కృష్ణా ఆస్పత్రిలో రొమ్ము క్యాన్సర్ వ్యాధిపై ఉచిత చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ వంటి లక్షణాలు కనబడితే వెంటనే సంబంధిత వైద్యులను ఆశ్రయించి చికిత్స చేయించుకోవాలని సూచించారు. అనంతరం వైద్యులు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టరు కృష్ణా, డాక్టరు ఉషారావు, క్లబ్ కోఆర్డినేటరు ప్రసాద్‌రావు, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, శంకరమ్మ, సునిత తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో లయన్స్‌క్లబ్ సభ్యులు

ఆటోడ్రైవర్లతో ప్రమాణం


ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : జిల్లాలో వరుస రహదారి ప్రమాదాలు చోటు చేసుకొని నూతన సంవత్సరం ప్రారంభంలోనే దాదాపు 15 మంది మృత్యువాత పడటంతో ఆదోని పోలీసు సబ్ డివిజన్ పరిధిలో గత రెండు రోజులుగా పోలీసు శాఖ నిబంధనలు పాటించని ఆటోలపై వరుస దాడులు చేపట్టారు. ఒక్క ఆదోని పట్టణంలోనే రెండు రోజుల్లోనే ఓవర్‌లోడు వేసుకొని ప్రయాణికులను ఎక్కించుకెళుతున్న ఆటోలు, ఆటోడ్రైవరు సీటు పక్కనే కూర్చొబెట్టుకొని నడుపుతున్న ఆటోలు, లైసెన్సులు లేని ఆటోలు ఇలా దాదాపు 150 దాకా ఆటోలను సీజ్ చేశారు. గురువారం స్థానిక ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌లో సీఐ శంకరయ్య, ఎస్సై వేణుగోపాలరాజులు మాట్లాడుతూ నిబంధనలను పాటించని ఆటోలపై నిరంతరం దాడులు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆటోల్లో ఎక్కువ మందిని ఎక్కించుకోమని ఆటోడ్రైవర్ల చేత ప్రమాణం చేయించారు.



ప్రమాణం చేయిస్తున్న ఎస్సై వేణుగోపాలరాజు

లారీ బోల్తా.. తప్పిన ప్రమాదం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని మండలం కె.నాగలాపురం గ్రామ సమీపంలో గురువారం రాత్రి తమిళనాడుకు చెందిన లారీ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవరు నారాయణస్వామి స్వల్పగాయాలతో బయటపడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. తమిళనాడుకు చెందిన లారీలో మహారాష్ట్రలోని లాతూర్ నుంచి చిత్తూరు జిల్లా పలమనేరుకు కోళ్లకు వేసే దాణా తీసుకెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మూడు రోజులు నుంచి జరుగుతున్న రహదారి ప్రమాదాల్లో 12 మందికి పైగానే మృత్యుఒడి చేరిన సంగతి తెలిసిందే. మరలా లారీ బోల్తాపడటంతో జనం ఆందోళనకు గురయ్యారు. కాగా లారీ అదుపుతప్పడంతో పక్కనున్న పొలాల్లో బోల్తా పడిందని తాలుకా ఎస్సై సునిల్ తెలిపారు.



నాగలాపురం వద్ద పొలాల్లో బోల్తా పడిన లారీ

రహదారి ప్రమాదంలో ఇద్దరి గాయాలు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : విరుపాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సుంకన్న అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. పత్తికొండ మండలం బైలు పత్తికొండకు చెందిన సుంకన్న ద్విచక్ర వాహనంపై ఆదోనికి వెళ్తుండగా అదుపుతప్పి కిందపడటంతో గాయాలకు గురయ్యారని పోలీసులు తెలిపారు. చికిత్స కోసం స్థానికులు ప్రాంతీయ ఆస్పత్రిలో చేర్పించారు. ఆదోని మండలం పాండవగల్లు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గణేకల్లుకు చెందిన వేమారెడ్డి అనే వ్యక్తి గాయాలకు గురైనట్లు ఆస్పత్రి పోలీసులు తెలిపారు. చిన్నతుంబళం నుంచి ఆదోని వైపు ఆటోలో వస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడటంతో గాయాలయ్యాయన్నారు. చికిత్స కోసం స్థానిక ప్రాంతీయ ఆస్పత్రిలో చేరారు.

పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు వేలం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని ఎక్సైజ్ పోలీసుస్టేషన్ పరిధిలో గత కొంత కాలంగా పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు ఆదోని ఎక్సైజ్ అధికారులు వేలం నిర్వహించారు. ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ మహేష్‌కుమార్ పర్యవేక్షణలో సీఐ సైదులు వేలం నిర్వహించారు. మొత్తం 24 ద్విచక్ర వాహనాలకు గాను 17 వాహనాలను బిడ్డర్లు కొనుగోలు చేశారని సీఐ సైదుల్ తెలిపారు. వేలం ద్వారా (జీఎస్టీతో కలుపుకొని) మొత్తం రూ. 1,74,788 నగదు ఎక్సైజ్ శాఖకు ఆదాయం చేకూరిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రీధర్, రమేష్, రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐదు వార్డుల్లో జన్మభూమి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో మూడో రోజు గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ఐదు వార్డుల్లో జరిగింది. 25వ వార్డులో పురపాలక సంఘం కమిషనర్ రామలింగేశ్వర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కష్టాలను దూరంచేసేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, అందరికి ఇళ్లు, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ, చంద్రన్న బీమా తదితర పథకాలు ప్రజల మన్ననలు పొందాయన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. 28వ వార్డులో జరిగిన కార్యక్రమానికి పురపాలక ముఖ్యఇంజినీర్ విశ్వనాథ్‌తో పాటు పట్టణ ప్రణాళిక విభాగం అధికారి రంగస్వామి, వార్డు కౌన్సిలరు బాలాజీయాదవ్ పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఆదోని, న్యూస్‌టుడే : పట్టణంలోని టీజీ ఆర్కేడి పాఠశాల విద్యార్థినులు డివిజన్ స్థాయి త్రోబాల్ పోటీల్లో ప్రతిభ చూపినట్లు పాఠశాల ప్రధానాచార్యులు రాజేంద్రకుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇటీవల మంత్రాలయంలో జరిగిన ఆదోని డివిజన్ స్థాయి త్రోబాల్ పోటీల్లో (అండర్-17) విజేతగా నిలిచినట్లు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ టీజీ ఆనంద్ గుప్త విద్యార్థినులను అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలూ విద్యార్థులకు అవసరమన్నారు. ఈకార్యక్రమంలో పీఈటీ ప్రతాప్, వీరేష్, ఉపాధ్యాయులు పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ

కూరగాయల ధరలు - నిన్నటివి (కిలో రూ.లో)

ఆళ్లగడ్డ: టమోటా 5, పచ్చిమిర్చి 20, ఉల్లిగడ్డలు 50, ఆలుగడ్డలు 20, వంకాయ 40, క్యారెట్ 40, బెండకాయలు. 40, కాకరకాయలు 40, బీరకాయలు 40, అల్లం 45

మాంసం ధరలు (కిలో.రూ.లో)

పొట్టేలు మాంసం 440, కోడిమాంసం 160

నిత్యావసర వస్తువులు (కిలో రూ.లో)

ఆళ్లగడ్డ: కందిబేడలు 58, బియ్యం 46, చక్కెర 39, పామాయిల్ 72, సన్‌ఫ్లవర్ ఆయిల్ 84, తెల్లగడ్డలు 50, చింతపండు 200, బెల్లం 50, కొబ్బెర 170, శనగబేడలు 70, గోధుమపిండి 28, ఉప్మారవ్వ 40, ఇడ్లీరవ్వ 30, మినపబేడలు 70, వేరుశనగపప్పులు 75, ఎండుమిర్చి 100

తెరపై ఈనాడు

ఆళ్లగడ్డ: శ్రీరామ: **ప్రాజెక్టు 2,** భవానీ: **హలో,** ఏవీ: **ఒక్క క్షణం,** రామలక్ష్మి: **2 కంట్రీస్,** ప్రతాప్: **ఎంసీఏ**

సర్కారు బడి... సకల కళల ఒడి

☞ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపు ☞ భిన్నంగా ఉపాధ్యాయుల బోధన


పాఠశాలలు అంటే కేవలం విద్యనభ్యసించే నిలయాలే గాక సకల కళలను అందించే ఆలయాలుగా నిరూపిస్తున్నారు ఉయ్యాలవాడ మండలం కొండుపల్లె ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు. విద్యాబోధనతో పాటు పిల్లలకు మానవతా విలువలు, నాయకత్వ లక్షణాలు, సామాజిక స్పృహ పెంపొందిస్తూ వారిలో స్వయం పరివర్తన కల్గిస్తున్నారు. విద్యార్థులచే కమిటీలు ఏర్పాటు చేసి వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీస్తున్నారు. కొండుపల్లె ఉన్నత పాఠశాల యాజమాన్యం అమలు చేస్తున్న విధానాలు, విద్యార్థుల్లో కల్గిన మార్పులపై న్యూస్‌టుడే కథనం.

-న్యూస్‌టుడే, ఉయ్యాలవాడ, ఆళ్లగడ్డ గ్రామీణ

ఉయ్యాలవాడ మండలంలోని కొండుపల్లె ఉన్నత పాఠశాలలో 112 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ పరీక్షల్లోనే గాక తరగతుల హాజరులోనూ వంద శాతం ఉత్తీర్ణత ఉండటం విశేషం. ఇందుకు ఉపాధ్యాయులు అమలు చేస్తున్న పద్ధతులు, విధానాలే కారణం. ప్రధానంగా ఆరు అంశాలపై ఉపాధ్యాయులు కమిటీలు ఏర్పాటు చేశారు. వీటిలో విద్యార్థులను భాగస్వాములు చేయడమేగాక వారి నిర్ణయాలకు ప్రాధాన్యమిస్తూ, సూచనల ప్రకారం నడుస్తూ ఏడాది నుంచి విజయవంతంగా ముందుకు వెళుతున్నారు.

సమాచార కమిటీ: ఇందులో 6 నుంచి 10వ తరగతుల్లోని విద్యార్థులు సభ్యులుగా ఉంటారు. ఒక్కొక్క తరగతి నుంచి ఒక్కో విద్యార్థి చొప్పున ఐదుగురిని సభ్యులుగా నియమించారు. వీరికి ఓ ఉపాధ్యాయుడి పర్యవేక్షణ ఉంటుంది. వీరు ఆయా తరగతుల్లో విద్యార్థుల హాజరు పై దృష్టి ఉంచాలి. ఐదు రోజులకు పైగా గైర్హాజరైన వారి వివరాలను ఉపాధ్యాయుడికి తెలియజేయాలి. వెంటనే ఆ ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకెళ్తారు. ప్రధానోపాధ్యాయుడు గైర్హాజరైన విద్యార్థి తల్లిదండ్రులతో చర్చించి హాజరయ్యేలా చర్యలు తీసుకుంటారు. ఇలా చేయడం వలన చాలావరకు గైర్హాజర్ శాతం తగ్గింది.

మధ్యాహ్న భోజన కమిటీ: మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించేందుకు పది మంది విద్యార్థులతో కమిటీని నియమించారు. ఒక్కో తరగతి నుంచి ఇద్దరు (అమ్మాయి, అబ్బాయి) చొప్పున పది మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు కమిటీలో ఉంటారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేకుంటే సంబంధిత ఉపాధ్యాయులకు చెప్పాలి. ఆ విషయాన్ని విద్యార్థుల ద్వారానే వంట నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లి మరల పునరావృతం అవ్వకుండా చర్యలు తీసుకుంటారు. ఇలా చేయడం వలన చాలా వరకు మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెరిగింది. ఇప్పటి వరకు విద్యార్థులు ధైర్యంగా 20 మార్లు ఫిర్యాదు చేశారు. ఆ దిశగా మార్పులు కూడా చేశారు.



విద్యా సహాయ నిధి

గోడ పత్రిక కమిటీ: ఇందులోనూ ఐదుగురు విద్యార్థులు కమిటీలో ఉన్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన గోడపత్రికపై వీరు దృష్టి ఉంచాలి. ఆయా తరగతుల్లో ఎవరైనా విద్యార్థులు ప్రత్యేక నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారో గమనించాలి. చిత్రలేఖనం, నూతన సాంకేతిక అంశాలపై ఆసక్తి ఉన్న విద్యార్థులు, వారు ప్రదర్శించిన వివరాలను సేకరించి గోడ పత్రికలో ఉంచాలి. దీని వలన విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచుకునేందుకు ఆసక్తి పెరుగుతుంది.

గ్రంథాలయ కమిటీ: ఈ కమిటీలో ఐదుగురు విద్యార్థులు ఉంటారు. ఆయా తరగతుల్లో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయం నుంచి సేకరించడమే గాక ప్రాజెక్ట్ వర్క్‌లను అవసరమైన సమాచారాన్ని ఇవ్వాలి. వీటితో పాటు దినపత్రికలను చదివించడమేగాక, సామాజిక అంశాలపై పట్టు పెంచుకునేలా కృషి చేస్తున్నారు. దీని వలన సేకరించే సామర్థ్యం అలవరుతుంది.

ఆరోగ్య కమిటీ: ఇందులో ముగ్గురు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు సభ్యులుగా ఉంటారు. వీరు తోటి విద్యార్థులకు ఆరోగ్యం సరిగా లేకుంటే పర్యవేక్షణ ఉపాధ్యాయులకు చెప్పాలి. వారు తగిన జాగ్రత్తలు సూచనలు ఇచ్చి, మందులు పంపిణీ చేస్తారు. వైద్య సిబ్బందిని కూడా తరచూ పాఠశాలకు రప్పించి వైద్యం అందించడంలో ఈ కమిటీ ఎంతగానో కృషి చేసింది. దీని వలన వ్యక్తిగత పరిశుభ్రత అలవరుతోంది.




గ్రంథాలయంలో చదువుతున్న విద్యార్థులు

క్రీడలు, సాంస్కృతిక కమిటీ: దీనిలో ఐదుగురు సభ్యులు ఉండగా, వ్యాయామ ఉపాధ్యాయుడు పర్యవేక్షకులుగా ఉంటారు. ఇక్కడ క్రీడలపై ఆసక్తి ఉన్న వారిని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లడం కమిటీ బాధ్యత. వారికి అవసరమైన క్రీడా సామగ్రిని అందించడమే గాక ప్రోత్సహించాలి. ఇక్కడివారు ఫుట్‌బాల్, పరుగు పందెంలో బంగారు పతకాలను పొందారు.

మానవతా విలువలు పెంచేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు. ఇటీవలే పిల్లల కోసం తల్లిదండ్రులు పడే కష్టాలపై పోటీలు జరపగా పదవతరగతికి చెందిన హుశేన్ బాబు అద్భుతమైన కవితామాలతో కష్టాలను వివరించాడు. తల్లిదండ్రులపై ప్రేమ, అతనిలో ఉన్న నైపుణ్యం బయటపడేందుకు ఇది ఎంతగానో దోహదపడిందంటే అతిశయోక్తి కాదు. వీటితో విద్యా సహాయ నిధి పేరుతో పాఠశాలలో పెట్టె ఉంచారు. ఇందులో విద్యార్థులు, బయటి వారు డబ్బులు వేస్తుంటారు. ఇలా నెలకు సుమారు రూ. 800 వరకు వస్తోంది. దీనికి పేద విద్యార్థులకు చేయూత నిచ్చేందుకు వినియోగిస్తున్నారు.

గేలితనం మానుకున్నా

- ఓబులేసు, పదవతరగతి



నేను మొదట్లో తోటి వారిని అధికంగా గేలిచేసేవాడిని. ఉపాధ్యాయులు తప్పులను ఒప్పుకోవాలని నేర్పించండంతో సభలో ధైర్యంగా తప్పును ఒప్పుకున్నా. మరల పునరావృతం చేయనని ప్రతిజ్ఞ చేశాను. అప్పటి నుంచి గేలితనం చేసేందుకు మనస్సు రావడం లేదు. సభలో చేసిన ప్రతిజ్ఞనే నాలో మార్పు తీసుకువచ్చింది. కోపం కూడా క్రమంగా తగ్గించుకుంటూ వస్తున్నాను. ఉపాధ్యాయుల బోధనా తీరుతోనే ఇది సాధ్యపడింది.

పరిశుభ్రత పాటిస్తున్నా

- లక్ష్మీమునమ్మ, పదవతరగతి



మధ్యాహ్న భోజన సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించమని సూచనలిస్తున్నాం. ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా శుభ్రత పాటిస్తున్నారు. శుభ్రత పాటించడంతో రోగాలకు దూరంగా ఉంటున్నాం. ఉపాధ్యాయులు అమలు చేస్తున్న నిబంధనలు కష్టతరంగా గాక ఇష్టపడి చేస్తున్నాం.

బోధనలో మార్పుతోనే సాధ్యం

- రామలింగారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు



విద్యార్థుల్లో క్రమశిక్షణ, చదువు పట్ల శ్రద్ధ పెంచేందుకు మొదట్లో ఎంతగానో ప్రయత్నించాం. వారిలో మార్పు రాలేదు. చెప్పే విధానం మారితే మార్పు వస్తుందని ఆలోచించి ఉపాధ్యాయులందరూ కమిటీల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం. గతేడాది నుంచి కమిటీల అమలు విజయవంతంగా సాగుతోంది. ఆశించిన దానికంటే మంచి ఫలితాలు వస్తున్నాయి.

మట్కా కేసులో పదిరోజుల జైలు

దొర్నిపాడు, న్యూస్‌టుడే: మట్కా కేసులో సముద్రాల సురేష్ శెట్టికి పదిరోజుల జైలు శిక్ష విధిస్తున్నట్లు కోవెలకుంట్ల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి బాబు గురువారం తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గత నెలలో దొర్నిపాడు గ్రామంలో మట్కా అడుతూ ఇతను దొరికాడన్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపర్చడంతో పదిరోజుల జైలు, రూ. 300 నగదు జరిమానా విధించారని పేర్కొన్నారు.

పోలీసులు స్పందించారు.. వేగనియంత్రికలను ఏర్పాటు చేశారు

యర్రగుంట్ల (శిరువెళ్ల), న్యూస్‌టుడే: కడప-కర్నూలు 18వ జాతీయరహదారిలోని యర్రగుంట్ల, గోవిందపల్లె, శిరువెళ్ల తదితర గ్రామాల్లో ఇటీవల చోటు చేసుకున్న రహదారి ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణలో భాగంగా వేగనియంత్రికలను ఏర్పాటు చేశారు. గురువారం సీఐ యుగంధర్ బాబు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను నివారించేందుకు గాను జాతీయరహదారిలోని మలుపులు, తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాల వద్ద వేగనియంత్రికలను ఏర్పాటు చేయించామన్నారు. శిరువెళ్ల సర్కిల్ పరిధిలోని గోస్పాడు, రుద్రవరం, శిరువెళ్ల పోలీస్‌స్టేషన్ల పరిధిలోని గ్రామ రహదారుల్లో రెండు రోజులకోసారి వాహనాల తనిఖీలు చేపట్టి రహదారి నిబంధనలు పాటించాలని వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు విధిగా శిరస్త్రాణం ధరించాలని కోరారు.



జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన వేగనియంత్రికలు

శిరస్త్రాణం కొనిపిస్తాం

గూబగుండం (ఆళ్లగడ్డ గ్రామీణ), న్యూస్‌టుడే: శిరస్త్రాణం లేకుంటే కొనిపిస్తామని అంటున్నారు ఆళ్లగడ్డ పోలీసులు. గురువారం మండలంలోని గూబగుండం మెట్ట వద్ద జాతీయ రహదారిపై ద్విచక్రవాహన దారులతో అక్కడే కొనుగోలు చేయించారు. 40 మంది వాహనదారులతో వాటిని కొనిపించి 50 మందికి జరిమానా విధించారు. డీఎస్పీ చక్రవర్తి మంత్రణం చేశారు. తప్పనిసరిగా శిరస్త్రాణాలు వాడాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. తనిఖీలో సీఐ దస్తగిరిబాబు, ఎస్సైలు రామయ్య, మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.



వాహనదారులకు మంత్రణం చేస్తున్న డీఎస్పీ చక్రవర్తి

ఉయ్యాలవాడ సమాచారం

ఉయ్యాలవాడ: జమ్ములమడుగు నుంచి కోవెలకుంట్లకు ఇసుక రవాణా చేస్తున్న తొమ్మిది ట్రాక్టర్లను గురువారం ఎస్సై నిరంజనరెడ్డి అదుపులోకి తీసుకొన్నారు. నిబంధనలకు మించి ఇసుకను తరలించటాన్ని గుర్తించిన ఎస్సై వాహన యజమానుల నుంచి రూ 28,200 అపరాధ రుసుము వేశారు.

హరివరం: హరివరంలో శుక్రవారం జరగనున్న జన్మభూమి మా ఊరు కార్యమానికి మంత్రి అఖిలప్రియ వస్తున్నట్లు తెదేపా నాయకులు కూడాల నారాయణరెడ్డి తెలిపారు.

వ్యవసాయంలో మెలకువలు పాటించాలి

ఆర్.కృష్ణాపురం (ఆళ్లగడ్డ గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని ఆర్. కృష్ణాపురం గ్రామంలో గురువారం క్షేత్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు వరప్రసాద్ రైతులకు వ్యవసాయ సాగులో పాటించాల్సిన మెలకువలను వివరించారు. మినుములో టీబీజీ 104, ఎల్‌బీజీ 787 రకం కొత్త విత్తనాలను వాడిన 26 మంది రైతులకు మంచి ఫలితాలు వచ్చాయన్నారు. వీటి వాడకం వలన పల్లాకు తెగులును తట్టుకోవడమే గాక వర్షాభావ పరిస్థితులను తట్టుకొంటాయన్నారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన్ కేంద్ర సభ్యులు ధనలక్ష్మి, బాలరాజు, ఆర్ఏఆర్ఎస్ సిబ్బంది జఫార్, త్రివిక్రమ్ పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ వరప్రసాద్

ఆళ్లగడ్డ

రహదారి ప్రమాదాలు తగ్గించేందుకు చర్యలు

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి టోల్‌ప్లాజా సమీపంలో గురువారం తెల్లవారుజామున ఎస్సై మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రహదారి వెంట వెళ్లే వాహన చోదకులకు చల్లని నీటినిచ్చి ముఖం శుభ్రం చేసుకొనేలా చర్యలు తీసుకున్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు తెల్లవారుజామున ఇలా ఈ కార్యక్రమం చేపట్టామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాలు చాలావరకు నిద్రలేమితో జరిగినవేనని గుర్తించి ఈ చర్య చేపట్టామన్నారు.

రూ.26 లక్షలతో అభివృద్ధి పనులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ నగర పంచాయతీ పరిధిలో గురువారం రూ.26 లక్షల విలువైన అభివృద్ధి పనులను మంత్రి భూమా అఖిల ప్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ అభివృద్ధికి తాను కంకణం కట్టుకున్నానని, త్వరలోనే రూ.3 కోట్ల వ్యయంతో మొలకలవాగు విస్తరణ చేపడతామన్నారు. పారిశుద్ధ్య సమస్య ఉత్పన్నం కాకుండా ఇకనుంచి మురుగు కాల్వలు వేశాకే రహదారులను నిర్మించేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. జన్మభూమి కార్యక్రమం ఇప్పుడు దేశవ్యాప్తంగా ముమ్మర ప్రచారంలో ఉందని మంత్రి భూమా అఖిల ప్రియ అన్నారు. గురువారం అమ్మవారి శాలలో జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం పనితీరును ఇతర రాష్ట్రాల మంత్రుల సైతం పరిశీలిస్తున్నారన్నారు. ఇక్కడ వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్ చేస్తామన్నారు. ఇళ్లస్థలాలు లేని వారికి వెంటనే స్థలాలు ఇస్తామన్నారు. రూ.72 కోట్లతో ఆళ్లగడ్డ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం 2 వేల పింఛన్లు వచ్చాయని, 1,479 రేషన్‌కార్డులు మంజూరయ్యాయన్నారు. అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్టుయార్డు ఛైర్మన్ బీవీ రామిరెడ్డి, ఛైర్‌పర్సన్ ఉషారాణి, కమిషనరు వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్లు గుండా శివరామకృష్ణయ్య, జాన సత్యం, వీరన్న, శైలం నరసింహుడు, ఉప తహసీల్దారు సత్యశ్రీనివాసులు, ఉమాదేవి పాల్గొన్నారు.



సుద్దమల్లలో ట్రాక్టరును నడుపుతున్న తెదేపా మండల అధ్యక్షుడు కూడాల నారాయణ

శ్మశాన వాటికకు స్థలం కేటాయించండి

పేరాయపల్లె (ఆళ్లగడ్డ గ్రామీణ): పేరాయపల్లె గ్రామంలో ఎస్సీలకు శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్, లూకలతో పాటు మరికొందరు మాట్లాడుతూ ఐదు సెంట్ల స్థలం కేటాయించాలని 2014వ సంవత్సరం జులై 24 ఉపముఖ్యమంత్రి, జేసీ, కలెక్టర్‌లకు వినతిపత్రాలు అందించామని తెలిపారు. ఇప్పటికైనా న్యాయం చేయాలని కోరారు.



డబ్ల్యు గోవిందిన్నెలో గర్భిణికి సీమంతం చేస్తూ..

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సుద్దమల్ల (ఉయ్యాలవాడ): రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెదేపా మండల అధ్యక్షుడు కూడాల నారాయణరెడ్డి అన్నారు. గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా సుద్దమల్లలో ఏర్పాటైన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రైతు రథం పథకం కింద సన్నకారు రైతులకు రాయితీపై 14 ట్రాక్టర్లు ఇవ్వటం జరిగిందన్నారు. కొత్తగా మంజూరైన ట్రాక్టరును రైతు పల్లె బాబుల్‌రెడ్డికి సర్పంచి కె.నాగలక్ష్మమ్మ, అధికారులతో కలసి పంపిణీ చేశారు. రూపనగుడిలో సర్పంచి సంపతి గుర్రమ్మ అధ్యక్షతన జన్మభూమి సభ నిర్వహించారు. ఎస్సీ కాలనీవాసులు సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు. బోడెమ్మనూరులో సచివాలయం వద్ద ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖరయ్య, ఉపసర్పంచి చిన్న పుల్లారెడ్డి, కార్యదర్శి సుధాకరరెడ్డి, క్షేత్రసహాయకుడు ఓబులేసు, గ్రామస్థులతో కలసి శ్రమదానం చేసి ముళ్ల పొదలు తొలగించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక

చింతలచెరువు (చాగలమర్రి), న్యూస్‌టుడే: గ్రామాల్లోని ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా జన్మభూమి కార్యక్రమాలు నిలుస్తున్నాయని మండల నోడల్ అధికారి సంజీవరాజు అన్నారు. గురువారం మండలంలోని శెట్టివీడు, చింతలచెరువు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. సర్పంచులు నరసింహారెడ్డి, సుబ్బలక్ష్మమ్మల అధ్యక్షతన ఈ కార్యక్రమాలు సాగాయి. ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. అంగన్‌వాడీ ఏసీడీపీవో సావిత్రి ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలను జరిపారు. కార్యక్రమంలో తహసీల్దారు మాలకొండయ్య, ఎంపీడీఓ రాణమ్మ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఆళ్లగడ్డ: అన్నప్రాసన కార్యక్రమంలో మంత్రి అఖిలప్రియ



అధికారులు పాఠశాల్లో.. విద్యార్థులు ఆవరణలో!

జన్మభూమి మాఊరు గ్రామసభలను ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించ కూడదని ఇటీవల జిల్లావిద్యాశాఖ అధికారులు ఓ జీవో జారీ చేశారు. అయినా గురువారం యర్రగుంట్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల్లో వివిధశాఖల అధికారులు నోడల్ అధికారి ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు గ్రామసభను ఏర్పాటు చేశారు. దాంతో విద్యార్థులు పాఠశాల ఆవరణలో కార్యక్రమం ముగిసేంత వరకు వేచిచూడాల్సి వచ్చింది. ఈ విషయం 'న్యూస్‌టుడే' నంద్యాల ఉపవిద్యాశాఖ అధికారి బ్రహ్మంనాయక్ వద్ద ప్రస్తావించగా.. గ్రామసభ పాఠశాలలో జరిగినట్లు మా దృష్టికి వచ్చింది. సంబంధిత విషయంపై విచారణ జరిపి నివేదిక ఉన్నతాధికారులకు అందిస్తామని తెలిపారు.

-న్యూస్‌టుడే, శిరువెళ్ల.

ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే

డబ్ల్యు గోవిందిన్నే(దొర్నిపాడు): ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల నోడల్ అధికారి వరప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని డబ్ల్యు గోవిందిన్నే గ్రామంలో ఎంపీపీ చిన్న గుర్రెడ్డి అధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. గ్రామ ప్రజల నుంచి 200 వినతులు వచ్చాయని పంచాయతీ కార్యదర్శి చైతన్య తెలిపారు. గ్రామ సర్పంచి మహబుబీ, ఎంపీడీవో సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

హలో... ఈనాడు

సమస్య: పట్టణంలోని ఎల్ఎం కాంపొడు పరిధిలో సీఐఎస్ఐ చర్చికి వెళ్లే దగ్గరి దారిలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా మారింది. నిత్యం రాకపోకలు ఉంటే ఇక్కడ వెంటనే కొత్తది వేసి ప్రమాదకర పరిస్థితులను దూరం చేయాలి.

-లావణ్య, ఎల్ఎం కాంపొండు

సమాధానం: స్తంభాన్ని పరిశీలిస్తాం. అవసరమైతే వెంటనే మారుస్తాం.

-రవికాంత్‌చౌదరి, ఏఈ, ట్రాన్స్‌కో



కడ్డీలు బయట పడి ప్రమాదకరంగా మారిన విద్యుత్తు స్తంభం

సమస్య: పడకండ్లలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. రాత్రిళ్లు పట్టణం నుంచికి ఇంటికి రావాలంటే భయంగా ఉంది. కుక్కల సమస్యను వెంటనే పరిష్కరించండి.

-ఓబులేసు, పడకండ్ల

సమాధానం: కుక్కలకు శస్త్ర చికిత్స చేసేందుకు రంగం సిద్ధం చేశాం. ఇదివరకు కొన్నింటికి చేశాం. జన్మభూమి కార్యక్రమం పూర్తయిన వెంటనే ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్య: ఆశ్రమం వీధి నుంచి బొరుగుల బట్టీకి వెళ్లే వీధిలో మురుగు కాల్వలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఇరు వైపులా కాల్వలు లేకపోవడం పెద్ద సమస్యగా ఉంది.

సమాధానం: మురుగు కాల్వలు లేని వీధుల వివరాలను సేకరిస్తున్నాం. తప్పక ప్రాధాన్యతను బట్టి మురుగు కాల్వల నిర్మాణం చేపడతాం.

పై ప్రశ్నలకు కమిషనరు వెంకట్రామిరెడ్డి సమాధానాలు ఇచ్చారు.

ఆళ్లగడ్డ నగర పంచాయతీ పరిధిలోని సామాజిక సమస్యలు ఏవైనా ఉంటే 'హలో ఈనాడు'కు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య చరవాణి: 80085 74916కు ఫోన్ చేసి తెలియజేయండి. ఇదే నంబరుకు సమస్య ను చిత్రం తీసి వాట్సప్ అప్ ద్వారా పంపవచ్చు.

-న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ.

ఇంటింటికి మరుగుదొడ్డి.. ఊరంతా ఆరోగ్యం

తోడేంళ్లపల్లె (చాగలమర్రి), న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకోవడం వల్ల ఊరంతా ఆరోగ్యంగా ఉంటుందని ప్రధానోపాధ్యాయులు పగడాల నరసింహులు అన్నారు. గురువారం మండలంలోని తోడేంళ్లపల్లె గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది కలసి ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుట్టాలయ్య తదితరులు పాల్గొన్నారు.

డబ్ల్యు కొత్తపల్లే (దొర్నిపాడు): మరుగుదొడ్లు నిర్మించుకొని, వినియోగించాలని డబ్ల్యు కొత్తపల్లే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గ్రామంలో గురువారం ప్రదర్శన నిర్వహించారు. ఏవో కళ్యాణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ ప్రదర్శన చేయించామన్నారు. గ్రామ వీఆర్‌వో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

యర్రగుంట్ల (శిరువెళ్ల): గ్రామాల్లోని ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు దూరమవుతాయని గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రధానాచార్యులు రామకృష్ణారెడ్డి, పీవీ రామన్ పేర్కొన్నారు. గురువారం డిగ్రీ, జూనియర్ కళాశాల్లోని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సమన్వయకర్త నాగేశ్వరారావు ఆధ్వర్యంలో యర్రగుంట్ల, వెంకటాపురం గ్రామాల్లోని ప్రధానరహదారులపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు నాలుగు బృందాలుగా విడిపోయి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణం, పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లలిత, గాయత్రి, పార్వతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తోడేంళ్లపల్లెలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కుక్కలు బాబోయ్ కుక్కలు

శిరువెళ్ల, న్యూస్‌టుడే: మండల కేంద్రం శిరువెళ్లలోని డేగలపేట, ఆకుతోటపేట, బీసీ కాలనీ, రుద్రవరం రస్తా తదితర కాలనీల్లో శునకాల బెడద ఎక్కువైంది. అవి సమూహంగా ఏర్పడి కన్పించిన వారిపై ముప్పేట దాడికి దిగుతున్నాయి. దాంతో గత రెండు రోజులుగా పైన పేర్కొన్న కాలనీల్లోని ప్రజలు ఇళ్లలో నుంచి బయటికి రావాలంటే జంకుతున్నారు. గురువారం స్థానిక జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాల, సినిమాహాల్ కాలనీలోని రహదారిపై పాఠశాలకు వెళ్తున్న పలువురు విద్యార్థులను అవి వెంబడించి దాడిచేసేందుకు యత్నించాయి. ఆ సమయంలో రహదారిపై వెళ్తున్న పలువురు వాటిపై రాళ్లను విసరడంతో అక్కడినుంచి వెళ్లిపోయాయి. పలువురు కుక్కల బెడద విషయాన్ని గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికి వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఈ విషయం ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి సాల్మన్‌రాజు వద్ద న్యూస్‌టుడే ప్రస్తావించగా.. కుక్కల బెడద ఎక్కువగా ఉన్న మాట నిజమేనని, ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.



రహదారిపై వెళ్లే చిన్నారిని వెంబడిస్తున్న కుక్కలు

కూరగాయల ధరలు.. (కి. రూ)

ఆలూరు, న్యూస్‌టుడే : టమోటా 10, పచ్చిమిరప 30, వంకాయ 20, బీట్‌రూట్ 40, క్యారెట్ 40, ఉర్లగడ్డలు 20, ఉల్లిగడ్డలు 50, క్యాలీఫ్లవర్ 20, బీన్స్ 40, ముల్లంగి 20, దోసకాయ 20, కాకరకాయ 40, బెండకాయ 40, చిక్కుడుకాయలు 30, క్యాబేజి 30, బీరకాయలు 40.

తెరపై ఈనాడు

ఆలూరు : గోవర్ధన్ (డీటీఎస్) : హలో..

ఆలూరు

నిత్యావసర వస్తువుల ధరలు (కిలో రూ.)

బియ్యం కొత్తవి 40, బియ్యం పాతవి 48, మైదాపిండి 30, పప్పులు 75, వట్టికొబ్బెర 160, పెసరబేడలు 80, కందిబేడలు 55, కందిబేడలు (అకోల) 65, శనగబేడలు 75, చింతపండు 200, వెల్లుల్లి 50, ధనియాలు 80, ఉప్మారవ్వ 40, గోధుమపిండి 30, చక్కెర 40, బెల్లం 45, ఉద్దిబేడలు 80, అటుకులు 50, బొంబాయిరవ్వ 40, సన్‌ఫ్లవర్ నూనె (లీటరు) 82, పామోలిన్ 72.

కొత్తపేట.. కుమిలిపోతోంది...!

❑ ఏడుగురి మృతితో అంతా విషాదం ❑ తేరుకోలేని బాధిత కుటుంబాలు

ఆలూరు, న్యూస్‌టుడే : హొళగుంద మండలంలోని కొత్తపేటకు చెందిన వారంత నిరుపేదలు.. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండితేనే కుటుంబం గడిచేది. కొంత మందికి పొలాలు కూడా లేకపోవడంతో కూలీ పనికి వెళ్లి కుటుంబాలను పోషించుకునే పరిస్థితి వారిది. మూడేళ్లుగా సకాలంలో వర్షాలు కురవక పంటలు పండలేదు. గత ఏడాది రబీలో భారీ వర్షాలు కురవడంతో సాగు చేసిన పంటలు చేతికందలేదు. ఈ పరిస్థితుల్లో కుటుంబం గడవకపోవడంతో ఎంతో మంది వలసబాట పట్టారు. ఇలా వెళ్లిన వారిలో బుధవారం జరిగిన ఈ ప్రమాదంలో ఒకే గ్రామం నుంచి ఏడుగురు మృతిచెందడంతో ఒక్కసారిగా ఆ గ్రామం ఉలిక్కిపడింది.

గురువారం కొత్తపేట గ్రామాన్ని 'న్యూస్‌టుడే' ప్రత్యేకంగా పరిశీలిస్తే ఏ ఒక్కరిలోనూ చిరునవ్వు కనపడలేదు. గ్రామమంతా నిశబ్ధం ఆవహించింది. గ్రామస్థులందరూ ఏ పనికీ వెళ్లకుండా గ్రామంలోని అరుగులపై కుర్చొని జరిగిన ఘటనను తలచుకుంటూ.. ఉండటం కన్పించింది. గ్రామ వీధులు బోసిపోయి ఉన్నాయి. బాధితుల ఇళ్లలో పొయ్యి వెలగలేదు. తమవాళ్లు ఇక రారని తెలిసి వెక్కివెక్కి ఏడ్వడం అందర్నీ కలచి వేసింది.


విషాదంలో గ్రామస్థులు


జన సంచారం లేక బోసిపోయిన కొత్తపేట గ్రామం


మృతి చెందిన హనుమంతమ్మ ఇంట్లో బంధువుల పరామర్శ

ఈమె పేరు మంగమ్మ. ఈమెది కొత్తపేట గ్రామం. భర్త పేరు నారాయణప్ప. వీరికి 4 నెలల కుమార్తె ఉన్నారు. పొలం లేకపోవడంతో కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం జరిగిన ప్రమాదంలో నారాయణప్ప మృతిచెందారు. భార్య మంగమ్మ, నాలుగు నెలల కుమార్తె దిక్కులేని వారయ్యారు. బతుకుదెరువు కోసం వెళ్లిన భర్త శవమై రావడంతో ఆమె రోదిస్తున్న తీరు వర్ణనాతీతం. ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలని దీనంగా వేడుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితి ఒక్క నారాయణప్ప కుటుంబానిదే కాదు.. ప్రమాదంలో మృతిచెందిన వారందరి కుటుంబాలది.



ప్రభుత్వం ఆదుకోవాలి
- పద్మ(శేకమ్మ కుమార్తె)



పొట్టకూటి కోసమని అమ్మ శేకమ్మ రెండు నెలల కిందట నల్గొండ జిల్లాకు వలస వెళ్లింది. అక్కడ పత్తి పొలంలో పనులు చేసి కొంత నగదు వెనకేసుకుంది. పనులు ముగియడంతో తిరిగి వస్తూ.. శాశ్వత నిద్రలోకి వెళ్లడం బాధిస్తోంది. ఇంటికి పెద్దదిక్కు లేకుండాపోయింది. అమ్మ ఇక లేదన్న విషయాన్ని తట్టుకోలేకపోతున్నా. గతంలో నాన్న చనిపోయారు. ప్రభుత్వం స్పందించి మమ్మల్ని ఆదుకోవాలి.

చదువు మానేసి వలస వెళ్లా
- వెంకటేష్ (హనుమంతమ్మ సోదరుడు)



ఆలూరులోని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి వరకు చదువుకున్నా. మా నాన్న మల్లేష్ మృతి చెందడంతో చదువుకు మధ్యలోనే ఆపేశా. గ్రామంలో పనులు కూడా లేకపోవడంతో రెండు నెలల కిందట అమ్మ మంగమ్మ, చెల్లి హనుమంతమ్మ కలసి ఉపాధి కోసం వలస వెళ్లాం. అక్కడ పనులు ముగించుకుని వస్తుండగా చెల్లి హనుమంతమ్మ మృతి చెందింది. అమ్మకు నాకు గాయాలయ్యాయి. పెళ్లి చేసుకొని సంతోషంగా ఉండాల్సిన ఆడబిడ్డ ఇక లేదని తెలిసి అమ్మ తల్లడిల్లిపోతోంది.

క్రీడల్లో బాగా రాణించాలి

జొహరాపురం.(ఆస్పరి), న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయిని గిరిజాదేవి అన్నారు. గురువారం క్రీడల్లో సత్తాచాటిన క్రీడాకారులను అభినందించారు. ఇటీవల ఆదోని డివిజన్ స్థాయిలో ఖోఖో, అథ్లెటిక్స్ పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమేశ్వరరెడ్డి, కేశవకుమార్, ఇన్నయ్య, రేవతి, మహమ్మద్‌బాషా, గోవిందనాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహులురాజు, తదితరులు పాల్గొన్నారు.


ఆటో చోదకులకు మంత్రణం నిర్వహిస్తున్న సీఐ అబ్దుల్ గౌస్

నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

ఆలూరు, న్యూస్‌టుడే : నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని సీఐ అబ్దుల్‌గౌస్ హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో గురువారం ఆటో చోదకులకు మంత్రణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఆటో చోదకులు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్తున్నారని అన్నారు. ఇలా పరిమితికి మించి వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనానికి సంబంధించిన అనుమతులు, డ్రైవింగ్ లైసెన్సులు లేకుండానే నడుపుతున్నారని వివరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా వాహనాలు కండిషన్‌లో ఉన్నాయా లేదా అనేది తప్పని సరిగా చూసుకోవాలని సూచించారు.


ఎంపీ బుట్టా రేణుకకు వినతిపత్రం అందజేస్తున్న ప్రధానాచార్యులు సంతోషి తదితరులు

ఎంపీ దృష్టికి కళాశాల నీటి సమస్య

హొళగుంద, న్యూస్‌టుడే : గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కర్నూలు ఎంపీ బుట్టా రేణుక దృష్టికి తీసుకువెళ్లినట్లు ప్రధాచార్యులు సంతోషి, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు వీరసేనారెడ్డి, సంజీవరెడ్డి గురువారం తెలిపారు. వారు మాట్లాడుతూ.. ఎమ్మిగనూరులో తాము ఎంపీని కలిసి నీటి సమస్యను వివరించినట్లు చెప్పారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి

గురువే విద్యార్థికి మార్గదర్శకుడు

హాలహర్వి, న్యూస్‌టుడే : ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయుడు ఒక మార్గదర్శకుడు కావాలని గ్రామ ప్రత్యేకాధికారి, పంచాయతీ రాజ్ ఎఈ రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం ప్రాథమిక పాఠశాలలో ఆపాస్ ఉపాధ్యాయ సంఘం కాలమాన పట్టిక, దైనందినిని విడదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మారుమూల గ్రామాల్లో ఉపాధ్యాయులు లేని పాఠశాలలు ఉన్నాయని, అలాంటి వారికి అందుబాటులో ఉండే ఉపాధ్యాయుడే ఒక మార్గదర్శకంగా ఉండాలన్నారు. అలాగే విద్యావలంటరీ నియామకానికి తన వంతు ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆపాస్ సంఘం జిల్లా కార్యదర్శి జయస్వాములు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని, నూతన డీఎస్సీ వచ్చే వరకు విద్యా వలంటీర్లను తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు చేయాలని, పీఆర్సీకి సంబంధించిన బకాయిలు, డీఎలను వెంటనే పంపిణీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు సమస్యలపై ఉన్నతాధికారులు స్పందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వన్నూర్‌సాహెబ్, వెంకటసుబ్బయ్య, గోపాల్, శ్రావణ్‌కుమార్, అనురాధ, శుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.


కాలమానపట్టిక, దైనందిని విడుదల చేస్తున్న ఆపాస్ నాయకులు

గజ్జహళ్లిలో ప్రజా ప్రతినిధుల నిరసన

గజ్జహళ్లి, వందవాగిలి (హొళగుంద), న్యూస్‌టుడే : గత విడత జన్మభూమిలో ఇచ్చిన వినతులే పరిష్కారం కాలేదు.. ఇప్పుడు మళ్లీ జన్మభూమి కార్యక్రమం మాకొద్దంటూ మండలంలోని గజ్జహళ్లి ఎంపీటీసీ సభ్యుడు కెంచప్ప, భీమలింగ తదితరులు అధికారులను అడ్డుకున్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని గజ్జహళ్లి, వందవాగిలి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కాగా గజ్జహళ్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించడానికి ప్రజా ప్రతినిధులు అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. సమస్యలు పరిష్కారం కాని సభలు మాకెందుకంటూ అధికారులను నిలదీశారు. దీంతో స్పందించిన మండల ప్రత్యేకాధికారి లక్ష్మీప్రసాద్ వారిని సముదాయించారు. గ్రామసభ అడ్డుకుంటే ప్రభుత్వం, జిల్లా అధికారుల దృష్టికి వినతులు ఎలా వెళతాయన్నారు. శాంతించిన నాయకులు గ్రామసభ నిర్వహించేందుకు ఒప్పుకొన్నారు. కాగా వందవాగిలి గ్రామంలో ఆదోని డీఎల్‌పీవో వీరభద్రప్ప, ఎంపీడీవో మేరీ, ఆర్ఐ దీపా చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అక్కడ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్డులు, పింఛను మంజూరైన లబ్ధిదారులకు ధ్రువీకరణపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మహబూబ్‌జాన్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆలూరు

శ్రీమఠంలో ప్రముఖులు

మంత్రాలయం, న్యూస్‌టుడే: రాఘవేంద్రస్వామి దర్శనార్థం ప్రముఖులు వేర్వేరు సమయాల్లో గురువారం శ్రీమఠానికి వచ్చారు. త్రిపుర అదనపు డీజీ నాగరాజు, జిల్లా ఇంటలిజెన్స్ డీఎస్పీ వంశీధర్, ఆర్ఎంఎస్ జిల్లా సమన్వయకర్త జనార్దన్‌గౌడ్ గ్రామదేవత మంచాలమ్మ, రాఘవేంద్ర స్వామి మూలబృందావనాన్ని దర్శించుకున్నారు. వీరిని పండితులు ఆశీర్వదించారు. వారివెంట ధార్మిక సహాయ అధికారి వ్యాసజరాచార్, సీఐ డి.రాము, కానిస్టేబుల్ నాయక్ ఉన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధే జన్మభూమి లక్ష్యం


మాట్లాడుతున్న తుగ్గలి నాగేంద్ర

చిరుమాన్‌దొడ్డి, హాలిగేర, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని ఆస్పరి జడ్పీటీసీ సభ్యురాలు బొజ్జమ్మ (సుశీలమ్మ) అన్నారు. గురువారం మండలంలోని చిరుమాన్‌దొడ్డి, హాలిగేర గ్రామాల్లో సర్పంచులు సోమేశ్వరమ్మ, యువరాజుల అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండలఅధ్యక్షురాలు రత్నమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు బొజ్జమ్మ(సుశీలమ్మ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం అర్హులైన వారందరికి ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తోందని తెలిపారు. అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకొని పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రతి ఇంటి వద్ద వ్యక్తి గత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలన్నారు. హాలిగేరలో ఏపీవోతో స్థానిక ఉపాధికూలీలు మాకు నేటివరకు వేతనాలు రావలేదని ఆందోళన వ్యక్తం చేయగా పనులు చేసిన వారందరికి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతుందని తెలిపారు. ఆయా గ్రామాల్లో వైద్యశిబిరాలను, పశువైద్యశిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలప్రత్యేక అధికారి చెంగళరాయుడు, ఎంపీడీవో సలీంబాషా, తహసీల్దారు సుబ్రహ్మణ్యం, వైద్యులు రఘురామిరెడ్డి, మండల విద్యాధికారి లక్ష్మణరావు, ఏఓ మునెమ్మ, ఏఈలు విజయ్ కుమార్, ఖాదర్‌బాషా, నరేష్, ఏఈవోలు నాగరాజు, జయరామ్, కార్యదర్శులు ఆదినారయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే సర్కారు ఆశయం

అర్ధగేరి, సిద్ధాపురం (హొలహర్వి), న్యూస్‌టుడే: గ్రామాలు అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని ఆలూరు నియోజకవర్గం ప్రత్యేకాధికారి తిప్పేనాయక్, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు వీరభద్రగౌడు, జన్మభూమి కార్యక్రమ పరిశీలకుడు తుగ్గలి నాగేంద్ర అన్నారు. గురువారం సిద్ధాపురం, అర్ధగేరి గ్రామాల్లో జన్మభూమి- మాఊరు కార్యక్రమం జరిగింది. అర్ధగేరి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందించే సేవలు అందాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, అవినీతి రహిత పాలన అందించేలా చర్యలు తీసుకుంటున్నారని వారు వివరించారు. అనంతరం ఆయా శాఖ వారీగా సమీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల స్థాయి అధికారులు, ఐసీడీఎస్ సీడీపీవో కోటేశ్వరి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కలసి కట్టుగా ముందుకు సాగుదాం

నేమకల్లు (చిప్పగిరి), న్యూస్‌టుడే: గ్రామాల సమగ్రాభివృద్ధే జన్మభూమి-మాఊరు లక్ష్యమని ఎంపీపీ పద్మావతి, బెల్డోణ సహకార సంఘం అధ్యక్షుడు నిరంజన్‌ప్రసాద్ తెలిపారు. చిప్పగిరి మండలం, నేమకల్లులో సర్పంచి మహాలింగమ్మ ఆధ్వర్యంలో 'జన్మభూమి- మాఊరు' గ్రామసభను ఉద్దేశించి వారు గురువారం మాట్లాడారు. అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాయని, సీసీ రహదారులు, రూ.2లకే 20 లీటర్ల మినరల్ వాటర్ అందిస్తున్నామని తెలిపారు. చింతకుంట జలాశయం నుంచి 20 రోజులకోసారి తాగునీరు వస్తున్నాయని సభ దృష్టికి తెచ్చారు. బాపురం పథకం కింద గ్రామంలో రూ. 20లక్షల వ్యయంతో నిర్మించి వాటర్ ట్యాంకు నిరుపయోగంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రామచంద్రారెడ్డి, స్థానిక తెదేపా నాయకుడు లాయర్ వలి, బెల్డోణ సర్పంచి భీమలింగప్ప, తహసీల్దారు వలిబాషా, ఎంపీడీవో అల్లాబకాష్, మండల విద్యాధికారి నారాయణస్వామి, అన్ని శాఖాల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


చిప్పగిరి: జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి


బాధిత కుటుంబాలతో సీపీఎం నాయకులు

బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

కొత్తపేట, (ఆలూరు), న్యూస్‌టుడే : ఆస్పరి మండలం చిన్నహోతూరు గ్రామ సమీపంలో డీసీఎం వాహనం బోల్తాపడి మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఎం జిల్లా నాయకులు రామాంజనేయులు, రాధాకృష్ణ, తాలుకా కార్యదర్శి హనుమంతు డిమాండు చేశారు. గురువారం కొత్తపేట గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు చంద్రన్న బీమాతో సంబంధం లేకుండా రూ. 10 లక్షలు ఇవ్వాలని కోరారు. గ్రామంలో ఉపాధి పనులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు పార్టీ తరపున పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. వారి వెంట ఎస్ఎఫ్ఐ నాయకుడు ఎస్.కే గిరి తదితరులు ఉన్నారు.


పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న ఎంపీఈవోలు

జొన్న పొలంలో పంటకోత ప్రయోగం

హెబ్బటం (హొళగుంద), న్యూస్‌టుడే : మండలంలోని హెబ్బటం గ్రామంలో రైతు రామన్నకు చెందిన జొన్న పొలంలో గురువారం పంటకోత ప్రయోగం నిర్వహించినట్లు వ్యవసాయాధికారి నరేంద్రకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎకరాకు సుమారు 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని ఆయన చెప్పారు. మండలంలో ఇప్పటికే పలు గ్రామాల్లో వివిధ పంటలపై ప్రయోగాలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు జాకీర్, సుజాత, మాధవి తదితరులు ఉన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లతో పరిసరాల శుభ్రత

చిప్పగిరి, న్యూస్‌టుడే: అంటు వ్యాధుల రాకుండా మరుగుదొడ్డి కాపాడుతుందని ప్రిన్సిపల్ దేవికీదేవి పేర్కొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కళాశాలకు చెందిన ఎన్‌సీసీ కార్యకర్తలు, విద్యార్థులు ప్రదర్శన గురువారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, అధ్యాపకులు ప్రకాష్, భ్రమరాంబ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలూరు, న్యూస్‌టుడే : బహిరంగ మల విసర్జన రహిత గ్రామమే లక్ష్యంగా పెట్టుకోవాలని ప్రత్యేక అధికారి, వ్యవసాయ సహాయ సంచాలకులు రాజశేఖర్, ఎంపీడీవో విజయభాస్కర్, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీహరి, సర్పంచి రుక్మిణి పిలుపునిచ్చారు. బహిరంగ మల విసర్జనకు స్వస్తి పలకాలని కోరుతూ గురువారం ఆలూరులో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చెంబుకు శవయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు, ఉద్యోగులు, ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి చెంబులకు పాడె కట్టి ఊరేగించారు.


చిప్పగిరి: ప్రదర్శన చేస్తున్న కళాశాల విద్యార్థులు


ఆలూరు : చెంబుకు శవయాత్ర నిర్వహిస్తున్న అధికారులు

ఓఎఫ్‌డీ మండలంగా తీర్చిదిద్దుదాం

హొళగుంద, న్యూస్‌టుడే : మండలాన్ని బహిరంగ మలవిసర్జన రహిత ప్రాంతంగా మారుద్దామని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు రమేష్ అన్నారు. కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలిసి గ్రామంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండులో వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశంపై ప్రధానంగా దృష్టి పెట్టాయన్నారు. దేశం ఎంతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న నేటి రోజుల్లో సైతం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోక పోవడం సిగ్గుచేటన్నారు. ప్రతి ఒక్కరు వీలైనంత త్వరగా వాటిని నిర్మించుకునేలా అవగాహన కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చెన్నబసప్ప, మల్లికార్జున, గోవిందు, ఈరన్న, ఖాజన్న, ఆంజనేయులు, విజయ్‌బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



హొళగుంద : మాట్లాడుతున్న అధ్యాపకుడు రమేష్

మహిళలు సమాజంలో పోటీ పడాలి

కారుమంచి (ఆస్పరి), న్యూస్‌టుడే : సమాజంలో మహిళలు పోటీ పడిపురుషులతో సమానంగా ఎదగాలని యూటీయఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప అన్నారు. స్థానిక పాఠశాలల్లో ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలె జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సంరదర్భంగా ఆమె చిత్రపటానికి కారుమంచి, ములుగుందం జిల్లా పరిషత్తు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీలక్ష్మీబాయి,జ్యోతిర్మాయి, యూటీయఫ్ జిలా అధ్యక్షుడు ఎల్లప్ప పూలమాలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. భారతదేశంలో తొలిమహిళ ఉపాధ్యాయినిగా సావిత్రిబాయిపూలె గుర్తింపు పొందారన్నారు .తల్లిదండ్రులు తప్పక ఆడపిల్లలను చదువించుకోవాలన్నారు. అనంతరం దాదాపు 20 మందికిపైగానే మహిళా ఉపాధ్యాయినులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంతు, దేవపాల్, రాజు, గురుసాగర్, మురళీ, మోహన్, దరగయ్య, దేవిక, ప్రయాంక, శ్రీదేవి, మీనా, సావిత్రి, శివప్రసాద్, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.


సన్మానం అందుకున్న ఉపాధ్యాయినులు

ప్రజా సమస్యలు పట్టని పాలకులపై తిరగబడాలి


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా నాయకులు రామకృష్ణ

ఆలూరు, న్యూస్‌టుడే : ప్రజా సమస్యలు పట్టని నాయకులపై తిరగబడాలని సీపీఎం జిల్లా నాయకులు రామకృష్ణ, సీఐటీయూ తాలుకా కార్యదర్శి నారాయణ స్వామి పిలుపునిచ్చారు. ఆలూరులో ఈ నెల 10, 11, 12వ తేదీల్లో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను పురస్కరించుకుని గురువారం జీపుజాతను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కర్నూలు-బళ్లారి ప్రధాన రహదారిలోని అంబేద్కర్ కూడలి వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోనే ఆలూరు నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని అన్నారు. ఇక్కడి ప్రాంత ప్రజలు నిత్యం కరవు కాటకాలతో అల్లాడుతున్నారని వాపోయారు. జలాశయాలు నిర్మించాలని ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. ఆలూరులో మొదటి సారిగా నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ఆస్పరి, న్యూస్‌టుడే: ఆలూరులో జరిగే కర్నూలు జిల్లా 21వ సీపీఎం మహాసభలు జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా నాయకులు వీరశేఖర్, తాలుకా నాయకులు బాలకృష్ణ అన్నారు. గురువారం స్థానిక చౌరస్తాలో జీపుజాతను సీనియర్ సీపీఎం నాయకులు చిన్నసుంకన్న జెండా ఊపి ప్రారంభించారు. నాయకులు మల్లేష్, రామంజనేయులు, రంగప్ప, రామనాయుడు, ప్రసాద్ పాల్గొన్నారు.

హొలహర్వి, న్యూస్‌టుడే : సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 10,11, 12వ తేదీల్లో ఆలూరులో జరిగే జిల్లా మహా సభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కదిలి రావాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాధాకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మహాసభను ఉద్దేశించి జీపుజాతను ప్రారంభించారు. నాయకులు కృష్ణ, రాజ్‌కుమార్, సురేందర్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లి

12న సీపీఐ మహాసభలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లిలో ఈనెల 12న జరిగే సీపీఐ మండల స్థాయి మహాసభలను విజయవంతం చేయాలని నియోజవర్గం బాధ్యుడు పి.సుంకయ్య కోరారు. గురువారం పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మహాసభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సుబ్బారెడ్డి, బాలకృష్ణ, సంజీవులు, హబిబుల్లా, కాశీం, శివనాయక్ పాల్గొన్నారు.

9న పింఛను సాధన సమితి నిరసన

బనగానపల్లి, న్యూస్‌టుడే: ఈనెల 9న కాంట్రిబ్యూటరీ పింఛను బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులతో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు ఐకాస కన్వీనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. తహసీల్దారు కార్యాలయ ఎదుట జరిగే కార్యక్రమంలో ఐకాస ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి పాల్గొంటారన్నారు. అవుకు, బనగానపల్లికి చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరు కావాలని ఆయన కోరారు.



బనగానపల్లిలో ఆక్రమణకు గురైన హిందూ శ్మశాన వాటిక

శ్మశాన స్థలాలు కనమరుగువుతున్నాయి. కొందరు వాటిని యథేచ్ఛగా ఆక్రమించి దర్జాగా అనుభవించేస్తున్నారు. గ్రామాల్లో ఎవరైనా చనిపోతే కనీసం ఆరడుగుల స్థలం దొరకని దుస్థితి. పంటపొలాల ధరలు రూ.లక్షల్లో ఉండటంతో చుట్టుపక్కల రైతులు శ్మశానాలు ఆక్రమించుకొనే పనిలో పడటంతో చివరకు కాగితాల్లో మాత్రమే శ్మశాన గుర్తులు కనిపిస్తున్నాయి. ప్రతి గ్రామంలో శ్మశానాలకు రెండు నుంచి 20 ఎకరాల వరకు స్థలాలు కేటాయించారు. నియోజకవర్గంలోని బనగానపల్లి, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల, కోవెలకుంట్ల మండలాల్లో సుమారు 130 గ్రామాలు ఉండగా చాలావరకు గ్రామాల్లో ఆక్రమణలే కనిపిస్తుండగా ఉన్నచోట్ల రస్తాలు లేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.

- న్యూస్‌టుడే, బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణ, కోవెలకుంట్ల గ్రామీణ

ఆరడుగులూ వదలరు

❑ యథేచ్ఛగా శ్మశాన స్థలాల ఆక్రమణలు ❑ పొలాలుగా, ఇళ్ల స్థలాలుగా మార్పిడి

❑ పట్టించుకునే పరిస్థితుల్లో లేని అధికారులు

కొలిమిగుండ్ల, అవుకు, సంజామల

✦ కోటపాడులో రెండు ఎకరాల స్థలం కేటాయించగా ఆక్రమణకు గురై చివరకు 30 సెంట్ల స్థలం మిగిలింది. దీంతో పాతశవం తీసి అదే స్థానంలో కొత్త శవాన్ని పూడ్చే దుస్థితి వచ్చింది.

✦ సంజామల మండలం పేరుసోములలో శ్మశానం ఆక్రమించుకొని ఇళ్లు కట్టుకున్న పరిస్థితి ఉంది. బస్టాండుకు గ్రామానికి మధ్యలో ఉండటంతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టేశారు. ముదిగేడు గ్రామంలోనూ పలు నిర్మాణాలు చేపట్టారు.

✦ అవుకు మండలంలోని మిట్టపల్లి, కోనాపురం గ్రామాల్లో పరిస్థితి ఘోరంగా ఉంది. స్థలాలు లేక వాగులు, వంకలు వద్ద ఖననం చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో సుమారు రెండు ఎకరాలకు పెగా స్థలం ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోంది.



అమడాలలో రస్తా దుస్థితి ఇలా..

బనగానపల్లిలో ఇలా..

బనగానపల్లి పట్టణ పరిధిలోని నంద్యాల రహదారిలో హిందూ శ్మశాన వాటిక ఉంది. ఇందుకు 1.60 ఎకారాల స్థలం కేటాయించారు. ప్రస్తుతం ఇది ఆక్రమణకు గురికాగా ప్రస్తుతం 30 సెంట్ల స్థలం కూడా లేదు. మిగిలిన స్థలం చుట్టుపక్కల రైతులు ఆక్రమించుకున్నారు. ఇక్కడ కనీస ఆనవాళ్లు లేకుండా చేశారు. పొలం విలువ పెరిగిపోవడంతో మరింత పట్టు బిగిస్తున్నారు.

✦ ఇల్లూరు కొత్తపేటలో హిందూ, ముస్లింల కోసం సుమారు 20 ఎకరాల భూమి ఉంది. కొందరు నకిలీ పట్టాలు పుట్టించుకొని అధికారుల అవినీతిని అడ్డుపెట్టుకొని దర్జాగా పంటలు సాగు చేస్తున్నారు.



కొత్తపేటలో ఆక్రమణలో స్థలం

✦ కాపులపల్లెలో ఎస్సీలకు కేటాయించిన 2 ఎకరాల భూమిని ఆక్రమించుకోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. చివరకు అర ఎకరా కూడాలేని పరిస్థితి.

✦ నందవరంలో విఠాలాపురం వెళ్లే రహదారిలో 2 ఎకరాలకు పైగా స్థలం కేటాయించగా ఆక్రమణకు గురైంది. అరకొరగా మిగిలిన భూమిలోనే ఆఖరు తంతు కానిచ్చేస్తున్నారు.

✦ కొత్తపేటలో హిందూ, ముస్లింలకు చెందిన 24 ఎకరాల శ్మశాన వాటికలో సూమారు 5 ఎకరాలు ఆక్రమించారు.

✦ కాపులపల్లిలో ఎస్సీ శ్మశాన వాటిక ఆక్రమణకు గురికాగా నందరవం, సాధుకొట్టాల గ్రామాల్లో స్మశాన వాటికలు కరవయ్యాయి.

కోవెలకుంట్ల

✦ గుళ్లదుర్తి గ్రామంలో ఎస్సీలకు చెందిన 75 సెంట్ల స్థలంలో 30 సెంట్లు ఆక్రమించి పంటలు సాగుచేస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా పట్టించుకొనేవారు లేక స్థల సమస్య నెలకొంది.

✦ కంపమల్ల గ్రామంలో ఎస్సీలు శ్మశానికి వెళ్లేందుకు రస్తా లేక ఇబ్బంది పడుతున్నారు.

✦ అమడాలలో ఓసీ, బీసీల శ్మశాన వాటిక జుర్రేరువాగు సమీపంలోని బంజరులో ఉంది. సరైన రస్తా లేదు. ఎస్సీల శ్మశాన వాటికలోనూ ఇదే పరిస్థితి.

✦ వల్లంపాడులో ఎస్సీలకు శ్మశాన వాటిక లేక పొలాల గేట్ల వద్ద శవాలు పూడుస్తున్నారు.

✦ బిజినవేముల గ్రామంలో బీసీలకు చెందిన శ్మశానానికి వెళ్లేందుకు సరైన రస్తాలేక పొలాల్లో నడిచివెళ్లాల్సివస్తుంది. పంటలు వేస్తే అందులోకి వెళ్లలేకపోతున్నారు.



గుల్లదుర్తిలో సాగుభూమిగా మారి

చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

టి.మాధవరెడ్డి, న్యాయవాది



శ్మశాన వాటికలు ఆక్రమించుకోవడం సమాజ ద్రోహమే అవుతుంది. వాటిలో పంటలు సాగు చేయడం, ఇళ్లు నిర్మించుకోవడం జరుగుతోంది. అధికారులు స్పందించి ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బనగానపల్లిలో హిందూ శ్మశాన వాటిక పరిస్థితి మరింత అధ్వానంగా ఉంది. అధికారులు కొలతలు వేసి ఆక్రమణల చెర నుంచి స్థలానికి విముక్తి కల్పించాలి.

అధికారుల వత్తాసుతోనే..

మల్లారెడ్డి, ఇల్లూరుకొత్తపేట



గతంలో పనిచేసిన కొందరు రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడ్డారు. శ్మశాన స్థలాల్లోనూ ఇళ్ల పట్టాలు ఇచ్చేశారు. మరికొందరు ఆక్రమించుకొని పంటపొలాలుగా మార్చేశారు. చివరకు ఆరడగుల స్థలం దొరక్క వివాదాలు చెలరేగుతున్నాయి. అధికారులు తక్షణం స్పందించి అన్ని గ్రామాల్లో ఈ అంశానికి సంబంధించి సంరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

చర్యలు తీసుకుంటాం

నూకరాజు, తహసీల్దారు

అన్ని గ్రామాల్లో శ్మశాన వాటికల ఆక్రమణలపై సర్వే చేయించి జాబితాను సిద్ధం చేస్తాం. ప్రజల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని చర్యలు చేపడుతాం. ఇందుకు సంబంధించి వీఆర్వోలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తాం. ప్రభుత్వ భూముల సంరక్షణకు అవసరమైన కనీస జాగ్రత్తలు తీసుకొనేలా చూస్తాం. కొత్తగా బాధ్యతలు తీసుకున్నా. సమగ్ర వివరాలు సేకరించి అవసరమైతే చట్టపరంగా ముందుకు వెళ్తాం.

7న సంక్రాంతి ముగ్గుల పోటీలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి నియోజవర్గంలోని మహిళలకు, బాలికలకు, ఉపాధ్యాయినిలకు ఈనెల 7న ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సంక్రాంతిని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ గురువారం తెలిపారు. ఆసక్తి గల ఉపాధ్యాయినులు 89851 27032, మహిళలు, బాలికలు 99898 82529 చరవాణిలో సంప్రదించాలన్నారు.

దుకాణాల మూసివేత

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లిలో వాణిజ్య పన్నుల శాఖ అధికారుల దాడుల భయంతో గురువారం పలు దుకాణాలు మూసివేశారు. నంద్యాలకు చెందిన సీటీఓ సువర్ణరాణి బుధవారం దాడులు చేయగా దుకాణాలకు రూ.లక్ష వరకు జరిమానా విధించారు. రెండోరోజు దాడులు చేస్తారని భావించిన కొందరు యజమానులు ముందు జాగ్రత్తగా దుకాణాలు మూసివేశారు.

పల్లె కబుర్లు

అవుకు, న్యూస్‌టుడే:

శింగనపల్లె : చంద్రన్న బీమా పథకంలో భాగంగా గ్రామానికి చెందిన గౌరు రామిరెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం అందింది. గురువారం చెక్కు అందజేసినట్లు బీమామిత్ర రోస్ని తెలిపారు. తక్షణ సాయంగా రూ.5 వేలు అందజేసినట్లు వివరించారు. తెదేపా నాయకులు చింతా యల్లారెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రామాపురం : అతివేగంగా వెళ్తున్న నేరంపై ట్రాక్టరు డ్రైవరుపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట్రామిరెడ్డి గురువారం తెలిపారు. రామాపురం గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లు స్థాయికి మించి నాపరాళ్లను ఎక్కించడంతోపాటు వేగంగా వెళ్లడాన్ని గమనించి కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

వేములపాడు : జన్మభూమి మాఊరు శుక్రవారం మండలంలోని వేములపాడు, గుండ్లశింగవరం గ్రామాల్లో సభలు నిర్వహించనున్నారు. వేములపాడులో జరిగే కార్యక్రమానికి ఎమ్మెల్యే బీసీ హాజరు కానున్నారు.

తెరపై ఈనాడు

కోవెలకుంట్ల: ఎ.వి.ఆర్.: ఒక్కక్షణం, **ఎస్ఎల్‌వీటీ:** హలో, **పాండురంగా:** ఎంసీఏ

బనగానపల్లి: శివరామ్: 2 కంట్రీస్, **జీఎం:** హలో.



మాట్లాడుతున్న ఇస్మాయిల్

దాడులను అరికట్టాలి

బనగానపల్లి, న్యూస్‌టుడే: ముస్లింలపై దాడులు ఆపకపోతే ఉద్యమాలు చేయాల్సి వస్తుందని ఎంఐఎం నియోజవర్గం కన్వీనర్ ఇస్మాయిల్ హెచ్చరించారు. రాజమహేంద్రవరంలో మహమ్మద్ ఫారూఖీని హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండు చేస్తూ గురువారం స్థానిక పెట్రోలుబంకు కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. మానవహారంగా ఏర్పడి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలపై దాడులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని విమర్శించారు. ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వలి, మొయిన్, మున్నా, గయాజ్, జమాల్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలో నూతన విగ్రహాల ఏర్పాటుకు గురువారం భూమిపూజ నిర్వహించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డి విగ్రహాలను కోవెలకుంట్లలోని కుందూనది ఒడ్డున ఏర్పాటు చేయనున్నారు. ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొని ఇందుకు భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయిన గొప్పవారి విగ్రహాలు స్థానికంగా ఏర్పాటుకావడం హర్షణీయమన్నారు. ఇందుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. గడ్డం నాగేశ్వరరెడ్డి, మురళి పాల్గొన్నారు.

భాజపా పథకాలపై ప్రచారం అవసరం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే : భాజపా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య పేర్కొన్నారు. కోవెలకుంట్లలో నియోజకవర్గ స్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాజపా పథకాలన్నీ తెదేపా ప్రవేశపెట్టినట్లు ప్రచారం నిర్వహించుకోవడం హ్యాస్యాస్పదంగా ఉందన్నారు. మోదీ పరిపాలనలో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. జిల్లా విస్తారక్ రమణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లింగన్న, నరసింగారావు, ఎంవీ సుబ్బయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలిపిలేశ్వరయ్య

డోన్

అంధుల ఆరాధ్య దైవం బ్రెయిలీ

డోన్, న్యూస్‌టుడే: అంధుల కోసం ప్రత్యేక లిపిని కనుక్కొని వారికి ఆరాధ్య దైవంగా లూయి బ్రెయిలీ నిలిచిపోయారని వినియోగదారుల సంక్షేమ సంస్థ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని స్థానిక అంధుల కాలనీలో వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. సంఘం సభ్యులు హరీష్, కాశీ, శీను పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

వలసల నివారణ కేంద్రం ఏర్పాటు


మద్దికెర, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు పనులు లేక ఇతర ప్రాంతాలకు వెళితే వారి వెంట తమ పిల్లలను తీసుకువెళ్లకుండా ఉంచేందుకు వీలుగా వలసల నివారణ కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచి నెట్టికంఠమ్మ, ఎంపీటీసీ సభ్యుడు ఆనంద, తెదేపా నాయకులు ధనుంజయ తదితరులు పేర్కొన్నారు. సర్వశిక్షా అభియాన్ కింద యడవలిలో గురువారం వలసల నివారణ కేంద్రాన్ని ప్రారంభించారు.

సమస్యలపై ఏకరవు.. జన్మభూమే ఆదరువు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలోని వార్డుల అభివృద్ధే తమ ధ్యేయం. ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాం- ఇవి పాలకులు.. అధికారులు తరుచుగా చెప్పే మాటలు.. కానీ వార్డుల్లో మాత్రం ప్రజలు నిత్యం సమస్యలు ఏకరవు పెడుతున్నారనడంలో సందేహం లేదు. కొండపేటలోని శివారులో బేతంచెర్ల రహదారి పక్కన ఇటీవల నీటి గొట్టం పనులను సంబంధిత గుత్తేదారు చేపట్టి వదిలేయడంతో అసంపూర్తిగా ఉండిపోయింది. అధికారులు తీసుకుంటున్న చర్యలు అంతంతమాత్రమేనని ప్రజలు పేర్కొంటున్నారు. ఈసారి నిర్వహిస్తున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించి వార్డుల్లోని వీధుల పురోగతికి కృషి చేయాలని కోరుతున్నారు పురపాలక పరిధిలోని 6, 7 వార్డు ప్రజలు.



ఆరోవార్డు కొండపేటలో బేతంచెర్ల రహదారి పక్కనే అసంపూర్తిగా పనులు



ఏడో వార్డులోని ఓ వీధిలో దీపానికి నోచుకోని విద్యుత్తు సంభం

నేడు 6, 7 వార్డుల్లో జన్మభూమి- మాఊరు

పట్టణంలోని కొండపేటలో బీసీ బాలుర వసతిగృహం ప్రాంగణంలో 6, 7 వార్డులకు సంబంధించి జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పురపాలక అధ్యక్షురాలు కె.గాయత్రీదేవి ప్రకటనలో తెలిపారు. 6వ వార్డులో ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 7వ వార్డులో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

-కోట్రికె గాయత్రీదేవి, పురపాలక అధ్యక్షురాలు


వార్డుల్లో మావంతు బాధ్యతగా సమస్యలను పరిష్కరిస్తున్నాం. రెండు వార్డుల్లో సీసీ రహదారులు, నీటి గొట్టాలు, కాల్వలు వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టాం. మరింత అభివృద్ధి చేపట్టడంతో పాటు ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తాం. అందరికీ ఇళ్లు పథకం కింద గృహాలు మంజూరయ్యాయి. అర్హులైన వారికి పక్కాగృహాల నిర్మాణాలకు కృషిచేస్తాం.

సెంటు స్థలం లేదు - ఎస్.వహీదా, 6వ వార్డు



కొండపేటలో కొన్నేళ్ల నుంచి నివాసముంటున్నాం. నా భర్త పేరు చాంద్‌బాషా. నాలుగేళ్ల క్రితం కిందపడి కాళ్లు విరిగి, సరిగా నడవలేని పరిస్థితి. కూలికి వెళ్లి భర్తను పోషించుకుంటున్నా. మాకు సెంటు స్థలం లేదు. బేతంచెర్ల రహదారిలో తాము ఉన్న ఇంటికి నెలకు రూ.1,100 చెల్లిస్తూ జీవనం సాగిస్తున్నాం. ప్రభుత్వాలు, అధికారులు మారుతున్నా మాకు ఇంటి స్థలం మంజూరుచేసే నాథుడే కరవయ్యారు. గతంలో పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేకుండా పోయింది. ఈసారి జన్మభూమిలోనైనా ఇంటి స్థలంతో పాటు పక్కా గృహం మంజూరుచేస్తే ఎంతో మేలు చేసినవారవుతారు.

పింఛన్ మంజూరు చేయాలి - లక్ష్మీదేవి, ఏడోవార్డు



నా భర్త మృతిచెంది ఐదేళ్లు అయింది. అనేకసార్లు విన్నవించినా నేటికీ పింఛన్ మంజూరు కాలేదు. ఓ హోటల్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నా. భర్త మృతి చెందినట్లు పురపాలక కార్యాలయంలో తెలియజేశాం. ఇందుకు సంబంధించిన మరణ ధ్రువపత్రాన్ని ఎంతకూ ఇవ్వడం లేదు. అధికారులు స్పందించి మరణ ధ్రువపత్రం ఇవ్వడంతోపాటు పింఛన్ మంజూరు చేస్తే వచ్చే డబ్బు నా జీవనం కొనసాగించడానికి దోహదపడుతుంది.

ఐక్యంగా పోరాడి సాధించుకోవాలి

డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : మాదాసి కురవ, మాదారి కురువలు ఎస్సీ ధ్రువపత్రాలు ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటప్ప అన్నారు. మండలంలోని యాపదిన్నె గ్రామంలో కురవ సంఘం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ జాబితాలో వరుస సంఖ్య 31లో ఉన్న ప్రకారం మాదాసి, మాదారి కురవలకు ఎస్సీ ధ్రువపత్రాలు ఇవ్వాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి సాధించుకునేవరకు పోరాటం సాగించాలన్నారు. అనంతరం యాపదిన్నె గ్రామ గౌరవాధ్యక్షుడిగా హనుమంతు, అధ్యక్షుడిగా నరసింహరాజు, ఉపాధ్యక్షులుగా శీను, రామాంజి, కార్యదర్శులుగా రాముడు, శీను తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దస్తగిరిస్వామి ఉరుసు

గార్లదిన్నె (ప్యాపిలి), న్యూస్‌టుడే: దస్తగిరిస్వామి ఉరుసు శుక్రవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటిరోజు రాత్రి చిన్న వుసేని సాహెబ్ కుమారుడు బాల ఖాశీం సాహెబ్ ఇంటి నుంచి మేళతాళాలతో గంధం ఊరేగింపు ఉంటుందన్నారు. శనివారం ఉరుసు, జెండా ఊరేగింపు ఉంటుందని, 7న జియారత్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

మట్కా నిర్వాహకుల అరెస్టు

ఆర్ఎస్‌రంగాపురం (బేతంచెర్ల), న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఆర్ఎస్‌రంగాపురం గ్రామంలో మట్కా రాస్తుండగా దాడులు నిర్వహించినట్లు ఎస్సై జీఎండీ బాషా గురువారం తెలిపారు. గ్రామానికి చెందిన రాంకుమార్, మాబూబ్‌బాషా, ఆర్‌బుక్కాపురం గ్రామానికి చెందిన నాగేశ్వరరావును అరెస్టు చేశామని, చీటీలతో పాటు రూ.4,550 నగదును స్వాధీనం చేసుకొన్నట్లు ఆయన వెల్లడించారు.

నేటి తాగునీటి సరఫరా ప్రాంతాలు

డోన్, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలో శుక్రవారం పాతపేట, కొండపేట, కొత్తపేట, చిగురుమాన్‌పేట, సుందర్ సింగ్ కాలనీలో కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా చేయనున్నారు. తారకరామనగర్‌లోని 17వ వార్డు ప్రాంతాల్లో నీటి సరఫరా చేయనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

రూ.27.50 లక్షలతో సీసీ రహదారి నిర్మాణం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీరామానగర్‌లో దొరపల్లెకు వెళ్లే రహదారి గుంతలు తేలి అధ్వానంగా ఉండింది. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిల్వ ఉండి బురదమయంగా మారేది. దీనిపై ఈనాడులో కథనాలు రావడంతో పురపాలక అధికారులు స్పందించి సీసీ రహదారి మంజూరు చేశారు. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ. 27.50 లక్షలతో నిర్మాణాన్ని చేపడుతున్నారు. సీసీ రహదారి నిర్మాణాన్ని పురపాలక ఏఈ రాజూనాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ స్టీవెన్‌సన్ గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో గుత్తేదారు ప్రసాద్, గోవిందు పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న పురపాలక ఏఈ రాజూనాయక్, తదితరులు

వేగం కాదు.. ప్రాణం ముఖ్యం

ప్యాపిలి, న్యూస్‌టుడే: అతివేగంగా గమ్యం చేరడం కాదు.. క్షేమంగా ఇంటికి చేరడమే ముఖ్యమని వేగం కంటే ప్రాణం ముఖ్యమన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని ఎస్ఐ తిమ్మయ్య డ్రైవర్లను ఉద్దేశించి అన్నారు. రహదారులపై జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో సీఐ రామకృష్ణ ఆదేశాల మేరకు జాతీయ రహదారిపై వాహన చోదకులకు గురువారం మంత్రణం నిర్వహించారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని సూచించిన ఆయన ఆటో డ్రైవర్లు పరిమితికి మించిన ప్రయాణికులతో వెళ్తూ ప్రమాదాలకు కారణం కాకూడదన్నారు. ఈచలానా ద్వారా పలు వాహనాలకు జరిమానా విధించారు. హెచ్‌సీలు మురళీకృష్ణ, శీను, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రణం నిర్వహిస్తున్న ఎస్ఐ తిమ్మయ్య

కూరగాయల ధరలు

(గురువారం నాటి ధరలు) కిలో రూపాయలలో..

డోన్: టమోటా: 10, మిర్చి: 30- 35, ఉల్లి: 40- 50, కాకర: 40, బెండ: 30, క్యాబేజి: 20, చిక్కుడు: 30, బీన్స్: 40, క్యారెట్: 40, వంకాయ: 20, ముల్లంగి: 30, బీట్రూట్: 40, సొర: 20, దోస: 30, బీర: 30, దొండ: 40, చౌళకాయ: 30, క్యాలీఫ్లవర్: 20, బుడమ: 20, బంగాళదుంప: 20, ఆకుకూరల కట్ట: 03..

తెరపై ఈనాడు

డోన్: రాజా: ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి, **శ్రీరామ:** ఒక్క క్షణం, **రాఘువేంద్ర:** హలో, **శ్రీనివాస:** 2 కంట్రీస్.

గ్యాస్ సమాచారం

డోన్: పట్టణంలో గ్యాస్ సిలిండర్ల కోసం ఈనెల 4 వరకు పేర్లు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు శుక్రవారం పంపిణీ చేస్తున్నట్లు భారత్‌గ్యాస్ పంపిణీదారుడు రాజా విజయ్‌కుమార్ తెలిపారు.

★ హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ల కోసం ఈనెల 4 వరకు పేర్లు నమోదు చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు శుక్రవారం పంపిణీ చేస్తున్నట్లు పంపిణీదారుడు విశ్వమోహన్‌రెడ్డి తెలిపారు.

ఓ వైపు సంత.. మరోవైపు దిగుబడులు

డోన్ వ్యవసాయ విపణిలో గురువారం రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఓ వైపు పశువుల సంత, మరోవైపు వేరుసెనగ బస్తాలు పెద్దఎత్తున తరలిరావటంతో వాహనాలు రహదారిపైనే నిలిచిపోయాయి. పోలీసులు చర్యలు తీసుకుని వాహనాలు లోపలకు వెళ్లేలా చర్యలు చేపట్టారు.

- న్యూస్‌టుడే, డోన్ గ్రామీణ



కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ అధికారులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని ఈయూ ప్రాంతీయ సహాయ కార్యదర్శి ఐ.వెంకట రంగారెడ్డి డిమాండు చేశారు. ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక డిపో ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో రద్దు చేసిన సర్వీసులను తక్షణమే పునరుద్ధరించాలన్నారు. అధికారులు ఉన్న సర్వీసులను రద్దుచేసి నష్టాలకు కారణభూతమవుతున్నారని ధ్వజమెత్తారు. బనగానపల్లె డిపోలో చార్టు కౌన్సిలింగ్ చేయాలని డిమాండు చేశారు. డోన్ డిపోలో పీపీసీ పేరుతో సర్వీసులను రద్దు చేయడం మానుకోవాలన్నారు. సంఘం నాయకులు ఎంఎస్ భగవాన్, కె.ఎస్.కుమార్, కోటేశ్వరరావు, లక్ష్మన్న, దాసు, ఝాన్సీరాణి, ఈరమ్మ, శైలజ పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న కార్మికులు

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి

డోన్

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

98 వినతుల అందజేత

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక పాతపేట రాములవారి దేవాలయంలో నిర్వహించిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో 4, 5 వార్డులకు సంబంధించి 98 వినతులు వచ్చినట్లు పురపాలక అధ్యక్షురాలు కోట్రికె గాయత్రీదేవి తెలిపారు. పింఛన్లకు 35, రేషన్‌కార్డులకు 17, పక్కాగృహాలకు 26, ఇంటి స్థలాలకు 19, వ్యక్తిగత మరుగుదొడ్లకు 2, పొదుపు సంఘాలకు సంబంధించి 2 చొప్పున వినతులు వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు.

గోసానిపల్లెలో రైతుల ఆందోళన

డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని ఎంపీపీ లక్ష్మీదేవి అన్నారు. మండలంలోని గోసానిపల్లె, కొచ్చెర్వు గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలువురికి చంద్రన్న బీమా బాండ్లను అందజేశారు. గోసానిపల్లె గ్రామంలో జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. తాము సాగుచేసుకుంటున్న భూములకు ఆన్‌లైన్ ఎక్కించాలని పలుమార్లు అధికారులను కోరినా, వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోవటంలేదని ఆరోపించారు. తమ భూములకు ఇతరుల పేర్లు ఆన్‌లైన్‌లో ఎలా నమోదవుతాయంటూ ప్రశ్నించారు. కొందరు రైతులు పురుగుమందు డబ్బాలతో ఆందోళన చేశారు. ప్రత్యేకాధికారి రాఘవరెడ్డి, తహసీల్దారు మునికృష్ణయ్య, ఎంపీడీఓ క్యాతరిన్, ఈవోఆర్డీ మణిమంజరి పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న రైతులు

అభివృద్ధిలో భాగస్వాములు కండి

హెచ్‌కొట్టాల (బేతంచెర్ల), న్యూస్‌టుడే: ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందజేసి వారి అభివృద్ధికి కృషిచేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన లక్ష్యమని అనంతపురం ఎమ్మెల్సీ శమంతకమణి అన్నారు. గురువారం మండల పరిధిలోని హెచ్‌కొట్టాల గ్రామంలో నోడల్ అధికారి వెంకటరమణ, సర్పంచి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై విద్యార్థులు, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. 18 మంది విద్యార్థులకు రూ.1200 చొప్పున ఉపకార వేతనాలు, రైతు పథకం కింద రైతు ఉన్నం రాముడుకు ట్రాక్టరును అందజేశారు. జడ్పీటీసీ సభ్యురాలు పద్మావతి, ఎంపీటీసభ్యుడు ఉన్నం రామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ అశోక్‌కుమార్, ఉప తహసీల్దార్ దేవసహాయం, మాజీ జడ్పీటీసీ సభ్యుడు వలశల రామకృష్ణ, పుట్లూరు శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శమంతకమణి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: జన్మభూమి.. మా ఊరు కార్యక్రమంలో ప్రజల సమస్యలు పరిష్కారమవుతున్నాయని, వార్డుల్లో నిర్వహించే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం ఎమ్మెల్సీ, జన్మభూమి బాధ్యులు శమంతకమణి ప్రజలను కోరారు. కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనేలా చైతన్యం తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అధికారులకు సూచించారు. గురువారం స్థానిక పాతపేటలోని రాములవారి దేవాలయంలో 4, 5 వార్డులకు సంబంధించి పురపాలక అధ్యక్షురాలు కోట్రికె గాయత్రీదేవి అధ్యక్షతన జన్మభూమి.. మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం చంద్రన్న బీమా పథకం కింద చెక్కులు, కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ రమేష్‌బాబు, కౌన్సిలర్ భారతి, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు చిన్నమల్కాపురం, కమలాపురంలో జన్మభూమి

డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : చిన్నమల్కాపురం, కమలాపురం గ్రామాల్లో జన్మభూమి మాఊరు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ క్యాథరిన్ తెలిపారు. చిన్నమల్కాపురంలో ఎంపీడీఓ, కమలాపురంలో తహసీల్దారుతో కూడిన బృందం పాల్గొంటారన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలకు కృషిచేయాలి

డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు కృషిచేయాలని చిన్నమల్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి అన్నారు. గురువారం ఉపాధ్యాయినుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు.


ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది

ఆదర్శ గ్రామాలకు సహకరించాలి

డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : బహిరంగ మలవిసర్జన ప్రజల ఆరోగ్యానికి ప్రమాదమని ఉంగరానిగుండ్ల సర్పంచి రాముడు అన్నారు. మండలంలోని సీసంగుంతల గ్రామంలో గురువారం చెంబు శవయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుంటే గ్రామం ఆదర్శవంతంగా ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయుడు గాలిస్వామి, ఉపాధ్యాయుడు ఇక్బాల్‌బాషా, గ్రామనాయకులు గోవిందు, కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు. వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, సర్పంచి లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడంతో అంటువ్యాధులు ధరిచేరవని ఈఓ నాగేంద్ర పేర్కొన్నారు. గురువారం బేతంచెర్ల గ్రామంలో శేషారెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులకు చేతుల శుభ్రతపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా చెంబుకు శవయాత్ర నిర్వహించి ఊరు చివర పాతిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన చేయరాదనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించామన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, వ్యవసాయ విస్తరణాధికారి మధు తదితరులు పాల్గొన్నారు.


వెంకటాపురం : శ్రమదానంలో గ్రామస్థులు


సీసంగుంతలలో చెంబుకు శవయాత్ర

పరిశుభ్రంగా ఉండాలి

డోన్ గ్రామీణ, న్యూస్‌టుడే : గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే స్వచ్ఛభారత్ కలసాకారం అవుతుందని వెంకటాపురం గ్రామ సర్పంచి లక్ష్మినారాయణ అన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా అబ్బిరెడ్డిపల్లె గ్రామంలో ప్రధాన రహదారులను, వీధులను పరిశుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. గోవిందు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమితో ప్రజల కలలు సాకారం

జలదుర్గం (ప్యాపిలి), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంతో ప్రజల కలలు సాకారమవుతున్నాయని, ప్రతిఒక్కరూ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గొర్రెల పెంపకందార్ల సంఘం అధ్యక్షుడు వై.నాగేశ్వరావు యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని జలదుర్గం గ్రామంలో వ్యవసాయాధికారి అల్లీపీర నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని 800 మందికి చంద్రన్న బీమా ప్రీమియం రూ.రూ. 12,000లను తాము సొంతంగా చెల్లిస్తున్నట్లు సర్పంచి మాజీ ఎంపీపీ ఆర్ఈ రాఘవేంద్ర, ఆర్ఈ నాగరాజు ప్రకటించారు. ఊటకొండ గ్రామంలో తహసీల్దారు గోవింద్‌సింగ్, మాధవరం గ్రామంలో మండల ప్రత్యేక అధికారి ఉమామహేశ్వరమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ టి.శ్రీనివాసులు, సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, శాలివాహన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గార్లదిన్నె సుధాకర్, రమణగౌడ్, విష్ణువర్ధన్, హోసూరు రంగారరెడ్డి, జి.రామ్మోహన్ అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వై.నాగేశ్వరరావు యాదవ్

విద్యార్థి దశలో లక్ష్యం ఉండాలి

డోన్, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో ఒక మంచి లక్ష్యం ఏర్పరుచుకొని దానిని సాధించడానికి కృషిచేయాలని డోన్ ఎస్ఐ శ్రీనివాసులు అన్నారు. గురువారం పట్టణంలోని బాలికల వసతిగృహానికి ఇన్‌వర్టర్ అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశలో తీసుకొనే నిర్ణయాలతోనే జీవితంలో ఉన్నతస్థితి సాధ్యమవుతుందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు విద్యుత్తు ఇబ్బందులు తలెత్తరాదని ఇన్‌వర్టర్ అందించినట్లు చెప్పారు. వసతిగృహ సంక్షేమ అధికారిణి అనితా విజయకుమారి పాల్గొన్నారు.


ఎస్సీ బాలికల వసతిగృహానికి ఇన్‌వర్టర్ అందిస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

బాలికల విద్యకు కృషి

డోన్, న్యూస్‌టుడే: బాలికల విద్యకోసం అప్పట్లోనే కోట్రికె కుటుంబ సభ్యులు కృషిచేశారని వినియోగదారుల రక్షణ సంఘం డోన్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏఈ నాగరాజు అన్నారు. గురువారం బాలికల పాఠశాలకు స్థలం ఇచ్చిన దాత కుటుంబ సభ్యులు వెంకటేశ్వర్లును సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బాలికల విద్యకోసం అప్పట్లో స్థలాలు ఇచ్చి సహకరించిన వారిని స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, పలు సంఘాల నాయకులు సోమన్న గౌడ్, వెంకటప్ప, చిన్నరహిమాన్‌లు పాల్గొన్నారు.


దాత కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

ఆకట్టుకున్న ముగ్గులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక పాతపేటలోని రాములవారి దేవాలయం ప్రాంగణంలో పొదుపు మహిళలకు రంగవల్లుల పోటీలను నిర్వహించారు. మహిళలు పలురకాల రంగులతో అందరినీ ఆకట్టుకునే విధంగా ముగ్గులను వేశారు. వాటిని పురపాలక అధ్యక్షురాలు కె.గాయత్రీదేవి, కమిషనర్ రమేష్‌బాబు, మెప్మా టీపీఆర్వో విశాలాక్షి, తదితరులు పరిశీలించారు. గెలుపొందిన మహిళలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. గర్భిణులకు సీమంతం నిర్వహించారు.


బహుమతులతో పొదుపు మహిళలు

స్వచ్ఛ విద్యాలయాలు లక్ష్యం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: విద్యాలయం, దాని పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.కళావతి విద్యార్థినులకు సూచించారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు గురువారం స్థానిక బాలికల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థినులు నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించారు. పాఠశాలలోనే కాకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు గృహాలను, పరిసర ప్రాంతాల్లోనూ శుభ్రం చేసి స్వచ్ఛతను పాటించాలని సూచించారు.


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

ఎమ్మిగనూరు

ఈరన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

ఉరుకుంద(కౌతాళం), న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ఉరుకుంద ఈరన్న స్వామి సన్నిధిలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి విశేషరోజు గురువారాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి ముందురోజు రాత్రే వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తెల్లవారు జాము నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీతో పరిసరాలు కిక్కిరిసాయి.

తిప్పనూరులో వైద్యశిబిరం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని తిప్పనూరు గ్రామంలో ఎన్‌టీఆర్ వైద్య ఆరోగ్యశ్రీ పథకం కింద మై క్యూర్ వైద్యశాల సిబ్బంది గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



భక్తులకు శివమాల వేస్తున్న పూజారి

శివదీక్షలు ప్రారంభం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలో శివదీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. గోనెగండ్ల పాతశివాలయంలో పూజారి శివయ్యస్వామి సమక్షంలో శివదీక్షలు స్వీకరించారు. దీక్షల ద్వారా భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకుంటే మోక్షం కలుగుతుందని సూచించారు. మండలంలోని శివాలయాల్లో శివభక్తుల సందడి పెరిగింది. గురువారం తెల్లవారుజామునే మాలధరించిన శివభక్తుల శివనామస్మరణలతో ఆలయాలు హోరెత్తాయి.



కులమాలలో చెంబు శవయాత్ర

మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీలు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం పాఠశాలల, కళాశాలల విద్యార్థులు మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. గాజులదిన్నె గ్రామంలో జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో నినాదాలు చేశారు. కులమాలలో గ్రామ సర్పంచి శిరీష సమక్షంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పురవీధుల్లో చెంబు శవయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి సురేష్‌బాబు, చంద్రశేఖర్, మాజీ సర్పంచి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు రహీంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

శ్రీమఠంలో ప్రముఖులు

మంత్రాలయం, న్యూస్‌టుడే: రాఘవేంద్రస్వామి దర్శనార్థం ప్రముఖులు వేర్వేరు సమయాల్లో గురువారం శ్రీమఠానికి వచ్చారు. త్రిపుర అదనపు డీజీ నాగరాజు, జిల్లా ఇంటలిజెన్స్ డీఎస్పీ వంశీధర్, ఆర్ఎంఎస్ జిల్లా సమన్వయకర్త జనార్దన్‌గౌడ్ గ్రామదేవత మంచాలమ్మ, రాఘవేంద్రస్వామి మూలబృందావనాన్ని దర్శించుకున్నారు. వీరిని పండితులు ఆశీర్వదించారు. వారివెంట ధార్మిక సహాయ అధికారి వ్యాసజరాచార్, సీఐ డి.రాము, కానిస్టేబుల్ నాయక్ ఉన్నారు.



జిల్లా ఇంటలీజెన్స్ డీఎస్పీ వంశీధర్, ఆర్ఎంఎస్ సమన్వయకర్త జనార్ధన్‌గౌడ్



తేరుబజార్‌లో యజ్ఞం నిర్వహిస్తున్న పండితులు



రథం ముందు నడుస్తున్న ఎంపీ బుట్టా రేణుక, ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్



పూర్ణకుంభంతో వస్తున్న గడిగ వంశీస్థులు

నీలకంఠ వైభవం... నేత్రపర్వ ఉత్సవం

- ఘనంగా మహారథోత్సం
- హాజరైన ప్రముఖులు
- ఇసుకేస్తే రాలనంత జనం
- దర్శించుకున్న వేలాది మంది భక్తులు

ఎమ్మిగనూరు బృందం, న్యూస్‌టుడే: బ్రహోత్సవాలను పురస్కరించుకొని గురువారం శ్రీ నీలకంఠేశ్వర స్వామి మహారథోత్సవం వైభవంగా నిర్వహించారు. శోభాయమానంగా సాగిన వేడుకల్లో ఇసుకేస్తే రాలనంత జనం పాల్గొన్నారు. వేదమంత్రోచ్చరణలతో విశేష పూజలు జరిపారు. భక్తులు కుటుంబ సమేతంగా స్వామి అమ్మవారిని దర్శించుకొని పులకించిపోయారు. ఆద్యాంతం భక్తి శ్రద్ధల మధ్య ఉత్సవాలు కొనసాగాయి. మరోవైపు వేడుకలు పుస్కరించుకొని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి. చుట్టుపక్కల ప్రాంతాలు, వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఎమ్మిగనూరు పట్టణం కిక్కిరిసిపోయింది.



భక్తజనసందోహం మధ్య సాగుతున్న రథం

స్వామి రథం సాగిందిలా...

ప్రధాన దేవాలయంలో స్వామికి వెండి ఆభరణలతో అలంకరణలు చేశారు. ఆకుపూజ, రుద్రాభిషేకం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం రథాన్ని తేరు మండపం నుంచి బయటకు తెచ్చారు. అనంతరం బసవన్న గుడి వరకు లాగి తిరిగి యథాస్థానానికి చేర్చారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

- దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రథాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. రథం పది అడుగుల లాగి నిలిపి. మళ్లీ ఎక్కడా ఆపకుండా బసవన్నగుడి వరకు చేర్చారు.
- ప్రజలు తేరుబజారులోని మిద్దెలు, చెట్లు ఎక్కి స్వామి రథోత్సవాన్ని తిలకించారు.
- రథం ముందు నాయకులు అధికంగా కనిపించారు.
- నాయకులు అధిక సంఖ్యలో రావడంతో రథం ముందు నిలిచేందుకు ప్రజలకు అవకాశం లేకుండాపోయింది.
- డ్రోన్ కెమెరాల నిఘాతో పోలీసుల భద్రతను పర్యవేక్షించారు.
- రథం ముందు భజనబృందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు
- తేరుబజార్‌లో గొరవయ్యలు త్రిశూలాలు పట్టుకొని నృత్యం చేశారు.
- పట్టణంలోని తేరుబజార్, సోమేశ్వర కూడలి, మల్లారవీధి తదితర ప్రాంతాల్లో భక్తులు రథోత్సవం చూసేందుకు ఈసారి మిద్దెలపై ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు చేశారు. ఇది ప్రజలను ఆకట్టుకుంది.
- భక్తులు రథం లాగేందుకు పోటీపడ్డారు.



యువతుల స్వీయచిత్రానందం



రథం ముందు నందికోల ఆడుతున్న యువకులు

పాల్గొన్న నేతలు

తెదేపా అధికారంలోకి వచ్చాక మొట్టమొదట సారిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి జాతర వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వ అతిథి గృహంలో నేతలతో ఆయన కాసేపు సమావేశమయ్యారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్, పి.తిక్కారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ప్రజలకు అభివాదం చేశారు. ఎంపీ బుట్టా రేణుక రథం ముందు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

- కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి హాజరై ఆలయంలో పూజలు జరిపారు. మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, సీతారామిరెడ్డి హాజరై మొక్కులు తీర్చుకున్నారు.
- జాతర సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో కోలాటాలు ఏర్పాటు చేశారు.

జాతరకు భారీ పోలీసు బందోబస్తు

శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతరకు భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు. ఆదోని డీఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు భద్రతను పర్యవేక్షించారు. పట్టణంలోకి భారీ వాహనాలు రాకుండా కట్టడి చేశారు. ప్రధానంగా సోమప్ప కూడలి, మార్కెట్ యార్డు, కలుగట్ల, కర్నూలు రహదారిలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ద్విచక్రవాహనాలు మాత్రమే లోపలికి అనుమతి ఇచ్చారు. మిగిలిన వాహనాలనను తిప్పిపంపారు. డ్రోన్లసాయంలో నిఘావేశారు. నెలన్నర రోజుల పాటు జాతర ఉండడంతో ప్రత్యేక అధికారులను నియామించినట్లు పోలీసులు తెలిపారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే:

సమస్య: లక్ష్మీపేట మూడోలైన్ రహదారిలో గుంతలు పడి రాళ్లు తేలాయి. ప్రమాదాలకు నిలయంగా మారింది. **-సుభాష్**

సమాధానం: గుంతలకు మరమ్మతులు చేయిస్తాం. **-వెంకటేశ్వర్లు, డీఈ**

సమాధానం: అబ్బాస్ టాకీస్ వీధిలో వీధిదీపం వెలగడం లేదు. రాత్రివేళ చీకటిగా ఉంటోంది. **-సుందరం**

సమాధానం: కొత్త వీధిదీపం అమర్చుతాం. **-రఘునాథ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్**

సమస్య: మునెప్పనగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. దుర్వాసన వెదజల్లుతోంది.

హలో... ఈనాడు

8005 73824

సమాధానం : సిబ్బందిని పంపించి కాలువలను శుభ్రంచేయిస్తాం. **-కమిషనర్ రఘునాథ్‌రెడ్డి**

గమనిక : పట్టణంలో నెలకొన్న సమస్యలపై ప్రజలు నేరుగా ఈనాడుకు ఫిర్యాదు చేయండి మీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం సమయం ఉదయం 8 గంటల నుంచి 9 గతంటల వరకు



పగలగొట్టి వదిలేసిన రహదారి

ఎమ్మిగనూరు

తెరపై ఈనాడు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మినీశివ: **ఎంసీఏ,** శివప్రియ: **ఒక్క క్షణం,** రాఘవేంద్ర: **2 కంట్రీస్,** అబ్బాస్: **టెన్,** లక్ష్మణ్ : **రాజాదిగ్రేట్,** శివ: **ప్రాజెక్టు జెడ్(తెలుగు),** మినీశ్రీనివాస : **హలో..,** శ్రీనివాస: **జవాన్..**

మాంసం ధరలు

(కిలో రూ.ల్లో)

కోడి మాంసం (వెంకాబ్): 150

మాంసం : 480, డజన్ గుడ్లు: 55.

సాధనే విజయసాధన మార్గం: బీవీ

- ☛ క్రికెట్ టోర్నీ విజేత ఆదోని సచిన్ ఎలెవెన్
- ☛ ద్వితీయ స్థానంలో ఎమ్మిగనూరు జట్టు

ఎమ్మిగనూరు. న్యూస్‌టుడే: గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. శ్రీనీలకంఠేశ్వర జాతర సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో గురువారం తుది పోరు జరిగింది. ఇందులో ఆదోనికి చెందిన సచిన్ ఎలెవెన్ జట్టు విజయం సాధించింది. ద్వితీయస్థానంలో ఎమ్మిగనూరు జట్టు నిలిచింది. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు పట్టుదలతో సాధన చేస్తే విజయం సాధించవచ్చన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో క్రీడా ఆణిముత్యాలు ఉన్నారని వారు ప్రతిభ కనరబర్చాలన్నారు. క్రీడలు, చదువు రెండింట్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు కొండయ్యచౌదరి, కౌన్సిలర్లు ముల్లాకలీముల్లా, రంగస్వామిగౌడు, నిర్వహకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తుదిపోరు ఆదోని సచిన్, ఎమ్మిగనూరు బుల్లెట్ జట్లు మధ్య జరిగింది. ముందు బ్యాటింగ్ చేసిన ఆదోని జట్టు 15 ఓవర్లకు 154 పరుగుల చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎమ్మిగనూరు జట్టు 105 పరుగులకు ఆల్ అవుట్ అయింది. 49 పరుగులతో ఆదోని సచిన్ లెవన్ జట్టు విజయం సాధించింది. ఎమ్మిగనూరు జట్టు రెండో స్థానంలో నిలిచింది.



ద్వితీయ స్థానంలో నిలిచిన ఎమ్మిగనూరు జట్టు



విజయం సాధించిన సచిన్ ఎలెవెన్ జట్టుతో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

అంతర్ రాష్ట్ర ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

అంతర్‌రాష్ట్ర బీవీ స్మారక ఫుట్‌బాల్ పోటీలను జూనియర్ కళాశాల మైదానంలో గురువారం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. ఫుట్‌బాల్ ఆడితే శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శంకరయ్య, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ సంజన్న చౌదరి, నిర్వాహకులు రామకృష్ణ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలు నాలుగు రోజుల పాటు జరగనున్నాయి.



పట్టణంలో ర్యాలీ చేపట్టిన బాలికలు

మరుగుదొడ్డి మహిళల ఆత్మగౌరవానికి రక్షణ

బనవాసిఫారం(ఎమ్మిగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకొని మహిళల ఆత్మగౌరవానికి రక్షణ కల్పించాలని బనవాసిఫారం ఆంధ్రప్రదేశ్ బాలికల గురుకుల కళాశాల ప్రధానాచార్యులు శ్రీనివాసగుప్త అన్నారు. గురువారం మండల పరిధిలోని బనవాసిఫారంలో మరుగుదొడ్ల నిర్మాణంపై బాలికలు, అధ్యాపకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చేయూత నిస్తోందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కూరగాయల ధరలు(కిలోరూ.ల్లో)

టమోటా 10, వంకాయ 15, బెండ 30, ఆలుగడ్డ 30 బీన్స్ 30 క్యారెట్ 45, దోసకాయ 35, బీర 30, బీట్‌రూట్ 35, దొండ 22 ఉల్లిగడ్డ 42, గోబీపువ్వు 40 పచ్చిమిరప 22, చౌళెకాయ 25.

నిత్యావసర సరకులు

సోనామసూరి బియ్యం 35, పాతవి 42, తెల్లజొన్నలు 44, హైబ్రీడ్ జొన్నలు 25, ఎండు మిరపకాయలు 100, సజ్జలు 18, కొర్రబియ్యం 42, వేరుసెనగ నూనె (లీటరు) 115, చక్కెర 41, బెల్లం 52, ఉప్మారవ్వ 32, బాంబేరవ్వ 32, గోధుమ పిండి 41, మైదాపిండి 40, పప్పులు 108, వేరుసెనగ విత్తనాలు 75, వెల్లుల్లి 60

నియోజకవర్గ అధికారుల చరవాణి సంఖ్యలు

ఏసీబీ డీఎస్పీ :	94404 46178
ఎమ్మిగనూరు సీఐ :	91211 01146
పురపాలక కమిషనర్ :	98499 05861
ఎమ్మిగనూరు తహసీల్దార్:	98499 04177
ఎంపీడీవో :	97042 34607
వ్యవసాయ శాఖ ఏడీఏ :	88866 13944
విద్యుత్తు ఏడీఈ:	94408 13340

స్థానికంగానే పండించండి

● అంగన్‌వాడీలకు కలెక్టర్ సూచన

గోనెగండ్ల, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు స్థానికంగానే ఆకుకూరలు, కూరగయాలు సాగుచేసే విధానం ప్రారంభించాలని జిల్లా సర్వోన్నతాధికారి సత్యనారాయణ అన్నారు. గురువారం సాయంత్రం గోనెగండ్ల పంచాయతీ కార్యాలయంలో మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కూరగాయల సాగు కోసం గ్రామ పరిధిలో పదిసెంట్ల స్థలాన్ని నిర్వాహకులకు కేటాయించాలని ఉప తహసీల్దార్ ఉమారాణికి సూచించారు. వ్యక్తిగత మురుగుదొడ్ల లక్ష్యాన్ని త్వరగా పూర్తిచేయాలన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి ఉండాలన్నారు. తమ పిల్లలకు పింఛను మంజూరు చేయాలని నెరడుప్పల గ్రామవాసి కలెక్టర్‌ను కోరగా అది సాధ్యపడదని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించాలని ఎంపీడీఓకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగరాజు, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఈఓఆర్‌డీ అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

రోజుకో ప్రమాదం.. అయినా పట్టదే



ఎమ్మిగనూరు-మాలపల్లి రహదారిలో పోటీపడి ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న ఆటోలు



ఆటోపై ప్రమాదకర ప్రయాణం

ఎమ్మిగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రోజుకో రోడ్డు ప్రమాదం ప్రయాణికుల ప్రాణాలు హరిస్తున్నా... ఆటో చోదకుల్లో మార్పు రావడం లేదు. గత నాలుగు రోజుల్లో జిల్లాలో 12 మందికిపైగా రహదారి ప్రమాదాల్లో మరణించారు. ఆటోల్లో పరిమితికి మించి ఎక్కించుకొని ఇష్టానుసారంగా ప్రయాణిస్తున్నారు. ఎమ్మిగనూరు నుంచి పెద్దకడబూరు, మాలపల్లి, కోసిగి, ఉరుకుందకు నిత్యం వందకుపైగా ఆటోలు తిరుగుతున్నాయి. అయితే వీటిలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ఇష్టానుసారంగా వెళ్తున్నారు. దీంతో రహదారి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆటోవాలాలు నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా పోలీసులు, సబంధిత అధికారులు కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

నందవరం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని తెదేపా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడానికి కృషి చేస్తోందని జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు పుష్పావతి అన్నారు. గురువారం మండల పరిధిలోని గురజాల గ్రామంలోని నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఏడీఏ జంబన్న, తహసీల్దార్ ఈరన్న, సర్పంచి రంగస్వామి, తెదేపా నాయకులు శివారెడ్డి, రామకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్లపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న పుష్పావతి

పార్లపల్లి(ఎమ్మిగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రమణమూర్తి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిధిలోని పార్లపల్లి గ్రామంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన వివిధ ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు శంకరయ్య, శ్రీనివాసులు, నాగేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు

పలుకుదొడ్డిలో ఆటల పోటీలు

పలుకుదొడ్డి(సి.బెళగల్) న్యూస్‌టుడే: పలుకుదొడ్డి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుడు రాము విద్యార్థులకు ఖోఖో పోటీలు నిర్వహించారు. సంగాల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో కారంబోర్డు పోటీలు నిర్వహించి క్రీడల పట్ల ఆసక్తి కల్పించారు. ఈ పోటీల్లో విజేతలను అభినందించారు.

రవాణా వాహనాల్లో జనాన్ని తరలిస్తే కేసులు



జనాన్ని తరలిస్తున్న రవాణా వాహనాలను అడ్డుకుంటున్న పోలీసులు

కె.నాగులాపురం(గూడూరు), న్యూస్‌టుడే: రవాణా వాహనాల్లో జనాన్ని తరలించినా, మోతాదుకు మించి ప్రయాణికులను తరలించినా, డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోపెట్టుకున్నా కేసులు నమోదు చేస్తామని కె.నాగులాపురం ఎస్సై మల్లికార్జున హెచ్చరించారు. రహదారుల ప్రమాదాల కారణంగా ప్రాణాలు కోల్పోతున్న సంఘటనల దృష్ట్యా ఎస్పీ గోపీనాథ్ జెట్టి ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా రవాణా వాహనాల్లో జనాన్ని తరలించినా, మోతాదుకు మించి ప్రయాణికులను తరలిస్తూ, ప్రయాణికులతోపాటు వస్తువులను వాహనాల్లో వేసుకుని నడుపుతున్నా కేసులు నమోదు చేయాలని ఆదేశించగా గురువారం బూడిదపాడు క్రాస్ రహదారి వద్ద కర్నూలు, బళ్లారి రహదారిపై వాహన తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా జనాన్ని తరలిస్తున్న నాలుగు రవాణా వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వాహనాల తనిఖీ

సి.బెళగల్: గురువారం సాయంత్రం ఉన్నత పాఠశాల సమీపంలో ఎస్సై కె.శ్రీనివాసులు సిబ్బంది ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో పత్రాలు సరిగాలేని వాహన యజమానులకు అపరాధ రుసుం కింద రూ.8,150 వసూలుచేసినట్లు తెలిపారు.

గూడూరు గ్రామీణ: మండల పరిధిలోని కె.నాగులాపురం పోలీసులు గురువారం తమ స్టేషన్ పరిధిలోని బూడిదపాడు మలుపు దగ్గర వాహనాలను తనిఖీ చేశారు. ఎస్సై మల్లికార్జున నేతృత్వంలో చేపట్టిన తనిఖీలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఆరు వాహనాలను పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న వాహన ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఎస్పీ చేసిన ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు.

క్రిస్మస్ కానుక అందజేత

గూడూరు, న్యూస్‌టుడే: పట్టణంలో వేలి ముద్రలు పడని కార్డుదారులకు వీఆర్వోలు వేలి ముద్ర వేసి సరకులు అందజేయటం ప్రారంభించారు. ఆ క్రమంలో గురువారం స్థానిక రెండో వార్డులో రెండు చేతులకు వేళ్లు లేని కారణంగా క్రిస్మస్ పండగకు చంద్రన్న కానుక పొందని కార్డుదారుకు వీఆర్వో తిమ్మన్న ఈ యంత్రంపై వేలి ముద్ర వేసి చంద్రన్న కానుకను ఆమె ఇంటికి చేర్చారు.

ఈ చలానా రద్దు చేయండి

కర్నూలు బీక్యాంపు, న్యూస్‌టుడే : ఈ చలానాలో భాగంగా వేసే జరిమానాలను రద్దు చేయాలని కోరుతూ రక్షణ ఆటో ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు కలెక్టరేట్ వద్దనున్న గాంధీ విగ్రహం ముందు గురువారం ఆందోళన చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు సుంకన్న, జిల్లా కోశాధికారి మోహన్ అధ్యక్షత వహించి మాట్లాడారు. జీవనోపాధి కోసం ఎందరో నిరుద్యోగులు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారన్నారు. ట్రాఫిక్ పేరుతో ఈ చలానా వేస్తూ పోలీసులు వారి ఆదాయానికి గండికొడుతున్నారని వాపోయారు. అనంతరం ట్రాఫిక్ డీఎస్పీ గంగయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో నాయకులు పాలిమియ్య, శేషు, నాగేషులు, బాషా తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

పునరావాస కాలనీల్లో కాలువల నిర్మాణాలు చేపట్టాలి

గుండ్రేవుల(సి.బెళగల్) న్యూస్‌టుడే : గుండ్రేవుల గ్రామంలో పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించక పోవడంతో ఇళ్ల ముందే మురుగు నీటి ప్రవాహంతో అనారోగ్యాలకు గురవుతున్నట్లు ఆయా కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించిన ప్రభుత్వం హుద్‌హుద్ తుపానుకు మళ్లించడంతో కాలువల నిర్మాణాలు చేపట్టకపోవడంతో ఇళ్ల ముందే మురుగు నీటి ప్రవాహంతో అనారోగ్యాలకు గురై అవస్థలు పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా కరుణించి నిధులిచ్చి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయా కాలనీలవాసులు కోరుతున్నారు.

పలుకుదొడ్డిలో...

పలుకుదొడ్డి(సి.బెళగల్), న్యూస్‌టుడే: గ్రామంలో రహదారులకు ఇరువైపులా కాలువలు నిర్మించకపోవడంతో ఇళ్ల నుంచి మురుగు నీరు రహదారిపై అపరిశుభ్రత చోటుచేసుకుంది. గ్రామంలో రక్షిత మంచి నీటి పథకానికి ప్రతి కుటుంబంవారు నీరు తీసుకుపోవడానికి వస్తారు. రక్షిత మంచినీటి పథకం దగ్గరకు వెళ్లాలన్నా మురుగు నీటిలో నడిచి వెళ్లే దుస్థితి ఉంది. ఇళ్ల ముందు నివాసాలు ఉన్నవారు దుర్గంధ వాసన భరించలేక పలు అనారోగ్యాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రక్షిత మంచినీటి పథకం దగ్గర పరిసరాల పరిశుభ్రత పాటించేందుకు చర్యలు చేపట్టాలని ఆయా వీధివాసులు కోరుతున్నారు.



గుండ్రేవులలో ఇళ్ల ముందే మురుగునీటి ప్రవాహం



పలుకుదొడ్డిలో నిర్మాణమవుతున్న గ్రామపంచాయతీ భవనం

పంచాయతీ భవనం పనులు వేగవంతం

పలుకుదొడ్డి(సి.బెళగల్), న్యూస్‌టుడే: గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పనులు కూలీలతో వేగంగా చేపట్టారు. మండల పంచాయతీరాజ్ శాఖ ఏఈ రవికుమార్ పర్యవేక్షణలో సూచించిన మేరకు గుత్తేదారుడు కూలీలతో వేగవంతంగా పనులు చేయిస్తున్నారు. త్వరలో గ్రామపంచాయతీ భవనానికి అన్ని హంగులు అమర్చి సర్పంచి మునిస్వామికి అప్పగిస్తున్నట్లు తెలిపారు.

పల్లె కబుర్లు

సి.బెళగల్, న్యూస్‌టుడే: పోలకల్లు: గ్రామంలో శ్రీసద్గురు శింగరయ్య ఆలయంలో గురువారం సర్వజ్యోతి పీఠాధ్యక్షుడు వి.విఠల్ రంగయ్యస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక పూజలు జరిపారు.

కొత్తకోట: గ్రామంలో రాఘవేంద్రస్వామి మఠంలో పురోహితుడు రంగయ్య స్వాముల ఆధ్వర్యంలో అభిషేకాలు చేశారు.

గుండ్రేవుల: గ్రామంలో సుబేంద్రస్వామి ఆలయంలో గురువారం పురోహితుడు హనుమంతాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక పూజలు ఘనంగా జరిపారు.

వేతనాలు చెల్లించాలని వినతి

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు అన్నారు. స్థానిక కేకే భవన్‌లో గురువారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నెలల తరబడి కూలీలు అందకపోవడంతో వలస వెళ్తున్నారని చెప్పారు. మృతి చెందిన వలస కూలీల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కాంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించేదాకా పోరాటం ఆగదని సీపీఎస్ సాధన సమితి కన్వీనర్ వీసీ హెచ్ వెంగళ్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లోని పశుసంవర్ధకశాఖ గోకులం సమావేశ మందిరంలో ఏపీ ఎన్జీవో సంఘం, ఏపీ జేఏసీ సంఘాల నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేదాకా పోరాటం చేసేందుకు సీపీఎస్ సాధన సమితిని ఏర్పాటు చేస్తామన్నారు. పది గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలు, మరో 5 గుర్తింపులేని ఉపాధ్యాయ సంఘాలు, పశుసంవర్ధక, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖల నాయకుల ఆధ్వర్యంలో ఈ సాధన సమితి ఏర్పాటైందని చెప్పారు. 15 నుంచి 18 మంది సభ్యులతో ఈ సమితిని ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 9న అన్ని తాలూకా కేంద్రాల్లో, జిల్లా సచివాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జన్మభూమి గ్రామసభను రద్దు చేసి ధర్నాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శి జవహర్‌లాల్, అన్ని సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



జన్మభూమి సభలో పింఛన్ల కోసం వచ్చిన లబ్ధిదారులు

పింఛన్ల కోసం పడిగాపులు

గూడూరు, న్యూస్‌టుడే: ప్రతి నెలా ఒకటో తేదీ నగర పంచాయతీ కార్యాలయంలో నాలుగు కౌంటర్లలో పింఛన్లు పంపిణీ చేసేవారు. ఐదో విడత జన్మభూమి కారణంగా నగర పంచాయతీలో కాకుండా జన్మభూమి మాఊరు సభలో పంపిణీ చేస్తున్నారు. ఆయా వార్డులకు సంబంధించిన సామాజిక లబ్ధిదారులకు పంపిణీ చేస్తుండగా పింఛను కోసం ఎదురుచూస్తున్న వారు వార్డులకు వెతుక్కుంటూ వెళ్లి జన్మభూమి సభ ముగిసే వరకు వేచి ఉండి ఆతర్వాత పేరు పిలుపు కోసం పడిగాపులు కాస్తున్నారు. పట్టణంలోని పింఛన్లరకు పంపిణీ ఈనెల 11వ తేదీ వరకు కొనసాగనుంది.

పదవీ విరమణ ఉపాధ్యాయినికి ఘనంగా వీడ్కోలు

గూడూరు, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పనిచేస్తోన్న హిందీ ఉపాధ్యాయిని సుజాతమ్మ పదవీ విరమణ చేయగా గురువారం ఆమెకు పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికింది. కార్యక్రమానికి పక్కనే ఉన్న జడ్పీ బాలురోన్నత పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంకు పాఠశాల కమిటీ ఛైర్మన్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు బి.కరుణాకరరాజు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, జడ్పీ బాలురోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోకారి తదితరులు హాజరయ్యారు. 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు ఆంగ్ల, తెలుగు మాధ్యమ విద్యార్థినులకు కంతా సుజాతమ్మ ఒక్కరే తరగతులు నిర్వహిస్తూ వచ్చారు. ఇద్దరు హిందీ మాధ్యమ ఉపాధ్యాయినులు ఉన్న చోట ఒక్కరే విధులు నిర్వహిస్తూ ఆమె సైతం పదవీ విరమణ కారణంగా వెళుతుండటంతో హిందీ బోధించే వారు కరవయ్యారు. పరీక్షలు సమీపిస్తున్న సందర్భంగా ఖాళీ ఉపాధ్యాయినుల పోస్టులు భర్తీ చేసి విద్యార్థినులు హిందీ పరీక్షలో తప్పకుండా చర్యలు తీసుకోవాలని వక్తలు కోరారు. శాలువాలతో సుజాతమ్మ దంపతులను సత్కరించారు.

క్రికెట్ పోటీలకు ఎంపిక

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఈ నెల 6 నుంచి 12వ తేదీ వరకు విశాఖపట్టణంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ మండలం అంతర విద్యాలయ క్రికెట్ పోటీల్లో పాల్గొనే రాయలసీమ విద్యాలయ జట్టును విద్యాలయ క్రీడల సమన్వయకర్త శివకిషోర్ గురువారం ప్రకటించారు. అరుణ్‌సాయి, వెంకటేష్, సుబ్బరాజు, ఆంజనేయులు, కిరణ్, వినయ్, షేక్‌షావలి, గోవర్ధన్, ఉదయ్, మహేంద్ర, సుధాకర్, వీరేష్, వినోద్, నాగరాజు, పృథ్వీ జట్టులో స్థానం సాధించారు.

కూరగాయల ధరలు

కోడుమూరు గ్రామీణ, న్యూస్‌టుడే: (కిలో రూ.లలో) టమోట 10, ఉల్లి 50, ఆలు 30, వంకాయలు 30, కాకర 40, బెండకాయలు 40, చిక్కుడు 50, ముల్లంగిగడ్డ 40, చౌళెకాయలు 50, బీరకాయలు 30, బీట్‌రూట్ 30, క్యారెట్ 60, క్యాబేజి 40, మునక్కాయలు 200, కాలీఫ్లవర్ 40, పచ్చిమిర్చి 40, క్యాప్సీకం 50, దోసకాయలు 50, దొండకాయలు 40, అల్లం 60, బీన్సు 40, నిమ్మకాయలు(డజను) 24.

మాంసం ధరలు (కిలో రూ.లలో): పొట్టేలు 440, కోడి 160, చేపలు 130, కోడి గుడ్లు(డజను) 72.



ర్యాలీ నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల విద్యార్థులు

మరుగుదొడ్లపై చైతన్య ప్రదర్శన

కోడుమూరు, న్యూస్‌టుడే: వ్యక్తిగత మరుగుదొడ్ల ఆవశ్యకతపై గురువారం కోడుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పట్టణంలో చైతన్య ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ జయలక్ష్మి ఆదేశాల మేరకు కళాశాల ప్రధానాచార్యులు రఘురామశర్మ నేతృత్వంలో విద్యార్థులు, విద్యార్థినులు, అధ్యాపకులు ప్రదర్శనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈశ్వరయ్య, శంకరయ్య, రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులు, అధ్యాపకులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న కళాశాల ప్రధానాచార్యులు రఘురామశర్మ

చిన్నారులకు పుస్తకాలు పంపిణీ

నందనపల్లె(కర్నూలు గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రవాస భారతీయులు, స్థానిక స్వచ్ఛంద సంస్థలతో కలిసి గ్రామాల్లోని విద్యార్థినుల కష్టాలను గుర్తించి ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేయడం హర్షణీయమని మిలిటరీ కాలనీ జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయమ్మ పేర్కొన్నారు. గురువారం అమెరికాకు చెందిన షిర్డీసాయి గనగ మందిర్, సాయి ఎడ్యుకేషనల్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ(సెరూడ్స్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.7 వేల విలువ చేసే పుస్తకాలను 20 మంది విద్యార్థినులకు అందించారు. సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి గోర్ల మల్లికార్జున మాట్లాడుతూ బాలికల చదువుతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. ప్రవాస భారతీయులు హర్ష రోహిత్ దిరిసాలా వారి సహకారంతో షిర్డీసాయి గనగ మందిరం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు బాషా, జ్ఞానేశ్వర్, అఖిల్, లాజర్, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : సీబీఎస్సీ ప్రాంతీయ వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో నగరంలోని కట్టమంచి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ వి.జనార్దన్‌రెడ్డి తెలిపారు. ప్రతిభ చూపిన 8వ తరగతికి చెందిన సాయి ప్రణీత, హజీరాముస్కాన్‌కు గురువారం ధ్రువపత్రాలు అందించి అభినందించారు.

చెట్లను రక్షించుకుందాం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం రాయలసీమ విశ్వవిద్యాలయంలో మనచెట్లు- మన యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించారు. రిజిస్ట్రార్ అమర్‌నాథ్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కల ప్రాముఖ్యాన్ని వివరించారు. ప్రతిఒక్కరూ చెట్లను కాపాడాలని పిలుపునిచ్చారు. మొక్కలను చెదల బారి నుంచి రక్షించేందుకు సున్నం కొట్టారు.

కోడుమూరు

నేడు గోరంట్లలో జన్మభూమి

గోరంట్ల (కోడుమూరు గ్రామీణ), న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అదెయ్య తెలిపారు. అన్ని శాఖల అధికారులు వేళకు హాజరు కావాలని సూచించారు. ప్రజల సమస్యలు, వినతుల స్వీకరణ, సంక్షేమ పథకాల పంపిణీ తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు.



లబ్ధిదారులకు రేషను కార్డు అందజేస్తున్న దృశ్యం



సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో నాగశివలీల



పశుగ్రాసం పంపిణీ చేస్తున్న ఎంపీపీ కె.నాగిరెడ్డి

అర్హులందరికీ ఎన్టీఆర్ గృహాలు

పెంచికలపాడు(గూడూరు గ్రామీణ): అర్హులందరికీ ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేసి నిర్మిస్తామని కోడుమూరు శాసనసభ్యుడు ఎం.మణిగాంధీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇళ్లతోపాటు పింఛన్లు, రేషన్ కార్డులు కూడా అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. గురువారం మండలంలోని పెంచికలపాడు గ్రామంలో గ్రామసర్పంచి పులమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు గ్రామానికి చెందిన కొందరు గృహాల మంజూరు విషయంపై అధికారులను నిలదీయండం ప్రత్యేక అధికారి మల్లికార్జున ఎంత సర్దిచెప్పినా వినకపోవడంతో ఎమ్మెల్యే పైవిధంగా స్పందించారు. అనంతరం మల్లికార్జున మాట్లాడుతూ పెంచికలపాడు గృహాల సమస్యను 15 రోజుల్లోగా పరిష్కరించాలని గృహనిర్మాణ సంస్థ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ ఉప కమిషనర్ విజయలక్ష్మి, మాజీ శాసనసభ్యుడు కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు నాగజ్యోతి, నోడల్ అధికారి కళ్యాణం, ఎంపీడీవో నాగేశ్వరరెడ్డి, తహసీల్దారు శివశంకర్‌నాయక్, మండల విద్యాధికారి సునీలమ్మ, వ్యవసాయ అధికారి మాధురి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజల దగ్గరకు పాలన

లద్దగిరి(కోడుమూరు గ్రామీణ), న్యూస్‌టుడే: గ్రామంలో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నాగిరెడ్డి పాల్గొన్నారు. ఎంఈవో అనంతయ్య ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దారు, ఎంపీడీవో తదితర కార్యాలయాలకు తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజలకు జన్మభూమి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గర్భిణులకు సీమంతాలు, రైతులకు పశుగ్రాసం పంపిణీ, ఉచిత వైద్యశిబిరం, సంక్షేమ పథకాల మంజూరు పత్రాలు పంపిణీ తదితర కార్యక్రమాలను అధికారులు నిర్వహించారు. నోడల్ అధికారి భాస్కరరెడ్డి ఆలస్యంగా హాజరయ్యారు. కార్యక్రమంలో తహసీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో ఆదయ్య, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు రాజశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మల్లికార్జున, ఈవోఆర్‌డీ రామకృష్ణ, ఉద్యానవన శాఖ అధికారిణి విజయలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి అక్బర్‌బాషా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

లద్దగిరిలో...

లద్దగిరి(కోడుమూరు),న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతిఒక్కరు స్వచ్ఛతను పాటించి వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాల్సిందిగా మండల తాత్కాలిక ఎంపీపీ కె.నాగిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని లద్దగిరి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. సర్పంచి గంగాధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జన్మభూమి సభకు ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంఈవో అనంతయ్య నోడల్ బృందంచే జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలోనే ఎంపీపీ కె.నాగిరెడ్డి రూపాయికి కిలో పశుగ్రాసాన్ని పశుపోషకులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆదయ్య, తహసీల్దారు రామకృష్ణ, ఈవోఆర్డీ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్.కొంతలపాడు, సుంకేసుల(కర్నూలు గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రజాభివృద్ధే ధ్యేయంగా ప్రారంభించిన జన్మభూమి-మా ఊరు గురువారం మూడో రోజుకు చేరింది. ఆర్.కొంతలపాడులో తహసీల్దారు వెంకటరమేష్‌బాబు తన బృందం సభ్యులతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని స్వచ్ఛాంధ్ర, నూరు శాతం మరుగుదొడ్లపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రజలకు రేషన్, పింఛన్ పత్రాలను అందించి నూతనంగా గ్రామ ప్రజల నుంచి వారి వ్యక్తిగత, గ్రామసమస్యలపై వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా తహసీల్దారు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ రఘునాథ్, గ్రామ జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

☛ సుంకేసులలోని ఎంపీ ఈఎల్ఈ పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన జన్మభూమి-మా ఊరులో ఎంపీడీవో నాగశివలీల తన బృందం సభ్యులతో పాల్గొని ప్రజలకు రేషన్, పింఛను పత్రాలను అందించారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపీడీవో మహిళలకు సూచించారు. సభలో ప్రత్యేకంగా మరుగుదొడ్ల ఆవశ్యకతపై ఏర్పాటు చేసిన స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, గ్రామ జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు జన్మభూమి-మా ఊరు

☛ జన్మభూమి-మా ఊరు కార్యక్రమం శుక్రవారం బసాపురం, తులశాపురం, ఎదురూరులో ఎంపీడీవో బృందం... ఆర్.కె.దుద్యాలలో తహసీల్దారు బృందాలు పాల్గొని ప్రజలకు రేషన్, పింఛన్ పత్రాలు అందించి వారి నుంచి వినతులు స్వీకరిస్తారు. గ్రామప్రజలు జన్మభూమిలో తప్పకుండా భాగస్వాములు కావాలని ఎంపీడీవో నాగశివలీల సూచించారు.

బడుగుబలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయం

పలుకుదొడ్డి(సి.బెళగల్), న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కోడుమూరు నియోజకవర్గం బాధ్యుడు డి.విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పలుకుదొడ్డి గ్రామంలో గురువారం సర్పంచి మునిస్వామి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి మాఊరు గ్రామసభలో పాల్గొని ఆయన మాట్లాడారు. కొడుమూరు నియోజకవర్గం పరిధిలో అర్హులైన వారు పింఛన్ కోసం ఈనెల 11 లోపల దరఖాస్తులు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అందజేస్తే తప్పక చర్యలు చేపడతామన్నారు. గత ఏడాది రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోకుండా ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం హంద్రీనీవాకాలువ ద్వారా గాజులదిన్నె జలాశయానికి సాగునీరు నింపి అక్కడి నుంచి టీబీపీ దిగువ కాలువ ద్వారా సాగునీరు అందించి పంట ఉత్పత్తులకు సహకరించామన్నారు. టీబీపీ దిగువకాలువ ఛైర్మన్ కుమారస్వామి మృతి చెందటంతో ఆ స్థానాన్ని టీబీపీ దిగువకాలువ ఉప ఛైర్మన్ చిన్నకొండయ్యతో త్వరలో టీబీపీ దిగువకాలువ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయిస్తున్నట్లు సభాముఖంగా తెలిపారు. ఇళ్లు లేని ప్రతి పేదవాడికి గృహవసతి కల్పించి తీరతామన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో రైతు రథం పథకం కింద 54 మంది రైతులకు ట్రాక్టర్లు ఆయా జన్మభూమి మాఊరు గ్రామసభలో పంపిణీ చేస్తున్నట్లు సభాముఖంగా తెలిపారు. గతంలో కోడుమూరు నియోజకవర్గానికి అప్పటి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెంనాయుడుతో ఒప్పించి 3,600 పింఛన్లు తెప్పించారన్నారు. పలుకుదొడ్డి గ్రామంలో సర్పంచి మునిస్వామితో రూ.50 లక్షలతో రహదారులు నిర్మిస్తామన్నారు. సర్పంచి కోరిక మేరకు తాగునీటి బోరు సౌకర్యం కల్పిస్తామని సభాముఖంగా తెలిపారు. సభనుద్దేశించి ప్రభాకర్ గంగాధర్ జడ్పీటీసీ సభ్యుడు బి.చంద్రశేఖరు మాట్లాడారు. అనంతరం చంద్రన్న కానుకలు చంద్రన్న బీమా వడ్డీ లేని రుణపత్రాలను ఆయా లబ్ధిదారులకు నోడల్ బృందం అధికారుల సమక్షంలో పంపిణీ చేశారు. అనంతరం సంగాల గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మాఊరు గ్రామసభలో నోడల్ అధికారి ప్రసాదరావు ఆధ్వర్యంలో ఆయా అధికారులు శాఖ పరంగా ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను గురించి సవివరంగా వివరించారు. ఆయా గ్రామాల్లో పశువైద్యాధికారులు రవిప్రకాష్‌రెడ్డి రిచర్డు ఆధ్వర్యంలో ఆయా సిబ్బంది పశువైద్య శిబిరాలు నిర్వహించి సేవలు అందించారు. హోమియోపతి వైద్యులు మాధవి, వైద్యాధికారి ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి సేవలు అందించారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న నోడల్ బృందం అధికారులు



గ్రామసభలో మాట్లాడుతున్న కోడుమూరు నియోజకవర్గ బాధ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి



ఆర్.కొంతలపాడులో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న తహసీల్దారు వెంకట రమేష్‌బాబు

క్రికెట్ పోటీలకు ఎంపిక

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఈ నెల 6 నుంచి 12వ తేదీ వరకు విశాఖపట్టణంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ మండలం అంతర విద్యాలయ క్రికెట్ పోటీల్లో పాల్గొనే రాయలసీమ విద్యాలయ జట్టును విద్యాలయ క్రీడల సమన్వయకర్త శివ కిషోర్ గురువారం ప్రకటించారు. అరుణ్‌సాయి, వెంకటేష్, సుబ్బరాజు, ఆంజనేయులు, కిరణ్, వినయ్, షేక్‌షావలి, గోవర్దన్, ఉదయ్, మహేంద్ర, సుధాకర్, వీరేష్, వినోద్, నాగరాజు, వృథ్వీ జట్టులో స్థానం సాధించారు.

కర్నూలు

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి

- సెల్లార్లనూ వదలని అక్రమార్కులు
- దుకాణాలు పెట్టి రూ.లక్షల ఆర్జన
- ఎట్టకేలకు స్పందించిన అధికారులు
- ఆక్రమణలు పూర్తిస్థాయిలో తొలగిస్తేనే ప్రయోజనం



నగరపాలక స్థలంలో వ్యాపారుల తిష్ట

స్థలం కనపడితే చాలు..

కొన్నేళ్లుగా దుకాణాలు నిర్వహిస్తూ రుసుం కట్టని వారు సైతం స్వచ్ఛందంగా ముందుకు రావాలని నగరపాలక అధికారులు సూచించారు, లేనిపక్షంలో వారిపై శాఖాపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు. మరోవైపు అబ్దుల్లాఖాన్ ఎస్టేట్‌లో నగరపాలికకు చెందిన స్థలం అన్యాక్రాంతం అయ్యేందుకు సిద్ధంగా ఉన్నట్టు గమనించిన సంబంధిత వర్గాలు వాటి పరిరక్షణకు ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. ఈ రెండు ప్రాంతాల్లో దాదాపు 20 సెంట్ల స్థలం రూ.కోట్ల విలువ చేస్తోంది. ఒక వైపు దుకాణదారులు అప్పన్నంగా ఉపయోగించుకుంటుండగా, మరోవైపు కొందరు స్థలాన్ని కాజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిపై నగరపాలకవర్గాలు కొంత నిర్లిప్తంగానే ఉన్నాయి. ఇప్పుడైనా ఈ ప్రాంతాల్లో సెల్లార్లను ఏర్పాటుచేసి పై అంతస్తు ప్రజాప్రయోజన వేదికలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని భావిస్తున్నారు.

‘సొమ్ము’ చేసుకొంటున్నారు

ఏళ్లు గడిచాయి. ఆక్రమణలతో జనం అల్లాడుతున్నారు. మరోవైపు విలువైన స్థలాలు మాయమవుతున్నాయి. అక్రమార్కులు రహదారులను సైతం వదలడం లేదు. ఫలితంగా నిత్యం ట్రాఫిక్ సమస్య. కనీసం సెల్లార్లలో వాహనాలను నిలపాల్సి ఉండగా ఇక్కడా దుకాణాలు పెట్టి సొమ్ము చేసుకొంటున్నారు. దీనిని గుర్తించిన అధికారులు ఎట్టకేలకు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఆక్రమణల తొలగింపుపై దృష్టి సారించారు. ఇది పూర్తిస్థాయిలో అమలైతే జనం కష్టాలు తీరనున్నాయి.

- న్యూస్‌టుడే-కర్నూలు (నగరపాలకసంస్థ)



అబ్దుల్లాఖాన్ ఎస్టేట్ వ్యాపార కేంద్రం

నగరంలో 5 లక్షలకుపైగా జనాభా నివసిస్తున్నారు. వేలాది గృహాలు ఉన్నాయి. నగరపాలకసంస్థ అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టకపోవడంతో పెద్దఎత్తున ఆక్రమణలు జరుగుతున్నాయి. ఏకంగా కాలువలు, రహదారులను సైతం నిర్మించుకుని పలువురు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. మరోవైపు రహదారులు పూర్తిగా కుచించుకుపోవడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు.

అడుగడుగునా ఇక్కట్లే: ఎట్టకేలకు నగరంలోని ప్రధాన వ్యాపార కేంద్రంలో ఆక్రమణల తొలగింపు, అభివృద్ధి పనుల సాధనకు చర్యలు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా అబ్దుల్లాఖాన్ ఎస్టేట్ ప్రాంతంలో అధికారులు చర్యలు చేపట్టారు. ఈ ప్రాంతం మంచి వ్యాపార కేంద్రంగా గుర్తింపు పొందింది. అడుగు స్థలం రూ.లక్షల్లో ఉంది. దీనిని అవకాశంగా తీసుకొని పలువురు ఆక్రమించుకున్నారు. దశాబ్దాలుగా ఇదే పరిస్థితి నెలకొంది. వందల దుకాణాలు కొలువుతీరిన ఈ ప్రాంతంలో ఆక్రమణలు, అనధికార నిర్మాణాలతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రజారవాణా, జీవనం స్తంభించిపోతోంది. కొన్ని వ్యాపార దుకాణాల వల్ల ఇతర వ్యాపారులకు సైతం ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గతంలో దుకాణ సముదాయాల నిర్మాణ సమయంలో వాహనాల పార్కింగ్ కేటాయించిన స్థలంలో కాలక్రమంలో వినియోగంలో లేకపోగా అనధికార దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. దీనివల్ల నగరపాలక సంస్థకు ఎలాంటి రాబడి రాకపోగా, పాదచారులు, వాహనచోదకులకు తీవ్ర అంతరాయంగా మారింది. గుడ్‌విల్ కింద రూ.లక్షల్లో తీసుకొంటుండగా అద్దెలు మాత్రం వేలు చెల్లిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు.

మరుగుదొడ్డి లేక ఇక్కట్లు: వ్యాపార కేంద్రాల వద్ద ప్రతిరోజూ వేలకొద్దీ జన సంచారం ఉంటుంది. ఇక్కడ కనీసం మరుగుదొడ్డి, మూత్రశాల లేకపోవటం గమనార్హం. ఈ క్రమంలో అధికారులు సంస్థకు వచ్చే రాబడితోపాటు దుకాణదారులు, వినియోగదారుల సౌకర్యార్థం కనీస అవసరాలు తీర్చేందుకు ఆధునిక మరుగుదొడ్లు నిర్మిస్తే ఒకవైపు ప్రజా ప్రయోజనంతోపాటు మరోవైపు సంస్థ స్థలాలను పరిరక్షించుకోవచ్చు. దుకాణాల ఎదుట ఆక్రమణలను తొలగించటంతో చివరలో విస్తరణ పనులకు శ్రీకారం చుడుతున్నారు.

తొలగింపునకు చర్యలు

వ్యాపార కేంద్రంలో పరిస్థితి రోజురోజుకు అధ్వానంగా మారుతుండడంతో ఎట్టకేలకు ట్రాఫిక్ క్రమబద్ధీకరణతోపాటు అభివృద్ధి పనులకు నగరపాలకసంస్థ అధికారులు శ్రీకారం చుట్టారు. పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, రెవెన్యూ, ప్రజారోగ్య విభాగాల భాగస్వామ్యంతో అబ్దుల్లాఖాన్ ఎస్టేట్‌ను జల్లెడ పడుతున్నారు. సెల్లార్లలోని పార్కింగ్ స్థలాలు, దుకాణాల ముందు ఆక్రమణలు, అనధికార దుకాణాల తొలగింపు బాధ్యతలను పట్టణ ప్రణాళిక సిబ్బందికి అప్పగించారు. గత కొద్ది రోజులుగా వారు ఇదే పనిలో నిమగ్నమయ్యారు. వీటిని నిర్మూలించిన అనంతరం పూర్తిస్థాయిలో పార్కింగ్ స్థలాలకు వినియోగించాలని యోచిస్తున్నారు. దాదాపు 320 దుకాణాల నుంచి రూ.5 లక్షల వరకు ఆస్తిపన్ను రావాల్సి ఉండగా వాటిని బకాయిలు లేకుండా వసూలు చేస్తున్నారు. వీటితోపాటు ప్రజారోగ్య విభాగం వసూలు చేసే వ్యాపార అనుమతుల రుసుం దీర్ఘకాలికంగా బకాయి ఉండగా దీనికోసం ఏకంగా సంచార వసూలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వాహనంలో ల్యాప్‌టాప్‌ను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఇద్దరు సిబ్బందిని నియమించి వారి సహకారంతో మూడు రోజుల పాటు దుకాణాల ఎదుటే రుసుం వసూళ్లను చేశారు. ఫలితంగా రూ.1.30 లక్షల బకాయిలు వసూలు కావటం గమనార్హం. దీంతో మరో 15 మంది దుకాణాదారులు నూతనంగా వ్యాపార అనుమతుల రుసుం కట్టేందుకు పేర్లను నమోదు చేసుకున్నారు.



ఆక్రమణల తొలగింపు

సమస్య : నగరంలోని లక్ష్మీనగర్‌లో డాక్టర్ వృథ్వీ వెంకటేశ్వర్లు ఇంటి లైన్‌కు రోజూ పారిశుద్ధ్యసిబ్బంది రావడం లేదు. దీంతో చెత్త పేరుకుపోతుంది. పారిశుద్ధ్య కార్మికులు రోజూ చెత్తను తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. **- పద్మ, స్థానికురాలు**

సమస్య : కృష్ణానగర్‌లోని అండర్‌గ్రౌండ్ వంతెనను పూర్తిస్థాయిలో నిర్మించాలి. ఏడాదికిపైగా పనులు సాగుతున్నా నిర్మాణం పూర్తికాలేదు. ఫలితంగా నగర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

- ఎల్లారెడ్డి, కృష్ణానగర్

సమస్య : రామచంద్రామిషన్ సమీపంలోని సాయివైభవ్ నగర్ బోర్డు వద్ద వీధిదీపం గత పదిహేను రోజులుగా నిరంతరం వెలుగుతూనే ఉంది. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

- కె.నాగమణి, స్థానికురాలు

సమస్య : బుధవారపేటలో రహదారుల విస్తరణలో భాగంగా ఇళ్లకు ఆనుకుని ఉన్న మురుగుకాల్వల పైకప్పులను తొలగించి అలాగే వదిలేశారు. ఫలితంగా ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించాలి.



బుధవారపేటలో అధ్వానంగా కాల్వ

- నాగరాజు, బుధవారపేట

సమస్య : నగరంలో రిజిస్ట్రార్ కార్యాలయం వెనుకవైపు ఉన్న హౌసింగ్‌బోర్డు కాలనీ రెండో లైన్‌లో కేపీహెచ్‌బి-బి11 వీధి దీపం వెలగడం లేదు. **- ఆంజనేయులుగౌడు, స్థానికుడు**

సమస్య : విద్యానగర్ మాంటిస్సోరి పాఠశాల చుట్టుపక్కల ఉన్న వీధుల్లో గత రెండు నెలలుగా దోమల పొగ వదలడం లేదు. రాత్రి వేళ దోమల బెడద అధికంగా ఉంటోంది. **- సి.వి.శివ, కాలనీవాసి**

సమస్య : నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని శకుంతల ఫంక్షన్ హాలు ఎదుట ఉన్న శ్రీనగర్ కాలనీవాసులు గత పదిహేను రోజులుగా నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నారు. తగు చర్యలు తీసుకోవాలి. **- జాకీర్, స్థానికుడు**

సమాధానం : నగరంలోని వివిధ సమస్యలను పరిశీలించి సిబ్బందిని పంపి పరిష్కారానికి కృషి చేస్తాం.

పై ప్రశ్నలకు నగరపాలకసంస్థ కమిషనర్ హరినాథ్‌రెడ్డి సమాధానమిచ్చారు.

- న్యూస్‌టుడే, కర్నూలు గ్రామీణ

సమస్యలు తెలపాల్సిన ఫోన్ నంబరు 97014 76343

తెలపాల్సిన సమయం ప్రతిరోజూ ఉదయం 10.30-12.30

ఈ చలానా రద్దు చేయాలి



ఆందోళన చేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

కర్నూలు బీక్యాంపు, న్యూస్‌టుడే : ఈ చలానాలో భాగంగా వేసే జరిమానాలను రద్దు చేయాలని కోరుతూ రక్షణ ఆటో ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు కలెక్టరేట్ వద్దనున గాంధీ విగ్రహం ముందు గురువారం ఆందోళన చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు సుంకన్న, జిల్లా కోశాధికారి మోహన్ అధ్యక్షత వహించి మాట్లాడారు. జీవనోపాధి కోసం ఎందరో నిరుద్యోగులు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నార న్నారు. ట్రాఫిక్ పేరుతో ఈ చలనా వేస్తూ పోలీసులు వారి ఆదాయానికి గండికొడుతున్నారని వాపోయారు. అనంతరం ట్రాఫిక్ డీఎస్పీ గంగయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో నాయకులు షాలిమియ్య, శేషు, నాగశేషులు, బాషా తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకుందాం

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : సావిత్రిబాయి పూలేను ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.నిర్మలమ్మ పేర్కొన్నారు. నగరంలోని విశ్వవాణి డీఎస్సీ శిక్షణ కేంద్రం వద్ద గురువారం ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. అనంతరం మహిళా సదస్సు జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల చదువు కోసం సావిత్రిబాయిపూలే ఎంతో కృషి చేశారన్నారు. సమాజంలో మహిళలపై ఎన్నో దాడులు జరుగుతున్నాయని, వాటిని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు, పద్మ, పిఎస్.సుజాత తదితరులు పాల్గొన్నారు.



పూలే చిత్రపటానికి పూలమాల వేసిన ఐద్వా నాయకురాలు

కర్నూలు

చెట్లను రక్షించుకుందాం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం రాయలసీమ విశ్వ విద్యాలయంలో మనచెట్లు- మన యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించారు. రిజిస్ట్రార్ అమర్‌నాథ్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కల ప్రాముఖ్యాన్ని వివరించారు. ప్రతిఒక్కరూ చెట్లను కాపాడాలని పిలుపునిచ్చారు. మొక్కలను చెదల బారి నుంచి రక్షించేందుకు సున్నం కొట్టారు. ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మహేంద్ర, సుబ్బరాయుడు, కృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల్లో ప్రజల భాగస్వామ్యం

కర్నూలు (నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే : ప్రజలందరూ ప్రభుత్వ పథకాల్లో భాగస్వాములు కావాలని కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని 7, 8, 9 డివిజన్లలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో అర్హులైనవారందరికీ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తెదేపా ప్రజల ప్రభుత్వమని చెప్పారు. వారి కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. రాయలసీమ రేంజ్ ఐజీ షేక్ మహ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత అని, దీనిని కొద్ది రోజులకు పరిమితం



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే, ఐజీ

కాకుండా నిరంతర క్రతువుగా నిర్వహించాలన్నారు. పురపాలక పరిపాలన సంయుక్త సంచాలకులు రమణి మాట్లాడుతూ పౌరసేవల్లో సాంకేతికను అందిపుచ్చుకోవాలని తెలిపారు.

నేడు జన్మభూమి జరిగే ప్రాంతాలు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : నగరంలో నిర్వహించనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని శుక్రవారం ఐదు ప్రాంతాలలో జరపనున్నారు. 7వ డివిజన్‌లో ఉస్మానియా కళాశాల రోడ్డు టీజీవీ మైనార్టీ షాదీఖానా, 11వ డివిజన్‌లో ఖడక్‌పుర మైదానంలో సభలు జరుగుతాయి. 12వ డివిజన్‌లో పాత చాంద్‌టాకీస్ సమీపంలోని రెడ్‌క్రాస్ ఆసుపత్రి, 29వ డివిజన్ శరీన్‌నగర్‌లోని డా. బాబు జగ్జీవన్‌రాం మైదానం, 30వ డివిజన్‌లో రఘునాథ్ రెసిడెన్సీ సమీపంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరుగుతుంది.

సంక్షిప్త సమాచారం

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : అంధుల ఆశాజ్యోతి లూయిబ్రెయిలీ అని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ అన్నారు. స్థానిక సైన్స్ కంప్యూటర్స్ కార్యాలయంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ కర్నూలు, నైస్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో లూయిబ్రెయిలీ జయంతిని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు నగరం (కల్చరల్), న్యూస్‌టుడే : 5వ విడత జన్మభూమి-సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం కర్నూలు పాతబస్తీలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో వై. రమణయ్య ఆధ్వర్యంలో హరికథ కార్యక్రమం జరిగింది. అనంతరం చాంద్‌బాషా బృందం చే మ్యాజిక్ షో నిర్వహించారు. శారదా సంగీత ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రన్, కళాశాల సిబ్బంది, ప్రేక్షకులు పాల్గొన్నారు.

కర్నూలు బీక్యాంపు, న్యూస్‌టుడే : మహరాష్ట్రలో దళితులపై దాడులు చేయడాన్ని నిరసిస్తూ దళిత్ రోషన్‌ముక్తి ఇచ్చిన దేశవ్యాప్తంగా పిలుపు మేరకు కలెక్టరేట్‌లోని గాంధీ విగ్రహం వద్ద ప్రజా సంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం ధర్నా జరిగింది. కేవీపీఎస్ నగర కార్యదర్శి నరసింహులు అధ్యక్షత వహించి మాట్లాడారు.


కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : యాభై ఏళ్లు దాటిన గొర్రెల కాపరులకు ప్రభుత్వం రూ. 2 వేల పింఛను ఇవ్వాలని అఖిల భారతీయ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు జి. సోమన్న డిమాండ్ చేశారు. స్థానిక యాదవ సంఘం కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించి 2018 కాలమానిని ఆవిష్కరించారు. యాదవుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ శ్రీనివాసయాదవ్, సంఘం నాయకులు సీతారాంయాదవ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కత్తిపోట్లకు గురైన యువకుడి మృతి

కర్నూలు నేరవిభాగం: కర్నూలు నగరంలోని శరీన్‌నగర్‌కు చెందిన కిషోర్ (23) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఇతని తండ్రి చిట్టిబాబు గతంలో చనిపోయారు. తల్లి కళావతి, సోదరుడు ఉన్నారు. కిషోర్ సర్వ శిక్షా అభియాన్‌లో డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబానికి చేదోడుగా ఉండేవారు. గతేడాది డిసెంబర్ 31న కిషోర్ తన మిత్రుడు షేక్షావలితో కలసి మోటారుసైకిల్‌పై తిరుగుతూ నిర్మల్‌నగర్‌కు వెళ్లగా అదే శరీన్‌నగర్, ఇందిరాగాంధీనగర్‌కు చెందిన చాంద్‌బాషా, జ్ఞానేశ్వర్, రాజా ఎదురుపడి ఘర్షణ పడ్డారు. ముగ్గురు కలిసి కిషోర్‌పై దాడి చేసి కత్తితో పొడవగా షేక్షావలిని కొట్టి వదిలేశారు. ఇద్దరినీ స్థానికులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కిషోర్ గురువారం మృతి చెందారు. నాలుగో పట్టణ పోలీసులు హత్యాయత్నం కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్నారు.

బాబా పారాయణ సప్తాహం ప్రారంభం

కర్నూలు నగరం (కల్చరల్), న్యూస్‌టుడే : కర్నూలు నగర శివారు రాఘవేంద్రనగర్‌లోని రఘునాథ్ వేడుకల మందిరంలో షిర్డీసాయి బాబా పారాయణ



వేదికపై ప్రసంగిస్తున్న బీవీ రెడ్డి

సప్తాహం, ధ్యాన కార్యక్రమాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈనెల 10వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయి. పారిశ్రామికవేత్త బి. వి. రెడ్డి గురువారం ఉదయం అఖండజ్యోతిని వెలిగించి మాట్లాడారు. షిర్డీసాయిబాబా జీవిత విశేషాలు, అవతార మహిమలు, ఆయన ఇచ్చిన సందేశాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుభాష్‌పత్రి తదితరులు హాజరయ్యారు.

మక్కా యాత్రతో జీవితం ధన్యం

కర్నూలు పాతనగరం, : మక్కా యాత్ర పవిత్రమైనదని, యాత్రకు వెళ్లిన ముస్లింల జీవితం ధన్యమవుతుందని ముఫ్తి అబ్దుల్‌రెహ్మాన్ పేర్కొన్నారు. నగర శివారులో అల్-ఫరా హజ్ సంస్థ డైరెక్టర్ ఎం. జావీద్ అధ్వర్యంలో యాత్రలో పాటించాల్సిన నియమ నిబంధనలపై యాత్రికులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన గురువారం పాల్గొని మాట్లాడారు.



మాట్లాడుతున్న అబ్దుల్‌రెహ్మాన్

ఈ కార్యక్రమంలో అబ్దుల్లా, తాటిపాడు మహబూబ్ బాషా, అల్‌మదీనా హజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎంఆర్ ఫారూబీ, మాజీ సభ్యుడు మహమ్మద్ పాషా, అబ్దుల్ సలాం పాల్గొన్నారు.



ఎన్జీవోల సంఘం సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మన్న

సీపీఎస్ రద్దు చేయాలి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పింఛను విధానం రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 9న కలెక్టర్ కార్యాలయం వద్ద ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నట్లు ఎన్జీవోల సంఘం తాలుకా అధ్యక్షుడు లక్ష్మన్న తెలిపారు. సర్వజన ఆస్పత్రిలో ఎన్జీవో సంఘం నాయకుల సమావేశాన్ని గురువారం జరిపారు. ఈ సందర్భంగా లక్ష్మన్న మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగులో ఉన్న రెండు డీఏలను వెంటనే ఇవ్వాలని, నూతన పీఆర్సీకి సంబంధించి వెటనే కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 9న నిర్వహించే ధర్నాలో పీపీఎస్ కంటిజెంట్ కాంట్రాక్టు ఉద్యోగులందరూ హాజరు కావాలని విన్నవించారు. ఈ సమావేశంలో ఎన్జీవో సంఘం తాలుకా కార్యదర్శి హరిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు రక్షణ కల్పించాలి

కర్నూలు విద్య : దళితుల రక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ప్రతి కుటుంబానికి రెండెకరాల చొప్పున భూమిని పంపిణీ చేయాలని, రుణ సౌకర్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ మాలమహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు పంతగాని రమేష్ డిమాండ్ చేశారు. ఆయన గురువారం నగరంలో మాట్లాడారు. రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామంలో దళితుల సాంఘిక బహిష్కరణపై బుధవారం అభిప్రాయాలు సేకరించామన్నారు. రాష్ట్రంలో సాంఘిక బహిష్కరణలు, దాడులు అధికమయ్యాయని, అందుకు ఇటీవల జిల్లాలో జరిగిన ఘటనలే నిదర్శమన్నారు. బహిష్కరణకు గురైన బాధితులకు తక్షణమే పునరావం కల్పించి కుటుంబానికి రూ. లక్ష సాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేకల దేవదాసు, యాట ఓబులేశు, కుందా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శౌచాలయాలు అవసరం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని నగరంలోని కేవీఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లాలెప్ప ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్ల, తాగునీటి ప్రాముఖ్యతపై ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలన్న ఉద్దేశంతో ప్రదర్శన జరిపినట్లు ఎన్‌ఎస్‌ఎస్ అధికారిణి రమాదేవి తెలిపారు. ప్రతిఒక్కరూ శౌచాలయాలను నిర్మించుకోవాలని విద్యార్థినులు పిలుపునిచ్చారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ లాలెప్ప

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా నగరంలోని టౌన్‌మోడల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ చెన్నయ్య అధ్యక్షతన విద్యార్థుల చేత గురువారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌ఐవో పరమేశ్వరరెడ్డి హాజరై జన్మభూమి ప్రాముఖ్యాన్ని విద్యార్థులకు వివరించారు. జీజేఎల్‌ఏ అధ్యక్షుడు కె. సుబ్రహ్మణ్యం, కె. చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.



పత్యేక కవర్లను ఆవిష్కరిస్తున్న అతిధులు

ప్రజలకు మెరుగైన సేవలు

కర్నూలు బీక్యాంపు, న్యూస్‌టుడే : స్థానిక కర్నూలు క్లబ్‌లో తపాలాశాఖ ఆధ్వర్యంలో తపాలా శాఖ రూపొందించిన ప్రత్యేక కవర్‌ను కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కర్నూలు క్లబ్ కార్యదర్శి బాలచంద్రారెడ్డి, కర్నూలు ప్రధాన పర్యవేక్షకులు కేవీ సుబ్బారావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా తపాలాశాఖ ప్రజలకు వివిధ రకాల సేవలు అందుబాటులోకి తెస్తోందన్నారు. క్లబ్ కార్యదర్శి బాలచంద్రారెడ్డి మాట్లాడుతూ క్లబ్ ఏర్పాటై 121 ఏళ్లైన సందర్భంగా ప్రత్యేక కవర్ రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయక పర్యవేక్షకులు స్వాతి మధురిమ, నాగనాయక్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : సీబీఎస్సీ ప్రాంతీయ వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో నగరంలోని కట్టమంచి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ వి. జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ప్రతిభ చూపిన 8వ తరగతికి చెందిన సాయి ప్రణీత, హాజీరాముస్కాన్‌కు గురువారం ధ్రువపత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వి. హర్షవర్ధన్ రెడ్డి, కౌసర్ జహాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ రిజర్వేషన్ సాధనకు పోరాడతాం

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: ఎస్టీ రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందేవరకు పోరాడుతామని వీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్‌చంద్రబోస్ పేర్కొన్నారు. నగరంలోని కార్యాలయంలో ఆయన గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు దీనిపై కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువల్‌ఓరమ్‌కు లేఖ పంపారన్నారు. దిల్లీకి వెళ్లినప్పుడు ఆయనకు వినతిపత్రం ఇచ్చామని, బాగా స్పందించారన్నారు. 7వ తేదీన నగరంలో కార్యవర్గ సమావేశం నిర్వహించి ఉద్యమాల నిర్వహణకు కార్యచరణ ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశానికి వాల్మీకులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గూడూరు గిడ్డయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగేశ్వరి, ఉపాధ్యక్షురాలు నాగమణి, లోకేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్‌చంద్రబోస్

మంత్రాలయం

మసీదు నిర్మాణానికి ఆర్థికసాయం

రౌడూరు(కౌతాళం గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని రౌడూరు గ్రామంలో మసీదు నిర్మాణానికి తెదేపా నాయకులు శ్రీనివాసరెడ్డి రూ.10వేల ఆర్థికసాయం నిర్వాహకులకు అందజేశారు. మసీదు నిర్మాణానికి మరింత సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు హులిగయ్య, చెన్నబసప్ప, వెంకటపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు అరికట్టాలి

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: దళితులపై దాడులు అరికట్టాలని కేవీపీఎస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌రాజ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గుంటూరు జిల్లా గొట్టిపాడు, విశాఖ జిల్లా జెర్రిపోతులపాలెం, కడప జిల్లా మైదుకూరు, కర్నూలు జిల్లా రుద్రవరం మండలంలోని నక్కల దిన్నె గ్రామాల్లో దళితులపై దాడులకు పాల్పడడం దారుణమన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

● వ్యక్తిపై కేసు.. ద్విచక్రవాహనం స్వాధీనం

చిన్నభూంపల్లి(కోసిగి), న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిన్నభూంపల్లి గ్రామంలో గురువారం అబ్కారీ ఇన్‌ఛార్జి సీఐ నాగసునీత ఆధ్వర్యంలో సిబ్బంది నిర్వహించిన దాడుల్లో ద్విచక్రవాహనంపై కర్ణాటక మద్యం సీసాలు తీసుకొస్తున్న ఉషేనీ అనే వ్యక్తి పట్టుబడ్డారు. నిందితుడి నుంచి 22 కర్ణాటక మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని ద్విచక్రవాహనం సీజ్ చేశామని నాగసునీత తెలిపారు.



కోసిగిలో వివరాలు వెల్లడిస్తున్న అబ్కారీ ఇన్‌ఛార్జి సీఐ నాగసునీత

అలాగే అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. ఈ దాడుల్లో అబ్కారీ ఎస్సై లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

పల్లె కబుర్లు

కౌతాళం, న్యూస్‌టుడే : ద్విచక్రవాహనం అపహరణ: మండల కేంద్రమైన కౌతాళంలో పాతమార్కెట్ ప్రాంతంలోని అంబ్రేషాచారి అనే వ్యక్తి ద్విచక్రవాహనం అపహరణకు గురైంది. ఏపీ 21 ఏఎక్స్ 1044 నెంబరు గల హోండా షైన్ ద్విచక్రవాహనాన్ని రాత్రి తమ ఇంటి ముందు నిలిపినట్లు బాధితుడు తెలిపారు. ఉదయం లేచి చూసే సరికి వాహనం కనిపించలేదన్నారు. సమీప దుకాణాల్లోని సీసీ కెమెరాల దృశ్యాల ఆధారంగా వాహనం అపహరించినట్లు గుర్తించారు. వాహనం దొంగతనంపై విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కౌతాళం: ఖాదర్‌లింగా స్వామి దర్గాలో భక్తుల సందడి నెలకొంది. స్వామి విశేషరోజు గురువారం కావడంతో భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

క్రీడా దస్తుల పంపిణీ

కోసిగి, న్యూస్‌టుడే: స్థానిక ఫుట్‌బాల్ క్రీడకారులకు గురువారం కోసిగి సర్పంచి ముత్తురెడ్డి క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముత్తురెడ్డి మాట్లాడుతూ ప్రతి క్రీడకారుడు ఆటలను స్నేహభావంతో ఆడాలన్నారు. గ్రామ ఆటగాళ్లు జాతీయ స్థాయి వరకు ఎదగాలన్నారు. ఇందులో తెదేపా నాయకులు సొట్టయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.



కోసిగిలో క్రీడకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచి ముత్తురెడ్డి

చిత్ర వీక్షణం.... పరిష్కార దర్పణం

వీధుల్లో అపరిశుభ్రత.. తాగునీటి కొరత.. వెలగని వీధిదీపాలు.. అధ్వానమైన రహదారి.. వేళకు రాని బస్సు.. శిథిలమైన పాఠశాల భవనాలు.. వేలాడుతున్న కరెంటు తీగలు.. ఇలాంటి సమస్య ఏదైనా పరిష్కరించేందుకు 'ఈనాడు' ఎల్లపుడూ మీతోడుగా ఉంటుంది. మీరు చేయాల్సిందల్లా మీ కంటికి కనిపించిన, మీ దృష్టికి వచ్చిన సమస్యను చరవాణిలో ఫొటో తీసి, వివరాలను క్లుప్తంగా పేర్కొంటూ ఈ ప్రాంతంలోని మా ప్రతినిధికి ప్రముఖ సామాజిక వేదిక వాట్సాప్ ద్వారా పంపడమే. ఇంకేందుకు ఆలస్యం.. సామాజిక సమస్యలపై సాంకేతికంగా స్పందించండి. **-న్యూస్‌టుడే, పెద్దకడబూరు**

వాట్సప్‌తో
సమస్యలకు పెడదాం చెక్

హులికన్వి(పెద్దకడబూరు), న్యూస్‌టుడే: గ్రామంలో గత ఐదు నెలల నుంచి మురుగు కాలువల్లో పూడిక తీయలేదు. దీంతో దుర్వాసన వెదజల్లుతున్నాయి. వ్యాధులు వ్యాపిస్తున్నాయి. చాలా మంది అనారోగ్యాల పాలవుతున్నారు. ఇటీవల దేవర నిర్వహించారు. అప్పుడు కూడా పారిశుద్ధ్య చర్యలు చేపట్టలేదు. ప్రస్తుతం పరిస్థితి దారుణంగా ఉంది. **-నాగప్ప, హులికన్వి**



సమాధానం: గ్రామాల్లో ఎప్పటికప్పుడు మురుగు కాలువలు శుభ్రం చేయాలని సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు చెబుతున్నాం. గ్రామ కార్యదర్శి, సర్పంచితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కోసం కృషి చేస్తాం.

-వరప్రసాదరావు, ఎంపీడీఓ

చిన్నతుంబళం(పెద్దకడబూరు), న్యూస్‌టుడే: గ్రామంలోని నారాయణ పేటలో నూతన విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసి మూడు నెలలు దాటింది. ఇంత వరకు వాటికి విద్యుత్తు తీగలు ఏర్పాటు చేయలేదు. అలాగే కాలనీలో పురాతన విద్యుత్తు స్తంభాలు కడ్డీలు తేలి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. నూతన స్తంభాలకు తీగలు ఏర్పాటు చేసి, శిథిల స్తంభాలు తొలగిస్తే సమస్య తీరుతుంది. **-నర్సన్న, చిన్నతుంబళం**

సమాధానం: నారాయణ పేటలో ఏర్పాటు చేసిన విద్యుత్తు స్థంభాలకు తీగలు, విద్యుత్తు పరికరాలు అవసరమని రెండు నెలల క్రితమే ఉన్నతాధికారులకు నివేదించాం. తీగలు, పరికరాలు ఇంకా రాలేదు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తీగలు వచ్చేలా కృషి చేస్తాం.

-గోవిందు, విద్యుత్తు ఏఈ





బాపురం(పెద్దకడబూరు), న్యూస్‌టుడే: గ్రామంలోని నూతన కాలనీలో జనాలు చేరి ఆరేళ్లు దాటింది. ఇక్కడ సుమారు 70 కటుంబాలు నివసిస్తున్నాయి. కాలనీలో ఇంత వరకు మురుగు కాలువలు, అంతర్గత రహదారులు ఏర్పాటు చేయలేదు. వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మురుగు కాలువలు, అంతర్గత రహదారులు ఏర్పాటు చేయాలి. **-ఉచ్చారెడ్డి, బాపురం.**

సమాధానం: పంచాయతీలో ప్రస్తుతం నిధుల కొరత ఉంది. గతంలో వచ్చిన నిధులతో నారాయణపేటలో సీసీ రహదారులు ఏర్పాటు చేశాం. విషయం పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నిధులు వచ్చాక మురుగు కాలువలు, సీసీ రహదారులు ఏర్పాటు చేస్తాం.

-రాజేంద్ర, సర్పంచి, చిన్నతుంబళం

కల్లుకుంట(పెద్దకడబూరు), న్యూస్‌టుడే: గ్రామంలోని బీసీ కాలనీలో మూడు చోట్ల మినీ ట్యాంకులు ఏర్పాటు చేసి ఐదు నెలలు కావస్తోంది. ట్యాంకుల నుంచి ఇంత వరకు చుక్క నీరు సరఫరా కాలేదు. నూతన ట్యాంకు ద్వారా నీరందివ్వాలి.

-ఉప్పర నర్సింహులు, కల్లుకుంట

సమాధానం: గ్రామంలో ఏర్పాటు చేసిన మూడు మినీ ట్యాంకులకు నీటి సరఫరా నిమిత్తం రెండు బోర్లు వేశాం. నీరు పడలేదు. ఉన్న నిధులు ఖర్చయ్యాయి. నిధులు వచ్చాక మరో చోట బోరు వేసి తాగునీటి సౌకర్యం కల్పిస్తాం. **-లక్ష్మి, గ్రామ కార్యదర్శి**



శ్రీమఠంలో ప్రముఖులు



దర్శనానికి వచ్చిన త్రిపుర అదనపు డీజీ నాగరాజు



జిల్లా ఇంటలిజెన్స్ డీఎస్పీ వంశీధర్, ఆర్‌ఎంఎస్ సమన్వయకర్త జనార్దన్‌గౌడ్

మంత్రాలయం, న్యూస్‌టుడే: రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ప్రముఖులు వేర్వేరు సమయాల్లో గురువారం శ్రీమఠానికి వచ్చారు. త్రిపుర అదనపు డీజీ నాగరాజు, జిల్లా ఇంటలిజెన్స్ డీఎస్పీ వంశీధర్, ఆర్‌ఎంఎస్ జిల్లా సమన్వయకర్త జనార్దన్‌గౌడ్ గ్రామదేవత మంచాలమ్మ, రాఘవేంద్రస్వామి మూలబృందావనాన్ని దర్శించుకున్నారు. వీరిని పండితులు ఆశీర్వదించారు. వారివెంట ధార్మిక సహాయ అధికారి వ్యాసజరాచార్, సీఐ డి. రాము, కానిస్టేబుల్ నాయక్ ఉన్నారు.

బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

కొత్తపేట, (ఆలూరు), న్యూస్‌టుడే : ఆస్పరి మండలం చిన్నహోతూరు గ్రామ సమీపంలో డీసీఎం వాహనం బోల్తాపడి మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఎం జిల్లా నాయకులు రామాంజనేయులు, రాధాకృష్ణ, తాలుకా కార్యదర్శి హనుమంతు డిమాండు చేశారు. గురువారం కొత్తపేట గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు చంద్రన్న బీమాతో సంబంధం లేకుండా రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు.

పంట ఎండుతోంది సాగునీరు అందించండి

కౌతాళం, కౌతాళం గ్రామీణ, న్యూస్‌టుడే: తుంగభద్ర దిగువ కాల్వ(ఎల్లెల్సీ) కింద పంటలు ఎండుతున్నాయి సాగునీరు అందించాలని మండల మానవ హక్కుల వేదిక నాయకులు విజయ్‌కుమార్, ఇద్రూస్ బాషా అన్నారు. ఎల్లెల్సీ కింద కౌతాళం మండలంలోని బంటకుంట, అగసలదిన్నె, డొమ్మలదిన్నె, కాత్రికి తదితర గ్రామాల్లో సాగవుతున్నా పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిగువ కాల్వ నుంచి చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు అందడంలేదన్నారు. వాస్తవానికి మనవాటా కింద 650 క్యూసెక్కుల నీరు అందాల్సి ఉండగా 250 క్యూసెక్కులు కూడా రావడం లేదన్నారు. దీంతో దిగువ కాల్వపై ఆశలు పెట్టుకొని మిరప, వేరుసెనగ, పత్తి తదితర పంటలు సాగుచేస్తున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సాగునీరు అందించాలని కోరారు. వీరి వెంట మర్రిస్వామి, మహమ్మద్, హుసేనప్ప తదితరులు ఉన్నారు.



ఎండుతున్న మిరప పంట

మంత్రాలయం

ఎంపీ దృష్టికి కళాశాల నీటి సమస్య

హొళగుంద, న్యూస్‌టుడే : గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కర్నూలు ఎంపీ బుట్టా రేణుక దృష్టికి తీసుకువెళ్లినట్లు ప్రధాచార్యులు సంతోషి, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు వీరసేనారెడ్డి, సంజీవరెడ్డి గురువారం తెలిపారు.

మరుగుదొడ్ల నిర్మాణం నిర్లక్ష్యం చేస్తే చర్యలు

జిల్లా కలెక్టర్ సత్యనారాయణ

కోసిగి, న్యూస్‌టుడే: మరుగుదొడ్ల నిర్మాణంలో ఏ అధికారి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు సత్యనారాయణ హెచ్చరించారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచి ముత్తురెడ్డి అధ్యక్షతన అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలం చాలా వెనుకబడిందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంట మరుగుదొడ్డి ఉండేలా అధికారులు చూడాలన్నారు. అలాగే జన్మభూమి కార్యక్రమాలకు హాజరవని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తీరు మార్చుకోకుంటే వేటుపడేది ఖాయమన్నారు. ఫిబ్రవరి నెల ముగిసేలోగా ప్రతి ఇంటా మరుగుదొడ్డి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వరలక్ష్మి, ఇన్‌ఛార్జి తహసీల్దారు రజనీకాంతరెడ్డి, ఈఓపీఆర్డీ అయ్యన్న ఈఓ రామంజనేయులు, అధికారులు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టరు సత్యనారాయణ

ప్రజా సంక్షేమమే తెదేపా లక్ష్యం

☛ జన్మభూమిలో సోమిశెట్టి వెల్లడి

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే తెదేపా లక్ష్యమని జిల్లా తెదేపా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని గవిగట్టు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అసమానతలు తొలగించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం అవసరమైన పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. చంద్రన్న బీమా పథకం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం తెదేపా బాధ్యులు తిక్కారెడ్డి, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



పొదుపు మహిళలకు వడ్డీలేని రుణాల బాండ్లు అందిస్తున్న సోమిశెట్టి, తిక్కారెడ్డి



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

వ్యక్తిగత మరుగుదొడ్లతో ఆరోగ్యం

కౌతాళం, న్యూస్‌టుడే: వ్యక్తిగత మరుగుదొడ్లతో ఆరోగ్యం అని కౌతాళం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సంతోష్‌కుమార్ తెలిపారు. కళాశాల విద్యార్థులు గురువారం గ్రామంలోని ప్రధాన వీధుల్లో వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జనతో గ్రామంలో అంటువ్యాధులు ప్రబలడంతో పాటు మహిళల ఆత్మగౌరవానికి ఇబ్బంది కలిగే అవకాశం ఉందన్నారు. వీటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాసులు, ఏపీవో కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఈరన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

ఉరుకుంద(కౌతాళం), న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ఉరుకుంద ఈరన్న స్వామి సన్నిధిలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి విశేషరోజు గురువారాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి ముందురోజు రాత్రే వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీతో పరిసరాలు కిక్కిరిసాయి. అర్చకులు స్వామివారి మూలవిరాట్‌ను వెండి ఆభరణాలు, పూలతో ముస్తాబు చేశారు. సుప్రభాత సేవ, మంగళహారతి, నామార్చన, అభిషేకాలు, పల్లకోత్సవాలు తదితర విశేషపూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని నైవేద్యాలతో పాటు కానుకలు సమర్పించుకున్నారు.

జన్మభూమి అడ్డుకున్న పీకలబెట్టవాసులు

☛ అధికారుల హామీతో కొనసాగింపు

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామంలో గురువారం నిర్వహించ తలపెట్టిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని గ్రామస్థులు అడ్డుకొన్నారు. ఏళ్ల తరబడి వేధిస్తున్న రైల్వేగేట్ సమస్యకు పరిష్కారం చూపేంతవరకు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించవద్దని అడ్డుకున్నారు. గురువారం ఉదయం అధికారులు గ్రామంలోకి రాకుండా రైల్వే గేట్ వద్ద గంటసేపు నిలిపివేశారు. మాజీ, ప్రస్తుత ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకుల దృష్టికి పలుసార్లు సమస్యను తీసుకెళ్లినా ప్రయోజనం లేదని గ్రామస్థులు వాపోయారు. గ్రామానికి రైల్వే గేటు అడ్డంగా ఉండటంతో విద్య, వైద్యం అందక ప్రజలు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. సమస్యను కలెక్టరు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ప్రత్యేకాధికారి సుధాకర్‌రెడ్డి హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. దీన్ని విస్మరిస్తే తరుపరి ప్రభుత్వ కార్యక్రమాలు బహిష్కరిస్తామని ప్రజలు తెలిపారు. అనంతరం అధికారులు గ్రామంలోకి వెళ్లి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇందులో తహసీల్దారు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన అధికారులను నిలదీస్తున్న పీకలబెట్ట గ్రామస్థులు

బెలగళ్‌లో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

బెలగళ్(కోసిగి), న్యూస్‌టుడే: మండల పరిధిలోని బెలగళ్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రాము, బసవరాజు పేర్కొన్నారు. ఆసక్తిగల జట్లు ఈనెల 9వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పోటీలు 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 83746 64307, 81869 71494 చరవాణి సంఖ్యలు సంప్రదించాలని కోరారు.

తెరపై ఈనాడు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మినీశివ: **ఎంసీఏ,** శివప్రియ: **ఒక్క క్షణం,** రాఘవేంద్ర: **2 కంట్రీస్,** అబ్బాస్: **టెన్,** లక్ష్మణ్ : **రాజాదిగ్రేట్,** శివ: **ప్రాజెక్టు జెడ్(తెలుగు),** మినీశ్రీనివాస : **హలో..,** శ్రీనివాస: **జవాన్..**

బాల్య వివాహాలు దురాచారం

బదినేహాల్(కౌతాళం గ్రామీణ),న్యూస్‌టుడే: మండలంలోని బదినేహాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాలు, బాలికల చదువు, ఆరోగ్య సమస్యలపై మహిళా సమతా సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల ఆరోగ్య సమస్యలు, బిడ్డ ఎదుగుదల, మానసిక స్థితి గురించి నాటికరూపంలో వివరించారు. కార్యక్రమంలో సొసైటీ సమన్వయకర్త జ్యోతి, గ్లోరి, రాణి, హసీనా, భాగ్యలక్ష్మి, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాంసం ధరలు (కిలో రూ.ల్లో)

కోడి మాంసం (వెంకాబ్): 150 మాంసం : 480, డజన్ గుడ్లు: 55.

కూరగాయల ధరలు (కిలోరూ.ల్లో)

టమోటా 10, వంకాయ 15, బెండ 30, ఆలుగడ్డ 30 బీన్స్ 30 క్యారెట్ 45, దోసకాయ 35, బీర 30, బీట్‌రూట్ 35, దొండ 22 ఉల్లిగడ్డ 42, గోబీపువ్వు 40 పచ్చిమిరప 22, చౌళెకాయ 25.

వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలి

కోసిగి, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గప్ప అన్నారు. గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, నారాయణ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలసి స్థానిక వైఎస్సార్ సర్కిల్ వద్ద మానవహారంగా నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దుర్గప్ప మాట్లాడుతూ ఎస్సీలను వర్గీకరణ చేసేంత వరకు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాడుతూనే ఉంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దేవవన్న, సల్మాన్, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

శ్రీమఠంలో నేటి పూజలు

మంత్రాలయం, న్యూస్‌టుడే: రాఘవేంద్రస్వామి మఠంలో ధనుర్మాసం సందర్భంగా శుక్రవారం వేకువజాము నుంచే ప్రహ్లాదరాయల పాదపూజ, కనకాభిషేకం, మూలబృందావనానికి పంచామృతాభిషేకం, కనకకవచ సమర్పణ, అలంకరణ, బంగారు పల్లకోత్సవం, అర్చన సహిత హస్తోదకం సేవలు నిర్వహించనున్నారు. తెల్లవారుజామున 4.30 గంటల నుంచి 8గంటలలోపు పూజలు పూర్తిచేస్తారు. సాయంత్రం ప్రాకారంలో కొయ్య, వెండి, బంగారు రథాల ఊరేగింపు, ఊంజల్‌సేవ జరపనున్నారు.

వసతి గృహాల సమాచారం: డీవీజీ(దీరేంద్ర), వ్యాసమందిరం, పంచముఖిదర్శన్, సర్వజ్ఞమందిరం, సుజయీంద్ర విశ్రాంతిభవన్, విజయ్‌విఠల్ మందిరం, వీవీజీ(వందగదులు), సుయతీంద్ర విశ్రాంతి నిలయం(200 గదులు). సీఆర్వో(ముఖ్య కార్యాలయం) ఫోన్ నంబరు: కోడ్ 08512-279 659, 279 495, ఎస్‌వీజీ: 85006 88990, బృందావన్‌గార్డెన్: 85006 88996, అంతర్జాలంలో ఎస్ఆర్ఎస్‌మఠ్.ఓఆర్‌జీ(వెబ్‌సైట్)లో గదులు నమోదుచేసుకోవచ్చు. 50గదులు అందుబాటులో ఉన్నాయి.

నియోజకవర్గ అధికారుల చరవాణి సంఖ్యలు

ఏసీబీ డీఎస్పీ :	94404 46178
ఎమ్మిగనూరు సీఐ :	91211 01146
పురపాలక కమిషనర్ :	98499 05861
ఎమ్మిగనూరు తహసీల్దార్:	98499 04177
ఎంపీడీవో :	97042,34607
వ్యవసాయ శాఖ ఏడీఏ :	88866 13944
విద్యుత్తు ఏడీఈ:	94408 13340
నీటి పారుదల శాఖ డీఈ :	98906 10409
పురపాలక డీఈ :	98499 06657
పంచాయతీ రాజ్‌డీఈ:	88861 11531
ఆర్అండ్‌బీ డీఈ :	94408 18399
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ:	91001 22590
ఎమ్మిగనూరు టౌన్ ఎస్సై :	91211 01147
గ్రామీణ ఎస్సై :	91211 01148



చెంబుకు చెల్లు..!

మరుగుదొడ్లపై అవగాహన కార్యక్రమంలో భాగంగా మంత్రాలయం మేజర్ పంచాయతీ సిబ్బంది వినూత్న తరహాలో ర్యాలీ నిర్వహించారు. చెంబులు చేతబట్టుకొని బహిర్భూమికి వెళ్లడం మానుకోవాలని... మరుగుదొడ్డిని వినియోగించుకోవాలని చెబుతూ చెంబుకు శవయాత్ర జరిపారు.

–న్యూస్‌టుడే, మంత్రాలయం

నందికొట్కూరు

పోరాటాలు చేస్తుంటే అరెస్టు చేయడం తగదు

పాములపాడు,న్యూస్‌టుడే: శాంతియుతంగా పోరాటాలు చేస్తున్న వారిని అరెస్టు చేయడం తగదని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. మందకృష్ణ అరెస్టుకు నిరసనగా గురువారం మండల కేంద్రంలోని కేజీ రహదారిపై రాస్తారోకో చేశారు. నాయకులు స్వాములు, నాగరాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని అన్నారు.

పట్టణంలో పిచ్చికుక్క దాడి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని హాజీనగర్ కాలనీలో పిచ్చికుక్క దాడికి ముగ్గురు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. కాలనీకి చెందిన హరికుమార్ అనే చిన్నారి పాఠశాల ఆరుబయట ఆడుకుంటుండగా కుక్క దాడి చేసి గాయపరిచింది. అక్కడే ఆడుకుంటున్న మరో ఇద్దరు చిన్నారులను గాయపరిచింది. ముగ్గురు చిన్నారులను చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించినట్లు కాలనీ వాసులు తెలిపారు.

కృష్ణారావు పేట.. అభివృద్ధి బాట

◆ మహిళా పొదుపు సంఘాల విజయం ◆ బ్యాంకులకు రుణాల చెల్లింపులో ఆదర్శం

పాములపాడు,న్యూస్‌టుడే:

నేటి పొదుపు రేపటి అభివృద్ధి అనే బాటలో మహిళలు నడుస్తున్నారు. మండలంలో కృష్ణరావుపేటలో వెలుగుశాఖ ఆధ్వర్యంలో రాయితీ రుణాలు తీసుకుని సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి పథంలో సాగుతున్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

మండలంలో మొత్తం గ్రామైక్య సంఘాలు	**: 35**
మొత్తం పొదుపు సంఘాలు	**: 864**
కృష్ణారావు పేటలో గ్రామైక్య సంఘాలు	**: 4**
పొదుపు సంఘాలు	**: 28**
మొత్తం సభ్యులు	**: 320**

కృష్ణారావుపేటలోని మహిళలు వెలుగుశాఖ ద్వారా తీసుకున్న రుణాలతో గాజులు, కిరాణం, చికెన్, చీరలు వ్యాపారాలు, కుట్టు కేంద్రం, పిండియంత్రం నిర్వహణ, పాడిపోషణ తదితర వ్యాపారాలను ప్రారంభించి స్వయం ఉపాధి పొందుతూ రాణిస్తున్నారు. పొదుపు చేసుకున్న మొత్తాన్ని ఇంటి నిర్మాణాలకు, విద్యార్థుల చదువులకు, ఆడపడచుల పెళ్లిళ్లకు వెచ్చిస్తూ ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధిస్తున్నారు.

అన్ని వస్తువులు అమ్మకానికి ఉంచాను
- రత్నమ్మ, కిరాణం వ్యాపారం

మాది ప్రియ గ్రూపు పొదుపు సంఘం. నేను వెలుగుశాఖ ద్వారా తీసుకున్న రుణానికి మరకొంత వేసి కిరాణం వ్యాపారం పెట్టుకున్నానను. వ్యాపారం బాగా జరుగుతుంది. నెలకు బ్యాంకు రుణం చెల్లించి, మిగతాది పొదుపు చేసుకుని వ్యాపారం అభివృద్ధి చేసుకుంటున్నాను. బ్యాంకులో తీసుకున్న రుణం త్వరలో పూర్తి కావస్తోంది. కొత్తగా రుణం తీసుకుని వ్యాపారాన్ని విస్తరించాలనుకుంటున్నాను. గ్రామంలో మహిళలు వివిధ రంగాల్లో వ్యాపారం చేసుకుంటు రుణాలను సద్వినియోగం చేసుకుంటున్నారు.





సొంత ఇంటి కల నెరవేరింది
- లక్ష్మీ, గాజుల వ్యాపారం

మాది వెలుగుజ్యోతి గ్రూపు పొదుపు సంఘం. ఇంటి దగ్గర లేదా గ్రామాలకు తిరిగి వ్యాపారం చేస్తున్నాను. నేనే చాలా ఏళ్ల నుంచి పొదుపు సంఘంలో ఉన్నాను. వెలుగుశాఖ ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజీ రుణం తీసుకుని వ్యాపారం చేస్తున్నాను. రోజుకు రూ.250 నుంచి 400 వరకు మిగులుతుంది. వచ్చిన మొత్తంలో ఇంటి ఖర్చులు, బ్యాంకు నెలవారి కంతుకు పోను మిగతాది పొదుపు చేసి ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నాను. ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షల దాకా ఖర్చు వచ్చింది. ఈ వ్యాపారం ద్వారానే ఇంత మొత్తం సమకూర్చుకోవడం ఆనందంగా ఉంది. బయట తీసుకున్న రుణం ఎక్కువ వడ్డీ ఉంది. బ్యాంకు ద్వారా పొదుపు సంఘంలో రుణం తీసుకుంటే తక్కువ వడ్డీతో ఒత్తిడి ఉండదు.

కుట్టు శిక్షణ ఇస్తున్నాను
- సరస్వతీ, కుట్టు మిషన్ కేంద్రం

మాది స్పందన గ్రూపు పొదుపు సంఘం. నేను పొదుపు సంఘంలో తీసుకున్న రుణానికి మరి కొంత నాభర్త నుంచి డబ్బు తీసుకుని 8 కుట్టు మిషన్‌లు ఏర్పాటు చేశాను. ప్రతి రోజు 5 నుంచి 10 మందికి శిక్షణ ఇస్తున్నాను. జిగ్‌జాగ్, బ్లౌజులు, తదితర కుట్టి అమ్మకాలు చేస్తుంటాను. దీనికి తోడు చీరల వ్యాపారం చేస్తున్నాను. ఆడవారికి సంబంధించిన సామగ్రి తెచ్చి అమ్ముతుంటాను. ఆదాయం బాగానే ఉంది.



పిల్లలను చదివించుకుంటున్నాం
- దూదేలకు హుసేన్‌బీ, పిండియంత్రం

మాది వేంకటేశ్వర గ్రూపు పొదుపు సంఘం. నేను వెలుగుశాఖ ద్వారా రూ. 50 వేలు రుణం తీసుకుని, దీనికి తోడు సొంతంగా మరికొంత ఖర్చు చేసి పిండియంత్రాన్ని కొని నడుపుతున్నాను. రోజుకు ఆదాయం వస్తుంది. వచ్చిన దాంట్లో పొదుపు చేసి నెలకు రూ. 1500 బ్యాంకు రుణం చెల్లిస్తాను. మిగతాది పిల్లల చదువులకు ఖర్చు చేస్తున్నాను. మాది పెద్ద కుటుంబం. తీసుకున్న రుణం సద్వినియోగం చేసుకుంటూ కుటుంబ బాధ్యత తీర్చుకుంటున్నా.



చెల్లింపులు వందశాతం ఉన్నాయి
- మణిసుధీర్, బ్యాంకు మేనేజరు, కృష్ణరావుపేట



పొదుపు మహిళలు సకాలంలో రుణాలు చెల్లిస్తున్నారు. వందశాతం రికవరీ ఈ గ్రామం ప్రత్యేకత. మొండిబకాయిలు లేవు. బ్యాంకు పరిధిలోని కృష్ణరావుపేట మహిళా పొదుపు సంఘాలకు మొత్తం రూ. 4 కోట్లు రుణాలు ఇచ్చాం. ఈ నెల కొత్తగా రూ.90 లక్షలు రుణాలు ఇచ్చాం. రుణం చెల్లింపు సగం పూర్తయిన సంఘాలకు సీసీ లిమిట్స్ కింద కొత్త రుణంగా ఇస్తున్నాం. గ్రామంలోని మహిళలు వివిధ రంగాల్లో బ్యాంకు లింకేజీ ద్వారా చిన్నమొత్తాల వ్యాపారాలు చేసుకుంటూ అభివృద్ధి చెందుతున్నారు. మా తరపున కూడా ప్రోత్సాహం అందిస్తున్నాం. మహిళలు నేరుగా వచ్చి సంప్రదిస్తే కొత్త రుణాలు ఇస్తాం.

27 నుంచి జోనల్స్ క్రీడా పోటీలు

పడమర ప్రాతకోట (పగిడ్యాల), న్యూస్‌టుడే: ఇటీవల వాయిదా పడిన నందికొట్కూరు జోనల్స్ క్రీడాపోటీలు ఈనెల 27 నుంచి 29 వరకు నిర్వహించేలా ౧ జిల్లా ఉన్నత అధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయని క్రీడల నిర్వహణ ఛైర్మన్ సుబ్బరాయుడు తెలిపారు. ఈనెల 3నుంచి జరగాల్సిన జోనల్స్ పోటీలు జన్మభూమి మా ఊరు కార్యక్రమం వల్ల రద్దయిన విషయం తెలిసిందే. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు గమనించి పై తేదీల్లో జరిగే జోనల్స్ పోటీలకు ఆయా పాఠశాల క్రీడాకారులతో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో క్రీడాశ్రీ పితాంబర్ ఒడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి

ప్రవేశం కోసం దరఖాస్తులు

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే : మండలంలోని వివిధ గ్రామాల్లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చే ఏడాది ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ హుసేన్‌వలి అన్నారు. ఈనెల 10 నుంచి ఫిబ్రవరి 16 వరకు ఆన్‌లైన్‌లో విద్యార్థి ఆధార్‌కార్డు, ఫొటోలు, స్టడి సర్టిఫికేట్‌లతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసిన తర్వాత పాఠశాలలో జిరాక్సు ప్రతులను అందజేయాలన్నారు. అర్హత పరీక్షలు ఏప్రిల్ 8వ తేదీ జరుగుతుందని అన్నారు.

వెంకటేశ్వర స్వామికి పూల ఉత్సవం

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు అల్వాల సత్రంలో కొలువైన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పూల ఉత్సవాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా గురువారం చామంతి, గులాబి, మల్లెలు, చెండుపూలు, కనకాంబరాలతో అభిషేకించారు. ఆలయంలో కొలువు తీరిన గరుక్మంతుడు, ఆంజనేయస్వామి, నవగ్రహ విగ్రహాలకు పూలాభిషేకం చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు అల్వాల బాలయ్యశెట్టి, కుటుంబీకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



పూల మధ్యలో వెంకటేశ్వరస్వామి విగ్రహం



కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

శివాలయం నిర్మాణానికి చేయూత

నెహ్రూనగర్ (పగిడ్యాల), న్యూస్‌టుడే: నెహ్రూనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి గౌరు యువసేన జిల్లా అధ్యక్షుడు సగినెల సన్ని వినిల్ కుమార్ రూ. 30,116ను ఆలయ కమిటీ సభ్యులకు గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా కార్యదర్శి కోకిల రమణారెడ్డి, జూపాడు బంగ్లా కన్వీనర్ శివానంద రెడ్డి, కనకయ్య, శ్యాం,రాజు తదితరులు పాల్గొన్నారు.



నెహ్రూనగర్ గ్రామంలో శివాలయం నిర్మాణానికి నగదు అందజేస్తున్న సన్నీ వినిల్‌కుమార్

స్టాఫ్ నర్సులు లేక మూతపడ్డ థియేటర్

నందికొట్కూరు, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులకు లక్షల వ్యయం చేస్తోంది. మెరుగైన చికిత్సలకు ప్రభుత్వ ఆసుపత్రులే సురక్షితం అన్న నినాదానికి దూరంగా మిగిలిపోతోంది. స్టాఫ్ నర్సుల కొరతతో ఆపరేషన్ థియేటర్ మూతపడింది. ఇక్కడ ఆరు పోస్టులు ఉండగా ఇద్దరే ఉండటంతో ఆపరేషన్ థియేటర్‌కు తాళం వేశారు. గతంలో ట్యూబెక్టమీ చికిత్సలు మాత్రమే చేసేవారు. ఉన్నతాధికారులు స్పందించి ఆపరేషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఆపరేషన్ థియేటర్

ఎక్స్‌రే ప్లాంట్‌కు మరమ్మతులు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఎక్స్‌రే ప్లాంట్‌కు మరమ్మతులు చేశారు. ఈ నెల 1న ఎక్స్‌రేకు 'శస్త్రచికిత్స' చేయాల్సిందే! శీర్షికన కథనం ప్రచురితమయ్యింది. స్పందించిన వైద్యులు కర్నూలు నుంచి టెక్నీషియన్‌ను పిలిపించి మరమ్మతు చేయించారు. ఇక్కడి టెక్నీషియన్ కర్నూలుకు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ప్లాంట్‌ను పక్కన ఉంచారు.



మరమ్మతులు చేసిన ఎక్స్‌రే ప్లాంట్

నందికొట్కూరు

8700 మందికి సంక్రాంతి కానుకలు

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 8700 మందికి సంక్రాంతి కానుకలు మంజూరాయినట్లు తహసీల్దార్ జాకీర్‌హుసేన్ తెలిపారు. కందిబేడలు, శనగబేడలు, పామాయిల్, గోదుమపిండి, బెల్లం, నెయ్యి ఆరు వస్తువులు వచ్చాయన్నారు. శుక్రవారం నుంచి ప్రభుత్వ చౌకదుకాణాల్లో అర్హులైనవారు తీసుకుపోవాలని అన్నారు.



70 ఏళ్లున్నా పింఛను ఇవ్వడంలేదని సభలో ప్రజా ప్రతినిధులు, అధికారులను నిలదీస్తున్న రామచంద్రుడు



సీమంతాలు చేస్తున్న తెదేపా బాధ్యుడు మాండ్ర, పుర పాలక డీఈ నాగభూషణంరెడ్డి, అంగన్‌వాడీలు



ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మాండ్ర

నెహ్రూనగర్ (పగిడ్యాల) , న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు తెదేపా బాధ్యుడు మాండ్ర శివానంద రెడ్డి అన్నారు. గురువారం నెహ్రూనగర్‌లో సర్పంచి శేషమ్మ అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ పథకాల మంజూరుకు పెద్ద పీట వేసిందని పలు సంక్షేమ పథకాలను వివరిస్తుండగానే 70 ఏళ్ళ రామచంద్రుడు అనే వృద్ధుడు నాలుగేళ్లుగా దరఖాస్తు చేస్తున్నా పింఛను ఎందుకు ఇవ్వడం లేదని ప్రజా ప్రతినిధులు, అధికారులను నిలదీశారు. ఎస్సై రమేష్ కుమార్ వచ్చి వృద్ధుడిని పక్కకు పంపి సభను జరిపించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పగానే మినములకు కల్పించడటం లేదని రైతులు గట్టిగా కేకలు వేసి నందికొట్కూరులో మార్కెట్ తెరవాలని కోరారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంపీపీ పుల్యాల దివ్య మండల ప్రత్యేక అధికారి వీరారెడ్డి, ఎంపీపీ సలహాదారుడు నాగిరెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ గుండం రమణారెడ్డి, వ్యవసాయ పరపతి సంఘం ఛైర్మన్ శ్రీనివాసుల నాయుడు, పాలూరి వెంకటేశ్వర్లు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠగా గ్రామసభ

నెహ్రూనగర్‌లో గ్రామసభ గురువారం ఉత్కంఠ భరితంగా జరిగింది. ముందుగా బైరెడ్డి వర్గీయులు జన్మభూమి కార్యక్రమ నిర్వహణకు ఏర్పాటు చేసి ఎంపీపీ, సర్పంచి వచ్చిన తర్వాత వెంటనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రారంభమయిన తర్వాత కొద్ది సేపటికి మాండ్ర శివానందరెడ్డి వచ్చి సభలో ఆశీనులయ్యారు. ఈ దిశలో అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. ఎప్పుడూ లేని విధంగా ఇరువర్గాలు ఒకే వేదికపై చేరడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఎదురుచూశారు. పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. సీఐ వెంకటరమణ, ఎస్సై రమేష్ కుమార్, ముచ్చుమర్రి పోలీసులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: సమాజంలో ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలంటే ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నందికొట్కూరు తెదేపా బాధ్యుడు మాండ్రశివానందరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 10వ వార్డులో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మూడో రోజు స్వచ్ఛతపై నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దీని వల్ల ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవన్నారు. అనంతరం గర్భిణులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

● శుక్రవారం బ్రాహ్మణకొట్కూరు, పురపాలక పరిధిలోని 13, 14, 15, 17 వార్డుల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించనున్నారు.



ఇస్కాలలో లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే ఐజయ్య

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి-మాఊరు

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే: సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించినట్లు మండల నోడల్ అధికారి వెంకటరమణయ్య అన్నారు. మండలంలోని తర్తూరులో గురువారం జన్మభూమి కార్యక్రమం సర్పంచి లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన జరిగింది. గ్రామంలో ఏమైనా సమస్యలుంటే ఫిర్యాదు చేస్తే పరిష్కరిస్తామని చెప్పారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపించి రహదారిపై మురుగు ప్రవహిస్తూ రోగాల బారిన పడుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని రంగమ్మ అనే మహిళ అధికారులను నిలదీశారు. 14వ ఆర్థిక సంఘం నిధులను వెచ్చించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని నోడల్‌అధికారి, ఈఓఆర్డీ మహ్మద్‌హనీఫ్ హామీ ఇచ్చారు. అనంతరం అధికారులు సంక్రాంతికానుకలు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బారెడ్డి, తహసీల్దార్ జాకీర్‌హుసేన్, ఎంఈఓ శ్రీనివాసులు, ఏపీడీ లక్ష్మన్న వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు పాత ముచ్చుమర్రిలో ..

పాత ముచ్చుమర్రి (పగిడ్యాల), న్యూస్‌టుడే: ఈనెల 5న పాత ముచ్చుమర్రిలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు.

ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు

పాములపాడు,న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వం ప్రజల చెంతకే సంక్షేమ పథకాలు అందిస్తోందని నియోజకవర్గ బాధ్యుడు మాండ్రశివానందరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఇస్కాల, ఎర్రగూడూరు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని హర్షిత అక్షరమాల ఆధారంగా రామాయణం చెప్పింది. విదార్థులు సర్వమతాల సన్నివేశాన్ని, నృత్యగీతాలు ప్రదర్శించారు. ఇస్కాలలో సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే ఐజయ్య మాట్లాడుతూ రైతులకు మూడో విడత రుణమాఫీ ఇంతవరకు అందలేదన్నారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న బీమా, రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాల పత్రాలు అందించారు. ఆయా గ్రామాల ప్రజల నుంచి సమస్యలకు వినతి పత్రాలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దుష్యంత్‌రెడ్డి, సర్పంచులు రంగన్న, జ్యోతి, ఎంపీటీసీలు రంగమ్మ, తహసీల్దారు నాగేంద్రరావు, ఎంపీడీఓ దశరథరామయ్య తదితరులు పాల్గొన్నారు.



జీవనోపాధుల వినియోగంపై స్థానికులకు అవగాహన కల్పిస్తున్న ఈసీ వరదరాజులు



అధికారులను నిలదీస్తున్న మహిళ

తెదేపాతోనే ప్రజా సంక్షేమం


కొత్తపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో తెదేపాతోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని నందికొట్కూరు తెదేపా నియోజకవర్గ బాధ్యులు మాండ్రశివానందరెడ్డి అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం శివపురంలో పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచి సంతోషమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. శివపురం ఎత్తిపోతల పథకం కాలువల్లేక పంటలు ఎండుతున్నాయనీ, ఎస్సీ ఉపప్రణాళిక కింద అంతర్గత రహదారులు, ట్యాంకులు నిర్మించి కుళాయిల ద్వారా మంచి నీరు అందించాలని సీపీఎం డివిజన్ నాయకులు స్వాములు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు పురుషోత్తంరెడ్డి, కొలనుభారతి ఛైర్మన్ చంద్రశేఖర్, ప్రత్యేకాధికారి సుబ్బారావు, ఎంపీడీఓ కమలాకర్, తహసీల్దారు రామకృష్ణుడు, పీఆర్‌ఏఈ రామచంద్రుడు, వ్యవసాయాధికారి నాగేంద్రప్రసాదు, ఏపీఓ మహేశ్వరమ్మ, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ..

తిమ్మాపురం (మిడుతూరు), న్యూస్‌టుడే: గ్రామాల్లో స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల నోడల్ అధికారిణి జయప్రద అన్నారు. గురువారం తిమ్మాపురం,భైరాపురం గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన జరిగాయి. తహసీల్దారు భూలక్ష్మీ సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కాతా రమేష్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల వినియోగంపై విద్యార్థుల ప్రదర్శన

మిడుతూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్క కుటుంబానికి మరుగుదొడ్డి తప్పక నిర్మించుకోవాలని, దానిని వినియోగించుకోవాలని స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులు గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు సైతం ఇందులో పాల్గొంటున్నారని,వారికి రోజుకొక అంశంపై అవగాహన,సమాచార సేకరణ చేస్తున్నట్లు ప్రిన్సిపల్ రమాదేవి చెప్పారు. గురువారం మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగంపై గ్రామస్థులకు ఈ మేరకు అవగాహన కల్పించినట్లు రమాదేవి వెల్లడించారు.



మరుగుదొడ్ల వినియోగంపై ప్రదర్శన చేస్తున్న కళాశాల విద్యార్థులు

స్వచ్ఛగ్రామంగా తీర్చిదిద్దాలి

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే : ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రామయ్య అన్నారు. గురువారం పాఠశాల విద్యార్థులు జూపాడుబంగ్లాలో స్వచ్ఛతపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ అధ్యాపకులు గంగాధర్, రెవెన్యూ అధికారి మీనాకుమార్, గురుకులం విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న గురుకులం విద్యార్థులు

దళితులను బహిష్కరించడం దారుణం

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే : తమమాట వినలేదన్న కారణంతో రుద్రవరం మండలంలోని నక్కలదిన్నెకు చెందిన రెండు దళిత కుటుంబాలను అగ్రవర్గాలకు చెందిన వారు గ్రామ బహిష్కరణ చేయడం దారుణమని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామబహిష్కరణ చేసిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే. శ్రీనివాసులు, ఎం.శ్రీనివాసులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

శివశంకర్- **2 కంట్రీస్,** మినీఅప్సర- **ఆక్సిజన్,** శ్రీకృష్ణ- **హలో,** శ్రీరామ- **ఎంసీఏ,** శాంతి- **ఒక్క క్షణం**

కూరగాయల ధరలు (గురువారం కిలో...రూ.ల్లో)

వంకాయలు-30, ఆలుగడ్డ(తెల్లగడ్డలు)-40, ఎర్రగడ్డలు-40, మిరపకాయలు(సీడురకం), నాటురకం-40, దొండకాయలు-60, దోసకాయలు-40, బెండకాయలు-40, కాకర(నాటు)-40, సీడు-40, మటికి-40, చిక్కుడు-40, క్యారెట్-30, అల్లం-100, ఉల్లిగడ్డలు-30 నుంచి 50, టమోట-5, బీరకాయ-40, క్యాబేజీ-40, క్యాలీఫ్లవర్-40.

మాంసం ధరలు(కిలో...రూ.ల్లో)

పొట్టేలు, మేక-440, బ్రాయిలర్ చికెన్-160, స్కిన్‌లెస్ చికెన్-180, నాటు చికెన్-400, గుడ్లు డజను-60, హోల్‌సేల్-56, చేపలు-120 నుంచి 150.

నిత్యావసర వస్తువుల ధరలు(కిలో...రూ.ల్లో)

రాయచూరు జొన్నలు-42, మహేంద్ర జొన్నలు-30, సోనామసూరి బియ్యం-40, కందిబేడలు(తాండూరు)-80, సాధారణం-70, శనగబేడలు-70, పామాయిల్-78, వేరుశనగ నూనె-90, సూర్యకాంతి నూనె-85, ఉప్మారవ్వ(మొదటి రకం)-38, రెండవ రకం-35, మైదా పిండి-30, వేరు శనగ విత్తనాలు-85, పొప్పులు-80, చింతపండు-160, ఎర్ర మిరపకాయ-80, నువ్వులు-100.

మాస పత్రికల పాత్ర కీలకం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలలో మాస పత్రికల పాత్ర కీలకమని సాయి గురురాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత పి.దస్తగిరిరెడ్డి పేర్కొన్నారు. విజ్ఞాన సూచిక మాస పత్రిక ఆధ్వర్యంలో ఎడిటర్ డా.జైనుల్లావుద్దీన్ రూపొందించిన నూతన కాల మానినిలను గురువారం దస్తగిరిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గురురాఘవేంద్ర విద్యాసంస్థల సంచాలకులు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ కాలమానిని విడుదల

గోస్పాడు, న్యూస్‌టుడే: స్థానిక ఎంఈవో కార్యాలయం ఆవరణలో గురువారం పీఆర్టీయూ కాలమానిని ఎంఈవో అబ్దుల్ కరీం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విజయరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రమౌళి, మండల బాధ్యుడు భాష్యం రాజశేఖర్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరుప్పావై.. ఆధ్యాత్మిక కోవెలై..!

ధనుర్మాసం అనగానే.. గోదాదేవి కల్యాణం.. శ్రీకృష్ణున్ని ప్రసన్నం చేసుకోవడానికి ఆమె ఆలపించిన తిరుప్పావై పాశురాలు గుర్తుకు వస్తాయి.. వీటిని గత 11 ఏళ్లుగా నెల రోజులపాటు నంద్యాల వాసి, ప్రముఖ పురాణ ప్రవచకుడు డా.దీవి హయగ్రీవాచార్యులు చెబుతూ పట్టణ ప్రజలను ఆధ్యాత్మిక సమ్మోహులను చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, నంద్యాల సాంస్కృతికం

- ❑ 11 ఏళ్లుగా గోదాదేవి పాశురాలపై ఉపన్యాసం
- ❑ ఆదరణ పొందుతున్న డా.హయాగ్రీవాచార్యులు ప్రసంగం

తితిదే, హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఆళ్వార్ దివ్యప్రభంధ ప్రాజెక్టు వారి సౌజన్యంతో నంద్యాలలో నిర్వహిస్తున్న తిరుప్పావై ఆధ్యాత్మిక ప్రవచనం ఎంతో ఆదరణ పొందుతోంది. ఏటా డిసెంబరు 16 నుంచి ప్రారంభమయ్యే ధనర్మాసంలో తిరుప్పావై ప్రవచనం నెల రోజులపాటు కొనసాగుతుంది. రాష్ట్రంలో ఒకటి రెండు చోట్ల మినహా మరెక్కడా తిరుప్పావై ఆధ్యాత్మిక ప్రవచనాలు కనిపించవు. ఎంతో ప్రఖ్యాతి పొందిన ప్రవచనాలు మోక్ష ప్రాప్తికి గోదాదేవి రంగనాథస్వామిని ఆరాధించే తీరుతెన్నులు భక్తితత్వంతో కూడిన పాశురాలు కొనసాగుతాయి. ప్రముఖ పురాణ ప్రవచకుడు, తితిదే బ్రహోత్సవాల ప్రత్యక్ష వ్యాఖ్యాత డా.దీవి హయగ్రీవాచార్యులు గోదాదేవి ప్రవచించిన పాశురాలను విశ్లేషణాత్మకంగా వివరిస్తున్నారు. 2 లక్షకుపైగా జనాభా గల నంద్యాల పట్టణంలో ప్రవచించే ఆధ్యాత్మిక ప్రవచనం పురవాసులను ఒకింత భక్తిపారవశ్యంలో పులకింపజేస్తోంది.



డా.దీవి హయగ్రీవాచార్యులును సన్మానిస్తున్న భారతి విద్యాసంస్థల అధినేత పోచా బ్రహ్మానందరెడ్డి (పాతచిత్రం)

రోజూ రెండు గంటల ఉపన్యాసం

నంద్యాల సంజీవనగర్ కోదండ రామాలయం ప్రాంగణంలో ప్రతిరోజూ సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 8:30 గంటల వరకు తిరుప్పావై ప్రవచనం కొనసాగుతుంది. ఇందులో గోదాదేవి అమ్మవారు ప్రస్తావించిన పాశురాలు దాని ఆధ్యాత్మిక లోతులను విశ్లేషణాత్మకంగా చెబుతూ భక్తులను ఆకట్టుకోవడంలో ఆయనకు ఆయనే సాటి. భక్తులు కార్యక్రమం ఎప్పుడు ప్రారంభమవుతుందానని ఎదురుచూస్తుంటారు. చలికాలం ఆరుబయట ప్రాంగణమైనప్పటికీ కదలకుండా కూర్చోవడం, యువకులు సైతం వినేందుకు రావడం గమనార్హం.

11 ఏళ్లుగా తిరుప్పావై యజ్ఞం

ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా 11 ఏళ్లుగా నంద్యాల సంజీవనగర్ కోదండ రామాలయంలో తిరుప్పావై ప్రవచనం కొనసాగుతోంది. 2006లో అప్పటి శ్రీశైలం, తితిదే బ్రహ్మోత్సవాల్లో ప్రత్యక్ష వ్యాఖ్యాతలుగా వ్యవహరించే డా.దీవి హయగ్రీవాచార్యులు ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు వారితో సంప్రదించి తితిదే, హిందూ ధర్మప్రచార పరిషత్ వారి సౌజన్యంతో నంద్యాలలో తొలిసారిగా ప్రారంభించారు. సంజీవనగర్ కోదండ రామాలయం భగవత్ సేవా సమాజ్ ఆధ్యాత్మిక సభలను జరుపుకొనేందుకు సహకారమందించారు. ఎంత మంది శ్రోతలు వచ్చిన వినేందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నారు.

భక్తుల నుంచి విశేష ఆదరణ

ఎక్కడా లేని విధంగా ఆధ్యాత్మిక ప్రవచనం జరుగుతుండటంతో ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారు. నంద్యాల పట్టణంలో ఎక్కువ మంది చుట్టుపక్కల పల్లెల నుంచి వచ్చినవారే. సాయంత్రమయ్యేటప్పటికి దేవాలయాలకు వెళ్లే అలవాటున్నవారే. ఆధ్యాత్మిక పురాణ ప్రవచనం అనేటప్పటికి భక్తజనం వందల సంఖ్యలో వస్తున్నారు. పైగా సంజీవనగర్ కోదండ రామాలయం పట్టణం మధ్యలో ఉండటంతో రావటానికి సులభంగా ఉంది. భగవత్ సేవా సమాజ్ వారు వచ్చే వారికి తగినట్లు ఏర్పాటు చేయటంతో మరింత సౌకర్యంగా ఉంది.



తిరుప్పావై పాశురాలు వింటున్న శ్రోతలు



ట్రాక్టర్ అందజేస్తున్న నోడల్ అధికారి నాగరాజు

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు

యాళ్లూరు (గోస్పాడు), న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడానికి జన్మభూమి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుగుణశ్రీ పేర్కొన్నారు. మండలంలోని యాళ్లూరులో గురువారం జన్మభూమి నిర్వహించారు. మండల నోడల్ అధికారి నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రభుత్వం అనేక వర్గాల సంక్షేమానికి పథకాలు రూపొందించిందని, అర్హులైన వారందరు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు రథం పథకం కింద ఇద్దరు రైతులు శేషిరెడ్డి, సుధాకర్‌లకు ట్రాక్టర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకర్, ఎంఈవో అబ్దుల్ కరీం, ఏఈలు సుగాలన్న, అశోక్‌కుమార్, వెంకటరత్నం, ఏవో సుధాకర్, ఏపీఎం ఎల్లయ్య, ఏపీవో రామేశ్వరమ్మ, ఉప సర్పంచి గంగుల వెంకటరెడ్డి, శేషిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష

గోస్పాడు, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ వర్గం మండల బాధ్యుడు మోహన్‌రావు ఆధ్వర్యంలో గురువారం రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వర్గీకరణ కోసం 23 ఏళ్లుగా పోరాడుతున్న మంద కృష్ణ మాదిగను అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు. వెంటనే విడుదల చేయాలన్నారు. అనంతరం కోవెలకుంట్ల దారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

గోస్పాడు, న్యూస్‌టుడే: స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు గురువారం ర్యాలీ చేపట్టారు. ప్రిన్సిపల్ ఇష్రత్ బేగం ఆధ్వర్యంలో బహిరంగ మల విసర్జన చేయరాదని, ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్లకార్డులు ప్రదర్శించారు. పాఠశాల నుంచి బస్టాండు వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గోస్పాడు బస్టాండు ఆవరణలో ఆదర్శ పాఠశాల విద్యార్థుల మానవహారం

దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

నంద్యాల, న్యూస్‌టుడే: పాణ్యం మండలంలోని మద్దూరు గ్రామంలో ఇటీవల మధుసూదన్‌పై గొడ్డలితో దాడి చేసి కులం పేరుతో దూషించిన సంఘటనలో నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని రాయలసీమ మాలమహానాడు నాయకులు కోరారు. నంద్యాల ఆర్డీఓ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించి పరిపాలన అధికారి శివరామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. రాయలసీమ కన్వీనరు కె.సాంబశివుడు మాట్లాడుతూ.. అంకె మధుసూదన్‌పై దాడి చేసిన సుబ్బరాయుడుగౌడ్, రవిగౌడ్, శివగౌడ్, లక్ష్మీకుమార్‌పై కేసు నమోదు చేయాలని కోరారు. కానీ బాధితున్ని ఏమార్చి పోలీసులు తెల్ల కాగితంపై సంతకం తీసుకుని ఫిర్యాదును మార్చి వేసి నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని మాల మహానాడు రాష్ట్ర కన్వీనరు కె.సాంబశివుడు, కార్యదర్శి కేజే శ్రీనివాసరావు, దళిత మహిళా సమాఖ్య కన్వీనర్ రోజక్క, మండల కన్వీనరు పి.నర్సయ్యలు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం, సుందరేశం, మద్దిలేటి పాల్గొన్నారు.



రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న మాలమహానాడు నాయకులు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

నంద్యాల, న్యూస్‌టుడే: పింఛన్ చెల్లింపులో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ గురువారం పింఛను సాధన సమితి ఆధ్వర్యంలో కోరారు. ఎన్జీఓ హోంలో గురువారం సమితి ఛైర్మన్, నంద్యాల ఎన్జీఓ అధ్యక్షుడు మణిశేఖర్‌రెడ్డి అధ్యక్షతన పింఛన్ సాధన సమితి ఏర్పాటైంది. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులతో సమావేశం నిర్వహించారు. అందరు వ్యతిరేకిస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఉద్యోగులు పదవీ విరమణ చేసిన తర్వాత వారికి పింఛను రాకపోవడం వల్ల బాధపడుతున్నారని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి బీసీ హుస్సేన్‌రెడ్డి మాట్లాడుతూ.. పాత పింఛను విధానాన్ని కొనసాగించాలన్నారు. ఈ నెల 9న పింఛను సాధన కోసం ధర్నా చేపట్టాలని తీర్మానించారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు బీజే మాణిక్యం రాజు, రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్, జాకీర్, కె.ప్రసాద్, శ్రీధర్‌కుమార్‌రెడ్డి, టి.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మణిశేఖర్‌రెడ్డి, హుస్సేన్‌రెడ్డి, మాణిక్య రాజు, చంద్రశేఖర్‌తోపాటు 12 మంది నాయకులతో పింఛన్ సాధన కమిటీని ఏర్పాటు చేశారు.



మాట్లాడుతున్న పింఛన్ సాధన సమితి ఛైర్మన్ మణిశేఖర్‌రెడ్డి

కేజీబీవీ అధికారిణికి సావిత్రిబాయి పూలె పురస్కారం

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: సావిత్రీబాయి పూలె జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ పురస్కారాలను అందజేశారు. నంద్యాల జనరల్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పని చేస్తున్న ప్రత్యేకాధికారిణి రమాదేవి ఎంపికై విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని కాన్వకేషన్ హాలులో బుధవారం మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అందుకున్నారు. 2016-17లో కస్తూర్బా విద్యాలయంలో పదో తరగతి వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆమె సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజేయడంపై పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

నంద్యాల

పరిసరాల శుభ్రత.. ఆరోగ్యానికి భద్రత

ఎస్ నాగులవరం (గోస్పాడు), న్యూస్‌టుడే: పరిసరాలు శుభ్రతగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యానికి భద్రత కల్పించవచ్చని తరల్ ఎస్సార్పీ గౌరీ శంకర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎస్ నాగులవరం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్లకార్డులు పట్టుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఫాతిమా విద్యార్థులకు న్యాయం చేయాలి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: కడప ఫాతిమా మెడిసిన్ మొదటి సంవత్సరం పూర్తి చేసిన వంద మంది ముస్లిం విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ముర్తుజా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా తప్పనిసరిగా న్యాయం చేస్తామని చేయి చూపడం దారుణమన్నారు.

ఫెన్సింగ్‌లో విద్యార్థిని ప్రతిభ

నంద్యాల క్రీడా విభాగం, న్యూస్‌టుడే: 2017 సెప్టెంబరు 20 నుంచి 23 వరకు గుంటూరు జిల్లా నర్సరావుపేటలో జరిగిన అండర్-14 రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ ఈపీ వ్యక్తిగత విభాగం పోటీల్లో జీవన సరస్వతిరెడ్డి ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ జేస్సీ పాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 9 నుంచి 13 వరకు పాఠశాలల క్రీడా సమాఖ్య ఇండియా సౌజన్యంతో తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లాలో నిర్వహించే 63వ జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

ముగిసిన అంధుల క్రీడా పోటీలు

నంద్యాల క్రీడావిభాగం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్పీజీ పాఠశాల మైదానంలో రెండు రోజులుగా అంధులకు నిర్వహించిన క్రీడా పోటీలు గురువారంతో ముగిశాయి. దీనికి ముఖ్య అతిథిగా నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంధులకు క్రీడా పోటీలు దాతల సహాయంతో కాకుండా ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తామన్నారు. లూయిస్ బ్రెయిలీ అంధుల కోసం లిపిని కనుగొని వారి జీవితాల్లో వెలుగు నింపారన్నారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా ట్రోఫీని, రూ.10 వేలు, రన్నర్‌కు రూ.5 వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక ఉపాధ్యక్షుడు గంగిశెట్టి విజయ్‌కుమార్, కౌన్సిలర్ కృపాకర్, కరస్పాండెంట్ రహేలమ్మ, ప్రిన్సిపల్ దివాకర్, హెచ్ఎం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

అబాకస్ పోటీలతో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు అబాకస్ పోటీలు నిర్వహించడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని శాంతినికేతన్ విద్యాసంస్థల గౌరవ సలహాదారుడు సుధాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని సంజీవనగర్‌లోని శాంతినికేతన్ పాఠశాలలో సంకల్ప్ ఐబీటీ పాఠశాల 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు అబాకస్ పోటీలు నిర్వహించారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వారికి గణితంలో పోటీలు పెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అబాకస్ పోటీలతో విద్యార్థుల మెదడు అభివృద్ధి చెందడంతో పాటు జ్ఞాపకశక్తి, వినే సామర్థ్యం, ఆలోచన శక్తి సామర్థ్యాలు పెరుగుతాయన్నారు. ఈ పోటీలను సంస్థ టెరిటరీ మేనేజర్ కిరణ్‌కుమార్, రీసోర్స్ సమన్వయకర్త అరుణ్‌కుమార్, నవీన్ కుమార్ నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ రమ్యారెడ్డి బహుమతులు అందజేశారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థలో పని చేస్తున్న తమను తెలంగాణ తరహాలో విలీనం చేసుకుని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని విద్యుత్తు ఒప్పంద ఉద్యోగుల ఐక్య వేదిక జిల్లా ఛైర్మన్ శరత్‌కుమార్ పేర్కొన్నారు. తమ డిమాండ్లు నెరవేర్చడానికి ప్రభుత్వం, మేనేజ్‌మెంట్ చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తే ఈ నెల 27 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్తు ఒప్పంద ఉద్యోగుల నిరసనలో భాగంగా గురువారం 220 కేవీ ఉప విద్యుత్తు కేంద్రంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ.. 9న కర్నూలులోని విద్యుత్ భవన్‌లో భోజన విరామ సమయంలో నిరసన చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఛైర్మన్ చంద్రలాల్, నాయకులు ఉస్మాన్, సుధాకర్, హరి, మద్దిలేటి, మక్బుల్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కార్మికులు

గుజరాత్‌కు నంది అకాడమీ విద్యార్థులు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: గుజరాత్ రాష్ట్రంలో వేదిక్ మిషన్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో 20వ కథాక్యాంపు నిర్వహిస్తున్న ఉపన్యాసాలు వినేందుకు మండలంలోని క్రాంతినగర్ నంది అకాడమీ విద్యార్థులు గురువారం గుజరాత్ బయలుదేరి వెళ్లారు. వారు అక్కడ ట్రస్టు ఏర్పాటు చేసిన క్యాంపులో వివిధ అంశాలపై జనవరి నెల 6 నుంచి 30 వ రకు జరిగే ఉపన్యాస శిబిరంలో పాల్గొంటారు. ఈ శిబిరంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 16 వేల మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. నంది అకాడమీ విద్యార్థులు 10 మంది వెళ్లారు. వీరికి పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు మనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ షెకావత్, కరుణ్ స్వరూప, పాఠశాల బాధ్యుడు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో జరగనున్న 36వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నాగేష్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడ ప్రతులను రామకృష్ణ డిగ్రీ కళాశాలలో అధినేత డా.రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ.. 36వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 26, 27, 28 తేదీల్లో జరుగుతాయని తెలిపారు. ఈ సభల్లో రాష్ట్ర స్థితి, విద్యారంగ సమస్యలు, భవిష్యత్తు కార్యాచరణ, శత జయంతి ఉత్సవాల నిర్వహణ తదితర అంశాలపై తీర్మానించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకోటయ్య, సాయి, రఫీ, మనోజ్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలకు ఎంపిక

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఈ నెల 6 నుంచి 12వ తేదీ వరకు విశాఖపట్టణంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ మండలం అంతర విద్యాలయ క్రికెట్ పోటీల్లో పాల్గొనే రాయలసీమ విద్యాలయ జట్టును విద్యాలయ క్రీడల సమన్వయకర్త శివకిషోర్ గురువారం ప్రకటించారు. అరుణ్‌సాయి, వెంకటేష్, సుబ్బరాజు, ఆంజనేయులు, కిరణ్, వినయ్, షేక్‌షావలి, గోవర్దన్, ఉదయ్, మహేంద్ర, సుధాకర్, వీరేష్, వినోద్, నాగరాజు, వృథ్వీ జట్టులో స్థానం సాధించారు.

పాణ్యం

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి



- సెల్లార్లనూ వదలని అక్రమార్కులు
- దుకాణాలు పెట్టి రూ.లక్షల ఆర్జన
- ఎట్టకేలకు స్పందించిన అధికారులు
- ఆక్రమణలు పూర్తిస్థాయిలో తొలగిస్తేనే ప్రయోజనం



నగరపాలక స్థలంలో వ్యాపారుల తిష్ఠ

స్థలం కనపడితే చాలు..

కొన్నేళ్లుగా దుకాణాలు నిర్వహిస్తూ రుసుం కట్టని వారు సైతం స్వచ్ఛందంగా ముందుకు రావాలని నగరపాలక అధికారులు సూచించారు, లేనిపక్షంలో వారిపై శాఖాపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు. మరోవైపు అబ్దుల్లాఖాన్ ఎస్టేట్‌లో నగరపాలికకు చెందిన స్థలం అన్యాక్రాంతం అయ్యేందుకు సిద్ధంగా ఉన్నట్లు గమనించిన సంబంధిత వర్గాలు వాటి పరిరక్షణకు ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. ఈ రెండు ప్రాంతాల్లో దాదాపు 20 సెంట్ల స్థలం రూ.కోట్ల విలువ చేస్తోంది. ఒక వైపు దుకాణదారులు అప్పన్నంగా ఉపయోగించుకుంటుండగా, మరోవైపు కొందరు స్థలాన్ని కాజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిపై నగరపాలకవర్గాలు కొంత నిర్లిప్తంగానే ఉన్నాయి. ఇప్పుడైనా ఈ ప్రాంతాల్లో సెల్లార్లను ఏర్పాటుచేసి పై అంతస్తు ప్రజాప్రయోజన వేదికలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని భావిస్తున్నారు.

'సొమ్ము' చేసుకొంటున్నారు

ఏళ్లు గడిచాయి. ఆక్రమణలతో జనం అల్లాడుతున్నారు. మరోవైపు విలువైన స్థలాలు మాయమవుతున్నాయి. అక్రమార్కులు రహదారులను సైతం వదలడం లేదు. ఫలితంగా నిత్యం ట్రాఫిక్ సమస్య. కనీసం సెల్లార్లలో వాహనాలను నిలపాల్సి ఉండగా ఇక్కడా దుకాణాలు పెట్టి సొమ్ము చేసుకొంటున్నారు. దీనిని గుర్తించిన అధికారులు ఎట్టకేలకు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఆక్రమణల తొలగింపుపై దృష్టి సారించారు. ఇది పూర్తిస్థాయిలో అమలైతే జనం కష్టాలు తీరనున్నాయి.

- న్యూస్‌టుడే- కర్నూలు (నగరపాలకసంస్థ)



అబ్దుల్లాఖాన్ ఎస్టేట్ వ్యాపార కేంద్రం

నగరంలో 5 లక్షలకుపైగా జనాభా నివసిస్తున్నారు. వేలాది గృహాలు ఉన్నాయి. నగరపాలకసంస్థ అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టకపోవడంతో పెద్దఎత్తున ఆక్రమణలు జరుగుతున్నాయి. ఏకంగా కాలువలు, రహదారులను సైతం నిర్మించుకుని పలువురు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. మరోవైపు రహదారులు పూర్తిగా కుచించుకుపోవడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు.

అడుగడుగునా ఇక్కట్లే: ఎట్టకేలకు నగరంలోని ప్రధాన వ్యాపార కేంద్రంలో ఆక్రమణల తొలగింపు, అభివృద్ధి పనుల సాధనకు చర్యలు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా అబ్దుల్లాఖాన్ ఎస్టేట్ ప్రాంతంలో అధికారులు చర్యలు చేపట్టారు. ఈ ప్రాంతం మంచి వ్యాపార కేంద్రంగా గుర్తింపు పొందింది. అడుగు స్థలం రూ.లక్షల్లో ఉంది. దీనిని అవకాశంగా తీసుకొని పలువురు ఆక్రమించుకున్నారు. దశాబ్దాలుగా ఇదే పరిస్థితి నెలకొంది. వందల దుకాణాలు కొలువుతీరిన ఈ ప్రాంతంలో ఆక్రమణలు, అనధికార నిర్మాణాలతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రజారవాణా, జీవనం స్తంభించిపోతోంది. కొన్ని వ్యాపార దుకాణాల వల్ల ఇతర వ్యాపారులకు సైతం ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గతంలో దుకాణ సముదాయాల నిర్మాణ సమయంలో వాహనాల పార్కింగ్ కేటాయించిన స్థలంలో కాలక్రమంలో వినియోగంలో లేకపోగా అనధికార దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. దీనివల్ల నగరపాలక సంస్థకు ఎలాంటి రాబడి రాకపోగా, పాదచారులు, వాహనచోదకులకు తీవ్ర అంతరాయంగా మారింది. గుడ్‌విల్ కింద రూ.లక్షల్లో తీసుకొంటుండగా అద్దెలు మాత్రం వేలు చెల్లిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు.

మరుగుదొడ్డి లేక ఇక్కట్లు: వ్యాపార కేంద్రాల వద్ద ప్రతిరోజూ వేలకొద్దీ జన సంచారం ఉంటుంది. ఇక్కడ కనీసం మరుగుదొడ్డి, మూత్రశాల లేకపోవటం గమనార్హం. ఈ క్రమంలో అధికారులు సంస్థకు వచ్చే రాబడితోపాటు దుకాణదారులు, వినియోగదారుల సౌకర్యార్థం కనీస అవసరాలు తీర్చేందుకు ఆధునిక మరుగుదొడ్లు నిర్మిస్తే ఒకవైపు ప్రజా ప్రయోజనంతోపాటు మరోవైపు సంస్థ స్థలాలను పరిరక్షించుకోవచ్చు. దుకాణాల ఎదుట ఆక్రమణలను తొలగించటంతో చివరలో విస్తరణ పనులకు శ్రీకారం చుడుతున్నారు.

తొలగింపునకు చర్యలు

వ్యాపార కేంద్రంలో పరిస్థితి రోజురోజుకు అధ్వానంగా మారుతుండడంతో ఎట్టకేలకు ట్రాఫిక్ క్రమబద్ధీకరణతోపాటు అభివృద్ధి పనులకు నగరపాలకసంస్థ అధికారులు శ్రీకారం చుట్టారు. పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, రెవెన్యూ, ప్రజారోగ్య విభాగాల భాగస్వామ్యంతో అబ్దుల్లాఖాన్ ఎస్టేట్‌ను జల్లెడ పడుతున్నారు. సెల్లార్లలోని పార్కింగ్ స్థలాలు, దుకాణాల ముందు ఆక్రమణలు, అనధికార దుకాణాల తొలగింపు బాధ్యతలను పట్టణ ప్రణాళిక సిబ్బందికి అప్పగించారు. గత కొద్ది రోజులుగా వారు ఇదే పనిలో నిమగ్నమయ్యారు. వీటిని నిర్మూలించిన అనంతరం పూర్తిస్థాయిలో పార్కింగ్ స్థలాలకు వినియోగించాలని యోచిస్తున్నారు. దాదాపు 320 దుకాణాల నుంచి రూ.5 లక్షల వరకు ఆస్తిపన్ను రావాల్సి ఉండగా వాటిని బకాయిలు లేకుండా వసూలు చేస్తున్నారు. వీటితోపాటు ప్రజారోగ్య విభాగం వసూలు చేసే వ్యాపార అనుమతుల రుసుం దీర్ఘకాలికంగా బకాయి ఉండగా దీనికోసం ఏకంగా సంచార వసూలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వాహనంలో ల్యాప్‌టాప్‌ను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఇద్దరు సిబ్బందిని నియమించి వారి సహకారంతో మూడు రోజుల పాటు దుకాణాల ఎదుటే రుసుం వసూళ్లను చేశారు. ఫలితంగా రూ.1.30 లక్షల బకాయిలు వసూలు కావటం గమనార్హం. దీంతో మరో 15 మంది దుకాణాదారులు నూతనంగా వ్యాపార అనుమతుల రుసుం కట్టేందుకు పేర్లను నమోదు చేసుకున్నారు.



ఆక్రమణల తొలగింపు

సమస్య : నగరంలోని లక్ష్మీనగర్‌లో డాక్టర్ వృథ్వీ వెంకటేశ్వర్లు ఇంటి లైన్‌కు రోజూ పారిశుద్ధ్యసిబ్బంది రావడం లేదు. దీంతో చెత్త పేరుకుపోతుంది. పారిశుద్ధ్య కార్మికులు రోజూ చెత్తను తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. **- పద్మ, స్థానికురాలు**

సమస్య : కృష్ణానగర్‌లోని అండర్‌గ్రౌండ్ వంతెనను పూర్తిస్థాయిలో నిర్మించాలి. ఏడాదికిపైగా పనులు సాగుతున్నా నిర్మాణం పూర్తికాలేదు. ఫలితంగా నగర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

- ఎల్లారెడ్డి, కృష్ణానగర్

సమస్య : రామచంద్రామిషన్ సమీపంలోని సాయివైభవ్ నగర్ బోర్డు వద్ద వీధిదీపం గత పదిహేను రోజులుగా నిరంతరం వెలుగుతూనే ఉంది. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

- కె.నాగమణి, స్థానికురాలు

సమస్య : బుధవారపేటలో రహదారుల విస్తరణలో భాగంగా ఇళ్లకు ఆనుకుని ఉన్న మురుగుకాల్వల పైకప్పులను తొలగించి అలాగే వదిలేశారు. ఫలితంగా ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించాలి.

- నాగరాజు, బుధవారపేట



బుధవారపేటలో అధ్వానంగా కాల్వ

సమస్య : నగరంలో రిజిస్ట్రార్ కార్యాలయం వెనుకవైపు ఉన్న హౌసింగ్‌బోర్డు కాలనీ రెండో లైన్‌లో కేపీహెచ్‌బి-బి11 వీధి దీపం వెలగడం లేదు. **- ఆంజనేయులుగౌడు, స్థానికుడు**

సమస్య : విద్యానగర్ మాంటిస్సోరి పాఠశాల చుట్టుపక్కల ఉన్న వీధుల్లో గత రెండు నెలలుగా దోమల పొగ వదలడం లేదు. రాత్రి వేళ దోమల బెడద అధికంగా ఉంటోంది. **- సి.వి.శివ, కాలనీవాసి**

సమస్య : నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని శకుంతల ఫంక్షన్ హాలు ఎదుట ఉన్న శ్రీనగర్ కాలనీవాసులు గత పదిహేను రోజులుగా నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నారు. తగు చర్యలు తీసుకోవాలి. **- జాకీర్, స్థానికుడు**

సమాధానం : నగరంలోని వివిధ సమస్యలను పరిశీలించి సిబ్బందిని పంపి పరిష్కారానికి కృషి చేస్తాం.

పై ప్రశ్నలకు నగరపాలకసంస్థ కమిషనర్ హరినాథ్‌రెడ్డి సమాధానమిచ్చారు. **- న్యూస్‌టుడే, కర్నూలు గ్రామీణ**

సమస్యలు తెలపాల్సిన ఫోన్ నంబరు 97014 76343

తెలపాల్సిన సమయం ప్రతిరోజూ ఉదయం 10.30-12.30

ఈ చలానా రద్దు చేయాలి



ఆందోళన చేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

కర్నూలు బీక్యాంపు, న్యూస్‌టుడే : ఈ చలానాలో భాగంగా వేసే జరిమానాలను రద్దు చేయాలని కోరుతూ రక్షణ ఆటో ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు కలెక్టరేట్ వద్దనున గాంధీ విగ్రహం ముందు గురువారం ఆందోళన చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు సుంకన్న, జిల్లా కోశాధికారి మోహన్ అధ్యక్షత వహించి మాట్లాడారు. జీవనోపాధి కోసం ఎందరో నిరుద్యోగులు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారన్నారు. ట్రాఫిక్ పేరుతో ఈ చలనా వేస్తూ పోలీసులు వారి ఆదాయానికి గండికొడుతున్నారని వాపోయారు. అనంతరం ట్రాఫిక్ డీఎస్పీ గంగయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో నాయకులు షాలిమియ్యా, శేషు, నాగశేషులు, బాషా తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకుందాం

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే : సావిత్రిబాయి పూలేను ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.నిర్మలమ్మ పేర్కొన్నారు. నగరంలోని విశ్వవాణి డీఎస్సీ శిక్షణ కేంద్రం వద్ద గురువారం ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. అనంతరం మహిళా సదస్సు జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల చదువు కోసం సావిత్రిబాయిపూలే ఎంతో కృషి చేశారన్నారు. సమాజంలో మహిళలపై ఎన్నో దాడులు జరుగుతున్నాయని, వాటిని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు, పద్మ, పిఎస్.సుజాత తదితరులు పాల్గొన్నారు.



పూలే చిత్రపటానికి పూలమాల వేసిన ఐద్వా నాయకురాలు

పాణ్యం

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందడం లేదు

గడివేముల, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందడం లేదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగశేషులు అన్నారు. గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాయితీ రుణాలు, పింఛన్లు సరిగా అందడం లేదని ఆరోపించారు. కేవలం తెలుగుదేశం ప్రచారంలా జన్మభూమి సాగుతోందన్నారు. అధికారులు పార్టీ కార్యకర్తల్లా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

గడివేముల, న్యూస్‌టుడే: మండలంలోని ఎల్‌కేతండా గ్రామానికి చెందిన రుక్మిణీబాయిని భర్త కోటినాయక్, అత్త, ఆడపడుచు కట్నం కోసం వేధిస్తున్నారని ఎస్సై రామాంజనేయరెడ్డి తెలిపారు. రుక్మిణీబాయికి 7 ఏళ్ల క్రితం వివాహమైందన్నారు. ఒక కుమారుడు ఉన్నాడని పేర్కొన్నారు. మూడేళ్లుగా రూ.లక్ష అదనంగా కట్నం తీసుకురావాలని ముగ్గురు వేధిస్తున్నారని బాధితురాలి ఫిర్యాదుతో వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దేశానికే ఆదర్శం చంద్రన్న బీమా

శకునాల (ఓర్వకల్లు), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న చంద్రన్న బీమా పథకం భారతదేశానికే ఆదర్శమని ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని శకునాల, బ్రాహ్మణపల్లెలో జన్మభూమి నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా కేఈతోపాటు కేడీసీసీబీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఏపీఎంఐపీ పీవో సూర్యప్రకాశ్, డీఈవో తహెరా సుల్తానా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ.. తెదేపా అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు దక్కాయన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద సోలార్ పార్క్‌ను శకునాలలో ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. సోలార్ పరిశ్రమ వల్ల చాలా మంది రైతులు తమ పొలాలకు రహదార్లు లేక ఇబ్బందులు పడుతున్నామని సమస్యను పరిష్కరించాలని సీపీఎం మండల నాయకులు నాగన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రజనీకుమారి, ఎంపీడీవో మాధవీలత, సర్పంచులు శివమ్మ, బద్దునాయక్, ఈవోఆర్డీ తిమ్మక్క, పలు శాఖల ఏఈలు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేఈ ప్రభాకర్

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ఎ.గోకులపాడు, పెద్దపాడు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమం, వారి శ్రేయస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెదేపా పాణ్యం నియోజకవర్గ బాధ్యుడు ఏరాసు ప్రతాపరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎ.గోకులపాడు, పెద్దపాడు గ్రామాలలో గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేశారు. 44 రేషన్ కార్డులను పంపిణీ చేశారు. పెద్దపాడులో జరిగిన కార్యక్రమానికి ఏరాసు ప్రతాపరెడ్డి హాజరై మాట్లాడారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమం ప్రజా సంక్షేమంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తుందన్నారు. సీపీఎం మండల కె.వెంకటరాముడు, నాయకులు ఎ.కృష్ణా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు విన్నవించారు. ఎ.గోకులపాడు గ్రామంలో మహిళల మరుగుదొడ్ల సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం నాయకులు బి.సోమన్న తదితరులు కోరారు. ఎంపీపీ వాకిటి మాధవి, నోడల్ అధికారి సీవీ రమణయ్య, తహసీల్దారు నరేంద్రనాథ్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దపాడులో చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేస్తున్న ఏరాసు ప్రతాపరెడ్డి, తదితరులు

☛ కల్లూరు పట్టణ పరిధి 27వ డివిజన్ అబ్బాస్‌నగర్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో, 28వ డివిజన్ ఉద్యోగనగర్ వాటర్ ట్యాంకు వద్ద గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెదేపా పాణ్యం నియోజకవర్గ బాధ్యుడు ఏరాసు ప్రతాపరెడ్డి హాజరయ్యారు. నగరపాలక పర్యవేక్షక ఇంజినీరు శివరామిరెడ్డి, నగరపాలక ఇంజినీరు రమణమూర్తి, తెదేపా నాయకులు వాడాల నాగరాజు, మధు, జానకీ రామ్, వీరేష్ కుమార్, శ్రీనివాసరెడ్డి, రాణి, శింగారం రంగా తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికి కృషి

కొత్రపోలూరు (గడివేముల), న్యూస్‌టుడే: భూసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ వెంకటేష్‌నాయక్ తెలిపారు. గ్రామంలో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రజల చేతుల్లోనే భూముల వివరాలు ఉన్నాయన్నారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న చుక్కల భూముల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. కే బొల్లవరం గ్రామంలో ప్రత్యేకాధికారి అంజద్‌అలీ ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. వివిధ సమస్యలపై 19 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నృత్యం చేసిన విద్యార్థులకు బీసీ వసతి గృహం అధికారి రామస్వామి రూ.2 వేలు బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం కోసం బియ్యం వితరణ

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఈ నెల 11 నుంచి 15వ తేదీల్లో కల్లూరులోని శ్రీరామిరెడ్డి తాత ఆరాధన మహోత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శాంతి ఆశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఆరాధన మహోత్సవాలలో నిర్వహించే అన్నదానం కోసం బియ్యాన్ని వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుండాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, రామిరెడ్డి తాత సంస్థాన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఒకే ఈతలో మూడు పొటేళ్ల జననం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కల్లూరుకు చెందిన రాంమద్దీ అనే గొర్రెల కాపరికి చెందిన గొర్రె ఒకే ఈతలో మూడు పొటేలు పిల్లలకు జన్మనిచ్చింది. ఒకే ఈతలో మూడు పుట్టడం అరుదని పశువైద్యాధికారులు చెబుతున్నారు.



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

చేతుల శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

దొడ్డిపాడు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఉండవచ్చని దొడ్డిపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల పరిధి దొడ్డిపాడు గ్రామంలో గురువారం ఆ పాఠశాల విద్యార్థుల చేత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులను ప్రదర్శించి పుర వీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం తినే ముందు చేతులను సబ్బుతో కడుక్కోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఉర్దూ ఉపాధ్యాయిని రెహనా, విద్యా వలంటరీ రామేశ్వరమ్మ, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

గడివేముల, న్యూస్‌టుడే: మిడ్తూరు మండలం తలముడిపి గ్రామ సమీపంలో జరిగిన రహదారి ప్రమాదంలో గడివేముల మండలానికి చెందిన ఇద్దరు గాయపడ్డారు. గడిగరేవుల గ్రామానికి చెందని బాషా తలముడిపి గ్రామంలో పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. వరినాటు వేసేందుకు కూలీలను తీసుకుని పొలానికి వెళ్లాడు. తిరిగి సాయంత్రం వచ్చేందుకు రహదారి మీదుగా వస్తుండటంతో తలముడిపి గ్రామానికి చెందిన మధు ద్విచక్రవాహనంతో వచ్చి ఢీ కొట్టాడు. ప్రమాదంలో బాషా, సంజమ్మ అనే మహిళకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

విద్యార్థులు ఆంగ్లంపై పట్లు సాధించాలి

నెరవాడ (పాణ్యం), న్యూస్‌టుడే: సాధన ద్వారా విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించాలని సెల్‌బీ సమన్వయకర్త ప్రసూన అన్నారు. గురువారం మండలంలోని ఏపీ గురుకుల గిరిజన పాఠశాలలో ఆంగ్లంపై సెల్‌బీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాల విద్యార్థులకు వివిధ దశల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు లెవెల్ 4 పోటీ నిర్వహించామన్నారు. సెల్‌బీ కార్యక్రమం వల్ల ఆంగ్లంపై భయం పోతుందన్నారు. పోటీ పరీక్షలు, ముఖాముఖి పరీక్షల్లో విజయానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్‌లు ఆనందరావు, వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాధికార మిత్రల ద్వారా సంక్షేమ పథకాలు

ఎస్.కొత్తూరు, గగ్గటూరు (పాణ్యం గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామాల్లో ఏర్పాటు చేసిన సాధికార మిత్రల ద్వారా కుటుంబాలను సర్వే చేయించి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందిస్తామని మండల నోడల్ అధికారి ఫిరోజ్‌ఖాన్ అన్నారు. గురువారం మండలంలోని ఎస్.కొత్తూరు, గగ్గటూరు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో విద్యార్థులు, అధికారులు చెంబు యాత్ర నిర్వహించారు. కొత్తూరులో 12 నూతన పింఛన్లు, 30 రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందించామన్నారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు, సంక్రాంతి సరకులు, గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేపట్టారు.



విద్యార్థుల ర్యాలీలో పాల్గొన్న మండల నోడల్ అధికారి ఫిరోజ్‌ఖాన్

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖరరావు, తహసీల్దారు అనురాధ, ఈవోఆర్డీ రమణ, ఏవో ఉషారాణి, వైద్యులు మల్లికార్జునరెడ్డి, పార్థసారథిరెడ్డి, ఏపీఎం శేఖర్ పాల్గొన్నారు.



కొండజూటూరులో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

శుభ్రతా.. పరిశుభ్రతా..!

కొండజూటూరు (పాణ్యం గ్రామీణం), న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని ప్రధానోపాధ్యాయుడు మహ్మద్‌హుసేన్ అన్నారు. గురువారం కొండజూటూరులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి గంగనారాయణ, పంచాయతీ కార్యదర్శి మహేశ్వరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల చైతన్య ర్యాలీ

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఓర్వకల్లు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మీ అన్నారు. గురువారం జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఓర్వకల్లు అనే అంశంపై ఓర్వకల్లులో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరిలో విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. సర్పంచి పెద్దయ్య, పంచాయతీ కార్యదర్శి గోపాల్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటేశ్వరమ్మ, ఉపాధ్యాయులు భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఓర్వకల్లులో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

ప్రమాదంలో గాయపడ్డ వృద్ధురాలి మృతి

గని (గడివేముల), న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన వృద్ధురాలు రంగమ్మ మృతి చెందినట్లు ఎస్సై రామాంజనేయరెడ్డి తెలిపారు. ఈ నెల 2న దుకాణానికి పోయి తిరిగి వస్తుండగా ఎద్దులు బెదిరి మీదుకు రావడంతో పక్కనే ఉన్న రాళ్లపై పడినట్లు పేర్కొన్నారు. రెండు రోజులుగా కర్నూలులో చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చిందన్నారు. తిరిగి ఆయాసం రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి

పాణ్యం, న్యూస్‌టుడే: గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీవో చంద్రశేఖరరావు అన్నారు. గురువారం సాయంత్రం గ్రామంలో విద్యార్థులు, అధికారులతో చెంబు శవయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. నిర్మించుకున్న వారికి ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడంతోపాటు వాటిని వినియోగించుకోవడంపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ప్రజలకు అర్థమయ్యే విధంగా ర్యాలీ చేపట్టి ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ రమణ, పంచాయతీ కార్యదర్శి సుదర్శనరావు, తదితరులు పాల్గొన్నారు.



శవయాత్ర నిర్వహిస్తున్న ఎంపీడీవో చంద్రశేఖరరావు, విద్యార్థులు

పత్తికొండ

కూరగాయల ధరలు - నిన్నటివి (కిలో రూ.లలో)

పత్తికొండ గ్రామీణ: టమోటా 10, ఉల్లిగడ్డలు 40, పచ్చిమిర్చి 20, వంకాయలు 30, బీర 20, చౌళెకాయలు 30, క్యాబేజీ 30 క్యారెట్ 30, ఆలూ 20, బెండ 30, బీన్స్ 40

మాంసం, చికెన్ ధరలు (కిలో రూ.లలో)
మాంసం 440, చికెన్ 150

దర్గాలో భక్తుల పూజలు

చిట్యాల, పెనుమాడ (కృష్ణగిరి), న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిట్యాల లాలుస్వామి దర్గాలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెనుమాడ గ్రామంలో వెలసిన దస్తగిరయ్య స్వామి దర్గాలో భక్తులు స్వాములకు చక్కెర కాయలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకొన్నారు.

తెరపై ఈనాడు

వెల్దుర్తి- గౌరి: ఎమ్‌సీఏ **పత్తికొండ- లక్ష్మీ:** హలో

దశాబ్దాల నిరీక్షణకు తెర

■ ఉప ముఖ్యమంత్రి కేఈ చొరవతో రహదారుల ఏర్పాటు ■ మజరా గ్రామాల ప్రజల ఆనందం


పెండ్లిమానుతండాలో వేసిన సీసీ రహదారి

పత్తికొండ నుంచి తొలిసారిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి ప్రాతినిధ్యం వహించడం, ఆయన చొరవతో మజరా గ్రామాలైన గిరిజన పల్లెలకు రహదారుల ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. కోట్లాది రూపాయలతో బీటీ రహదారులు, అప్రోచ్ సిమెంటు దారులు రూపుదిద్దుకున్నాయి. దీంతో గిరిజన గ్రామాల ప్రజల సుదీర్ఘ ఎదురుచూపులు ఫలించాయి. దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. తమ గ్రామాలకు రహదారి సౌకర్యం ఏర్పడటంతో వారిలో అంతులేని ఆనందాలు వెల్లి విరుస్తున్నాయి. ఊరూరా బీటీ రహదారులు, సిమెంట్ దారులు, అప్రోచ్ రహదారులు ఏర్పాటు చేస్తుంటే తమకెప్పుడు ఈ భాగ్యం అన్నట్లు ఇన్నాళ్లు ఎదురు చూశారు. ఎట్టకేలకు వారి కలలు నిజమయ్యాయి. ఎన్నాళ్లో వేచిన ఉదయం అన్న చందంగా ఆయా గ్రామాల రహదారుల్లో రయ్ రయ్‌మని వాహనాలు పరుగులు పెడుతుంటే వారు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు.

- న్యూస్‌టుడే, పత్తికొండ గ్రామీణ

ఈ చిత్రాల్లో కనిపిస్తున్నవి పత్తికొండ మండలంలోని చక్రాళ్ల, చందోలి గ్రామ పంచాయతీ పరిధిలోని పెండ్లిమానుతండా, మద్దిమానుతండా, ఒంటిగుడిసెతండా మజరా గ్రామాల రహదారులు. ఒకప్పుడు రాళ్ల తేలి, గుంతలమయమైన దారులతో ఆయా గిరిజన గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడ్డారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి. చీకటి పడిందంటే గ్రామాల్లోకి వెళ్లాలంటే భయపడేవారు. రోగాలు, రొప్పులు వచ్చినా ఈ దారుల్లో వెళ్లలేక ఇబ్బందులు పడేవారు. ఉపాధ్యాయులు సైతం పాఠశాలలకు వెళ్లి చదువులు చెప్పాలంటే పాట్లు పడేవారు. గ్రామం నుంచి పిల్లలు పట్టణ ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలంటే నానా అవస్థలు పడేవారు. వర్షం వచ్చిందంటే చాలు వాగులు వంకల వద్ద పలు అగచాట్లు పడేవారు. మట్టి దారుల్లో తరచూ ప్రమాదాలు జరిగేవి. మహిళలు, బాలికల పరిస్థితి మరింత దయనీయంగా ఉండేది. ఇది గతం.

ఆయా గ్రామాలకు వెళ్లే తారు రోడ్లు నల్లత్రాసులను తలపిస్తున్నాయి. వంపులు తిరిగిన సిమెంటు రహదారులు, వాగులు వంకలపై కల్వర్టులు. ఆయా గ్రామ జనం ఎక్కడ కెళ్లాలన్నా గుండెలమీద చెయ్యి వేసుకొని వెళ్తున్నారు. పాఠశాల చిన్నారులు మొదలుకొని పండు ముసలి వరకు క్షేమంగా ఇంటికి చేరుతున్నారు. వాహనాల రాకపోకల సంగతి చెప్పనవసరం లేదు. ఆటోలు, ద్విచక్రవాహనాలు, పాఠశాల బస్సులు నేరుగా గ్రామస్థుల ఇళ్ల చెంతకే వస్తున్నాయి. ఇది ప్రస్తుత పరిస్థితి.


ఎస్సీ,ఎస్టీ ఉప ప్రణాళిక నిధులతో...

పత్తికొండ మండలంలోని మద్దిమానుతండా, పెండ్లిమానుతండా, ఒంటిగుడిసెతండాలకు ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు రూ. 1.50కోట్లతో గత మే నెలలో రహదారి పనులు చేపట్టారు. ప్రధాన రహదారులను కలుపుతూ ఆయా గ్రామాల వరకు బీటీ, సీసీ, కల్వర్టులతో అప్రోచ్ రోడ్లను ఆరు నెలల లోపే పూర్తి చేశారు. ఏడాది క్రితమే గుండుతండా, బుగ్గతండా, మాన్‌సింగ్‌తండా, జేఎం.తండా గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేశారు. దీంతో మండలంలోని అన్ని గిరిజన గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేసినట్లయ్యింది.


మద్దిమానుతండాకు వేసిన బీటీ రహదారి

ఎన్నో ఏళ్లుగా ఎదురు చూశాం.


-రంగస్వామినాయక్, పెండ్లిమానుతండా



గ్రామానికి ఎప్పుడు బీటీ రోడ్డు వస్తుందా. ఎప్పుడెప్పుడు రయ్‌మని వెళ్దామా అన్న కోరిక ఉండేది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన క్షణాలు రానే వచ్చాయి. శరవేగంగా రహదారి పనులు పూర్తి చేసి ప్రజలకు సౌకర్యంగా ప్రయాణం సాగిలే అధికారులు పనులను పూర్తి చేశారు.

నిన్నటి మొన్నటిదాకా అవస్థలు పడ్డాం


-సంజన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



పాఠశాలకు రావాలంటే పత్తికొండ నుంచి ఆటోలో వచ్చేవాళ్లం. చందోలి ప్రధాన రహదారి వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం సాగేది. అక్కడి నుంచి గ్రామంలోకి వచ్చే అరకిలోమీటరు దూరం మాత్రం నరకప్రాయంగా ఉండేది. ప్రస్తుతం రహదారి వేయటంతో ప్రశాంతంగా వస్తున్నాము.

రాత్రి పూట వెళ్లాలంటే ఇబ్బందిగా ఉండేది.

-శంకర్‌నాయక్, ఒంటిగుడిసె తండా



పగటి పూట ఎలాగోలాగ ప్రయాణం చేసే వాళ్లం. రాత్రి అత్యవసర పరిస్థితుల్లో బయట ప్రాంతాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉండేది. సీసీ రహదారి పుణ్యమాని ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగిస్తున్నాం.

'స్లాష్' పరీక్షలు తాత్కాలిక వాయిదా

పత్తికొండ పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల సామర్థ్యాల గుర్తింపునకు శుక్రవారం నుంచి నాలుగురోజుల పాటు 4, 6, 9 తరగతులకు నిర్వహించాల్సిన స్టేట్ లెవల్ ఎచీవ్‌మెంట్ సర్వే (స్లాష్) పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు ఆర్.సి.నెం.426తో ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసింది. జన్మభూమి- మా ఊరు కార్యక్రమం సాగుతున్నందున ఇవి వాయిదా పడ్డాయి. తిరిగి వీటిని ఎప్పుడు నిర్వహించేదీ త్వరలో ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.

వైకాపా కార్యకర్తలు తెదేపాలో చేరిక

పోతుగల్లు (కృష్ణగిరి), న్యూస్‌టుడే: కృష్ణగిరి మండల పరిధిలోని పోతుగల్లు గ్రామానికి చెందిన వైకాపాకు చెందిన 20 మంది కార్యకర్తలు గురువారం మాజీ జడ్పీటీసీ సభ్యులు కేఈ జయన్న సమక్షంలో తెదేపాలో చేరారు. గురువారం కేఈ జయన్న తన స్వగృహంలో వారందరికీ తెదేపా కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

చీకటి గదుల్లో చదువులతోనే హ్రస్వ దృష్టి

పత్తికొండ పట్టణం,న్యూస్‌టుడే: వెలుతురు సరిగా లేని చీకటి గదుల్లో చదువుకుంటుండం వల్లే విద్యార్థులు హ్రస్వ దృష్టి బారిన పడుతున్నారని స్థానిక ప్రభుత్వ వైద్యశాల విజన్‌కేంద్రం నేత్రవైద్య సహాయకులు షేక్షావలి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో 'హ్రస్వ' దృష్టి ఉన్న 22 మంది విద్యార్థులకు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జానిరెడ్డప్ప చేతుల మీదుగా అందజేశారు. కంటికి సంబంధించి ఏ సమస్య వచ్చినా తక్షణం నేత్రవైద్యుడిని సంప్రదించాలన్నారు.

జంబల నాగిరెడ్డి మృతి తెదేపాకి తీరని లోటు

అగ్రహారం (మద్దికెర), న్యూస్‌టుడే: తెదేపా సీనియరు నాయకుడు, అగ్రహారం మాజీ సర్పంచి జంబల నాగిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ నాయకులు కేఈ శ్యాంబాబు, రామచంద్రారెడ్డి, తుగ్గలి నాగేంద్ర, రాజన్న, ధనుంజయ, చంద్రశేఖరగౌడ్, రంగయ్య, పెద్ద వీరన్న, మాజీ ఎంపీపీ నీలకంఠరాయుడు తదితరులు అన్నారు. 1988లో సర్పంచిగా గెలుపొందిన ఆయన మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఎంపికై పార్టీ, గ్రామాభివృద్ధికి పాటుపడ్డారని వారు కొనియాడారు. వైకాపా నాయకులు మురళీధరరెడ్డి, మల్లికార్జునయాదవ్ తదితరులు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యా యత్నం

కోతిరాళ్ల (పత్తికొండ గ్రామీణ), న్యూస్‌టుడే: మండల పరిధిలోని కోతిరాళ్లకు చెందిన జయరాముడు గురువారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతనిని బంధువులు చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.


చికిత్స పొందుతున్న బలరాముడు

అంధుల విద్యాప్రగతికి మూలపురుషుడు లూయిస్ బ్రెయిలీ

పత్తికొండ పట్టణం, న్యూస్‌టుడే: అంధులు చదువుకుని సమాజంలో ఓ గుర్తింపుతో ముందుకు సాగేందుకు 'బ్రెయిలీ' లిపిని సృష్టించిన మూల పురుషుడు లూయిస్ బ్రెయిలీ అని భవిత కేంద్రం సహిత విద్య ఉపాధ్యాయుడు కృష్ణయ్య పేర్కొన్నారు. స్థానిక భవిత కేంద్రంలో బుధవారం చిన్నారులు, దివ్యాంగులు లూయిస్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి బ్రెయిలీ లిపిలో అక్షరాలు దిద్దుతున్న చిన్నారులు ఉస్మాన్‌ఘనీ, హసీనాలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం చిన్నారులు బ్రెయిలీ లిపిలో పదాలను గుర్తించి చదువుకునే విధానాన్ని ప్రదర్శించారు.


పూలమాలతో నివాళి అర్పిస్తున్న చిన్నారులు

తాగునీటి సమస్యకేదీ పరిష్కారం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: తెదేపా పాలనలో గ్రామాలలో తాగునీటి సమస్యను సైతం పరిష్కరించలేని పరిస్థితి ఏర్పడిందని పత్తికొండ నియోజకవర్గ వైకాపా బాధ్యురాలు కంగాటి శ్రీదేవి అన్నారు. స్థానిక మారెమ్మ దేవాలయం సమీపంలో రచ్చబండ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణం చేసుకోమని చెబుతున్న తెదేపా నాయకులు ముందుగా గ్రామాలలో నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. అనేక హామీలను ఇచ్చి అధికారం చేపట్టిన చంద్రబాబు ఎన్నికల అనంతరం వాటిని పూర్తిగా విస్మరించారన్నారు. గ్రామంలో సమస్యలను ఆమె తెలుసుకున్నారు.


మాట్లాడుతున్న కంగాటి శ్రీదేవి


కాలమానిని విడుదల చేస్తున్న ఎమ్మీవో కబీరు, ఉపాధ్యాయులు

దైనందిని రాయటం అలవాటు చేసుకోవాలి

దేవనబండ (పత్తికొండ గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ దైనందినిని రాయటం అలవాటుగా చేసుకోవాలని మండల విద్యాధికారి కబీరు అన్నారు. మండల పరిధిలోని దేవనబండలో డీటీఎఫ్ కాలమానిని, దైనందినిని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో కాలమాని ఎంత అవసరమో దైనందని అంతే అవసరమన్నారు. ఎన్నో జ్ఞాపకాలను పదిలంగా ఉంచుకోవడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గట్టు తిమ్మప్ప, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్‌నాయుడు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అనసూయ, నిర్మలాదేవి, హనుమన్న తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ

నేడు జన్మభూమి మాఊరు

కృష్ణగిరి, న్యూస్‌టుడే: మండల పరిదిలోని టి.గోకులపాడు, తొగర్చేడు గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మురళీమోహనమూర్తి తెలిపారు. మండల, గ్రామస్థాయి అధికారులంతా తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.



నునుసరాల్ల గ్రామంలో ర్యాలీలో పాల్గొన్న జెడ్పీటీసీ, నోడల్ అధికారి తదితరులు



బొయినపల్లిలో విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేస్తున్న పర్యవేక్షణాధికారి యశోదబాయి, ఎంపీపీ శైలజసుబ్బరాయుడు

సంక్షేమ పథకాలు అర్హులకు అందాలి

తుగ్గలి: ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూసే బాధ్యత అధికారులదేనని జెడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి అన్నారు. గురువారం నునుసరాల్ల, రామకొండ గ్రామాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి మనందరి బాధ్యత అంటూ ప్రజాప్రతినిధులు, అధికారులు ముందుగా ర్యాలీ చేశారు. రామకొండ గ్రామంలో నీట సమస్య పరిష్కరించాలని ప్రజలు నోడల్ అధికారి చెన్నయ్య దృష్టికి తీసుకొచ్చారు. ఆయా గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో గ్రామ సర్పంచులు లక్ష్మీనారాయణ, వీరేష్, అధికారులు పాల్గొన్నారు.

గ్రామంలో సమస్యలు పరిష్కరిస్తాం

బురుజుల(మద్దికెర): గ్రామంలో సమస్యలను పరిష్కరిస్తామని నోడల్ అధికారి నారాయణనాయక్, ఎంపీడీఓ సుధాకరరాజు తదితరులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని బురుజుల గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో స్థానికుల నుంచి రేషన్ కార్డులు, పింఛన్లు, ఇతర సమస్యలపై ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మభూమి గ్రామ సభల ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిశీలించి పరిష్కర చర్యలు చేపడతామన్నారు. గ్రామ సర్పంచి చంద్రమ్మ, మండల పరిషత్తు ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



బురుజులలో పాల్గొన్న అధికారులు

లక్కసాగరం, చుంచుయర్రగుడి (కృష్ణగిరి): ప్రభుత్వం అందిస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చడమే జన్మభూమి మాఊరు కార్యక్రమం లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి రఘునాథరెడ్డి, మండల జన్మభూమి కమిటీ ఛైర్మన్ కేఈ జయన్న తెలిపారు. గురువారం కృష్ణగిరి మండల పరిధిలోని చుంచు యర్రగుడి గ్రామంలో గ్రామ సర్పంచి రామాంజినేయులు, లక్కసాగరంలో ఎంపీడీవో మురళీమోహప మూర్తి అధ్యక్షతన దీన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతాలకు హంద్రీనీవా నీరు సమృద్ధిగా తీసుకొచ్చామన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. ఆపై కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో గ్రామాలలో సమస్యలను పరిష్కరించుకోవచ్చని పత్తికొండ నియోజకవర్గ జన్మభూమి పర్యవేక్షణాధికారి యశోదబాయి అన్నారు. మండలంలోని నర్సాపురం, సర్పరాజపురం, బొయినపల్లి గ్రామాలలో గురువారం నిర్వహించిన వాటిలో ఆమె మాట్లాడుతూ జన్మభూమిలో అందించిన ప్రతి దరఖాస్తు వివరాలు అంతర్జాలంలో నమోదు చేస్తున్నామన్నారు. వీటివల్ల సమస్యలకు వెంటనే పరిష్కారం దొరుకుతుందన్నారు. ఎంపీపీ శైలజసుబ్బరాయుడు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. అనంతరం పింఛన్లు, రేషన్ కార్డులు, విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



యడవలిలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నెట్టి కంఠమ్మ, ఆనందు

వలసల నివారణ కేంద్రం ఏర్పాటు

మద్దికెర, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు పనులు లేక ఇతర ప్రాంతాలకు వెళితే వారి వెంట తమ పిల్లలను తీసుకువెళ్లకుండా ఉంచేందుకు వీలుగా వలసల నివారణ కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచి నెట్టికంఠమ్మ, ఎంపీటీసీ సభ్యుడు ఆనందు, తెదేపా నాయకులు ధనుంజయ తదితరులు పేర్కొన్నారు. వలసల నివారణలో భాగంగా విద్యార్థులను వారి తల్లిదండ్రుల వెంట పంపకుండా స్థానికంగా ఉంచేందుకు సర్వశిక్షా అభియాన్ కింద యడవలిలో గురువారం వలసల నివారణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల సంరక్షణతో పాటు వారికి అవసరమైన విద్యాబుద్ధులు నేర్పడానికి అవసరమైన సౌకర్యాలన్నీ కేంద్రంలో ఉంటాయన్నారు. నాలుగు నెలల పాటు ఈ కేంద్రం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అడివప్ప, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

గుడెంపాడు (కృష్ణగిరి), న్యూస్‌టుడే: మండల పరిధిలోని రైతు ఉత్పత్తిదారుల, అనుబంధ వ్యవసాయ సహకార సంఘాలు పొదుపు సక్రమంగా నిర్వహించుకొని ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను పొంది అభివృద్ధి చెందాలని డీపీఎం నాగరాజు, డీపీవో హరిప్రసాద్ తెలిపారు. గురువారం వారు గుడెంపాడు గ్రామంలో వ్యవసాయ సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. రైతులు వ్యవసాయంతో పాటు పశువులను పెంచుకోవాలన్నారు. పశుగ్రాసం పెంపునకు ప్రభుత్వం పలు రాయితీలు ఇస్తోందన్నారు. కార్యక్రమంలో సీసీ నాహోర్, గ్రామరైతులు పాల్గొన్నారు.

పాఠశాలలో చిత్ర లేఖనం పోటీలు

తుగ్గలి, న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా కడమకుంట్ల పాఠశాలలో అధికారులు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పేపర్లపై వేసిన చిత్ర లేఖనం ప్రతులను ప్రదర్శించారు. ఇలాంటి పోటీలు పాఠశాల స్థాయి నుంచే నిర్వహించడం వలన విద్యార్థులలో సృజనాత్మకత పెరుగుతుందని గ్రామ ప్రత్యేకాధికారి నాగరాజు తెలిపారు. వీటిలో విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు.

మరుగుదొడ్లపై చైతన్యరాగం

పందికోన (పత్తికొండ గ్రామీణ), న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జన సామాజిక దురాచారమని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరుతూ ప్రజలకు అవగాహన కల్పించేందుకు పత్తికొండ మండలంలోని ఆయా గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. జిల్లా సర్వోన్నతాధికారి ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి కబీరు తెలిపారు. పత్తికొండ మండలంలోని పందికోన, దేవనబండ, హోసూరు, దూదేకొండ తదితర గ్రామాల్లో గురువారం సాయంత్రం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పత్తికొండ పట్టణం: స్వచ్ఛాంధ్ర సాధిస్తాం.. ఏపీ గురుకుల పాఠశాల విద్యార్థుల ర్యాలీ



వెల్దుర్తి: ర్యాలీ చేపడుతున్న కళాశాల సిబ్బంది, విద్యార్థులు

కళాశాల విద్యార్థుల ర్యాలీ

వెల్దుర్తి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై గురువారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీని మండల విద్యాధికారి ఇందిర ప్రారంభించారు. స్థానిక పాతబస్టాండు, పోలీసుస్టేసన్ మీదుగా ర్యాలీ చేపట్టారు. జన్మభూమి కార్యక్రమం ఆవశ్యకతను వివరించారు. ప్రిన్సిపల్ గురువయ్యచెట్టి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత పాటిస్తాం.. మా ఊరును తీర్చిదిద్దుతాం

పత్తికొండ పట్టణం: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల విద్యార్థులు గురువారం స్వచ్ఛత పాటిస్తాం.. మా ఊరును ఆరోగ్యంగా తీర్చిదిద్దుతాం అంటూ పెద్దఎత్తున నినాదాలతో పట్టణ వీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. ఏపీ గురుకుల బాలుర పాఠశాల ప్రధానాచార్యులు అనసూయమ్మ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయుడు సునీల్ పర్యవేక్షణలో స్వచ్ఛత పాటింపు సూత్రాలతో కూడిన బ్యానర్లతో వారంతాప్రదర్శనలో పాల్గొన్నారు. నాలుగు స్తంభాల కూడలిలో శుభ్రత ఎక్కడ ఉంటే ఆరోగ్యం అక్కడ ఉంటుంది అంటూ నినాదాలిచ్చారు. ఇక యశోదా గార్డెన పాఠశాల విద్యార్థులు వ్యవస్థాపకుడు వేణుగోపాల్ ఆధ్యర్యంలో సాగిన కార్యక్రమంలో ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, చేతులు శుభ్రత తీరును ప్రదర్శించారు.



దేవనబండలో ర్యాలీ నిర్వహిస్తూ..

తుగ్గలి: ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి.. మనందరి బాధ్యత అంటూ తుగ్గలి ఉన్నత పాఠశాల విద్యార్థులు నినాదాలు చేశారు. బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల కలిగే అనర్థాలు తెలియజేసే ప్రచార పోస్టర్ ప్రదర్శిస్తూ ముందుకు కదిలారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ప్రజలను చైతన్యం చేసేందుకు దీన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ర్యాలీలో ఉపాధ్యాయులు జాకీర్, వీఆర్వో నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎరుకలచెరువు(కృష్ణగిరి): మరుగుదొడ్లు నిర్మించుకొని వినియోగించడం ద్వారా స్వచ్ఛగ్రామాలకు సహకరించాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ అన్నారు. గురువారం ఆమె అంగన్‌వాడీ, పాఠశాల ఉపాధ్యాయులు, వీఆర్వో కైలాష్, గ్రామ కార్యదర్శి పవన్‌తో కలిసి ఎరుకుల చెరువు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.